C

Tanjore Saraswathi Mahal Series No. 23

DWIPADA BHAGAVATAMU

(A DWIPADA KAVYA)

2489



By

MADIKI SINGANARYA

2 Bh 8

T. M. S. S. M. Library Publications.

Statement Showing Particulars of Books.

1. TITLE OF THE BOOK. DWiPADA BHAGAVATAMU

2. PRICE OF THE BOOK (AT WHICH IT WILL BE MADE AVAILABLE FOR SALE IF PRESCRIBED). Rs 3-0-0

3. NUMBER OF COPIES ON HAND. 425

4. NAME OF PUBLISHER. Sri S. Gopalan B.A.B.L.,

5. ADDRESS OF THE FIRM AT WHICH COPIES CAN AE HAD. THE HONORARY SECRETARY, T. M. S. S. M. LIBRARY, TANJORE.

STATION: Tanjore

DATED: 24-5-52

Signature & Address.

HONORARY SECRETARY.
T. M. S. S. M. LIBRARY, TANJORE.

a

Tanjore Saraswati Mahal Series No. 23

DWIPADA BHAGAVATAMU

(DASAMA SKANDHA)

By

MADIKI SINGANARYA

Critically Edited

By

Sri Vasishta A. MAHADEVA SASTRY

Pandit, Saraswathi Mahal Library, Tanjore

Published By :

Sri S. GOPALAN, B.A., B.L.,

Honorary Secretary for the Administrative Committee,

T. M. S. S. M. Library, Tanjore

Price] 1950 [R. 3 0 0

1

తంజావూరు సరస్వతీ మహల్ ప్రచురణము - 23

ద్విపదభాగవతము.

మడికి సింగనార్య విరచిత

ద్విపదకావ్యము.

పరిష్కర్త

శ్రీ వాసిష్ఠ అ. మహాదేవశాస్త్రి

పండితుఁడు, సరస్వతీమహాల్ గ్రంథాలయము తంజావూరు.

తంజావూరు సరస్వతీమహాల్ గ్రంథాలయ నిర్వాహక సంఘము తరపున

గౌరవ కార్యదర్శి

శ్రీ S. గోపాలన్, B.A.,B.L, గారిచే

ప్రచురింపఁబడినది.

మూల్యము) 1950 (ధర. 3-0-0

Printed at
THE NATIONAL ART PRESS
91, Mount Road, Madras-18

PREFACE

This publication contains the earliest Telugu version available of SRI BHAGAVATA 10th Skanda, dealing with Sri KRISHNA'S life in MADHURA and in DWARAKA. The author Madiki Singanaraya lived in the early part of the fifteenth century. He was therefore an elder contemporary of POTHANNA the celebrated author of ANDHRA BHAGAVATAMU.

The present work which is in Dvipada is anterior to POTHANNA'S work. The merits of the Author's poetry can be gathered from the fact that his verses are cited as models in standard works on Grammar and Rhetoric. The author has also written three other works in Telugu namely :—

1. VASISHTA RAMAYANA
   The well known philosophical work,
2. PADMA PURANA
   and
3. SAKALA NITI SAMMATAMU
   a work in politics,

The present work has three Kandas in it:—(1) Madura Kanda (2) Kalyana Kanda and (3) Jagadhabiraksha Kanda. The Kandas dealing with the Balaleela in the beginning and the Bhaktanugraha in the end are missing.

The portion that is now published is complete so far as it goes and has been selected for its value as a high class Dvipada Kavya of the early classical age in Telugu literature. For a fuller account ot the Author and the diverse merits of the work the reader is referred to the Telugu introduction of the learned Editor who has spared no pains in editing this work.

Our thanks are due to him for his valuable services.

Our grateful thanks are due to the Government of Madras for the liberal grants which have enabled us to publish this and other valuable manuscripts of this Library.

Saraswathi Mahal,
Tanjore.
15—1—1951.

S. Gopalan,
Honorary Secretary
T.M.S.S.M. Library Committee

శ్రీ

రమణమహర్షయేనమః

ఉపోద్ఘాతము.

—: గ్రంథకర్త - మడికి సింగనార్యుడు :—

శ్రీపతియొక్క యెనిమిదియవ యవతారమగు శ్రీకృష్ణ భగవానుని చరిత్రగలది భాగవతమందు దశమస్కంధము. భాగవతమహాగ్రంథమును దెనుఁగు భాషలో విలసిల్లఁజేసిన మహా కవి బమ్మెరపోతరాజు. ఈ బమ్మెరపోతనార్యుఁడు హూణశకము 1400 మొదలు 1470ల ప్రాంతమందుండినట్లు, ఆంధ్ర కవుల చరిత్రలో శ్రీ కందుకూరి వీరేశలింగము పంతులుగారు చర్చించి యున్నారు. వాసిష్ఠరామాయణ, పద్మపురాణ, భాగవతదశమ స్కంధముల కర్తయగు మడికి సింగనార్యుఁడు హూణశకము 1430వ ప్రాంతము వఱకునైనను జీవించి యుండవలయునని వారు నిర్ధరించిరి. పోతనార్యుని భోగినీదండకము తన 25వ వత్సరమున అనగా 1425వ సంవత్సరమున విరచించినట్లు తెలియు చున్నది. మడికి సింగనార్యుఁడు పద్మపురాణమును దెనిఁగించి ముగించిన వత్సరము దాని కృత్యంత పద్యమువలన స్పష్టమగు చున్నది.

మంగళమహాశ్రీ :—

"ఆకరయుగానల మృగాంకశకవత్సరములై పరఁగుశార్వరిని
బుణ్య
ప్రాకటిత మార్గశిర పంచమిని బొల్చు నడుపాలసుతవాసరము
నందున్
శ్రీకరముగా మడికి సింగన తెనుంగున రచించెఁ దగఁ బద్మ
పురాణం
శాకమల మిత్ర శిశిరాంశువుగఁ గందసచివాగ్రణికిన్ మంగళ
మహాశ్రీ."

(కర=2 యుగ=4 అనల=3 మృగాంక=1 అంకానాం వామతోగతిః. కాబట్టి శాలివాహన శకము 1342. హూణశకము 1420 శార్వరి సంవత్సరమున మార్గశీర్ష శుద్ధ పంచమీ బుధ వారమునాఁడు పద్మపురాణము ముగింపఁ బడెను.)

దీనిని బట్టి పర్యాలోచించి చూచిన మడికి సింగనార్యుఁడు ప్రౌఢావస్థయందున్న సమయమందు పోతనార్యుని భోగిదండకము పుట్టినదని నిర్ణయించుటకు వీలున్నది. అప్పటి కింకను పోతనార్యుఁడు భాగవతమును దెనిఁగించుటకుఁ బూను కొని యుండలేదు.

"వాసిష్ఠ రామాయణము పద్మపురాణమునకుఁ దరువాత రచియింపఁ బడిన డగుటచే నది 1420కిఁ దరువాతఁ జేయఁబడినది. ఈ రెండు కావ్యములకు నడుమ సింగన్న భాగవత దశమ స్కంధమునుఁ గూడఁ దెనిఁగించి కందనామాత్యునకే యంకిత మొనరించెను. సింగన కృత భాగవత దశమ స్కంధము నాకు లభింప లేదు. అటుతరువాత నీకవి సకలనీతిసమ్మతమను నీతి గ్రంథమును సమకూర్చెనని రామకృష్ణ కవిగారు చెప్పుచున్నారు

వీనిననన్నిటిని విచారించి చూడఁగా మడికి సింగన్న 1430వ సంవత్సరము వఱకైనను జీవించి యుండును. [ఆంధ్ర॥ కవు॥ చరి॥ ప్ర॥ భా॥ 378 పుట]

మడికి సింగనార్యుఁడు 1420కిఁ బూర్వమే భాగవత దశమ స్కంధమును రచించినట్లు తెలియుచున్నది. కాఁబట్టి పోత నామాత్యుని భాగవతమునకు ముందుగా రచింపఁ బడినది మడికి సింగనార్యుని భాగవత దశమస్కంధ మనుటలో సందేహముండదు.

సింగన్న నియోగి బ్రాహ్మణుఁడు భారద్వాజ గోత్రుఁడు. అయ్యల మంత్రివరునకును సింగాంబికకును జన్మించినవాఁడు. సింగన్నకృతమగు వాసిష్ఠ రామాయణములోని యీక్రింది పద్యములను గమనింపుఁడు.

సీ॥ "అతఁడు తిక్కనసోమయాజుల పుత్రుఁడై
కొమరారు గుంటూరి కొమ్మ విభుని
పుత్రి చిట్టాంబిక బుధలోక కల్పక
వల్లి వివాహమై వైభవమున
భూసారమగు కోటభూమిఁ గృష్ణానది
దక్షిణ తటమున ధన్యలీల
నలరు రావెల యను నగ్రహారము తన
కేక భోగంబుగా నేలుచుండి

యందుఁ గోవెల గట్టి గోవిందు నెన్న
గోపినాథుఁ బ్రతిష్టయుఁ గోరి చేసి
యఖిల విభవములందును నతిశయిల్లె
మనుజమందారుఁ డల్లాడ మంత్రివిభుఁడు.

క॥ "అయ్యువతీరమణులకును
నయ్యల మంత్రీంద్రుఁ డుదితుఁడై ధారుణిలో
నెయ్యెడ నర్థార్థులు మా
యయ్య యని పొగడఁగ నెగడె సౌదార్యమునన్.

సీ॥ ఆత్రేయ గోత్రపవిత్ర పేరయమంత్రి
పుత్రి సింగాంబికఁ బుణ్యసాధ్వి
వెలయ వివాహమ్మై వేఁగి దేశంబులో
నేపారు రాజమహేంద్ర పురికి
నధిపతి తొయ్యేటి యనపోత భూపాలు
మంత్రియై రాజ్యసంపదఁ బొదలి
యొప్పారు గౌతమి యుత్తర తటమున
మహనీయమగు పెద్ద మడికి యందు

స్థిరతరారామతతులు సుక్షేత్రములును
బెక్కులార్చించి సితకీర్తి బెంపు మిగిలి
యఖిలజగదన్నదాతనా నవనిఁ బరఁగె
మధురగుణధుర్యఁ డయ్యలమంత్రివరుఁడు.

చ॥ ఒనరఁగఁ దద్వధూవరులహోబలదేవునిఁ గొల్చి తద్వరం
బున నొగి సింగనార్యుని నమోఘ గుణాఢ్యు ననంతుని
న్మహీ
జననుతు నబ్బయాంకు బుధసన్నుతి పాత్రుని నారయాహ్వ
యున్
గని నరసింహనామములు గారవ మూరఁగఁ బెట్టిరందఱున్.

కి॥ వారలలో నగ్రజుఁడను
వారిజభవనయనచరణవారిజసేవా

సారమతి నతులవాక్య
శ్రీరచనాచతురమతిని సింగ నాహ్వాయుఁడన్.

పై పద్యముల వలన నీకవి తిక్కనసోమయాజుల మనుమరాలి మనుమఁడనియు, గోదావరి మండలములోని పెద్దమడికి నివాసుఁడనియు, స్పష్టమగుచున్నది. ఈ విధముగాఁ దర్కించి చూచినప్పుడు మడికి సింగనార్యుఁడు 15వ శతాబ్దపు కవియని నిర్ణయించుటలో సందేహమునకుఁ దావు లేదు.

ప్రస్తుత పరిష్కరణమైన భాగవత దశమస్కంధము మడికి సింగనార్యుని కృతమా కాదా యనునది చర్చింప వలసియున్నది. అనేక ప్రబల నిదర్శనములపై నేను ద్విపద బద్ధమైన యీ భాగవత దశమ స్కంధము మడికి సింగనార్య కృతమను నిశ్చితాభిప్రాయమునకు వచ్చితిని. కాండాంతద్విపదలను గమనింపుడు.

ద్విపద. " అని యిట్లు నయనిర్జరామాత్యపేర
ధన ధాన్య మణిమయ దానాఢ్య పేర
భూభరణక్షమ భుజసారుపేర
నాభళ మంత్రి కందామాత్య పేరఁ
గౌరి భరద్వాజ గోత్ర సంజాతుఁ
డారూఢ మతి నయ్యలార్యనందనుఁడు
శృంగార రసకళా శ్రీతివచోధనుఁడు
సింగయామాత్యుఁడు చెలువగ్గలింప
సలలితరసభావ శబ్దగుంభనల
మహనీయమగు దశమస్కంధ సరణి
విహితలీలలనొప్ప విష్ణుచరిత)

పా్రకటంబగు మధురాకాండమనిన
నాకల్ప మాకల్పమగు భంగిఁజెప్పె."

భరద్వాజగోత్రసంజాతుఁడును, ఆరూఢమతి యయ్యలార్య నందనుఁడును నగు సింగయామాత్యుఁడు బౌబళమంత్రి కందా మాత్యున కంకితముగా నీభాగవతదశమస్కంధమును రచించినట్లు స్పష్టము: మడికి సింగనామాత్యుఁడు రచించిన వాసిష్ఠరామా యణము యొక్క పా్రరంభమున నొక వచన భాగమును దిలకింపుడు.

" అని సకలజన సమ్మతంబుగా నుపక్రమించి భాగవత దశమ స్కంధంబును దెనుంగున రచియించి యిచ్చి, అప్పుణ్య పురాణంబులకుఁ గృతిపతిగా నీపుణ్యునిఁ బ్రార్థింతునోయని విచారించి, గజగంధవారణగంధ గోవాళ చలమర్తి గండగండరాయ గజశేఖరదొంతి మన్యవిభాళాది నానా బిరుదవిఖ్యాతులఁ బ్రసిద్ధుండగు రామగిరి పట్టణాధీశ్వరుం డైన కుమారముప్ప భూపాలు మాన్యమంత్రి పదదురంధ రుండగు నమ్మహారాజు దిగంతవ్యాపృత కీర్తిలతాలవాలుం డును, ధర్మచారిత్రుండును, నీతిచాతుర్య విశేషగుణగణా లంకారుండును, అనవరతదాన శీలుండును, అఖిల దిక్పరీత విశాలుండును, వారణ వంశాబ్ధిసుధాకర కాశ్యప గోత్ర పవిత్ర అబ్బనాచార్య తనూభవ కందనామాత్యుండు నాకు నతిస్నేహ బాంధవుండును నభీష్ట ఫలప్రదుండును నపూర్వ వచనరచనానుబంధబంధురకావ్య రసాభిజ్ఞుండును, అర్థి జన పారిజాతంబును గావున నమ్మంత్రి యుగంధరుం గృతి పతింగావించి, వెండియు కవిత్వత్వ రచనా కౌతుకంబున

జిత్తంబు జొత్తిల్ల నొక్కకృతిఁ జెప్పంబూనితి.....”

రాయగిరి పట్టణాధీశ్వరుఁడగు కుమార ముప్పభూపాలుని మాన్య మంత్రియైన కందామాత్యునకుఁ గవి భాగవత దశమస్కంధమును దెనిఁగించి యంకితమొనర్చినట్లు ఈ వచన భాగమునుండి స్పష్ట మగుచున్నది. ప్రస్తుత పరిష్కరణము యొక్క కాండాంత పద్యము లందు కననగు కృతికర్త కృతిభర్తల నామగోత్రాది వివరములు ను, వాసిష్ఠరామాయణ పద్మపురాణములయొక్క కృతికర్త కృతిభర్తల నామగోత్రాది వివరములును నచ్చొత్తినట్లు సరిపోయి యున్నందున భాగవతదశమస్కంధము (ప్రతస్తుపరిష్కరణము) మడికి సింగనార్య కృతమనుటలో సందేహముండదు. తెనుఁగు జాతీయతను బోషించు శైలిని బట్టి చూచినప్పుడును భాగవత దశమస్కంధము, వాసిష్ఠ రామాయణను, పద్మపురాణము ఈ మూఁడును నేకకవికృతములను సత్యము నుద్ఘాటించుచున్నవి.

వాసిష్ఠరామాయణ పద్మపురాణములను బద్యకావ్యములుగా రచించిన మడికి సింగన్న భాగవత దశమస్కంధమును మాత్రమేల ద్విపదకావ్యముగా విరచించెను? శ్రీకృష్ణభగవానుని లీలలను వీనుల విందుగాఁ బండిత పామరులందఱును, ఆబాలగోపాలము పాడుకొని యానందించుటకు వీలగునట్లు సరళమైన జాతీయగీతమగు ద్విపదలలో నిమడ్చి రచియించుట మందని యుచితజ్ఞుఁడగు కవి తలంచి యట్లొనరించెనని తలంచెదను. అదియునుగాక క్రీ.శ.1240వ ప్రాంతమున రచింపఁ బడిన రంగనాథరామాయణముయొక్క సకల జనాదరణమును విచారించి కవి తాను కూడ నట్టి కావ్యమును రచింప నుత్సహించి భాగవత దశమస్కంధమును ద్విపదబద్ధము గావించెనేమో!

—: కృతిభర్త - కందామాత్యుఁడు :—

మడికి సింగనార్యుఁడు భాగవతదశమస్కంధమును, పద్మ పురాణమును దెనిఁగించి జొబళ కందామాత్యునకుఁ గృతిగా నిచ్చి యున్నాఁడు. పద్మపురాణమందుఁ గృతిపతిని వర్ణించు పద్యము లీక్రింది విధముగానున్నవి.

సీ॥ స్వామి భక్తుఁడు కార్యచతురుఁడు బహుకళా
వేది నీతిజ్ఞుఁడు విప్రహితుఁడు
సరస సల్లాపుఁడు సప్తాంగరక్షణ
క్షముఁడు భావజ్ఞుఁడు సర్వసులభుఁ
డరి మంత్రభేదన పరుఁడు ధర్మాత్ముఁడు
సుందరాకారుండు సుజనవినతుఁ
డురుదయా పరుఁడు నిత్యోత్సవా సక్తుండు
సద్గుణాధారుండు సౌమ్యమూర్తి

సతత గురుదేవతా వరిచారరతుఁడు
గుణసముద్రుండు కాశ్యప గోత్రజనితుఁ
డనఁగ నతికెక్కి పెంపున నతిశయిల్లు
మదన సదృశుండు కందన మంత్రివరుఁడు.

సీ॥ ఈధర్మచారిత్ర నేధాత్రిపతి యేలు
నాధాత్రిపతి యేలు నఖిల జగము
నీకామినీకాము నేకామినులు చూతు
రాకామినులు చూడ రన్యపురుషు
నీయర్కసుతతుల్యు నేయర్థి గొనియాడు
నాయర్థి యొరువేఁడ నాస సేయఁ

డీమంతి కులచందు నేమంతి పురణించు
నామంతి విముఖాత్ముఁడఖిలమునకు
ననఁ బ్రిగల్భరూపఘనదాననయమార్గ
ములఁ నుతింప నొప్పు ముజ్జగములఁ
గారహారహీరధవళాంశుసమకీర్తి
కలితుఁ డౌబళ కందవిభుఁడు.

కందన మంత్రికిఁ దాతకుఁ దాతయైన గన్నయ మంత్రి కాకతీయ గణపతి దేవుని కాలములో నుండినట్లు పద్మపురాణములోని యీ క్రింది పద్యము చెప్పుచున్నది.

చ॥ "పరువడిఁ గాకతీయ గణపక్షితినాయకు నొద్దమాన్యుఁడై
ధరణిఁ బ్రిశస్తుఁడై నెగడి దానములెల్లను జేసి భక్తిపెం
పిరపుగ గుళ్ళు గట్టి గణపేశ్వర దేవుని గోపికాధిపున్
దిరముగుచున్న లక్ష్మిని బ్రితిష్ఠలు చేసెఁ బ్రిభుత్వమేర్పడన్."

కృతిపతి కందామాత్యుని వంశవృక్షము నిచ్చుచున్నాను.

గన్నయమంత్రి
|
మల్లన
|
గణపతి
|
అప్పయామాత్యుఁడు (ద్వితీయ పుత్రుఁడు)
|
కందనమంత్రి
(మూఁడవ కుమారుఁడు కృతిభర్త)

కాకతీయ గణపతిరాజు క్రీ.శ.1200 మొదలు 1260 వఱకును రాజ్య పరిపాలన జేసెను. దీనినిఁ బట్టి శ్రీ వీరేశలింగము పంతులుగారు తరమునకు నలుబదేసి సంవత్సరముల చొప్పున నేర్పఱచి కందన మంత్రికాలమును 1420గా లెక్కవేసిరి. 1420వ సంవత్సరమునఁ బద్మపురాణమును గందనమంత్రి కృతినందుట దీనికి సరిపోయినది.

మడికి సింగనార్యుఁడు తాను మొదట రచించిన పద్మపురాణ భాగవతదశమ స్కంధములను నరాంకితము చేసెను. కాలక్రమమున నతని చిత్తవృత్తి దైవపరాధీనమగుట బట్టి కాఁబోలును దన మూఁడన కృతియగు వాసిష్ఠరామాయణమును అహోబలస్వామి కంకితమొనర్చెను. తనకు ముందుండిన నన్నయాది యాదిమ కవీశ్వరుల యాచారము ననుసరించి కృత్యాదిని గీర్వాణభాషాబద్ధమగు శ్లోకమును వేసుకొనెను. వాసిష్ఠరామాయణము యొక్క ఆదిమ శ్లోకమును జూడుడు.

"శ్రీమద్దివ్యమునీంద్రచిత్తనిలయం సీతామనోనాయకం
పల్మీకోద్భవ వాక్పయోధిశశినం స్మేరాననం చిన్మయం
నిత్యం నీరదనీలకాయ మమలం నిర్వాణ సంధాయినం
శాంతం నిత్యమనామయం శివకరం శ్రీరామచంద్రంభజే."

ఇవి గాక మడికి సింగనార్యుఁడు "సకలనీతిసమ్మత" మను నీతిశాస్త్రమును రచియించెను. సకలనీతిసమ్మతమును శ్రీమానవల్లి రామకృష్ణకవిగారు ప్రచురించినట్లు తెలియుచున్నది, దీనిలోనికొన్ని పద్యములను కీర్తిశేషులైన శ్రీవేటూరి ప్రభాకర శాస్త్రిగారు, ఈగ్రంథాలయపు తరపున మద్రాసు ప్రభుత్వసహాయముచేఁ బ్రచురింపఁ బడిన "ఆంధ్రకామందుకము" యొక్క వీరికలో నుదహరించి యున్నారు.

ఈ విధముగా సంస్కృతాంధ్రములందసాధారణ పాండిత్యము కలవాఁడును, నీతి వేదాంతశాస్త్రములందభిరుచి కలవాఁడును, మహాకవియునగు మడికి సింగనార్యుని ప్రభావంతమైన అమృతవాహినియగు లేఖిని పండిత పామర రంజకమగు ద్విపదలచే భక్తజనమందారమగు భాగవత దశమస్కంధమును రచించి, ఆంధ్ర సారస్వతమునకు మహత్తరమగు సేవ యొనరించినది !

—: పరిష్కరణ—కథాభాగము :—

తంజావూరు సరస్వతీమహల్ లైబ్రరి నెం 150 తాళ పత్రప్రతి, ఈ పరిష్కరణకు మాతృకయై యున్నది. ఇట్టి ప్రతిగాని, ఇంతోధికప్రతిగాని వేఱె యెచ్చటను లేనందున నేను గావించిన సంస్కరణము పూర్తిగా నీతాళపత్ర ప్రతిపైననే యాధారపడి యున్నది. దీనియందు 180 తాళపత్రములున్నవి. ప్రాత సుమారుగా నున్నను, తప్పులు విశేషములుగా దొర్లియున్నవి. అక్రూరుఁడు శ్రీకృష్ణభగవానుని స్తుతించు ఘట్టమునుండి యారంభమగుచున్నది. మొదటి నాలుగు పత్రములు కీట దష్టములు: ఆక్షరముల యాకారము బొత్తిగానశించియున్నది.

కవి భాగవత దశమస్కంధము యొక్క పూర్వోత్తర భాగములను కాండ సంజ్ఞలతో విభజించుకొని యున్నాఁడు. దశమస్కంధపూర్వభాగము కంసుఁడు తన చెల్లెలు దేవకిని వసుదేవునితోఁ గలిపి రథారూఢులఁజేసి మంగళతూర్యనినాదవైభవములతో భర్తృగృహమునకుఁ దానే సారథియై రథమును నడుపుటతో నారంభించుచున్నది. తరువాతి కథయగు నాకాశవాణి కథనము, శ్రీకృష్ణావతార ఘట్టము, నందగోపుని యింట శ్రీకృష్ణుని

బాల్యము, పూతనాదిరాక్షసమథనము మొదలగు వాని నన్నిటిని నొక కాండములో కవి రచించి యుండునని నాయూహ. ఆ కాండము దురదృష్టవశముచే ఖిలమైపోయి యుండునని తలంచెదను. ప్రస్తుత పరిష్కరణ ప్రతి రెండవకాండమగు మధురాకాండముతో ప్రారంభమగుచున్నది. ఇది జరాసంధుని రెండవమారు దండ యాత్ర కథతో నంతమొందుచున్నది. ఈ కాండము యొక్క మొదటిభాగము కొంతలుప్తమై పోయినది.

కల్యాణ జగదభిరక్షకాండములలో నుత్తరభాగ కథలు చెప్పఁ బడినవి. శ్రీకృష్ణుని వివాహములు, ఈ కాండలయందు వర్ణింపఁ బడినవి. జగదభిరక్షకాండము శిశుపాల వధతో నిలిచిపోయినది. ఇఁక నుత్తర భాగకథలగు సాల్వమథనము, దంతవక్త్రసంహారము, కుచేలోపాఖ్యానము, సుభద్రా పరిణయము మొదలగునవి వివరించుచు మఱియొక కాండమును గూడ కవి రచియించియే యున్నాఁడని నాదృఢాభిప్రాయము. దుర్భాగ్యవశముచే నదియు మనకులభింపలేదు. " అని సకలజన సమ్మతంబుగా నుపక్రమించి భాగవత దశమ స్కంధంబును దెనుఁగున రచియించి యిచ్చి.....అని వాసిష్ఠ రామాయణములో వ్రాసి యుద్ఘాటించిన మడికి సింగనార్యుఁడు కొంతభాగమునే వ్రాసినాఁడని చెప్పుట యుక్తమగునా!

కొన్నిచోట్ల గ్రంథాంతరమందు ద్విపదలలో నేకపాదము లున్నవి. ఇవి గ్రంథపాతములేమో యని మొదట నేను శంకించితిని. కాని పరిశీలించి చూచినప్పుడు అన్వయము చెడకుండ కథాభాగము నడుచుచున్నందున నా యేకపాద ద్విపదలనట్లే పూర్తి ద్విపదల క్రిందనే లెక్కించి వేసితిని. ఇట్టి లుప్తపాదములు కల శ్లోక భాగములు పూర్వగ్రంథములలోఁ బెక్కులుండుట సహజమే.

విజ్ఞాననిధియగు మహాకవి సింగనార్యుని విరచితమైన దీనిని పరిష్కరించుటలో నాయల్పీయమగు బుద్ధిని సాధ్యమైనంతవఱకు నరికట్టి మిక్కిలి శ్రద్ధగానే యుపయోగించితిని. యుక్తికందు బాటులో నున్నట్టి కొన్నిలుప్త భాగములను బూరించి కుండలీ కరణముగావించి పాఠకులకుఁ జూపి యున్నాను. ప్రాయసకాని ప్రమాదముచే నేర్పడిన గణభంగములను సవరించితిని. ఈ సవరణ కవిహృదయమునకు భంగముండదని విమర్శన జ్ఞానముతోనే చేయఁ బడినదని మనవి చేసుకొనుచున్నాను. అన్వయము సరిగాకాని కొన్ని ద్విపదభాగములను సరిదిద్దిన పూర్తిగా క్రొత్తరూపము సిద్ధించునని తోచిన చోట్ల యథా మాతృకముగానే విడిచి వేసితిని.

బురదలో మాణిక్యమువలె, గుణగ్రాహకుల దృష్టికి మఱుఁగుపడి, ఈ ద్విపదకావ్యము సరస్వతీమహల్ లైబ్రరి అల మారలలోఁ బడియుండినది. దాని యునికిని, శ్రేష్ఠతను నాకెఱుక పఱచినవారు మన్మిత్రులును, బహుగ్రంథ దర్శకులును, విద్యా నిధులును నగు బ్రహ్మశ్రీ నిడదవోలు వెంకటరావుగారు M. A. (Head of the Telugu Department Madras University) వారికి నా మనఃపూర్వకమైన కృతజ్ఞతాభివందనము లర్పించు కొనుచున్నాఁడను.

—: రచన :—

శ్రీమద్భాగవతములో రసవంతమైనభాగము దశమస్కంధము. దీనిని సంగ్రహించి తెనుఁగు చేయుటలో మడికి సింగనార్యుఁడు కవితాశక్తితో పాటు విషయములను బెంచిదో, క్లుప్తపఱచిదో ఘట్టములను బ్రతిపాదించుటలోఁ దన విమర్శనా జ్ఞానమును జూపి యున్నాఁడు.

తెనుఁగు సారస్వతరథ మొక్కొక్కశతాబ్దము. నం
దొక్కొక్క పోకడను గల్గి సాగినది. నన్నయాదుల కాలము
పా్రయికముగా సంస్కృతములోని పురాణేతి హాసములను దెనుంగు
భాషలో పా్రచారమునకుఁ దీసుకొని వచ్చునదిగానుండెను. పెద్దనా
దుల కాలమందు దెనుఁగు సారస్వతముయొక్క పోకడ మారినది.
ఒక చిన్న కథా వస్తువును దీసుకొని పెంచి వన్నెలు చిన్నెలు
దిద్ది స్వతంత్రముగాఁ బ్రబంధ రచన యాకాలమందు సాగినది.
తరువాతికాలపు కవులు రెండువిధములైన పోకడలను ననుసరించుట
లోనే నిమగ్నులైయుండిరి. పా్రతిభావంతులగు మహాకవులందఱును
భాషాంతరీకరణము నందును, శృంగారాది వర్ణనలయందును
నిమగ్నులై తమ యమూల్యమైన భాషాజ్ఞానమును గవితాశక్తిని
చెక్కడపు పనులతో నగిషీకూర్చిన చక్కని పెట్టెలలో నిమడ్చి
బంధించిరేకాని స్వేచ్ఛగా నడుచుటకవకా శమిచ్చినవారు కారైరి!
వారు తమతమ నాయకానాయికల వర్ణనలయందు చాతుర్యమును
జూపుటలోఁ గన్పఱచిన కవితా శక్తిని ఆయాయీకాలములందుం
డిన దేశీయ జీవన పా్రతిపాదకములగు విషయములందఁ గన్పఱచి
యుండినచో నాంధ్రభాషాయోష సర్వాంగ సుందరియై యుండును
గదా! ఈ విషయములో నన్నయాదుల భాషాయుగమే కొంత
మెఱుఁగని నాస్వాభిపా్రయము. ఏలనన· భారతభాషాంతరీకరణము
తెనుఁగు జాతీయ కవిత్వమును బోషించుటయే గాక మానవ జీవిత
మున కావశ్యకములగు యనేక యుపాఖ్యానములతోఁ జదువుచున్న
కొలఁది చదువ వలయునని యాశక్తిని గల్గించునదిగానున్నది.

మడికి సింగనార్యుఁడు నన్నయాదులయొక్క పోకడ ప్రధాన
ముగాఁ గల్గినక విసత్తముఁడు. ఇతఁడు నన్నయ తిక్కనలఁ దక్క
నెవరిని స్తుతి యొనరించినవాఁడు కాఁడు.

గీ॥ వ్యాసవాల్మీకశుకకాళిదాసబాణ
హర్షణాదుల నాధ్యుల నాత్మనిలిపి
సకలభాషారసజ్ఞుల సముల నన్న
పార్య తిక్కన కవీందు్రల సభినుతింతు.

(వాసిష్ఠ రామాయణము)

తెనుఁగు జాతీయ కవిత్వమును బాగుగాఁ బోషించి, దీర్ఘములగు సంస్కృత సమాసములను దొర్లించి విసువుఁ బుట్టించక భాగవత దశమస్కంధ రచన యింపుఁ గల్గించునై యున్నదన్నచో సత్య దూరము కాదు. కవి స్వాభిమానము కలవాఁడు. తన శక్తిని బాగుగాఁ గుర్తెఱిఁగిన వాఁడు.

క॥ ఆపరమేశ్వర మకుట
వ్యాపిత గంగాప్రవాహ కవితా స
ల్లాపుఁడగు మడికి సింగనఁ
జేపట్టక కీర్తిగలదె శ్రీమంతునకున్.

(పద్మపురాణము)

కవి గొప్ప భక్తుఁడు, వేదాంత శాస్త్రమందభిరుచి కలవాఁడు. కాఁబట్టి సాక్షాత్ లక్ష్మీదేవి యవతారమగు రుక్మిణిని వర్ణించు సందర్భమునందు స్తోత్రసాహిత్య ఛక్కని పాదాదికేశాంత వర్ణన జేసి యున్నాఁడు

ద్వి॥ "ఉచ్చిత పండ్లతో నుల్లసంబాడు
నచ్చపలాక్షికి నంగుష్ఠచయము ;
పదనఖద్యుతుల నుపచరించు నెలపుఁ
గదియ మాక్తికములుఁ గట్టి నట్లుండు ;

తనరు గచ్చప నిధిద్వయ మింతి పాద
వనజాతముల మీఁద వాలెనో యనఁగ;
గమనజాడ్యము శుభాకరమును నగుచుఁ
గమనీయలీల మీఁగాళ్లొప్పు సతికి;
పగడంపుఁ దీగల పంక్తులో యనఁగ
మగువకు నొప్పారు మడిమల తీరు;
....."

(ద్వి॥ భా॥ పుట 72)

విష్ణు శక్తియగు రుక్మిణీదేవి వర్ణనము శ్రీకృష్ణుని వద్దకు దూతగా వెళ్ళిన బ్రాహ్మణుని నోట నుండి వచ్చునప్పుడుచితజ్ఞుఁడగు కవి చూపిన మర్యాదను, బ్రాహ్మణుఁడు రుక్మిణీదేవి యొక్కయభిప్రాయమును రసికాగ్రేశరుఁడగు శ్రీకృష్ణుని యెదుట ప్రతిపాదించిన నేర్చును గమనింపుడు.

ద్వి॥ "అనఘాత్మ! భీష్మకుండను విదర్భేశు
తనయ రుక్మిణియను ధవళాయతాక్షి
తనుమధ్య యుత్పుల్ల తామరసాక్షి
గరుడ కిన్నర యక్షగంధర్వసతులు
దొరయలేరా యింతితో నీదుఁబోల్ప;
దేవర సౌభాగ్య దివ్యవర్తనలు
వావిరి జనులెల్ల వర్ణింపుచుండ
విని పుష్పధన్వాని విషమబాణములు
యనవొందఁ దనువున నట నాటుటయును
జిత్తంబులో నీదు చెలువైన మూర్తి
చిత్తరు వొత్తిన చెలువంబుఁ దోఁపఁ
జింతించు వెఱఁగందు చేష్టలు మఱచు

నంతకంతకు నిన్ను నభిమతి నేయు
విరహాగ్ని శిఖఁ గ్రాఁగు వెలవెల నగుచు
మరులెత్తినట్లు పల్మరు చిన్నఁబోవు
నీభంగి నున్న యీ యిభరాజ గమనఁ
బ్రాభవంబునఁ జ్రైద్యపతి పెండ్లియాడ
నెల్లుండి చనుదెంచు నెటేఁగి యీయింతి
యెల్ల విధంబుల నిది నీకుఁ జెప్పి
పుత్తేర వచ్చితిఁ బుండరీకాక్ష!
చిత్తంబులో నొండు చింతింప నేల
ఆభామ నిజభార్యయై యుండునట్టి
సౌభాగ్య మెనరికి సమకూరు? నీవు
నారుక్మిణిబ్బంగి నాసలు నేయు
కారుణ్యమార్తివి కమలాక్ష! నిన్నుఁ
గడసి నీదరహాస కౌముదిఁ గ్రోల
ముదిత నేత్ర చరోరములు చేరఁగోరు
నలవడి నీపర్యాణాంబువులోవఁ
గలకంఠి చాతకి కడువేడ్క నేయు
నీవెటులైనను నేచిన వేడ్క
నావెలందుక నేలుటది నీకు నొప్పు;
నిను నమ్మియుండిన నెలఁతుక నొకఁడు
కొనిపోవగాఁ జూడఁగూడునే నీకు?"

మొదట శ్రీరుక్మిణి యొక్క నామ వంశాదికమును జెప్పి యా దవాన్వయవంశమణియగు శ్రీకృష్ణుని వరించుటకుఁ దగిన యోగ్యతను నిరూపించెను. తరువాత దక్షిణనాయకుఁడైన శ్రీకృష్ణుని చిత్తము నాకర్షించుటకై యువజనాకర్షకములైన తను

మధ్యత్వము, యుత్పల్ల తామరసాక్షులు, దేవకన్యలతో గూడ నీడుఁ బోల్పగారాని లావణ్యము మృదువుగాను క్లుప్తముగాను నాటు నట్లు వాక్రుచ్చెను. పిమ్మట సమస్తగుణగణములతో విరాజిల్లు శ్రీకృష్ణునియందు ఆమెకున్న మోహాపాశమును వివరించెను. శ్రీకృష్ణుని విరోధి యామెను బెండ్లాడ నిశ్చయమైనందున దన రాకకు ముఖ్యకారణమని నొక్కి చెప్పెను. కొసకు "ఆభామ నిజభార్యయై యుండునట్టి సౌభాగ్య మెవరికి సమకూరు"? అని ప్రశ్నించి శ్రీకృష్ణుని యుత్సాహమును రేకెత్తించెను. చూచితిరా కవి చాతుర్యము! చాతుర్యముతోపాటు కవితాధార మిట్టి పల్లములు లేని నడకతో సొంపుగా సాగెడు తీరును గమనింపుడు!

అదే సందర్భమందుఁ బోతనార్యుని వర్ణన యించుక గమనింపుము.

సీ॥ "పల్లవవైభవాస్పదములగు పదములు
కనకరంభాతిరస్కారు లూరు
లరుణప్రభా మనోహరములు గరములు
కంబు సౌందర్యమంగళము గళము
మహితభావాభావ మధ్యంబు మధ్యంబు
చక్కురుత్సవదాయి చన్నుదోయి
పరిహసితార్ధేందు పటలంబు నిటలంబు
జితమత్త మధుకర శ్రేణి వేణి
భావజాశుగముల ప్రాపులు చూపులు
గుసుమకరుని వింటి కొమలు బొమలు
చిత్తతోషణములు చెలువ భాషణములు
జలజనయనముఖము చంద్రసుఖము."

వెలలేని యీపద్యరత్నము నెంతకొనియాడినను దనివి తీరనిది. కాని స్థానము చెడి శోభింప లేకున్నది. దూత్యముఁ జేయఁబోయిన బ్రాహ్మణుఁడిట్లు వర్ణించుట సందర్భోచితము కాఁజాలదు. ఈ సందర్భమునందు సింగనార్యుని రచనయే స్వాభావికమై యింపును గూర్చునదిగా నున్నది

సౌధవర్ణన, ఋతువర్ణన, యుద్ధవర్ణన మొదలగునవి కవి చాలచోట్ల చేసియున్నాఁడు. ప్రబంధములలోఁ విసుగు పుట్టించు ఘట్టములిట్టి వర్ణనాడంబరములే యగును. అయినను జతురుఁడగు నీకవి పాఠకులకా భాగములందు వినోదమునే కలిగించి చరితార్థుఁడయ్యెను. మచ్చునకు కొన్ని యెత్తి చూపించుచున్నాను.

పురస్త్రీలు శ్రీకృష్ణబలరాములను జూచి వారిలో వారు మాట్లాడు కొనుటను దిలకింపుడు.

"ఈతఁడే, ఎలనాగ! ఇసుమంత నాఁడు
పూతన (పాలిచ్చి) పొరిఁగొన్నవాఁడ,
"సకియరో! ఈతఁడే శకటమై వచ్చు
పగిలి దానవుఁ దుగ్గిపడఁ దన్నినాఁడు.
ముద్దియ! ఈతఁడే మొగి ఓలుఁ ద్రోచి
(మద్దియలు) డీపిన మహానీయ యశుఁడు
అక్కరో! ఈతఁడే యఘదైత్యుఁ జీరి
కొక్కెర రక్కసుఁ గూల్చిన వాఁడు.
గోవర్ధనముఁ గేల గొడుగుగాఁబట్టి
(గోవుల దేర్చిన గోవిందుఁ డితఁడె.
కొమ్మ! ఈతఁడే పిల్లగ్రోవూది బ్రేతఁ
గొమ్మల గడువెట్టిఁ గొలిపిన వాఁడు."

కవి శ్రీకృష్ణుఁడు బలరాముని తోఁ గలసి కంసుని కొలువు కూట ములో ప్రవేశించు సందర్భమున, శ్రీకృష్ణుని స్వరూపమును గుణగణములతోసహా పాఠకుల కంటిముందటి నెంత మనోహరముగాఁ జిత్రించుచున్నాఁడో చూడుడు !

"కరిమదరక పంకములచే మేన
దొరగెడు ఘర్మ బిందువులును నరయ
హరిమేను చిత్రవనాంబుద మనఁగ
నరుదారఁ జూపట్టె నందంద చూడ ;
గజదంతములుఁదాను కామపాలుండు
భుజశిఖరంబులఁ బొలువొందఁ దాల్చి
దారుణతర దండధరయుగ్మమనఁగ
గౌరత మల్లరంగము సొచ్చి నిలువఁ
గోరి మల్లులకెల్ల కులిశమై, ప్రజకు
ధారుణి నాథుఁడై, తల్లిదండ్రులకుఁ
బసి బాలుఁడై యెప్పు, పంకజాక్షులకు
నసమాస్త్రుఁడై, వల్లవాళికి నెల్లఁ
బరమాపుఁడై, యతిప్రతతికి నెల్లఁ
బరతత్త్వమూర్తియై, బంధు సంతతికి
దైవమై, రౌహిణీతనయుఁడు దాను
నావిష్ణుఁడరుదెంచె నందఱుఁ జూడ."

శ్రీకృష్ణుని రూపును వర్ణించు కొన్ని ద్విపదలు చిత్రకారుల కుంచెకు రసాయనమై ప్రోత్సాహమును గల్గించునదిగా నుండుట జూడుడు !

"నల్లని మేనున్నతమైన యురము
దెల్లదమ్ముల మించు తెలి గన్నుగవయు
నెరిజడ చొల్లెము నిటల రేఖయును
జిరునవ్వు మోమును జేత వేణువును
పాయక జగిమించు పసిఁడి చేలయును
దలఁబురి పెనవు కడంబ మంజరియు
ధళధళ వెలిఁగెడు దంతధీధితియుఁ
గలరూపు మోమున గట్టినట్లుండు."

ఈ విధముగా వివిధమైన మనోహరవర్ణనలతోను, ఇంపును గూర్చు స్వభావోక్తులతోను, చక్కని తెనుఁగు నడకతోను, నాతిదీర్ఘ ములగు మధురమైన సమాసములతోను శ్రీకృష్ణుని చరిత్ర ద్విపద బద్ధముఁ గావించి మహాకవియగు మడికి సింగనార్యుఁడు భాగవత దశమ స్కంధమును మాట్లాడు చలన చిత్రముభంగి పాఠకుల దృష్టి పథమునకుఁ బ్రదర్శించి ధన్యుఁడయ్యెను !

—: కొన్ని వ్యాకరణాంశములు :—

1. సంధి :—" పరిమార్చినతఁడు " " రుక్మిణిబ్బంగి " ఇత్యాది సంధిరూపములకడక్కడ కన్పడుచున్నవి. ఇట్టిసంధులు భాషలోవిరళములు. మహాకవుల సమ్మతములే. " తామర సనేత్రలిండ్లు " " మా భక్తులొద్ద " " ఇతరులిండ్లు " ఇట్టి ప్రయోగముల నేకములున్నవి.

2. " హరుషనిర్భర చిత్తుఁడై పలికెనతఁడు" ఇచ్చట "హర్ష" అనుపదమును విడదీసి " హరుష " అని ప్రాసకొఱకు ప్రయోగింపఁ బడియున్నది.

అప్పకవివంటి లాక్షణికుఁడు మడికి సింగనార్య కృతమగు వాసిష్ఠరామాయణములోని రెండు పద్యములను "అప్పకవీయ" ములో నుదహరించి యున్నాఁడు.

—: ముగింపు :—

సరస్వతీమహల్ లైబ్రరిలోని తెనుఁగు వ్రాతప్రతుల సంఖ్య సుమారు 816 ఉన్నవి. ఇవి తంజావూరాంధ్ర నాయక రాజుల కాలమునుండి వచ్చుచున్నవి. నాయకుల పరిపాలన కాలము 1535—1675 వఱకు సాగినది. తరువాత మహారాష్ట్ర రాజులు తంజావూరును బరిపాలించిరి. నాయక రాజులలో "రఘునాథ నాయకుఁడు", అతని కుమారుఁడు "విజయరాఘవ నాయకుఁడు" ఈ యిద్దఱును తంజావూరాంధ్ర సాహిత్యమునకు జీవగఱ్ఱలై యుండిరి. స్వయముగా గూడ అనేక గ్రంథములను విరచించిన ప్రజ్ఞానిధులు వారు. మహారాష్ట్ర రాజులలో గూడ తెనుఁగు సాహిత్యము కొనసాగినదే కాని మొరడు పోలేదు. మహారాష్ట్ర రాజులైన ఏకోజి, శాహ మహారాజులు స్వయముగా తెనుఁగు ప్రబంధములను వ్రాసిన మేధావులు. లైబ్రరిలోని తెనుఁగు గ్రంథములను ఈక్రింది విధముగా విభజింపవచ్చును.

(1) పద్యకావ్యములు
(2) ద్విపదకావ్యములు
(3) శతకములు
(4) దండకములు
(5) గానములు
(6) నాటకములు (యక్షగానములు)

(7) వచన కావ్యములు
(8) శాస్త్రసాహిత్యము
(9) వివిధగ్రంథములు.

మద్రాసు ప్రభుత్వము వారు స్వతంత్రమును బొందిన హిందూదేశ పురోభివృద్ధికి విజ్ఞానము ప్రధానాంశముగా గమనించి పైలైబ్రరిలోని తెనుఁగు శాఖకు సంబంధించిన పుస్తకములను గొన్నింటిని బ్రీచురించి, ఆంధ్రసాహిత్యమునకు మహోపకారమును జేయుటకు పూనుకొని యున్నారు. ఈ విషయమందు మద్రాసు ప్రభుత్వము వారు చూపిన శ్రద్ధకు ఆంధ్రలోకము మనఃపూర్వకమైన ధన్యవాదములు సమర్పించుకొనుటలో వెనుకంజ వేయదు. ఈ చిన్న సేవను జేయు సందర్భమును నాకిచ్చి భాగవతదశమ స్కంధము యొక్క పరిష్కరణ భారమును నాకొసంగిన సరస్వతీమహల్ లైబ్రరి గౌరవకార్యదర్శి శ్రీయుతులు యస్. గోపాలన్ బి.ఏ., బి.ఎల్., గారికి నాకృతజ్ఞతాభివందనములను సమర్పించుకొనుచున్నాను.

మా సరస్వతీమహల్ లైబ్రరి విమర్శనశాఖా నిర్వాహకులును, బహుగ్రంథ దర్శిలును, సర్వతోముఖ పాండిత్యమును గల శ్రీయుతులు కే. వాసుదేవ శాస్త్రిగారు నాకన్నివిధములుగా ప్రోత్సాహము నొసంగి నాయుద్యమము కొనసాగుటకు సహాయమొనరించిరి. వారికి నా మనఃపూర్వకమైన కృతజ్ఞతాభివందనము లర్పించుకొనుచున్నాను.

నాకన్ని విధములను జేదోడు వాదోడుగానుండి సహాయమొనర్చిన మన్మిత్రులు శ్రీయుతులు విఠలదేవరని సుందరశర్మగారికి నాకృతజ్ఞతాభివందనములను నివేదించుకొనుచున్నాను. తాళపత్ర

ప్రతి గ్రంథమును శ్రమను బాటించక శ్రద్ధగా వ్రాసి యిచ్చిన లైబ్రరి తెనుఁగు లేఖకుఁడు చిరంజీవి యగు. విశ్వనాథునకు నా యాశీర్వాదపూర్వకమైన ధన్యవాదములు. ఈ చిన్న పొత్తమును సకాలమందు తగువిధముగా ముద్రణ చేసిన "అముదనిలయం" ముద్రణాలయమువారికి నా ధన్యవాదములను సమర్పించుకొనుచున్నాను.

ఈ యుపోద్ఘాతారంభము మా కులమునకు పరమగురువులగు శ్రీరమణ మహర్షులవారికి నమస్కృతులతో ప్రారంభించినది. నాజనకులును, గురువును దైవమునగు శ్రీ వాసిష్ఠ కావ్యకంఠ గణపతి మునులవారిని స్మరించుటతోపాటు శ్రీకృష్ణభగవానుని పై వారు సెలవిచ్చిన శ్లోకముతో నీ యుపోద్ఘాతమును ముగించుచున్నాను.

శ్లో॥ భూమిభర వారణాయ యోయదుపుంభూ ద్విభు
ర్విస్మయం శిశోశ్చ యస్య చేష్టితాని తేనిరే
శర్మవః స పూరుషో రథాంగమాయుధం దధ
త్కర్మయోగదేశికః కరోతు పార్థసారథిః.

సరస్వతీమహల్ లైబ్రరి
తంజావూరు. 7-12-50.

వాసిష్ఠ, ఆ. మహాదేవశాస్త్రి.

ఉపోద్ఘాతానుబంధము.

క్రీ. శ. 1948 వ వత్సరమునందు జరిగిన భాగవత ముద్రణమునకు విద్వాన్ రత్న శ్రీ నిడదవోలు వెంకటరావుగారు M. A (Senior Lecturer and the Head of the Telugu Department, Madras University.) వ్రాసిన పీఠికలో "భాగవతానువాదములు" అను శీర్షికలో నుదాహరింపఁబడిన ద్విపదభాగవతముల పట్టిక నీక్రింద నుదాహరించుచున్నాను. చిత్తగింపుడు.

1. పంచదొండు స్కంధములు (సంపూర్ణము) తరిగొండ వెంగమాంబ (అముద్రి)

2. మొదటి నాలుగు స్కంధములు – తేకుమళ్ళ రంగశాయి (అము)

3. దశమ స్కంధము (ప్రస్తుతపరిష్కరణము) – ముడికి సింగన.

4. ,, రత్నాకరము గోపాలకృష్ణకవి (అము)

5. రుక్మిణీకల్యాణము – చెన్నయ (అము)

పరిష్కర్త

ద్వి॥ భా॥

XXVI
1888

విషయ సూచిక.

—: మధురాకాండము :—

	పుట.
అక్రూరుఁడు శ్రీకృష్ణుని స్తుతియించుట	1
శ్రీహరి అక్రూరుని కంసునికడకుఁ బంపుట	2
శ్రీకృష్ణుఁడును బలరాముఁడును మధురాపురికేతెంచుట ...	2
పురస్త్రీలు శ్రీకృష్ణ బలరాములఁజూచి వర్ణించుట ...	3
శ్రీకృష్ణుఁడు రజకుని రూపుమాపుట	4
శ్రీకృష్ణుఁడు అన్నుపచరించిన పట్టుశాలిననుగ్రహించుట ...	5
శ్రీకృష్ణుఁడు సుదాముఁడను పుష్పలావికుని యనుగ్రహించుట	6
శ్రీకృష్ణుఁడు కుబ్జకు మంచిరూపమునిచ్చి యనుగ్రహించుట	7
శ్రీకృష్ణుఁడు కంసుని మహాధనువును విఱుచుట ...	8
కంసుఁడు శ్రీకృష్ణునిచేఁ దన ధనుర్భంగమును విని విచారించుట	9
శ్రీకృష్ణుఁడు కంసుని పంపున నేతెంచిన రక్కసుల రూపడరించుట	9
కంసుఁడు దుర్నిమిత్తములను జూచి బెగడుట ...	10
కంసుఁడు కొలువుకూటమందు శ్రీకృష్ణబలరాముల రాకను ఎదురు చూచుట	11
కొలువునకు ముష్టికచాణూరు లేతెంచుట	12
శ్రీకృష్ణునిపై మావటీఁడు మదగజమును బురికొల్పుట ...	12

పుట.

శ్రీకృష్ణుఁడు మదగజమును సంహరించుట ... 13

శ్రీకృష్ణుడు కొల్వుకూటమును బ్రవేశించుట ... 15

కంసుఁడు చాణూర ముష్టికులను శ్రీకృష్ణునిపైఁ బోరఁబంపుట 16

ముష్టికచాణూరులు బలరామకృష్ణుల నధిక్షేపించుట ... 17

శ్రీకృష్ణుఁడు హేళనగా జాణూరునకు బదులు చెప్పుట ... 18

శ్రీకృష్ణుఁడు చాణూరునితో మల్లయుద్ధముఁ జేయుట ... 18

బలరాముఁడు ముష్టికునితో మల్లయుద్ధముఁ జేయుట ... 19

శ్రీకృష్ణబలరాములఁగాంచి పౌరులు శోకించుట ... 20

శ్రీకృష్ణుఁడు చాణూరుని జంపుట 20

బలరాముఁడు ముష్టికుని జంపుట 21

కంసుఁడు ముష్టికచాణూరులు మడియుటఁజూచి తన సేనా
పతులతోఁ బలుకుట 22

శ్రీకృష్ణుఁడు కోపించి కంసునిపై లంఘించి యీడ్చి చంపుట 22

కంసుని మరణముఁ గని దేవతలు హర్షించుట ... 23

కంసుని స్త్రీలు తమపతి మరణమునకు విలపించుట ... 23

శ్రీకృష్ణుఁడు కారాగృహమునుండి దేవకీవసుదేవులను
విడిపించుట 24

శ్రీకృష్ణుఁడు తల్లిదండ్రులఁజూచి చింతించుట ... 25

శ్రీకృష్ణుఁడు ఉగ్రసేనుని రాజ్యభారమును వహింపఁజెప్పుట ... 26

శ్రీకృష్ణుఁడు నందునికడకు వచ్చుట 27

శ్రీకృష్ణుఁడు తనగురువగు గర్గ్యునివద్ద విద్యల నభ్యసించుట ... 28

శ్రీకృష్ణుఁడు గర్గ్యుని గురుదక్షిణఁ గోరుమనుట ... 28

ప్రభాసతీర్థమందు మునిఁగి చనిపోయిన కుమారుని తెచ్చి
పెట్టుమని శ్రీకృష్ణుని గర్గ్యుఁడు కోరుట 29

పుట.

శ్రీకృష్ణుని సముద్రుఁడు పూజించి వచ్చినపనిఁ దెలియఁ
జెప్పుమనుట 29

శ్రీకృష్ణుఁడు యమలోకమునకు వెళ్ళి గురుపుత్రుని
యసువులను దెచ్చుట 30

శ్రీకృష్ణుఁడు ఉద్ధవుని మందకుఁ బుచ్చుట 31

నందుఁడు ఉద్ధవుని పూజించి శ్రీకృష్ణుని వృత్తాంతము
నడుగుట 32

ఉద్ధవుఁడు శ్రీకృష్ణుని గుఱించి యశోదానందులకుఁజెప్పుట ... 33

ఉద్ధవుఁడు వ్రేతలఁ గన్గొనుట 34

విరహార్తలగు గోపభామినులు ఉద్ధవునిఁజూచి పలుకుట ... 35

గోపికల విరహము 35

ఉద్ధవుఁడు గోపికల నూరార్చుట 36

గోపికలు శ్రీకృష్ణుని రూపును జేష్టలును వర్ణించుట ... 37

ఉద్ధవుఁడు గోపికల మాటలను విని వారిపుణ్యమున్గై
మెచ్చుకొనుట 39

ఉద్ధవుఁడు మధురా నగరికి మరలుట 39

శ్రీకృష్ణుఁడు కుబ్జ యభీష్టమును నెరవేర్చుట ... 40

శ్రీకృష్ణుఁడు అక్రూరుని మందిరమునకు జనుట ... 40

అక్రూరుఁడు శ్రీకృష్ణుని స్తుతియించుట 40

శ్రీకృష్ణుఁడు అక్రూరుని పాండవుల సీమము నరయుటకై
హస్తినాపురికిఁ బుత్తెంచుట 41

అక్రూరుఁడు హస్తినాపురిఁ బ్రవేశించుట 43

అక్రూరుఁడు విదురునియింట విడియుట 43

అక్రూరుఁడు కుంతీదేవిని గాంచి కుశలప్రశ్న గావించుట ... 44

వుట.

అక్రూరునితోఁ గుంతి తన కష్టములను జెప్పుట ... 45
అక్రూరుఁడు కుంభజాదుల యిండ్లకుఁ జనుట ... 46
అక్రూరుఁడు ధృతరాష్ట్రునకు హితోక్తులనుడువుట ... 46
కంసునిభార్యలు మగధేశుని వద్ద మొఱయిడుట ... 47
మగధేశుఁడు యాదవులపై దండెత్తుట 48
యాదవమాగధుల యుద్ధము 48
శ్రీకృష్ణబలరాముల యుద్ధవర్ణన 51
తనసైన్యముయొక్క పాటును జూచి జరాసంధుఁడు
విజృంభించుట 52
కట్టువడిన జరాసంధుని శ్రీకృష్ణుఁడు దయచే విడిలి వుచ్చుట... 53
నారదుని ప్రోత్సాహముచే కాలయవనుఁడు సైన్యముతో
జరాసంధునకు సహాయుఁడై వచ్చుట 54
జరాసంధ కాలయవనుల దాడినిఁజూచి శ్రీకృష్ణుఁడు
క్రొత్తపట్టణమును నిర్మించుట 55
శ్రీకృష్ణుఁడొంటరిగా కాలయవనుని కడకుఁ జనుట ... 56
శ్రీకృష్ణుఁడు వెంటఁ దఱుముచున్న కాలయవనుఁడు
చూచుచుండగా నొక కొండగుహాను బ్రవేశించుట ... 56
శ్రీకృష్ణుఁడను భ్రాంతిచే కాలయవనుఁడు ముచికుందుని
లేపుట 57
ముచికుందుని వృత్తాంతము 57
ముచికుందుఁడు శ్రీకృష్ణునిఁ గాంచుట 58
శ్రీకృష్ణుఁడు ముచికుందునకుఁ దన వృత్తాంతము నెఱుఁగఁ
జెప్పుట 59
శ్రీకృష్ణుఁడు ముచికుందునకు వరము ప్రసాదించుట ... 60

పుట.

మరల జరాసంధుఁడు శ్రీకృష్ణునిపై దండెత్తుట 61

హర్షాచలముపై నెక్కిన బలరామకృష్ణులను జూచి
జరాసంధుఁడు కొండకు నిప్పంటించుట 61

బలరామకృష్ణులు నిప్పులోమాడిరని తలంచి జరాసం
ధుఁడు మఱలిపోవుట 62

—: కల్యాణకాండము :—

విదర్భరాజు తనకుమార్తె రుక్మిణిని శిశుపాలునకిచ్చుటకుఁ
దీర్మానించుట 64

రుక్మిణీదేవి తనపురోహితుని శ్రీకృష్ణుని వద్దకు పంపుట ... 64

పురోహితుఁడు శ్రీకృష్ణుని వద్దకు వెళ్లి రుక్మిణి ప్రేమను
రూపును వర్ణించుట 66

శ్రీకృష్ణుఁడు రుక్మిణినిఁగాపాడి వరించుట కొప్పుకొనుట ... 68

శ్రీకృష్ణుఁడు కుండినపురికిఁ బయనమగుట 68

పౌండ్రకదంతవక్త్రాదులు కుండినపురి కేతెంచుట ... 69

రుక్మిణి శిశుపాలాదులు వచ్చుట విని హరిరాకకై పరితపించుట 70

రుక్మిణి గౌరియాలయమునకు వెడలుట 71

రుక్మిణి కృష్ణుని బతినిగాఁజేయుమని గౌరిని ప్రార్థించుట ... 75

చండికాగారము వడలి వచ్చుచు కృష్ణునిఁగానక రుక్మిణి
కలఁగుట 76

శ్రీకృష్ణుఁడు రుక్మిణిని దనరథముపై నెక్కించుకొని చనుట ... 77

పౌండ్రకాదులు శ్రీకృష్ణునిఁ దాఁకుట 77

బలరాముఁడు యుద్ధము చేయుట 78

	పుట.
శిశుపాలుఁడు క్రోధముతో హరిపైఁగవయుట ...	81
రుక్మికృష్ణుని తూలనాడుచుఁగవియుట	82
శ్రీకృష్ణుఁడు రుక్మిని ధ్వజస్తంభమునికుఁగట్టి తలగొరుగుట ...	83
రుక్మిణి తనయన్నను విడిచిపుచ్చుమని శ్రీకృష్ణునిఁ బ్రార్థించుట	84
బలరాముఁడు రుక్మిని విడిపించుట	84
శ్రీరుక్మిణీదేవి వివాహము	85
ప్రద్యుమ్నుని జననము	87
పురిటింటిలోనుండి ప్రద్యుమ్నుని శంబరుఁడపహరించుట ...	88
సముద్రములో వేయఁబడిన బాలకుని మత్స్యమొకటి మ్రింగుట	88
మాయావతి ప్రద్యుమ్నకుమారుని మక్కువతోఁ బెంచుట ...	89
మాయావతి ఆరూఢయౌవనుఁడగు ప్రద్యుమ్నుని గాంచి మోహించుట	89
శంబరప్రద్యుమ్నుల యుద్ధము	90
ప్రద్యుమ్నుఁడు సతితోఁగూడ ద్వారవతికి వచ్చుట ...	91
సత్రాజిత్తుని వృత్తాంతము	93
శ్రీకృష్ణుఁడు సత్రాజిత్తుని స్యమంతకమణిని యాచించుట ...	94
సత్రాజిత్తు ప్రసేనునకు మణినిచ్చుటయు, వాఁడు వేటకు బోవుటయు	94
సత్రాజిత్తు శ్రీకృష్ణుఁడు మణి నపహరించెనని సందేహించుట	95
శ్రీకృష్ణుఁడపవాదమును సహింపక మణిని వెతుకుటకై యడవికిఁబోవుట	96
శ్రీకృష్ణ జాంబవంతుల సమావేశము	96
శ్రీకృష్ణజాంబవంతుల యుద్ధము	96

పుట.

శ్రీకృష్ణుఁడు జాంబవతీకన్యను బరిగ్రహించుట ... 98

బిలద్వారమందుండిన పౌరులు పురమునుజేరి శ్రీకృష్ణుఁడు మడిసెనని చెప్పుట 98

సత్రాజిత్తు సత్యభామను శ్రీకృష్ణునకు భార్యగా నర్పించుట ... 100

శ్రీకృష్ణబలభద్రులు కరిపురంబునకు వెడలుట ... 100

శతధన్వుఁడు సత్రాజిత్తుని వధించి మణిని హరించుట ... 101

శ్రీకృష్ణుఁడు శతధన్వునిఁ జంపుట 101

బలరాముఁడు మిథిలానగరమునకు వెళ్లుట ; అచ్చట దుర్యోధనుండతని వద్ద గదాయుద్ధ మభ్యసించుట ... 102

అక్రూరుని వృత్తాంతము 103

అక్రూరుని శ్రీకృష్ణుఁడు పిలిపించి బుద్ధులు చెప్పి మఱల వానికే మణిని ప్రసాదించుట 104

శ్రీకృష్ణుఁడు ఇంద్రప్రస్థపురమునకు వెడలుట 105

శ్రీకృష్ణుఁడు పాండవుల క్షేమవార్తల నరయుట ... 106

శ్రీకృష్ణుఁడును బార్థుఁడును వేఁటకై వెడలుట ... 106

కాళిందీపరిణయము 108

మిత్రవిందాపరిణయము 109

సత్యాపరిణయము 110

శ్రీకృష్ణుఁడు భద్రలక్షణలను వివాహమాడుట ... 112

నరకాసురుని వృత్తాంతము 112

దేవేంద్రాదులచేఁ బ్రార్థింపఁబడి శ్రీకృష్ణుఁడు నరకునిపై డండెత్తుట 113

మురాసుర సంహారము 114

మురాసుని పుత్రులు తామ్రాదుల యుద్ధము ... 115

పుట.

నరకాసురుని యుద్ధము 116

భూదేవి తనకుమారుఁడు నరకుని చావునకై దుఃఖించుట ... 117

భూదేవి శ్రీకృష్ణుని ప్రార్థించుట 117

పదియాఱువేల గోపికలను శ్రీకృష్ణుఁడు పెండ్లియాడుట ... 118

శ్రీకృష్ణుని యమరావతీ ప్రవేశము 119

పారిజాతాపహరణము 120

ఇంద్రుఁడు శ్రీకృష్ణునితో యుద్ధముఁ జేయుట ... 121

శ్రీకృష్ణుని లీలావిహారములు 122

రుక్మిణీదేవి సౌధవర్ణనము 122

శ్రీకృష్ణునికి రుక్మిణి రాజోపచారములు గావించుట ... 123

శ్రీకృష్ణుఁడు రుక్మిణి చిత్తమును శోధించుట 124

మూర్ఛపోయిన రుక్మిణిని శ్రీకృష్ణుఁడో దార్చుట ... 125

ప్రద్యుమ్నాది కుమార జననవృత్తాంతము 126

అనిరుద్ధుని వివాహము కలహము 128

బలరాముఁడు రుక్మి జూదపుపలక నెత్తి కొట్టి చంపుట ... 130

బాణాసుర వృత్తాంతము 130

బాణాసురుఁడు శ్రీశంకరునికిఁ దనయుద్ధకాంక్ష దెలిపి
ప్రార్థించుట 131

బాణాసురపుత్రి ఉషాకన్య స్వప్నములో ననిరుద్ధునిఁగూడుట 133

ఉషాకన్య విరహము 133

చిత్రరేఖ ఉషాకన్యను సూరాహ్వచ్చుట 135

ఉషాకన్య చిత్రరేఖతోఁ దనస్వప్న వృత్తాంతముఁ జెప్పుట... 136

చిత్రరేఖ చిత్రపటము వ్రాసి ఉషాకన్యకుఁ జూపుట ... 136

చిత్రరేఖ తనమాయచే ననిరుద్ధుని యపహరించుట ... 138

పుట.

అనిరుద్ధుఁడు ఉషాకన్యతోఁ గ్రీడించుట 139

అంతఃపురవాసులు బాణాసురునకు ననిరుద్ధుని గుఱించి
తెలియపర్చుట 140

అనిరుద్ధుని నాగపాశములచే బాణాసురుఁడు బంధించుట ... 141

నారదుని చేనని రుద్ధుని యునికిఁదెలిసి శ్రీకృష్ణుఁడు
సైన్యముతో శోణితపురిని చుట్టుముట్టుట 141

దొమ్మియుద్ధము 143

ప్రద్యుమ్న గుహుల ద్వంద్వయుద్ధము 145

హలిపుష్పదత్తుల ద్వంద్వయుద్ధము 145

బాణపుత్రుఁడు సాంబునిపైఁ గవియుట 146

శ్రీకృష్ణబాణాసురల ద్వంద్వయుద్ధము 147

పినాకి శ్రీకృష్ణునితోఁ బోరాడుట 148

శీతజ్వరపీడితయై తాపజ్వరము శ్రీకృష్ణుని శరణు వేఁడుట.... 150

అంబిక శ్రీకృష్ణుని ప్రార్థించుట 151

బాణుని రెండవ యుద్ధము 152

ఉషాకల్యాణము 154

—. జగదభిరక్షకాండము :—

నృగుని శాపవృత్తాంతము 157

వసంతఋతు వర్ణనము 161

బలరాముఁడు వేల్పల్లెకు నరుదెంచుట 164

బలరాముఁడు వేల్పతలతో నెమునాతీరమందు గ్రీడించుట 165

బలరాముఁడు యమునను నాగలిచే నెత్తుట 167

యమున బలరాముని ప్రార్థించుట 167

పౌండ్రక వాసుదేవుని వృత్తాంతము 168

పుట.

పౌండ్రుఁడు దూతను శ్రీకృష్ణుని వద్దకుఁబనుచుట 169

పౌండ్రుఁడు హరిని దాఁకుట.... 170

పౌండ్రుని మరణమును గాంచి కాశిరాజు శ్రీకృష్ణునిపైఁ
గవిసి మడియుట 171

కాశిరాజకుమారుఁడు రుద్రుని వరమును బొంది కృత్తిని
బుట్టించుట 172

అగ్నిలోనుండి పుట్టిన కృత్తి శ్రీకృష్ణునిపై వెడలుట 173

శ్రీకృష్ణుఁడు సుదర్శనమును గృత్తిపై పనుచుట 174

ద్వివిదుఁడను వానరుఁడు తన చెలికాఁడగు నరకుని జంపి
నందులకుఁ బగఁబూని చెలరేఁగుట 176

బలరామ ద్వివిదుల ద్వంద్వయుద్ధము 177

సాంబుఁడు దుర్యోధనుని కుమార్తె లక్షణ నపహరించుట 179

కురువీరులందఱుఁ గూడి సాంబుని విరథునిగాఁ జేసి పట్టు
కొనుట 180

బలరాముఁడుఁ యాదవుల కోపమును జల్లార్చి స్వయముగా
హస్తినాపురికి వెడలుట 181

హేళన జేయు సుయోధనునిపై నాగ్రహముచే సీరి
హస్తినాపురిని నాగలి కొమ్మునఁ జేవనెత్తుట 182

కురుపతి బలరాముని ప్రార్థించుట 184

నారదుఁడు శ్రీకృష్ణుని లీలలను జూడ నేఁగుట 186

శ్రీకృష్ణ లీలలు 188

సాయంకాల వర్ణనము 191

శ్రీకృష్ణుఁడు మేల్కొని ప్రాతఃకాల కృత్యములఁ దీర్చుకొనుట 192

రాజులచేఁ బంపఁబడిన దూత శ్రీకృష్ణుని యొద్దుట
మొర వెట్టుట 195

పుట.

నారదుని యాగమనము 195

నారదుని మాటలను విని శ్రీకృష్ణుఁడుద్ధవాచార్యుని
యభిప్రాయము నడుగుట 197

శ్రీకృష్ణుని ఇంద్రప్రస్థ ప్రయాణము 198

ధర్మజాదులు శ్రీకృష్ణుని సమ్మానించుట .... ..:. 199

ధర్మరాజు రాజసూయయాగ విషయమై శ్రీకృష్ణుని
యెదుట ప్రస్తావించుట 200

శ్రీకృష్ణుడు రాజసూయయాగమును నాచరింపవలసి
నదిగా ధర్మపుత్రుని ప్రోత్సహించుట 201

పాండవులు దిగ్విజయ యాత్రకై వెడలుట 202

శ్రీకృష్ణుఁడు జరాసంధుని మాయించెదనని చెప్పుట 202

శ్రీకృష్ణుఁడు భీమార్జునులతో బ్రాహ్మణ వేషములను
ధరించి గిరివ్రజము ప్రవేశించుట 203

శ్రీకృష్ణుఁడు జరాసంధుని యుద్ధభిక్ష వేఁడుట 203

భీమజరాసంధుల మల్లయుద్ధము 205

జరాసంధవధ 206

శ్రీకృష్ణుఁడు జరాసంధుని కుమారుఁడు సహదేవుని
రాజ్యమునందునిచి, కారాగృహవాసులగు రాజులను
విడిచిపుచ్చుట 207

శ్రీకృష్ణుఁడు భీమార్జునులతో నింద్రప్రస్థ పురికి మఱలి
వచ్చుట 290

శ్రీకృష్ణుని ప్రోత్సాహముచే ధర్మరాజు రాజసూయ
మునకు గడంగుట 210

యుధిష్ఠిరుఁడు శ్రీకృష్ణున కగ్రపూజ నొసంగుట 211

శిశుపాలుఁడు శ్రీకృష్ణుని నిందించుట 212

శిశుపాలవధ 213

శ్రీరస్తు

ద్విపదభాగవతము.

(దశమస్కంధము)

మధురకాండము.

—: అక్రూరుఁడు శ్రీకృష్ణుని స్తుతియించుట :—

..... లబ్ధిచయము
లన్నగంబులు, గుహ్యామ ప్రజాపతియు
నగు, విశ్వరూపాత్మ! అధ్యాత్మరహిత!
నిగమార్థగోచర! నినుఁగొల్తుఁగృష్ణ!
విద్యా (ధరస్తుత్య) విశ్వలోకేశ!
ప్రద్యుమ్న! యనిరుద్ధ! బలవాసుదేవ!
సంకర్షణాభీమ సర్వసర్వాత్మ!
పంకజోదర! శుభప్రద! హృషీకేశ!
[1]జలధిలోపల నున్న జలచరములును
[2](చెలఁగ) నవని సర్వజీవులు నినుఁడు
సరసిజాననరుద్రమణ్మిళభోగి
వరులును, నీలీల వర్ణింపలేరు.
ఏనొక్కమనుజుండ హీనమానుసుఁడ

---

[1] జలధిలోపల జలచరము. [2] .....నిలో సర్వజీవులునుడు.

.....మూర్తి బొగడంగ గలనె?"
(అనియిట్లు) కొనియాడు నక్రూరుఁజూచి,
తనరారశౌరి యంతర్ధానమయ్యె,
ఆతతస్నాతుఁడైన యక్రూర
(నీతరిమురహరి యాత్మించిపలికె.

* * * * *
* * * * *
* * * * *
* * * * *
* * * * *
* * * * *
* * * * *
* * * * *
* * * * *

—: శ్రీహరి అక్రూరుని కంసునికడకుఁ బంపుట :—

"కావున నీవు నక్కంసుతోఁ జెప్పి,
వేవేగ మేము నీవెంటనే వత్తు
మనవుండు నక్రూరుఁ డరదంబునెక్కి
..... నచ్చటి వార్తఁజెప్పి.
తనయింటికేఁగినంతట రామకృష్ణు
లనుపమంబగు వేడ్క ననుఁగులుఁదారు,

—: శ్రీకృష్ణుఁడును, బలరాముఁడును మధురాపురికేతెంచుట :—

తొడివూసి కట్టి సంతోషంబుతోడ,
.....దెంచికనిరంతక్రమోల;

పసిడిగోపురములుఁ బసిడికోటలును
బసిడి మాడవులను బసిడిమేడలను
హేమకుంభంబుల నెంతయునొప్పి
హేమ (మయముగ) సొంపెసలారి యుండఁ
గని వానిమహిమకుఁ గడుసోద్యమంది
తనరార తత్పురద్వారంబు సొచ్చి
రమణీయ (శోభపుర) మునఁ దెంచుఁ
గమలాయతాక్షులఁగని చాలవేడ్కఁ
బౌరకామినులెల్ల భావనోల్లాస
పారవశ్యంబునఁ బరతెంచి పేర్చి

—: పురస్త్రీలు శ్రీకృష్ణ బలరాములఁజూచి వర్ణించుట :—

సౌధాగ్రములయందు సదనంబు(లందు)
(వీధు)లయందును వెఱవొప్ప నిలిచి
కరపల్లవంబులఁ గరమొప్పఁజూపి
సారిది వారందఱుఁ జూపులు వఱపి ;
" ఈతఁడే, యెలనాగ ! ఇనుమంతనాఁడు
పూతన (పాల్ద్రావి) పొరిఁగొన్నవాఁడు,
సకియరో ! ఈతఁడే శకటమైవచ్చు
ప్రకట దానవుఁ ద్రుళ్లిపడఁదన్ని నాఁడు.
ముద్దియ ! ఈతఁడేయొగిఁగోలుఁద్రోచి
(మద్దియలు)డిపిన మహనీయ యశుఁడు.
అక్కరో ! ఈతఁడే యఘదైత్యుఁజీరి
కొక్కెరరక్కసుఁ గూల్చినవాఁడు.
గోవర్ధనముఁగేల గొడుగుగాఁబట్టి

(గోవులఁదే)ర్చిన గోవిందుఁడితఁడె.
కొమ్మ! ఈతఁడె పిల్లగ్రోవూది వ్రేతఁ
గొమ్మలఁ గమువెట్టిఁగొలిపినవాఁడు.
కాళీయపడగలుగ్రతఁద్రొక్కి వాని
కాళి.....న పుణ్యుఁడితఁడె.

* * * * *
* * * * *
* * * * *

[1](పదవిని దండ్రిచేఁబలమినిఁగొన్న)
యెదిరిఁ కంసుని యేపుమాయించి
యీతఁడే రాజున నిలయెల్లఁబ్రతుకు;

* * * * *

నెలఁత యీతఁడు రోహిణీదేవికొడుకు
బలుఁడను రక్కసుఁ బరిమార్చినతఁడు;" 30

* * * * *

మలసి యిద్దఱి విక్రమంబులఁజూడ
నారామ కృష్ణులు నాపట్టణంబు,
భూరిసౌఖ్యముల నుబ్బుచుఁబోయి

—: శ్రీకృష్ణుఁడు రజకుని రూపుమాపుట :—

(రాచ)చీరలఁ దెచ్చు రజకుని శౌరి
చూచి యల్లన నవ్వుచుఁజేరి పలికె.
" మడివాల! మాకైన మణుఁగుఁబుట్టములు

---

[1].....తండ్రిచేకొన్న.

కడువేగఁదెమ్మన్న '' కనలి (వాఁడనియె).
'' అద్దిరా! లెస్సవో యగునగు మీకు
దిద్దంగవచ్చునే తివిరి మీగుణము
నిను విచారించవు, నినుఁజూచు కొనవు
చనునె యీరాచ (వసనము)లడుగ
నడవులలో మందలాఁగి రానేల?
పొరలుపెట్టెడు పుట్టుభోగులు మీరు
పరిఘుమ్మ్లును గోరుపడము గొంగళ్లు
(కరకంచు)కోకలు కట్టుడు మీరు.
(ఈరాచ)కోకలు యిమ్మన్న నెట్లు,
నోరాడె? నొంచితి, నొవ్వకుండనిన,
శౌరి కోపించి యీచాకలిఁబట్టి

* * * * * 40

పిడికిటఁబొడిచినఁ బెల్లుగానేలఁ
బడి తన్నుకొని వాఁడు ప్రాణముల్ విడిచె;
వడి వాఁడుఁగూలిన వానితోవచ్చు
మడివాళ్లు బెగ్గలి మడుఁగు(లువీడి)
కనుఁగొని పారినఁగన్నిచ్చ వచ్చు
తనుపారు చీరలు ధరయించి శౌరి
బలరామునకును గోపాలసంతతికి
వలయు వస్త్రములిచ్చి వారును దాను

—: శ్రీకృష్ణుఁడు తన్నుపచరించిన పట్టుశాలిననుగ్రహించుట :—

బ(రుచున్న చోఁ) బట్టుశాలి యొక్కరుఁడు
తనసేర్పు మెఱసి వస్త్రము నేసి వేడ్క

మనుజేంద్రునకు నిచ్చి మన్నన వడయఁ
గొనిపోవుచు మ్రొల గోవిందుఁగాంచి
(యనుపమ) భక్తితో నడుగుల కెఱఁగి
తనచేతి చీర ముందట బెట్టి నిలిచి ;
" యవధరింపుము కృష్ణ ! అంభోజనయన !
తవిలి పుణ్యుఁడనైతి ధన్యుఁడనైతి
(నాపద్మ) జాదుల కందగరాని
నీపాదము (లభించె) నిఖిలలోకేశ !
మునిలోకనుతపాద ! మురవైరికృష్ణ !
(కొనుము యీపుట్టంబు గోవింద ! యనిన఼) 50
గనిశౌరి కరుణ (సకలకామ్యములును)
తనలోకమును నిచ్చి ధన్యునిఁజేసె

—: శ్రీకృష్ణుఁడు సుదాముఁడను పుష్పలావికుని
యనుగ్రహించుట :—

అరుగుదేర సుదాముఁడను పుష్పలావుఁ
డరిగి యెదురొక్కనె నత్యంతభక్తి
బలరామ కృష్ణుల పాదాబ్జములఁ
జెలువారఁ బూజించి చెంగల్వదండ
లిరువురకునునిచ్చి యింపుసొంపార
విరు(లమాలి)కలిచ్చి వెస వేయుగతులఁ
గీర్తింపఁగని హృషీకేశుండుశౌరి
యార్తరక్షణశీలి యతనిమన్నించి
వరము వేడుమటన్న వాఁడు " మీపాద
సరసి జంబులుఁగొల్చి సద్భక్తినాకు

దయసేయుమనుచు నాతనిఁదన్పుసేసి
నయమైన తత్ప్రసూనములర్థిఁదాల్చి
మనమున హర్షించి మరలిపోవంగఁ

—: శ్రీకృష్ణుఁడు కుబ్జను మంచిరూపమునిచ్చి యనుగ్రహించుట :—

గనియెఁగృష్ణుఁడు రహిగంధపుచిప్ప
వలచేతఁబూని త్రివక్రయై నడచు
జలరుహాక్షుఁడు కుబ్జ చపలాక్షి(నొరసి)
(కని)చల్లననగుచు కలకంఠి యెందుఁ
(జనియెదు)గంధభాజనమెవ్వరికిని 60
గొనిపో(వుచున్నావు కొమరొప్ప నీవి?)
(అనవుఁడు) హరిఁజూచి యాకుబ్జ పలికె.
" వనపాటయేను.....త్రివక్ర
యనుదాన రాజు నన్నర్థి మన్నించు
గంధంబు వాసించి కలపంబుఁగూర్చి
యుంధంబుగా మేన నలఁదఁగాసేర్తు
నిడె, దేవరకు యోగ్యమీగంధ, మలఁది
పవివేలుభూములు పాలింపు"మనుచు
మ్రొక్కి గంధపుచిప్ప ముందటి నిడిన
నక్కజంబుగ శౌరి హలియునుఁదాను
చందనంబలఁది యాచపలాక్షి మేని
చందంబుఁజూచి యాచతురుఁడు దాని
కాలుకాలున మెట్టి కందువకీలఁ
గీలించినంతమైకిటుకును మాని

మెలఁతుక క్రొవ్వాఁడి మెఱుఁగకోయనఁగఁ
గలికి కన్నులసోయగము నివ్వెటిల్ల
మురిపంబు చిరునవ్వు మోమున మెఱయ,
హరిఁజేరి సరసోక్తి నల్లనే పలికె.
"నాకాలుఁద్రొక్కితి నన్ను మన్నించి
నాకోర్కిఁదీర్చుట నెయ్యంబు నీకు 70
నాయింటికే తెమ్మ నలినాక్ష!" అనుఁడు,
ఆయింతిఁగనుఁగొని "యటఁబోయి మఱలి,
చనుదెంచెదముగాన చనియెద" మనుచు
వనిత వీడ్కొలిపి, యావసుదేవసుతుఁడు
చని వణిక్పథమున సకల (బేహార్లు)
అనుపమదివ్య గంధాంబరాభరణ
ములు కానుకలు చేసిమ్రొక్కిదీవింప;
చెలువల మనములఁజిత్తజానలము

—: శ్రీకృష్ణుఁడు కంసుని మహాధనువును విరచుట :—

మురికొని చూడఁగ మొగశాల కడకు
నరుదెంచుచో మందరాంతంబునందుఁ
బొలుచు మహాభోగిభోగమో యనఁగఁ
జలనమొందనియట్టి చాపమో యనఁగఁ
బ్రకటారిజలరాసిపటుశేతువనఁగఁ
గకుటివారణ కరకాండమో యనగఁ
నారూఢ గంధపుష్పార్చితంబగుచు
మేరూశైలాకృతి మెఱయు కార్ముకముఁ
గని, దాని చాపకర్కశలు వారింప

దనుజారి యుమ్మహాధ్వనువెక్కఁద్రోచి
వడిగుణధ్వని సేసి వారక తివిసి
పిడికిలి వదలిన ఫెళఫెళధ్వనులు
దిక్కులు ప్రయ్యంగ దిగిభంబులగలఁ
చుక్కలు డుల్లంగ సురలోకమదర
ధారుణి వణఁక పాతాళంబువగుల
వారాసి పిండలివండుగాఁగలఁగ
పిడుగులు పదివేలుపెట్టి యొక్కెడను
పడియనోయన విల్లు బ్రల్లన విఱిగె
అట మహాధ్వని విని యాపౌరులెల్లఁ
బటుగతిఁ దొలఁగ భూపతి బెట్టుకలఁగి

—: కంసుఁడు శ్రీకృష్ణునిచేఁదన ధనుర్భంగమును విని విచారించుట :—

తన కలంకులన్న దానవాధిపులఁ
గనుఁగొని పలికె నుత్కట కోపమెసఁగ.
కోపించి "వసుదేవుఁగొడుకులు నేఁడు
నా పట్టణముఁ జొచ్చి నావిల్లువిఱిచి
చలముచేకొని ధనుశ్శాల నున్నారు.
బలసి మీరందఱు బలశక్తి మెఱసి
వారలసిద్దఱ వధియింపు డొండె
కారాగృహాన నుక్కఱఁబెట్టుడొండె".

—: శ్రీకృష్ణుఁడు కంసుని పంపున నేతెంచిన రక్కసుల రూపడరించుట :—

అని పుచ్చుటయు దైత్యులసమసాహసులు,

చసుదెంచి వాఁతో సమరంబు సేయ
నారామకృష్ణులు నవ్వీరవరులఁ
దోరంబుగల వింటితునుకల నడచి
మెఱసి కంసునియింటిభృత్యుని బలునిఁ
బరిమార్చి యందఱిఁ బఱపి యాలోన
గమ్మన నాయుధాగారంబు వెడలి
యిమ్ములఁ బురలక్ష్మి నెలమిఁ జూచుచును
నొప్పార నందాదులున్న యయ్యెడకుఁ
దప్పకఁ జనిరంతఁ దపసుండుఁగ్రుంకె.

—: కంసుఁడు దుర్నిమిత్తములను జూచి బెగడుట :—

తనరార నోలోచితమ్ములుఁ దీర్చి
యనుపమసుఖలీల నారాత్రియందు
నంతనంతయువిని యాభోజనృపతి
చింతించి బెగ్గలి చేష్టలు సడలి
దారుణంబైన వేదనఁబొంది కంది
కూరుకుఁగానకఁ గొందలంబంది
యద్దంపు నీడలో నాతతంబునను
నిద్దంబుగాఁ దననీడఁ జూడఁగను
తలలు రెండైయుంట.....
గలవెత నగ్నులు గానంగ బడుట
ఖరలులాయోష్ట్రాదికములును గనుట
యురుదార తలనూనెలంటుకొంచుంట
బిసములుఁదినుచుంట ప్రీతిదాగనవు
కుసుమధామంబులఁ గొనధరించుటయు

ధూళిలో గొంపిలోఁ ద్రొక్కినయవుడు
కాలుమోవక పాదఖండమై యుంటఁ
చెవులు మూసినయెడ సింధుఘోషంబుఁ
ద్రవిమలంబుగ వినఁబడకుండుటయును.
నివియాదిగాఁ బెక్కులీక్షించి తనకు
యవసానకాల మానని యాత్మనెఱిఁగి
పురపురఁ బొక్కుచుఁబొగిలి లోగంది
మరణభయంబున మదిఁదప్పినంత;
నెట్టకేలకు వేగ నినుఁడు పూర్వాద్రి
దట్టుడై పొడ తెంచెఁ దమ్మలింపలరఁ.

—: కంసుఁడు కొలుపుకూటమందు శ్రీకృష్ణబలరాముల రాకను ఎదుఱుచూచుట :—

అంతఁ గంసుఁడు పూర్వాహ్ణక్రియలు
సంతసంబునఁ దీర్చి సకలభూపతులుఁ
గొలిచియుండఁగఁ బెద్దకొలువుండి వేడ్క-
బలరామకృష్ణుల బవరంబుఁ జూడఁ
దలఁచి పెంపెసలారు తమకంబులందు
వలయువారును దాను వసియించెనంత;
మఱియును బహువిధమంచియలందు
వరులు సద్విజరాజవైశ్యశూద్రులను
ద్రవిమలంబుగనుండి, రంగమధ్యమున
వివిధపుష్పసుగంధవిధులు వాసించి 110
పరగనవ్వేళ గోపాలురుందాను
నరుదెంచి నందుండు నాభోజపతికిఁ

బొడఁజూపి తమతెచ్చు భూరివస్తువులు
కడఁకతోఁ నిచ్చినఁ గరము మన్నించి
తనచేరువనె యొక్క తమకంబుమీఁద
ననిచివారునుదాను నొగిఁజూచుచుండె.
కరియూథమే తెంచుగతిమలవర
మరుదెంచ వందిబృందారవంబెసఁగఁ

—: కొలునైనకు ముష్టికచాణూరులే తెంచుట :—

జనుదెంచి ముష్టికచాణూరముఖ్య
లెనయ రంగస్థలం బెల్లఁదారగుచు
భుజమప్పళింపుచుఁ బొరి విజృంభించి
గజభజింపుచునుండగా నంతలోన;

—: శ్రీకృష్ణునిపై మూపటీడు మదగజమును బురికొల్పుట :—

వికసితపుష్కరవిభవంబుఁజెంది
యకుటిలదీర్ఘశృంగారూఢి నొప్పి
మానుగావంగౌఢ్యమహిమఁ జెన్నొంది
దాన నిర్ఝరలీలఁదనుపారఁ బేర్చి
పొడవు తక్కువగాని భూధరేంద్రంబు
వడువునఁ జెలువారు వరశక్తిచేత
నష్టదిగ్గజముల నాపంగనోపు
నష్టమదావూర్ణమై పేర్చుకరణి
కువలయపీలంబు కోరియూశాల
నవిరళంబుగ నిల్చి యభికౌతుకమున

నెదరుచూచుచునుండె నెంతయు వేడ్క.
యదుకులోత్తంసులు హలియును హరియు
రమణీయజలజాకరమునఁ గ్రీడింప
గమనోగ్రగతివచ్చు గజయుగ్మమఁనగఁ
గరియూథముల మీఁద కలుషించివచ్చు
హరికిశోరద్వయమనఁ బెంపు మిగిలి
పౌరులుఁదముఁ జూచి బహుభంగిఁబొగడ
నారూఢరంగము నటు డాసిశౌరి
యరుదారఁ దెరుపున కడ్డంబు వేర్చు
కరిఁజూచి మావంతుఁగనియు నిట్లనియె.
" ఈకరిఁ దొలగించి యిటఁద్రోవఁ జూపు
మాకంసుకడకు మాకరుగఁగావలయుఁ
బోవనీకుండినఁ బొరిపుత్తు" ననిన;
మావంతుఁడంతనర్మరుషంబుతోడఁ
గరిపతి హరిమీఁదఁ గదియింప నదియుఁ
దిరిగి మహోదండతీవ్రతుండంబుఁ
బ్రసరింపుచును గృష్ణుఁబట్టుశక్తి నొడియ
నసమసత్త్వుఁడు కృష్ణుఁడటఁ దప్పఁగ్రుంకి 180

—: శ్రీకృష్ణుఁడు మదగజమును సంహరించుట .—

చరణమధ్యములకుఁ జనిబాహులెత్తి
యరుముష్టి బొడిచిన యురమూరదాఁకి
హుంకారరవమున నోడించి మొరగ
నంకుశంబున నూది హస్తిపుండార్వఁ,
బుడికొని కరటి యాపుండరీకాక్షుఁ

గరకాండమెత్తి యొక్కట మేనుఁజుట్టి
తివిచినఁ దనమేనుఁ దివియక శౌరి
యవిరల భోగిభోగావృంతబగుచు
దిరిగెడి మందరాద్రియుఁబోలెఁ దిరిగి
కరమొప్ప శక్తిఁబుష్కర మొప్పఁబట్టి
వెనకకుఁ ద్రోచిన వివశమై యొరగి
ఘనరౌద్రమున లేచి కఠినదంతముల
పొరిమేను బొడవంగ నతఁడుమ్రేఁదప్పె.
కరముగ్రమగు ముష్టిఘాతలఁ జపుప
మావంతుఁడలిగి తోమరములు మూఁట
నావిశ్వవిభువైవ నతఁడు కోపించి
కడఁగి హస్తిపకుని కడకాలుఁబట్టి
పుడమిపైఁబడ నీడ్చి పొరిఁద్రొక్కిచంపె.
మావంతుఁడీల్గిన మత్తేభమదరి
గోవిందుపై నాఁకఁ గొనకఁబెల్లురకఁ 140
బడతాడనంబులఁ బరుషఘాతములఁ
బ్రిదులంబులును బోని పిడికిళ్ళఁ బొడువ
ముక్కునవాతను మొగికర్ణములను
నక్కజంబుగ నెత్తురందందనొలుక
నవిఁదాఁకి కూలిన పర్వతంబనఁగఁ
బవనుచేఁబడు మహావృక్షమో యనఁగ
గజము నిశ్చేష్టమై గజభములుడిగి
గజగజ వడఁకి యక్కజముగాఁద్రెళ్లె,
కడువడిమెడఁ ద్రొక్కి (గజదంతములను)
బెదిరంపు లావునఁ జెలికె మురారి
దాననకుంభనిర్దళనంబు సేసి

మేను ప్రవేయఁగ వేఁగి మిడమిడ మిడికి
గైరికనిర్ఝరకలితాద్రి వోలె
భూరిర క్తంబులఁ బొలిచెనగ్గజము.

—: శ్రీకృష్ణుఁడు కొల్వుకూటమును ప్రవేశించుట :—

కరిమదర క్తపంకములచే మేనఁ
దొరగెడు ఘర్మబిందువులును నరయ
హరిమేను చిత్రవనాంబుద మనఁగ,
నరుదారఁ జూపట్టె నందండఁజూడ;
గజదంతములుఁదాను కామపాలుండు
భుజశిఖరంబులఁ బొలుపొందఁదాల్చి
దారుణతరదండధరయుగ్మమనఁగ
గౌరత మల్లరంగము సొచ్చినిలువఁ
గోరిమల్లులకెల్ల కులిశమై, ప్రజకు
ధారుణి నాథుఁడై, తల్లిదండ్రులకుఁ
బసిబాలుఁడై యొప్పు, పంకజాక్షులకు
నసమాస్త్రుఁడై, వల్లవావళికెల్లఁ
బరమాప్తుఁడై, యతిప్రతతికి నెల్లఁ
బరతత్వమూర్తియై, బంధునంతతికి
దైవమై, రోహిణీతనయుఁడుఁదాను
నావిష్ణుఁడరుదెంచె నందఱుఁజూడ.
అతులితగంధపుష్పామోదితులును
సతతసౌఖ్యాఢ్యులఁ జారుభూషణుల
శ్రితకీర్తియుతుల, నాశ్రితకల్పతరులఁ
బ్రతిభటవనదావపావకసముల

ఘనదీర్ఘ బాహుల, కఠినవిక్రముల
వనజాతనేత్రుల. వసుదేవసుతుల,
నారామకృష్ణుల, నతులవిక్రము ల,
నారూఢ నవయౌవనాంగులఁజూచి
భోరున జనులెల్లఁ బొగడఁగఁగంసు
డారవ మాలించి యటఁజూచునంత;
కువలయపీలంబుఁగూల్చి తన్నిర్థి
కువలయంబంతయుఁ గొనియాడవచ్చు
హరికామపాలుర నందందఁగాంచి
తిరుగుడువడి గుండె దిగులొంది తాల్మి

—: కంసుడు చాణూరముష్టికులను శ్రీకృష్ణునిపైఁ
బోరఁబంపుట :—

డింది చాణూరముష్టికులరప్పించి
దండడిఁ బెదవులు దడవుచుఁబలికె,
" మనమంటపము సొచ్చి మనవిల్లు విఱిచి
మనపట్టపేసుఁగ మడియించి వీరు
మనమీఁద వచ్చిరి మహితవిక్రములు.
తనరార మల్లయుద్ధము నేర్పు మెఱసి
పోర మీరిరువురుఁ బొలియించి వేగ
నారాజ్యమును నన్ను నాబంధుజనుల
రక్షించి నాదుసామ్రాజ్యమెంతయును
నక్షయంబుగ నేలుమ"ని పల్కుటయును;
తివిరి యుక్కున దాత తీర్చినయట్ల
ప్రవిమలంబగు మహాప్రతిమలో యనఁగ

నవయలంబులుగల యద్రులో యనఁగ
[1]పవిత్రవేయ నాపెడు బలుదిట్టలనఁగ
ముష్టికచాణూరముఖ్యులు నృపతి
యిష్టంబుఁగని రంగమెల్లఁదారగుచుఁ 170
గినుకమై బలరామకృష్ణులఁ జేరఁ
జనిమహాధ్వని మల్లచఱచి యిట్లనిరి.

—: ముష్టికచాణూరులు బలరామకృష్ణుల నధిక్షేపించుట :—

" వసుదేవసుతులార ! వసుధలో మిమ్మొ
లసమానసత్వాఢ్యులంద్రైల్ల వారు
పెక్కండ్రదనుజులపీచంబులణఁచి
యక్కజంబుగ మెఱసినయట్టి సాహసులు ;
భోజభూవిభుఁడు మీపోరు నీక్షించి
రాజిల్ల మమ్మిట రప్పించినాఁడు ;
మందలోపల గొల్లమగనాండ్లఁ దిరిగి
సందింపుచును నాడ సానురాగములఁ
బిల్లగ్రోలూఁదుచుఁ బెరయుటగాదు
మల్లయుద్ధములకు మమ్మొ డగ్గరుట ;
యేను చాణూరుండ యితఁడు ముష్టికుఁడు
వూని నీపును నేను బోరుదమెలమి
ముష్టికుతోడ రాముఁడు మల్లయుద్ధ
మిష్టలీలల నొప్పుడిదిసాటి" యనుఁడు.
అల్లన నవ్వుచు నంబుజోదరుఁడు

---

[1]వవిత్రవెయ్యవాపిన బలుచాగలనంగ

—: శ్రీకృష్ణుఁడు హేళనగాఁ జాణూరనకు బదులు చెప్పుట :—

" పల్లవులము సిన్న పాపలు మేము
తగిన జెట్లును మీరు ధరణీశునొద్ద
జగతిపైఁ బోరుల సడిసన్న వారు
మీతోడ రణవీథి మెఱసి సేయంగ
నాతరంబులవారమగుదుమే మేము!
చెఱసి భూపతి వేడ్కఁజెడకుండ నొంత
పెనఁగెద"మని పల్క ప్రీతి మైపెంచి

—: శ్రీకృష్ణుఁడు చాణూరునితో మల్లయుద్ధముఁ జేయుట :—

వడిమల్లచఱచి భూవలయంబు పగుల
బెడిదంబుగా నార్చి పిడికిళ్లు చాఁచి
వానిమై కదియు ముష్టాముష్టి గవియఁ
జాణూరుఁడును మల్లచఱచి యిట్లూరసి
యిరువురు భుజమప్పళించు చప్పుళ్లు
శరనిధి కలఁగె నాశాచక్రమగిలె
నంతకుఁ దెసఁజేరి యవనిపరాగ,
మింతింతఁగొన మేన నిరవారఁజల్లి
కొనిపదఘాతల కూర్మంబు వగులఁ
దనరు మహాభద్రదంతుల రీతిఁ
జేతికి నొడిసినఁ జేయాక త్రివిసి
ఘాతసేయంగ దగ్గటి మేనుదొలఁగి
పొడిచిన నది వెలిపుచ్చిమైవంచి
యొడిసి తొడలఁదట్టి యార్చి పెల్లురికి

లాగంబుఁ గొచను మేలనఁదలఁగ్రుంకి
భాగుఁదప్పక దలప్రహతుల నొంచి
నడుముఁ బీడింప విణ్ణనుదున మలఁగి
విడిపించుకొని ముష్టి విసరమై పొడిచి
పట్టుచు విడుచుచుఁ బరుషఘాతముల
డట్టించి కూర్పరోద్ధతుల నొప్పించి
కరవశంబుఁగొనకాభీరుశోక
దరకాండములు లోనుగానీక తొలఁగి
శిసకంబొనరింప శిరమూన్చి పెట్టు
గాసిల్లి కేలడొక్కరమున నొత్తి
రంకెలువైచు గోధాజుల భంగి
ఝుంకించి బింకంబు సరిగాఁగఁబెనఁగి
ముంగలు బలసింగములభంగిఁబొంగి
నింగిమోవంగనార్చి నిడుగుడిపైకుఱికి
మెడయుగాళ్లును బట్టి మీఁదికి నెత్తి
పుడమి మోవంగవ్రేయ భోరున నెగసి
యడపకరాఁగేల నిరియ బిగించి
వడినుగ్రమగు ముష్టి వక్షంబుఁబొడువఁ
డడబడ ముష్టిఘాతల మోములవసి
దొడిదొడి పన్నెత్తురులు వఱుగాఁగ
హరియు చాణూరుఁడు నటమల్లయుద్ధ
పరుషతఁదుల్యులై బవరంబు సేయ ; 200

—: బలరాముఁడు ముష్టికునితో మల్లయుద్ధముఁ జేయుట :—

సీరితోఁ దొడరి ముష్టికుఁడుగ్రవృత్తిఁ
బోరెఁ జూపరకు సభ్యులు చూచి పొగడ ;

హరిరాములకు జయంబయ్యెడుననుచు
సురలు దీవించిరి, శోకించి పౌరు

—: శ్రీకృష్ణబలరాములఁగాంచి పౌరులు శోకించుట :—

"లక్కటా! ఈకంసుఁడతి పాపకర్ముఁ
డెక్కడి యీబాలు రెక్కడి వీర
లెక్కడనని జూడ కెట్లుగావించె
నక్కటా! వారించరైరి యెవ్వారును.
ఈసుకుమారుల నిటుసేయుఁదనకు
దోసంబుఁ దిట్టును దూరును గాదె?
పరుషత రివులతో బవరంబు సేయ
హరిమేను ఘర్మకణాంచితంబగుచు
[1]వివశితాంభోజంబువిధమొందెఁజూడు
డీవాసు దేవులకీబారిగడపు
దైవమాయని"[1]మొక్కి తరుణులు వగువ;
దేవకియును వసుదేవుఁడుఁ బ్రీతి
గోవిందబలులఁ గనుఁగొని వంతనొంది

—: శ్రీకృష్ణుఁడు చాణూరుని జంపుట :—

రప్పుడు దనుజారి యామహాజట్టిఁ
దప్పకఁ జూచి యుద్ధత శక్తిమెఱసి
పిడికిటఁ బొడిచినఁ బెంపేది వాఁడు
పడియొడ్డ నిల్చి యాపంకజోదరుని
వక్షంబు శిరమున వడిదాఁకుటయును ;

[1]ఈ పద్యసాద మొక్కటియే కన్నడముచున్నది.

ఈక్షించి హరివాని వెనుకకుఁ ద్రోచి
కుడిరెట్టవట్టి పెలుకుఱఁ ద్రిప్పి నేలఁ
బడవైచి తన్ని గొబ్బున మీఁదికుఱికి
మెడఁద్రొక్కి యినుమునమ్మెట మోదినట్లు
తడబడ ముష్టిఘాతల మేను నొంప;
వెగడొంది (ప)ట్టెమ్మ్మ విఱిగి గుండియలు
పగిలి చాణూరుండు ప్రాణముల్ విడిచె.

—: బలరాముఁడు ముష్టికుని జంపుట :—

అప్పుడు ముష్టికుండమరులీక్షింపఁ
జెప్పబెట్టులుగాఁగ సిరితోడఁదొడరి
పులులచందమున సుబ్బుచుఁ బొంగిపొంగి
బలులులాయంబులపగిది దాఁటుచును
పాయుచు డాయుచు బాహార్ళములు
ప్రయోగించు నొగిఁబెక్కు విధములఁ బోర;
ద్రిష్టించి చూపర దిగులొంద నిలిచి
ముష్టికుండడరి రాముని బెట్టుఁ బొడువ
ఫాలంబు వగిలి తప్పక నెత్తురొలుక
నేలపైఁబడిలేచి నీలాంబరుండు 220
పిడుగు ప్రాసిన భంగిఁబిడికిటఁబొడువఁ
బడితన్నుకొని జెట్టిప్రాణముల్ విడిచె;
గతుఁడైన ముష్టికుఁగని వానితమ్ముఁ
డతిబలాఢ్యుఁడు కూటుఁడను వాఁడు సీరిఁ
బోకుఁబోకని దాఁకి పోరిముష్టిఁబొడువ
యాకూటుఁ దెకటార్చి యార్చె మిన్నద్రువఁ
గోసలప్రభృతులొక్కొట యేడుగురను

వాసుదేవుఁడు వారివధియించె నంతఁ
గనుఁగొని మల్లవర్గమువారు హారుటయును
యనిమిషావలిఁ జూచి యచ్చెరువందె.

—: కంసుఁడు ముష్టికచాణూరులు మడియుటఁజూచితన
సేనాపతులతోఁ బలుకుట :—

భోజభూపతి వారు పొలియుటఁజూచి
రాజసంబెడలి బోరన నశ్రులొలుక
వడివాద్యముల మ్రోఁత వారించితనదు
పడవాళ్ళఁబిలిచి నిర్భయవృత్తిఁబలికె.
" ఈ పాపకర్ముల నిరువురనీళ్లఁ
ద్రాపించి, వసుదేవుఁదునుమూడి, నంద
గోపునియిల్లు ముట్టుకొని చెఱఁబెట్టి
గోపాలకులఁబట్టికొని, యుగ్రసేను
దండించు"డని భోజధరణీశుఁడాడు
దండిమాటలకల్లి దానవాంతకుఁడు 230

-: శ్రీకృష్ణుఁడు కోపించి కంసునిపై లంఘించి యూడ్చి చంపుట :-

గిరిశృంగమునకు లంఘించు సింహంబు
కరణి ద్గన దనుకలిమీఁది కెగయ,
కనిభోజపతి కేలఖడ్గమంకించి
కొని యాజికెదుఱంగఁ గొరనవ్వు వెలయ
నురగంబు పక్షీంద్రుఁడొడియు చందమున
కరవాలుఁగేలునుగ్రతశక్తిఁబట్టి
కొసవెంట్రుకలు వట్టి గొరగొరనీడ్చి
వసుమతిఁబడఁద్రోచి వడి మీదికురుకి

పిడికిళ్ళనొప్పింపఁ భిరికిప్రాణములు
యొడలికిఁబెడఁబాయ నొప్పార కంసు
ఘనకళేబరము రంగము వాయనీడ్చి
యనుపమధ్వనిఁబేర్చి యార్చి మురారి
యతనితమ్ములు సునాభక్రోధనాధు
లతిసత్వులెనమంద్రమలపాణి చంపె;
నప్పుడు పౌరులయార్పులు నింగి
నుప్పొంగి బహుపాశకోక్తులఁజెలంగె.

-: కంసుని మరణముఁగని దేవతలు హర్షించుట :-

భవకమలాసనప్రముఖదేవతలు
ప్రవిమలంబుగఁ బ్రణుతించిరెలమి
దివిబీటకొనిమ్రోసె దేవదుందుభులు
దివిజకామినులు నర్తించిరింపార ; 240
పొరిఁబొరి మందారపుష్పవర్ష ములు
సురకోటి దేనకీసుతుమ్మీఁదఁగురిసి
రంతట, కంసుండు హతుడౌట యెఱిఁగి
యంతఃపురాంగనలడలుదీపింప
నడుగులు తడబడ నాత్మలు కలఁగ
సుడివడి లోగుంది సృక్కి బల్వాడిని,
నురములశిరముల నొరిమ్రోదుకొనుచు
పరిపరివిధముల పలవించి మిగుల
నార్తనాదంబుల నండందఁబొగిలి

—: కంసునిస్త్రీలు తమపతి మరణమునకు విలపించుట :—

భర్తపై వ్రాలుచు బహుభంగి నొగిలి
హా! యని యేడ్చుచు హా నాథ! యనుచు

పోయితే! మము బాసి భోజవంశాధ్య!
కటకటా! శోకానఁగ్రాలంగ మమ్మ
నిటఁజూడవించుక యేలఁగైకొనవు?
ఇనుఁడు నీమ్రోఁదట యెండరానోడు;
ననిలుండు నీమ్రోఁద నటపీవ వెఱచు;
ననలుండు తీవ్రార్చులడరింపనోడు;
ననిమిషాదులు మీకు నడకుదురెపుడు;
నీయాజ్ఞ నీలావు నీరాజసంబు
నీయెప్పు నీనేర్పు నీమంచితనము
ప్రేయవారలచేత వేల్మిడినడఁగి
మాయమైపోయితే మనుజదేవేంద్ర!"
అని బహుభంగుల నార్తులైపోగుల
వనితలనూరార్చి వాసుదేవుండు

-:శ్రీకృష్ణుఁడు కారాగృహమునుండి దేవకీవసుదేవులను విడిపించుట:-

కారాగృహంబునఁ గడునొచ్చియున్న
వీరుని వసుదేవు, వెలఁది దేవకిని,
గనివారికాలి సంకిలియలూడ్పించి
వినయంబుతో మ్రొక్క వెఱఁగందివారు
గోవిందహలులఁ గన్గొని తమపాలి
దైవంబులని, యాత్మఁదలఁచిరిగాని
తనయభావంబుగాఁదలఁచకయున్నఁ
తనమాయ హరి మోహితముఁగారించ
చన్నులఁ బాలును సమ్మదాశ్రువులు
కన్నులఁ దొరల నక్కాంతాలలామ

సుతులఁగౌఁగిటఁజేర్చి శోకంబుఁదక్కి
యతులితంబగుప్రేమ నందఁదఁజూడ
వసుదేవుఁడును బుత్రవరుల నీక్షించి
యసమానమగుప్రేమ నక్కునఁజేర్చి
పుణ్యాత్మ! మీయట్టి పుత్రులఁగాంచి
పుణ్యకీర్తులఁగంటి పుణ్యుఁడనైతి; 260
నింతగాలము మిమ్ము నీక్షింపలేక
సంతాపమందుచు శత్రులచేతఁ
బడని బాధలఁబడి పసువుచుండితిమి;
కడపట! నినుఁజూడగంటిమి నేడు;
జన్మజన్మాంతర సంచితౌఘములు
చిన్మయ! నినుఁ దలఁచిన మాత్రమేఁగు.
మహనీయ! నీవు కుమారుఁడవైతి
విహపరంబుల మాకు నేమిటఁగొఱత?
అనియున్న గురుల నత్యాదరలీలఁ
గనుఁగొని శౌరి యుత్కటబాష్పుఁడగుచు

—: శ్రీకృష్ణుఁడు తల్లిదండ్రులఁ జూచి చింతించుట :—

"మానిమిత్తముల దుర్మనుజులచేతఁ
బూని బహుక్లేశములు మీకుఁగలిగె;
జనియించినపుడే యిచ్చటనున్న వెఱచి
యనఘ! నందుని యింటికనిచిన, వారు
బాల్యంబుమొదలుగా భక్తిఁబోషింపఁ
గాల్యవర్తనలమెలఁగి కాంచితిఁగాని
యప్పటప్పటికి మమ్మరసి మీరర్థిఁ
జెప్పిన పనిసేయ సిద్ధించదయ్యె;

తనయుఁడు జనియించి తల్లి దండ్రులకు
ననుపమంబగుభక్తి నరయకుండినను
దనయుండె? ఆతఁడు తల్లియవ్వనముఁ
గొనకొని తెఱఁజూచు గొడ్డలిగాక !”

-:శ్రీకృష్ణుఁడు ఉగ్రసేనుని రాజ్యభారమును వహింపఁజెప్పుట:-

అనిభక్తిసూరార్చి యయ్యుగ్రసేనుఁ
గనుఁగొని కౌఁగిటగదియించి, శౌరి
“నీరాజ్యమంతయు నిర్దయవృత్తిఁ
గ్రూరుఁడై తానెకైకొని యంతఁబోక
యాకలఁబెట్టి మిమ్మలఁచినయతఁడు
కాకున్న పనియట్లగాక పోరాదు
హీనమానసులైన యీదుర్మాత్ములకుఁ
గానఁజింతింపకఁ గంసాదిసుతుల
కగ్ని సంస్కారాదులర్థిఁ జేయింపు
ప్రాజ్ఞులవిప్రులఁ బనిచి వేవేగ
రాజ్యభారముఁ దాల్చిరమణ మాకెల్ల
పూజ్యుఁడవై లీల భూమిపాలింపు”,
మనుటయు హరిఁజూచి యయ్యుగ్రసేనుఁ
“దనఘు! నన్నిమ్మాటలాడంగఁదగునె?
హీనుఁడనతివృద్ధ నీరాజ్యభరము
పూననాకర్షాంబె? పుండరీకాక్ష !
వసుదేవుఁబట్టంబు వలనొప్పఁగట్టి
యసమానగతిని రాజ్యము నీవెతీర్పు;
కన్నులు చల్లఁగాఁగలకాలమెల్ల

నిన్నుఁజూచుచుఁ బ్రీతి నెగెడద కృష్ణ!''
అనుచుఁబల్కిన శౌరి యారాజుఁజూచి
వినయంబు నీతియు వెలయ నిట్లనియె.
'' యాదవులకు రాజ్యమర్హాకృత్యములు
గాదు యయాతి వాక్యముఁద్రోయరాదు;
కావున సామ్రాజ్య కమనీయలక్ష్మి
నీవెపాలించిమన్నించు, బాందవుల
రప్పించి వారికి రాజ్యంబులిచ్చి
తప్పక మమ్మెల్ల దయనేలుకొనుము.
నిఖలభూపతులును నింపుసేయంగ
సుఖలీలనుండు; కంసుని వంతమాను''.
మనిపల్కి యాతని నవనీభరంబుఁ
గొనకొనుమని నీయకొలిపి మురారి

-: శ్రీకృష్ణుఁడు నందుని కడకు వచ్చుట :-

బలుఁడుఁదానును నందుపాలికేతెంచి
కలిసి యాతనిఁ జిక్కఁ కౌఁగిటఁ జేర్చి
భోజాధిపతియింటఁ బొలుచు వస్తువులు
రాజ్యయోగ్యములైన రవణంబులిచ్చి
యతని మన్నించి నెయ్యము తియ్యదసము
నతిగారవంబున నమరనిట్లనియె. 290
'' నీవు నీసతియును నెమ్మిఁబోషించి
ప్రోవఁగఁ బ్రతికిన ప్రోఢలమేము
తల్లియుఁదండ్రియు ధనములియ్యమును
నెల్ల బంధువులును నిటమాకునీవ ;
మండలోపలికి నెమ్మదినేఁగి మీర

లందటి సేమంబులడిగితిమనుఁడు;
యేనాఱుదినముల యీలోనె నచటి
కే నేఁగుదెంచెద నీవంతమాను".
మనివారి నూరార్చి యనుప నందుండుఁ
జనియె గోపాలకసమితియుఁదాను.
అంతట నిశ్శంక నారాత్రి సౌఖ్య
సంతోషలీలలు సలిపిరింపొంద.
మరునాఁడు శౌరి కుమారులఁజూచి

-: శ్రీకృష్ణుఁడు తనగురువగు గర్గ్యునివద్ద విద్యలనభ్యసించుట :-

తెరగొప్ప సద్గురుద్విజుల రప్పించి
కాలోపనయనసంస్కారాదివిధులుఁ
గాలోచితక్రియగతులుఁ జెప్పింప
యదుకులాగతగురుఁడగు గర్గ్యవలనఁ
బదువొప్ప వేదశాస్త్రములభ్యసించి
యెఱుక సాధింపుడంచను విభ్రునింట
యఱవదినాల్గువిద్యలు నభ్యసించి 310

—: శ్రీకృష్ణుఁడు గర్గ్యని గురుదక్షిణఁ గోరుమనుట :—

గురువులఁబూజించి కొలిచి మన్నించి
" గురులార! యేనీకు గురుదక్షిణార్థ
మిరవార మదినున్నయీప్సితార్థములఁ
దరమిడికొన్నివత్తు దయ వేఁడు" మనిన
నతఁడు భార్యయుఁదాను నటవిచారించి
హితబలాధ్యునిఁ గృష్ణు నెఱిఁగి యిట్లనియె.

—: ప్రభాసతీర్థమందు మునిఁగి చనిపోయిన కుమారుని తెచ్చిపెట్టుమని శ్రీకృష్ణుని గర్గ్యుఁడు కోరుట :—

" తనర ప్రభాసతీర్థములోనఁదొల్లి
మునిగిపోయినపుత్రు మొగిఁదెచ్చియిమ్ము
[1]డిదిదుష్కరపుకార్యమిటు సేయుఁ"డనిన
యగుఁగాకయనిప్రీతి హలియునుదాను
నగణితాయుథపూర్ణమగురథంబెక్కి

—: శ్రీకృష్ణుని సముద్రుఁడు పూజించి వచ్చినపనిఁ దెలియఁ జెప్పుమనుట :—

చనుదేర; నెదురేఁగి జలరాశి ప్రొక్కి
యనుపమదివ్యరత్నాళిఁబూజించి
" తామరసాక్ష! మానవ! లోకవంద్య!
ఏమి విచ్చేసితిరెఱిఁగింపు"మనుఁడు;
" తొడరి మాగురువుపుత్రుని ప్రియంగినాఁడ
వృడుకకఁదెచ్చి మాకొప్పించు" మనిన;
" నాకేమిపని యిది! నాలోననుండి
భీకరాకారుండు పృథుకంపురూపుఁ 310
డగురాక్షసుఁడుప్రియంగె" నని చెప్ప శౌరి
యగణితశక్తిని యంభోధినుఱికి
వేదచోరునిఁదొల్లి విడళించుభంగి
నాదుష్టదనుజుని యడగించి వాని
కడుపులోనున్న శంఖము పుచ్చుకొనుచు
తడయక వెడలి రథంబెక్కికడలి

1"డిది మాకభిష్టమిది దుష్కరపుకార్యమిటు శేయుండనిన" అని వాఠము, దీనిని రెండు పాదములుగావిభజింప వీలులేనందున పైవిధముగా సరిదిద్ది యొక పాదముమాత్రమివ్వబడినది.

—: శ్రీకృష్ణుఁడు యమలోకమునకు వెళ్ళి గురుపుత్రుని
యసువులను దెచ్చుట :—

కాలుని పురము దగ్గర వచ్చిశౌరి
కాలమేఘధ్వనిగతి శంఖరవము
సేసిన, యముఁడుగాసిల్లి యే హ్లాంచి
యా శౌరి బొడగాంచి యర్థిపూజించి
" యేమి వేంచేసితిరిందిరాధీశ !
నామీద కృపఁజేసి నాకెటింగింపు"
మనవుఁడు "గురుపుత్రు నక్కటా! ఏల
కొనివచ్చినాఁడవు? కోరి నాకొనఁగు"
మనవుఁడు సమవర్తి యా విప్రతనయుఁ
గొనివచ్చి వెసలోకగురునకు నిచ్చె.
ఏపార జమునింటికేఁగిన సుతుని
కోపించి లావునఁగొనివచ్చి శౌరి
గురులముండటఁబెట్ట గోవిందుఁజూచి
హరుషనిర్భరచిత్తుఁడై పలికెనతఁడు
" భూరిసత్వాఢ్యులు పుణ్యమానసులు
కారణపురుషులుగారె? ఎవ్వరికిఁ
జమునిల్లుఁజొచ్చినఁజత్తువుఁదెచ్చు
నమితసత్వాఢ్యులీయవనిలోగలరె?
నాకోర్కిఁ దీర్చితి నాపుత్రునిచ్చి
యాకల్పసుఖలీల యపుగాక మీకు".
అనియర్థి దీవించి యవ్విప్రవరుఁడు
తనర వీడ్కొల్ప నిద్దఱు రథంబెక్కి
యమరపట్టణతుల్యమైపోల్చు మధుర
కమరలోకార్చితులరుదెంచిరెలమి.

తల్లిదండ్రులకును దగునుగ్రసేను
వల్లభునకు గ్రొమ్మి వారిజోదరుఁడు
మతిసురాచార్యుఁడై మాన్యుఁడై పొల్పు
నతని నుద్ధవుఁడనుయాదవుఁ జూచి

—: శ్రీకృష్ణుఁడు ఉద్ధవుని మందకుఁబుచ్చుట :—

తనరార మన్నించి తగఁగౌఁగిలించి
కొని బుజ్జగించి గ్రమ్మిచు సిరివలికె.
" ఏపార గ్రేపల్లెకేఁగి యానంద
గోపయశోదలఁగొమరారఁగాంచి
మక్కువ వారినేమములెల్ల నడిగి
గ్రమ్మితినను, నేము మొగితమ్మిఁజూడ
వచ్చెదమను, వేగ వసుదేవు దొంటి
యిచ్చటిచుట్టాలు యేమును గలసి
యున్నారమను, మమ్మునుగ్రసేనుండు
మన్నించునని చెప్పు, మందలోఁగల్గు
గొపాలకులనెల్లఁగోరి వేర్వేర
నేపార నక్కునననిడినంటి ననుము;
ననుఁజాసి మదనబాణములలో దారి
ఘనమైన విరహాగ్నిఁ గ్రాఁగుచునున్న
వల్లవసతుల నెవ్వగలెల్లఁదీర్చి
నెట్లుటిలోననే నే తెంతుననుము
పొమ్మన్న " నయ్యదు పుంగవుఁడెలమి
గ్రమ్మర రథమెక్కి కడలి మాపటికిఁ
గరమొప్ప రవికన్యకాతీరభూమి
బొరి గిన్న రేఖనిపురి గ్రేణిసేసి

సకలసంపదలకు సదనమైపొలుచు.
నకలంకగతి మందకరిగె నుద్ధవుఁడు
తనరాక నెరిగింపఁ దగ నందుఁడెదురు

—: నందుఁడు ఉద్ధవుని పూజించి శ్రీకృష్ణునివృత్తాంత
మడుగుట :—

చనుదెంచి యతనికి సాష్టాంగమిఁగి
కొనిపోయి పెక్కుభంగులఁ బూజసేసి
యనుపమప్రీతిమై నప్పుణ్యధనుని
యలవడ మజ్జనయాహారవిధుల.
నలయకఁ దీర్పించి యతనికిట్లనియె.
" దేవకియును వసుదేవుఁడు సుఖులె?
కోవిదగ్రామణి కొడుకులుఁదాను
సురచిరప్రీతిమై సుఖమున్న వాఁడె?
హరిమమ్మ్మోఁదలఁచునే యప్పటప్పటికి?
సురలోకవైరిఁ గఁసుని నేలఁగూల్చి
ధరణిరాజ్యము వానితండ్రికి నొసఁగి
యన్నయుఁడమ్మ్మోఁడు నతులితప్రేమ
నున్నారె సౌఖ్యులె, యుద్ధవాచార్య?
బలురక్కసులబారిఁబడి చావనీక
చెలఁగు మహాదావళిఁగ్రాఁగనీక
యహివిషానలవహ్ని నడగంగనీక
మహనీయమగువాన మడియంగనీక
యప్పటప్పటికి మమ్మ్మరసి గండములు
దప్పించి రక్షించె దానవారాతి.

కడపటఁ డనుఁజూడఁ గానక యేముఁ
బొడవడఁ బొక్కఁబోలు రాఁడాయె;
నతనివిక్రమలీల లాత్మలయందు
సతతంబు డలఁచి నిశ్చలవృత్తులగుచు
ప్రేపల్లె విహరించు వెలఁదులుపతులు
నావూర్ణధన్యులు యగుదురేప్రొద్దు
మాయింటఁబెరిగిన మందెమేలమున
నాయన్నడమ్మల నాత్మజులనుచుఁ
దలఁతుము దేవతాతనువులు గాక
యిలనిట్టి విక్రమంబెవరికి గలదు?''

-: ఉద్ధవుఁడు శ్రీకృష్ణుని గుఱించి యశోదానందులకుఁజెప్పుట :-

అనిపల్కి నందుండు నయ్యశోదయును
మనమున హర్షించి ప్రూన్పడి మేను
గదుపార హర్షాశ్రుకణములు దొరుగఁ
బొరిఁబొరిఁ జిత్రరూపులుభంగి నున్న
యాదంపతులఁ జూచి యనియె నుద్ధవుఁడు.
'' వేదాంతవిదుఁడైన విష్ణునియందుఁ
బూని మీచిత్తాబ్జములుఁ బెట్టినారు
కాన యెందును బుణ్యకర్ములు మీరు.
కృష్ణ! జనార్దన! కేశవ! శౌరి!
విష్ణు! నారాయణ! వేదాంతవేద్య!
అని తలంచిన వారికఘములు వొలియుఁ
బెనుపార వారలఁ బెంచి పోషింప
మీభాగ్యమహిమకు మితి వేరె కలదె?

శోభనాఢ్యులమిమ్మఁ జూడంగఁగలిగె;
హరికిని మీమీఁది యభిమానము
సారిది మిమ్మందఱిఁ జూడంగ వచ్చు
జననంబు మరణంబు శత్రులు హితులు
తనువులింద్రియములు తల్లిదండ్రులును
నతనికెవ్వరు లేరు యతఁడె యందఱికిఁ
బతి, జగత్పతి, రామపతి, సర్వసముఁడు,
నిర్గుణుఁడయ్యును నిఖలంబుఁ ద్రోవ
స్వర్గాదులకు వచ్చు సర్వాత్మఁడతఁడు;
అతఁడు సర్వాత్మలయందె కాపుండు
నతనివ్యతిరిక్తమదిలేదు దలఁప".
అనియిట్లు బోధించి నవ్విభావరియుఁ
జనియె నంతట గోపసతులొప్ప పెరుగు

-: ఉద్ధవుఁడు వ్రేతలఁ గన్గొనుట :-

ద్రచ్చుచు ఘుమఘుమధ్వనులతోఁగృష్ణు
సచ్చరిత్రముఁ బాడు సామగానములు
ఘోషింప నంతనర్కుఁడుదోఁప వినయ
భాషణుఁడగు నెదుఁబ్రవరుఁడు వెడలి
యరదంబు వెసనెక్కి యమునకు నరిగి
తరమిడి కాలోచితఁబులుఁ దీర్చి
చనుదెంచి వల్లవసతుల నీక్షించి
యనునయోక్తుల వారినందఱిఁ బిలిచి
తప్పకకృష్ణుఁడు తమతోడ మున్ను
చెప్పినమాటలు నేర్పుగాఁజెప్ప

విని గోపరమణులు వెఱఁగంది యతనిఁ
గనుఁగొని పలికిరుద్ధత భాష్పులగుచు.

-. విరహార్తలగు గోపభామినులు ఉద్ధవునిఁజూచి పలుకుట :-

" హరి నిన్నుఁబత్తేర నరుదెంచి యత
వరయశోదకును నవ్వార్తలుఁజెప్పి
యూరకె పోవేల! ఒగిమమ్ముఁజూచి
చేరి స్వామిహితంబుఁ జెప్పెదుగాక !
ఇట నింక నెనరువారెవ్వరు గలరు!
కటకటా! మమ్మేల కమలాత్ముఁడడుగు!
అడిగెడివాఁడైన నరుదేఁడె యిట్లు
విడుచునే మమ్ము నీవిరహాగ్ని నడుమ!"
అని పల్క కృష్ణుని యంగంబుసోబగుఁ
దనుబారులీలలు, తనువుచిత్తమునఁ
గ్రొత్తైన విరహాగ్ని గురుసులు వార
నత్తలోదరులు సిగ్గరి యాడిపాడి
యొకయింతి కుసుమగుచ్ఛోద్భూతమధువుఁ
బ్రకటితంబుగఁగ్రోలి పాడుచునున్న
మధుపంబుఁ జూపి నెమ్మది మాటువెట్టి
మధురగర్వోక్తి నున్మాదియై పలికె. 380

-: గోపికల విరహము :-

" చంచరీకమ! నీవు చంచలాత్ముఁడవు
వంచకుండవు పుష్పవతులఁ గీలింతు
నిలిచినకాలున నిలువవేప్రొద్దు

మలినాంగుఁడవు దానమహిమకాసింతు
వెచ్చోటికైనను నేఁగుదుగాని
మచ్చిక కల్లునా? మరియొల్ల; నీవు
పక్షపాతివి నీవు బహుచుంబకుఁడవు
వీక్షింప నివి నైజవిద్యలు నీకు!
ఏలయ్య! మధుకర! ఈపుష్పరసముఁ
గ్రోలెడు వేడుకఁ గులకాంత మీఁద
నెయ్యంబు వదలెడు నినుఁబాసియంత
దయ్యదే నొవ్వదే దర్పకుఁజేత?''
అని పెక్కుభంగుల నన్యాపదేశ
మునఁ బల్కుచున్న యప్పాలఁతులఁ జూచి
యల్లన నుద్ధవుండాకృష్ణు మాట
లెల్లను బల్కుట యెఱిఁగి యిట్లనియె.

—: ఉద్ధవుఁడు గోపికల నూరార్చుట :—

''దానతపోధ్యానధర్మవ్రతనల
నైనను గలుగదీహరిభక్తి పెంపు
తనయులఁబతులను డల్లిదంద్రులను
యనుగులఁజుట్టాలనందఱి విడిచి
హరియందు మర్మ్ములు నైతిరిగాన
నిరవార మీభాగ్య మేమని చెప్ప!
హరి వేడ్క మీతోడ ననుమన్నపలుకు
వెరవేది చెప్పుద వినుఁడు యింతటిను
సర్వేంద్రియంబులు సమతఁ బోషించు
నిర్వికల్పజ్ఞానసిద్ధియైన నన్ను

విరహాగ్ని నెపమున వెలుపల మఱచి
వరమయోగధ్యానపరులచందమున
పరమానురక్తి హృత్పద్మంబులందు
చిరలీల నిలిచి భజింపుటఁజేసి
మీతలంపులయందు మెలఁగుదుఁగాని
మీతో వియోగమేమియు లేదు మాకు
నిచ్చట పనిఁజూడ నెఱిఁగి మీకడకు
వచ్చెదననియె నవ్వసుదేవతనయుఁ"
డనిచెప్ప, నుద్ధవాచార్యునిఁ జూచి
మనసిజోన్మాదులై మగువలిట్లనిరి.

—: గోపికలు శ్రీకృష్ణుని రూపును జేష్టలును వర్ణించుట :—

"నల్లని మేనున్నతమైన యురమునఁ
దెల్లదమ్మ్మల మించు తెలిగన్నగవయు
నెరిజడ చొల్లెము నిటలరేఖయును
జిరునవ్వుమోమును జేత వేణువును
నాయతబాహులు వధరంపుకెంపు
పాయక జగిమించు పసిఁడిచేలయును
[1]దలఁబురిపెనపు కదంబమంజరియు
ధళధళ వెలుఁగెడు దంతదీధితియుఁ
గలరూపు మోమున గట్టినట్లుండ
తలఁచకుండిన నుండు తలఁచిన నుండు
[2]కలలందు మాతోడఁ గవయుచు నుండు
నెన్నఁడు వచ్చునో యిందిరావిభుఁడు

[1]తలబిరిపెనపు. [2]ఈ వద్యపాదమొక్కటే కన్పడుచున్నది.

కన్నులాకలి తీర్పఁగలుగునో?" అనుచుఁ
దరుణులు ప్రేమనుద్ధవుఁ జూచి "మమ్ము
నెరవుగాఁ జూడక నిందు రమ్మనుచు
నిక్కడఁ గృష్ణుఁడు, ఇందఱుఁ జూడ
గొక్కెరరక్కసుఁ గూల్చిన చోటు;
గిరికొని యున్నది కేళిమైఁజూడ
హరిచేత[1] గతజన్మఁడఘుదైత్యు డొక్క;
యావులఁ గృపను మమ్మందఱిఁ గాచి
గోవిందుఁడెత్తిన గోవర్ధనాద్రి;
సఖులుఁ దానును శౌరి చల్దులు గుడిచి
సుఖలీల నుండిరి సురవొన్న నీడ;
నీసైకతస్థలి నిందిరావిభుఁడు
రాసకేళిఁ జరించు రమణులుఁ దాను;
జల్లని యీరూపచాయ మురారి
పిల్లగ్రొలూదు గోపికలాత్మమెచ్చ;
నాపొన్నక్రిందఁబో హరి వేడ్కలెల్ల
గోపికలలుక గ్రక్కున ప్రమెక్కి తీర్చె;
బలభద్రుఁడును దాను బసుల మేపుచును
యలమి చిమ్మనబంతు లిచ్చట నాడు;
పొలుచు నీగురివింద పొదరిండ్లలోన
జలజలోచనఁ గ్రీడ సలిపి మాధవుఁడు
అమ్మాని నీడ నాకిఁజేఁ గౌఁగిలించి
తమ్మఁబ్రసాదించె తామరసాక్షుఁ"
డని పెక్కుభంగుల హరి విచారములు

---

[1] గతజన్మయఘుదైత్యు డొక్క.

—: ఉద్ధవుఁడు గోపికల మాటలను విని వారి పుణ్యమునకై
మెచ్చుకొనుట :—

తనరారఁజెప్ప నుద్ధవుఁడు చిత్తమున;
" వీరు ధన్యాత్ములు వీరు పావనులు
వీరికి నీరికి వేరు లేదెందు
వీరలఁ గనుఁగొంట విష్ణునిఁగంట
వీరికై హరివచ్చి ప్రేపల్లెఁ బెరిగె
నిన్ని చండంబుల నీమందవారి
మన్నించి కృష్ణుఁడు మమత వాపించి
నామీఁదఁ గృపఁగల్గి నన్ను మన్నించి
యీమహాకార్యార్థ మిటు వచ్చెఁగారి
యిది జన్మఫలసార మిదిదోషమార
మిదిగదా సౌభాగ్య మిదిగదా యోగ్య',
మని సంతసిల్లుచు, నతివలుఁదాను
జనుదెంచి ప్రేమ మజ్జనభోజనములు
సలిపి, గోపికలు నిచ్చలు మానసములఁ
గలిసి చెప్పక విష్ణుకథలెల్ల వినుచు;
నందయశోదలున్నతిఁ గారవింప
మందవారెల్ల సమ్మతి విందులిడఁగ
నొకనొన్న నెలలుండి యుద్ధవుఁడంత;

—: ఉద్ధవుఁడు మధురానగరికి మరలుట :—

యకలంకగతి వారలనుపంగఁ గదలి
మధురకుఁ జనుదెంచి మాధవుగాంచి

మధురోక్తి నచ్చటి మాటలు చెప్ప ;
నందంద నడుగుచు నప్పటప్పటికి
మండలోగలుగు సేమము లెల్ల వినుచు
ననుపమయోగవిద్యాలీల శౌరి
తనుఁబొండఁగోరిన తరుణి నెంతయును

—: శ్రీకృష్ణుడు కుబ్జయభీష్టమును నెరవేర్చుట :—

గరిగామియగు గంధగారకి యింటి
కరుదేర నది శౌరియడుగుల కెఱఁగి
మజ్జనభోజన మహితసౌఖ్యముల
నజ్జగన్నాథున కతిభక్తిఁదనుపఁ
బువ్వులసజ్జపై వుండరీకాక్షుఁ
డవ్వేళఁ గృప నంగజాహవకేళి
దాని యభీష్టంబు దయనిచ్చి శౌరి

—:శ్రీకృష్ణుఁడు అక్రూరుని మందిరమునకుఁ జనుట :—

మానుగా నక్రూరుమందిరంబునకుఁ
జనుదేర నెదురుగాఁ జనియు నొండొరుకు
వినతుఁడై చనుదెంచి వేతెఱంగులను
గంధమాల్యాంబరభూషణముల

—: అక్రూరుఁడు శ్రీకృష్ణుని స్తుతియించుట :—

బంధురార్భనలిచ్చి ప్రణుతుఁడై నిలిచి
" మాన్యుఁడనైతిని మత్కులంబెల్ల

ధన్యమై వెలుఁగొందె తామరసాక్ష !
కులముద్ధరించితి కులశైలధైర్య !
నీవె భూతంబుల నెరయఁబుట్టించి
ప్రోవనడపఁగనోపు పురుషుండ వీవ
'సకలంబుఁ గనుఁగొను సాక్షివి నీవ
వసుదేవునకును దేవకికిఁదవ్వవించి
వసుధభారము మాన్చి వైరుల నడఁచి
యజుఁయ ! నీచేత నసుర సైన్యంబు
లక్షోహిణిశతంబణఁగిపోగలదు ;
దేహబంధంబులుఁ దెలియంగ లేక
మోహాంధుఁడైన నామోహపాశములుఁ
దెగఁగోసి నాకోర్కి తెఱవానతిమ్మ
సగుణనిర్గుణరూప ! సత్యసల్లాప !''
అని వేడుకొనియెడు నక్రూరుఁ జూచి

—: శ్రీకృష్ణుఁడు అక్రూరుని పాండవులసేమము నరయుటకై హస్తినావురికిఁ బుత్తెంచుట :—

'' అనఘ ! పితృపివ్యుండ వాత్మబంధుఁడవు
సరసవాక్ప్రౌఢిని సౌమ్యచిత్తుఁడవు
పరమాప్తుఁడవు మాకు బంధులలోన
నీయట్టి చెలికాఁడు నీయట్టి సుకృతి
నీయట్టి సుజ్ఞాననిధి యెందుగలఁడు ?
మాతండ్రియట్లట్ల మమ్ము శిక్షించి

---

[1] పద్యపాదమొక్కటే కన్పడుచున్నది.

యీ తెఱంగని చెప్పదేకార్యమైన ;''
ననిపల్కి కమలాక్షుఁడక్రూరుఁ జూచి
తనరార బాంధవత్వముఁదోఁప బలికె.
'' ఆనకదుందుభియనుజ ! ధర్మాత్మ !
మేనత్త మాకు నర్మిలి తల్లికంటె
పెనిమిటి గడచన్న బిడ్డలుఁదాను
మనపట్టి లేక యున్నలికతోఁగొంతి
క్రూరాత్ముఁడగు బావ కుదురునేయున్న
యీరాజ పుత్రులు యసమపాహసులు
తమ్మునిపాలుఁ దత్తనయులకిచ్చి
నెమ్మదినుండగ నేరఁడాన్నృపతి
వారికి వీరికి వసుధకై ఁబోర
నీరసంబున మీఁద నెట్లుగాఁగలదో ?
కరివురికేఁగి యక్కడ పాండుసుతుల
నరసి యిచ్చటి సేమమంతయుఁ జెప్పి
[1]గర్వితుఁడగు కంసుఁ గడపి తజ్జనకు
నుర్వి యేలింపుచున్నారమనుము
ధృతరాష్ట్రచందంబుఁ దెలిసి
మతులెల్లఁదెలిసి క్రమ్మర వేగరమ్ము
సొమ్మందఱికుఁగట్నములు భూషణములు
నిమ్మంచు '' దెప్పించి యిచ్చి యాలోన
నుద్ధవుండును దాను నొగియింటి కరిగి
బద్ధానురాగుఁడై పద్మాక్షుఁడుండె.

---

[1] దర్పితుండగు కంసకుద్రుంచి తజ్జనకు.

—: అక్రూరుఁడు హస్తినాపురిఁ బ్రవేసించుట :—

అరుదార నక్రూరుఁడట రేపఁగదలి
యరదంబు వెసనెక్కి హస్తినాపురికి
నరిగి యాధృతరాష్ట్రు నలమొగసాల
నరదంబు డిగిపోవ నటయింద్రులీల
కొలువిచ్చి యున్న యాకురురాజుఁ గాంచి
యలసతఁజని యల్ల నడుగులకెఱఁగ
గద్దియపైనుండి కౌఁగిటఁజేర్చె;
గద్దియఁ దనగద్దిఁ గదియఁబెట్టించి
యర్ఘ్యపూజలఁదన్ప నక్రూరుడంత
హరియిచ్చు కట్నంబు లారాజుకిచ్చి
నేమంబులడిగి తత్సేమంబుఁజెప్పి
ప్రేమకాలోచితప్రియములుఁ బలుక
విడియంగఁ బంపించి విదురుని యింట

—: అక్రూరుఁడు విదురునియింట విడియుట :—

విడియము మట్లనిచెప్పి వీడుకొల్పుటయు;
నతని మందిరమున కరుగంగ విదురుఁ
డతులితగంధపుష్పార్చన లిచ్చి
పొలుపార మజ్జనభోజనవిధులు
సలిపి ముద్దము మృదుశయ్యల నుండి
హరి జనించిన మొదలె, వచ్చి మధుర
దొరసి యేలుచునుండఁ దుదిమైనలీల
లక్రూరుచే విని హర్షాశ్రులొలుకఁ
జక్రాయుధునిఁ దల్చి సాష్టాంగ మెఱఁగి

పులుకలుమైఁగ్రమ్మఁ బుండరీకాక్ష !
జలశాయి ! గోవింద ! శౌరి ! శ్రీకృష్ణ !
అని భక్తిఁగీర్తించి యతనిఁ దోడ్కొనుచుఁ
జనుదెంచి పాండుని సతి యింటికడకు

—: అక్రూరుఁడు కుంతీదేవినిగాంచి కుశలప్రశ్నఁ గావించుట :—

నరుదేరఁ గొంతియు నక్రూరుఁ జూచి
కరచకితాస్యయై కన్నీరు దొరుగ
నెలుఁగెత్తి యేడ్చుచు నెడయైన వగలఁ
బలుమారు పలవింపఁ పడఁతి నూరార్చి
ధర్మనందనవృకోదరపార్థకవల
నర్మిలి కౌఁగిట నండదండఁజేర్చి
యందఱి మణిభూషణాళిఁ బూజించి
కాందినీసూనుఁడా కమలాక్షి కనియె.
"అమ్మ మీ మేనల్లుఁడమరేంద్రవంద్యుఁ
డమ్మకుందుఁడు మిమ్మ నరయఁ బుత్తెంచె.
పాండుమహీపతి పరలోకమరుగ
నిండిన వగలతో నీవుఁ బుత్రులను
యిచ్చటి కఱుదెంచి రెటిఁగి రమ్మనిన
వచ్చితి, నచ్చట వసుదేవుఁడొంటి
మనవారలెల్ల నెమ్మది నున్నవారు
ఘనపాపకర్మని గంసునిఁ ద్రుంచి
ధరణిరాజ్యము వాని తండ్రికి నిచ్చి
హరియెల్ల శత్రుల నణఁచుచున్నాఁడు ;
తగిన మీకిట్టిదుర్దశ యొందు టెటిఁగి

వగచుచునుండు నావసుదేవసుతుఁడు;
తనపుత్రులట్ల తాఁదలఁచి నీసుతుల
యనుఁగొప్ప బ్రోచునా యాంబికేయుండు?
దుర్యోధనాదిపుత్రులు వీరితోడఁ
గ్రౌర్యంబు లెడబాసి కలసియుండుదురె?
పండిత సామంత బంధులు మిమ్మ్మఁ
బాండుఁ గొల్చినయట్ల భజియింతురమ్మ?"

—: అక్రూరునితోఁగుంతి తనకష్టములను జెప్పుట :—

అనిపల్కుటయుఁ గొంతి యక్రూరుఁ జూచి
యనుకంపతోడ నిట్లని యల్లఁబలికె
"ఆరాజు సముఁడౌను యతని నందనులు
క్రూరులు ప్రజ వీరిఁగొలువంగనీరు.
అదిగాక చిడ్డల నందఱిఁద్రోచి
మదిఁబూని బంధించి మడుగులోపలను
గరళంబు పెట్టించి ఘనసర్పవితతి
పరువడి గరపింపఁ బ్రాణగండములుఁ
దలఁచిన వీరును తప్పుగాఁగొనరు
వలదని సుతులను వారింపఁడతఁడు
దైవంబుకతన నింతలు బారులడఁగె
గోవిందుతోడ మాకుశలంబుఁ జెప్పు 490
వుట్టిన యిల్లునుఁ బొరిఁజూచ్చినిల్లు
నిట్టిదె మాభాగ్య మేమంచు వగవ
దేపకి కడుపున దేవేంద్రవంద్యుఁ
డావిష్ణుఁడుదయించునని పెద్దలాడఁ

బలుకులు విందు నీ భాగ్యంబు కతనఁ
దలఁచిన తలఁపులు ఁదలకూర్చె దైవ
మ''ని చెప్పుటయు విని యక్రూరుఁడంత
వినయంబుచేఁగొని విదురుఁడుఁ దాను

—: అక్రూరుఁడు కుంభజాదులయిండ్లకుఁ జనుట :—

దుర్యోధనాదిపుత్రుల గుంభజాది
యార్యుల కర్ణాదులగు యోధవరుల
నాపగా[1] జాయాదులగు బంధుజనుల
నేపారఁగని వారియిండ్లకు నరిగి
కుతుకంబుతోఁ నందు కొన్నాళ్లు నిలిచి
ధృతరాష్ట్రునికడకేఁగి తెంపును దగవు
[2]హితవును ధర్మంబు నేర్పడఁ బలికె

—: అక్రూరుఁడు ధృతరాష్ట్రునికి హితోక్తులనుడువుట :—

'' ధరణీశ! నీపును ధర్మచిత్తుఁడవు
భరతవంశాధ్య! నీ ప్రతియవ్వరెందు!
పాండుభూపతి నీకుఁ బరమభక్తుండు
దండివీరుఁడు నిన్ను ధరణి యేలించె
నాతని పుత్రులకతిబలాఢ్యులకుఁ
బైత్యకంబగు రాజ్యభారంబుఁ బంచి
యిచ్చిన నీకుఁ బెంపెక్కు లోకములఁ
[3]బొచ్చంబుఁగల్గఁ బోవుదువధోగతికి

---

[1]తనయాదులగు. [2]ఈపద్యమునకుపాద మొక్కటే కన్పట్టుచున్నది. [3]బొంచంబు గలిగిన బోవధోగతికి.

నీపుత్రమిత్రులు నీశరీరంబు
నీపురి యీరాజ్య మింతయు మిథ్య
మేల్కాగీడను గడ మిమ్మొందుఁ గాని
కాలంబుచేతఁగ్రాఁగని వారు లేరు
హరి పాండుపుత్రులకాత్మబాంధవుఁడు
హరిసంతసించుట యదిలెస్స మనకు
చిత్త మేభంగియో చెప్పి"నంత
నుత్తరంబీఁజూచి యొయ్యనఁ బలికె
" నీవాడినన్నియు నిజమంటి, తెఱఁగుఁ
గావింతు నటదైవగతి యెట్టిదగునొ?
[1]అమృతతుల్యములు నీవాడు వాక్యములు
కమలనాభునకు నీక్రమ మెటీఁగింపు "
మనిపల్క, హఁకుపాయనమిచ్చి యతనిఁ
దనరారఁ బూజించి దయవీడుకొల్పి
నరిగిపాండవులతో నంతయుఁజెప్పి
యరయ సౌఖ్యమునొంది యక్రూరుఁడంత. 510

—. కంసుని భార్యలు మగధేసునివద్ద మొఱయిడుట :—

అస్తియు..... నను కంసుభార్య
లస్తికుండను మగధాధీశు సుతలు
హరిచేతఁ దమభర్త యడఁగిన దుఃఖ
పరవశలై తండ్రిపాలికేతెంచి
యడుగులపైఁబడి యడలూనఁ జెప్పఁ

---

1 అమిత.

గడురోసుభిషణాగ్రహావృత్తిఁబలికె
"ఏమేమిరా! కృష్ణుఁడే యింత సేసె!
భూమినయాదవంబుగ సేయవలయు"

—: మగధేశుఁడు యాదవులపై దండెత్తుట :—

ననిపల్క, యందంద ననిభేరి వ్రేయ
ఘనభాంకృతుల నబ్ధిగలఁగ సైనికుల
సీత్కించి మొనలేర్చి యిరువదినాల్గు
యక్షోహిణులఁగూడి యటవచ్చి మధుర
వెడలె మైముచ్చట విడిసిన ప్రజను
వొడకుండ శ్రీకృష్ణుఁడుగ్రసేనాదు
లగువారుఁ దానుఁ గార్యాలోచనంబుఁ
దగఁజేయ వేగ నండఱుఁజూచుచుండ

—: యాదవమాగధుల యుద్ధము :—

దివ్యరథంబులు దివ్యాయుధములు
నవ్యోహగతివచ్చి హరిమ్రోల నిలిచె
నప్పుడు కమలాక్షుఁడన్న నీక్షించి
"తప్పకచూడు యాదవకోటినెల్ల
మడియ ఁగాలంబున మనమీఁద నాజి
నడచి వచ్చిరి వీరి నడఁపక నుండ
నొండుపాయంబున నుడుగునే వీఁడు?
దండివీరిన యాయుధంబులుఁ బూను"
మనవుఁడు ముసలము శ్రీలమునుఁ బుచ్చ

కొని దివ్యరథముపైఁ గొమరారె సీరి,
హరి శంఖచక్రగదాదిశార్ఙ్గముల
ధరియించి కరమొప్పఁ దనరథంబెక్కి
మేరుశిఖరముల మెఱుఁగులతోడ
సారమై బహువిధచ్ఛాయలఁ గలిగి
[1]ధారాధరము బంగిఁ దనరారెఁ జూడ;
నాలోన నృష్టిభోజాంధకాధిపులు
నేలఁబట్టవియించి నిష్టురోక్తులను
గరిఘటాబృంహితఘననేమిరావ
తురగఘోషితరావతూర్యముల్ మ్రోయఁ
బురికొని వెడలి యూర్వులు నింగి ముట్టఁ
బరవసంబునఁ దాఁకెఁ బరగ సైన్యములు;
నేలయానిన భంగి నిగిడి "యే మేము
చాలుదుమనివచ్చు" సైనికోత్తములు
యురుపాదహతులను నోర్వక దివికి
నరిగెనో యన ధూళి యర్కునిఁ గప్పె;
వప్పుడు గోవిందుఁడఖలసైనికులు
నుప్పొంగ నిజశంఖమొత్తె, నొత్తుటయుఁ
బెదరె దిగ్గజములు, భీతిల్లెదిశలు,
కదలె కులాద్రులు, కలఁగె వారిధులు
వంగె మేరువు ధరావలయంబు దిరిగె,
క్రుంగెఁ గచ్ఛపరాజు,-ఘూర్ణిల్లె నభము,
కెరలి సేనలు పెల్లగిలి పారఁజూచె
శరపరంపరలు భీషణముగా నిగిడి

[1]ఒకపాదము కన్పడుచున్నది.

కరములు దునిసి యంగంబులు నాటి
శిరములు వెసఁద్రుంచి శిడములు నటికి
బరులు ప్రక్కలు వాపి పడములు విటిచి
కత్తళంబులు చించి కంఠంబు లెడపి
నెత్తురు వెడలించి నెనళ్ళు గలఁచి
కండలుఁ దెగఁజెండి గాత్రంబు లడఁచి
గుండెలుఁ గూల్చి ప్రేగులు వెల్వరించి
బొమ్మిడకల్ రాల్చి బొడగలుఁగూల్చి
యెమ్మ్మలు నలిసేసి యెఱచులు చదిపి
పొరి వీరి వారినిఁ బోలింపరాక
బెరసె పీనుగులై పృథివియంతయును ;
హలికుండు నటికిన యడవిచందమునఁ
గలసి కాల్వురు చాపకట్టుగాఁ బడిరి
ముండఱి బయలైన మొనసి రావుతులు
యుండఱు నొక్క సాహసకేళి సలిపి
తురగంబు రవుతును దునుకలై పడఁగఁ
దరవలికత్తి నుద్ధతి మొత్తువారు
లవుణిప్రవేశిన మేను లవుణియై తిరిగి
తివిరి ఖడ్గంబులఁ దెగప్రవేయు వారు
యంతళంబుల మేను లందంద పొడువ
నెత్తురు వఱ్ఱులై నెఱిఁ గూలువారు
మునిగాళ్లు తెగి వాహములు ప్రొమ్మొగ్గ సరకు
గొనక మార్తురమ్మని కొనునాశ్వికులును
యమ్మ్మలు తగనాట యావల వెడలి
బొమ్మలక్రియఁ గూలి పొలయు గుఱ్ఱములు

తుండంబు కొమ్మును దునియ రొఁజుచును
గొండలవలె వ్రాలు కుంజరంబులును
నొగలూడి యిరుసులు నులిసి చక్రములు
పగిలి రథంబులు ప్రాణంబులెడలి
రథికులు మడిసి సారథులుర్విఁగూలి
రథములు వికలమై రణభూమి నిండె.
కీలాలనదులలోఁ గీలాలకేళి
నోలలాడుచునుండు నోలిభూతములుఁ
గంకగృధ్రాదుల కలకలంబులును
బింకంబుతోనాడు భేతాళములును
గొడుగులచిప్పలు గుబురులై పడిన
పడగలు తుములై న బహుశస్త్రములును
నాడెడు నట్టలు హతవీరవరుల
నాడకుఁగొనిపోవు నమరకామినిలు
నీభంగి రణభూమి యెసఁగి చూడ్కులకు
బీభత్సరవములు బెరసి యాలోన
సరభసంబున జరాసంధుఁడు తరుమ
భరమంది యాదవబలమోహటించి
[1]విరిసినసేనఁ గవిసి యార్చుచును

—: శ్రీకృష్ణబలరాముల యుద్ధవర్ణన .—

తరమి యుద్ధతలీలఁ దాలాంకుడంత
నరదంబు వరపించి యట్టహాసమున
శరలాఘవమున భీషణవృత్తిఁగురియ

---

[1] విరిసినశానపైవిని.

క్రమ్మగ్గె నేనుఁగలు మడిసెగాల్బలము
క్రొమ్మగ్గె రథములశ్వములుఁ గీటడఁగె.
అక్షీణబలశాలియగు సీరిచేత
నక్షోహిణులు పడి యవనిపైఁగూలె.
గరుడకేతనకాంతి గగనంబుఁ గప్ప
యురదంబు రప్పింప హరి యూజికెఱఁగి
పటుశౌర్యనిర్ముక్త బాణజాలముల
విటతాటఘై కూలె వీరసంఘంబు
హరివజ్రహతిఁ గూలె నటవారణములు
తరిమి కృష్ణుని చక్రధారలచేతఁ
బరివరలై క్రమ్మగ్గె బహుశతాంగములు
దనుజారి నందక దారుణహతుల
తునకలై ధరవ్రాలె తురగసంఘములు
నడవులనేర్చు దావాగ్ని చందమునఁ
గదువడి నౌరి సంగరకేళీ సల్ప
నతనితోఁబడ్డాలుగక్షోహిణీలును
హతమయ్యె వెస బ్రహారార్ధమాత్రమున

—. తనసైన్యముయెక్క పాటును జూచి జరాసంధుఁడు విజృంభించుట :—

నంతట మగధేశుఁడాత్మసైన్యంబు
నంతకుకడ కేగుటంతయుఁ జూచి
ఘనరోషలయకాలకాలునిభంగి
తనర ధనుర్గుణోద్ధతి సింహనాద

---

[1] క్రమ్మగ్గె.

నేమి నిర్ఘోషంబు నెరపంగ రథము
కామపాలుని తేరుఁ గదియించి పలికె.
" పిన్నవాఁడవు మున్ను భీమసంగ్రామ
మెన్నఁడైనను జూచి యెఱుఁగుదే(నీవు)?
పటుశత్రువనదావపావకుండనఁగ
నిట జరాసంధుని నెఱుఁగవే తొల్లి?
తలఁగోసివేసెదఁ దరలక నిలువు
కలఁచి నాయల్లునిఁ గ్రక్కింతుననుచు;"
యమ్మ్నలు వఱగించ యందంద సీరి
యెమ్మ్నలుఁ గీలింప నెంతయు నలిగి
యేమిటికీరజ్జలిటు ప్రేలెదనుచు
నామహాబలశాలి యురదంబు డిగ్గి
వానకుఁ దలవంచి వచ్చు గోరాజు
పూనికె వాని యమ్మ్నలు లెక్కఁగొనక
ముసలంబుఁగొని హాయంబులఁ జావ మోది
యెసఁగి సూతుని తల నిల డొల్లఁ ద్రవేసి
కదిసి జరాసంధు కాయంబు మోముఁ
జదియంగ నడిచి నిశ్చలితుగాఁ జేసి
పెడఁగేలుఁ గట్టి యాభీమవిక్రముఁడు
పెళపెళ నార్చినఁబేర్చి సైన్యములు 580
పటుహళంఖారావపటుసింహనాద
చటుల ఘూోషముల దిక్సంధులు వగిలె.

—:కట్టువడిన జరాసంధుని శ్రీకృష్ణుడు దయచే విడలి పుచ్చుట:—

కడువేగ హరివచ్చి కరుణఁజై నతని

విడిపించి యనిపిన వెలవెల నగుచు
నసిహేతి హతశేషులగు వారఁ దాను
మసలకఁ జనియె నమ్మగధభూవిభుఁడు
జయముఁ జేకొని రామజలజాక్షులంత
జయజయధ్వనులును సామగానములు
వందిమాగధభాగవతసంఘనినద
మందంద మ్రోయఁగ నమంరేంద్రు లీల
పురము సొత్తించి యిమ్మల రాజ్యభోగ
వరసౌఖ్యలీలల మ్రాలుచు నుండె
నాలో జరాసంధుఁడఖిల బాంధవుల
నాలోచనము సేసి యప్పుడెంతయును
నలువొంద నిరువదినాలుగక్షోహి
ణులుఁ గూర్చి మధురమున్నగ వచ్చి ముట్టి
వదలకఁ దొంటికైవడి నొచ్చి పోయి
పదునెనిమిదిమార్లు బవరంబు సేసి
హరితో జరాసంధుఁ (డవహకేళిఁ)
బరిభవంబంసుట మరికించి చూచి 590

—: నారదుని ప్రోత్సాహముచే కాలయవనుఁడు సైన్యముతో
జరాసంధునకు సహాయుఁడై వచ్చుట :—

యాయూథుఁడగు కాలయవనునితోడ
నారదుఁడెటీఁగింప నలివాఁడు కదలి
ఘోరసత్యాల మూఁడుకోట్లను నేర్చి
శౌరిపై దండెత్తి చనుదెంచె నంత ;

—: జరాసంధకాలయవనుల దాడినిఁ జూచి శ్రీకృష్ణుఁడు
క్రొత్తపట్టణమును నిర్మించుట :—

హరి రాముఁడును దాను నటు విచారించి
"పరఁగ యాదవులకాపద వచ్చెఁ జూడు
డిదెవచ్చె బలవంతుఁడీ కాలయవనుఁ
డడె జరాసంధుఁడు నటవంక వచ్చె
నేదికార్యము? మనకీప్రొలనుండ
రాదు; నాశమునొందుఁ బ్రజయిందు నున్న
ననిపల్క; గోవిందుఁడబ్ధిఁ బ్రార్థించి
చనుదెంచి దేవతాశైలంబుపొంతఁ
గరమొప్ప విశ్వకర్మ రావించి
పురము నిర్మింపఁ బంపుటయు నతండు
బహువప్రగోపురభర్మహర్మ్యముల
బహురత్నకనకవిభ్రమచిత్రితముల
తతి చెలంగగను ద్వాదశయోజనములఁ
జతురశ్రమంబుగా సౌభాగ్యలీల
వలను మీరఁగ ద్వారవతి యనుపేరఁ
గలిగింప నప్పురిఁ గని సంతసిల్లి
తనరారఁ బారిజాతము సుధర్మమును
యనిమిషేంద్రుఁడు శౌరివీధిఁ బుత్తెంచె
ధనదునిఁ దలఁచిన దన మహాద్రవ్య
మెనిమిది కోశంబులిచ్చి పుత్తెంచె.
అధిక యోగారూఢుఁడగు ముకుందుండు
మధురలోపలఁ[1] దన్ను మఱచి నిద్రించు

[1] నాఁట

జనుల నెత్తుక రాత్రి చని ద్వారవతినిఁ
దనరు మందిరములఁ దగుభంగి నునిచి
మరలి సీరయుఁదాను మధుర కేతెంచి

—: శ్రీకృష్ణుఁడొంటరిగా కాలయవనునికడకుఁ జనుట :—

హరి నిరాయుధలీల నట కాలయవను
కడకు నిర్భయత నొక్కఁడు నేఁగఁ
గడుసోద్యమంబి యక్కమలాక్షు నెఱిఁగి
యడరి దిగ్గనలేచి యటఁ గాలయవనుఁ
డడనయ్యె నడె పట్టుడని వెంటఁదగుల
హరి వానిఁ గడపట నందంద పరువ
వెర వేది వాఁడును వెనుకొని పలికె
"వీరధర్మము మాని పిలివారు నగఁగ
నీరీతిఁ బారుట యిది బంటుతనమె?
పగవాఁడు నీవెంటఁ బడ సిగ్గుమాలి
తెగిపారఁ బ్రాణంబు తీపఁటె కృష్ణ? 610
పోవకు పోయినఁ బొరిగొందు ననిన"

—: శ్రీకృష్ణుఁడు వెంటఁ దఱుముచున్న కాలయవనుఁడు
చూచుచుండగా నొక కొండగుహాను ప్రవేసించుట :—

నావిష్ణుఁడడరి మహాద్రిగహ్వరముఁ
జొచ్చిన వాఁడును జొచ్చి తోడ్తోన
నచ్చోట సుఖసుప్తుఁడగు పుణ్యుఁగాంచి
హరి యదృశ్యుఁడైన యట నిద్రనొందు
నరుఁగాంచి యతఁడు నున్నతప్రీతిఁ బలికె

—: శ్రీకృష్ణుఁడను భ్రాంతిచే కాలయవనుఁడు ముచుకుందుని లేపుట :—

" ఓరి! గోపాలక! ఓర్వక వెటిచి
దూరించి వెడఁగుసందులుఁ జొచ్చి యచట
నిద్రపోయినఁ బోదునె? నిన్ను దీర్ఘ
నిద్రఁ బుచ్చెదనంచు నిగుడి తాఁకటయుఁ
బెద్దకాలము నిద్రఁ బేర్చిన పుణ్యుఁ
డద్దురాత్ముఁడు చావ నట మీలుకాంచి
యీక్షింపఁ గాలాగ్నియెరఁ గాలయవనుఁ
డాక్షణంబున భస్మమై పోయె ననుఁడు

—: ముచికుందుని వృత్తాంతము :—

" ఎవ్వఁడావురుషుఁడంచేల నొక్కఁడుఁడు
నవ్విధి నిద్రితుఁడై యుండఁ గోరె?
అతని చూపులఁ గాలయవనుఁడు కాల
గతమేమి? ఆయనకథఁ జెప్పవలయు "
ననుఁడు నాశుకయోగి యూరాచచంద్రుఁ
గనుఁగొని విస్మయకలితుఁడై పలికె. 620
కురువిభుఁడిక్ష్వాకుకులవార్ధిచంద్రుఁ
బరహితచంద్రుఁడు ప్రథనసాహసుఁడు
మాంధాతసుతుఁడు నిర్మలమతి సత్య
సంధాస్యుఁడఖిలరాజన్యశేఖరుఁడు
ముచికుందుఁడను వాఁడు మును దేవతార్థ
మచలితస్థితిఁ బోరి యసురులనోర్చె.
అతనిని మెచ్చి యింద్రాదిదేవతలు

యతులితంబగు వరమడ్డవే యనిన
నారాజు పెక్కండ్రు యసురులతోడఁ
బోరాడి తనియకవో నిద్రఁ బోవ
" వరమిండు నన్ను నెవ్వఁడు మేలుకొలుపుఁ
బొరివాఁడు భస్మమై పోయెడు " ననుచు
దివిజుల వీడ్కొని ధృతి నొక్కచ్చోట
వివరంబు సొచ్చి యవ్విధి నిద్రవొంద
హరిమాయఁ బడెఁ గాలయవనుఁడీరీతి.

—: ముచికుందుఁడు శ్రీకృష్ణునిఁ గాంచుట :—

ధరణీశవర్యుఁడంతట లేచి వచ్చి
జలజాతు దేహతేజస్ఫూర్తి బిలము
వెలుఁగొంది చీఁకటి విలయమటఁ జూచె.
ఆయతాంబునేత్రు నతిదీర్ఘ బాహు
తోయదనీలాంగు తుహినాంశువదను 630
గనకపీతాంబరుఁ గౌస్తుభోద్భాసి
వనమాలితోరస్కు వారిజనాభు
మకరకుండలదివ్యమకుటకేయూరు
వికసితాలంకారు విష్ణునిఁ గాంచి
వెఱఁగంది యందంద వెఱచి గోవిందు
నెఱుఁగక ముచికుందుఁడిట్లని పలికె.
" హరివహ్నిశశిభానులందొక్కదివ్య
పురుషుఁడవో ? కాక భువిఁబుట్టి తేజ
మెవ్వరికున్నదిందేల విచ్చేసి
తెవ్వరు నీనామ మెటిఁగింపు మనిన.

—: శ్రీకృష్ణుఁడు ముచికుఁదునకుఁ దన వృత్తాంతము నెఱుఁగఁ జెప్పుట :—

" వసుదేవతనయుఁడ, వాసుదేవుఁడను
నసమపాసనుఁ గంసు నవలీలఁ జంపి
మసలక రాక్షస మథనంబు సేసి
మధురాపురంబు నెమ్మది నేలుచుండ
నధికసత్త్వుఁడు కాలయవనుఁడే తెంచి
నలివీరి మాపట్టణము నిరోధింప
నెలయించి యాతని నిటు తోడితేర
నీకోపశిఖచేత నీరయ్యె నాతఁ
డేకతంబీ గుహ నేల యున్నాఁడ? 640
వాదిరాజులకంటె నధికుండవైతి
మేదినీశ్వర ! నిన్ను మెచ్చెతి వరము
పోఁడిగా నిచ్చెదఁ బొరి నేదియైన
వేఁడుమసి" వన్న వినతుఁడై పలికె.
" దివ్యతేజోమయ ! దేవేంద్రవంద్య !
అవ్యయాత్మజ ! కృష్ణ ! అంభోజనయన !
భక్తపరాధీన ! భక్తలోకేశ !
భక్తవ్రజత్రాణ ! పరమకల్యాణ !
రాజ్యంబు సేసి యారాజులలోన
పూజ్యుఁడవైమని పుత్రులఁ గంటి
ధనదాన్యవస్తు సంతతియందు నాకు
మనముఱోయుట సేసి మదికోర్కెలుడిగె
నేకర్మములు మాని యీగుహాంతమున
నేకచిత్తుండనై యిట నిద్రవోవ

నామీఁదఁ గృపఁగల్గి నన్ను మన్నింప
నీవిందు విచ్చేసితేఁ గృతార్థుఁడను ;
బ్రహ్మాదియోగీంద్రులు భావింపలేని
బ్రహ్మమైతోఁచు నీపదపంకజములుఁ
గనుఁగొంటి నీదు లోకముఁ బ్రసాదింపు
వనజాక్ష ! ఏనొండు వరమొల్ల " ననుఁడు

—: శ్రీకృష్ణుఁడు ముచికుందునకు వరము ప్రసాదించుట :—

" రాజువై యుండియు రాజధర్మములు
యోజఁ దప్పక యుండియును మృగహింస
మాని చిత్తమునఁ జిన్మయుడఁగు నన్నుఁ
బూని నిల్పితిగానఁ బొలిసెఁ బాపములు
భావిజన్మమున విప్రత్వంబుఁ దాల్చి
సేవకోత్తమ ! నన్నుఁ జెందెద " వనుచు
ముచికుందు బోధింప మొగి నమ్మహీశుఁ
డచలితంబగుభక్తి నందంద మ్రొక్కి
హరికిఁ బ్రదక్షిణమై వచ్చి నృపతి
గురుతరంబగు శైలకుహరంబు వెడలి
యతిసూక్ష్మేతర దేహులగు మనుష్యులను
నతిసూక్ష్మేతరువుల నందంద చూచి
కలియుగంబున వెల్లగా నోపు ననుచుఁ
దలఁచుచు గంధమాదనముల కరిగె
బదరికావనభూమిఁ బద్మాక్షు నాత్మ
వదలక ఘనతపోవరనిష్ఠనుండె.
హరి కాలయవనుని యడఁచి యమ్మధుర

కరిగి తత్సేనల నవనిపైఁగూల్చి
వాని ఘోటకమణి వారణావళుల
మానై న హాటకమణి కడంబముల
ద్వారావతికిఁబుచ్చి తానుసీరియును
నారూఢజయకాములై యుండిరంత.

—: మరల జరాసంధుఁడు శ్రీకృష్ణునిపై దండెత్తుట :—

నట జరాసంధుఁడు నత్యుగ్రలీల
భటకోటిరథకరిప్రకరంబుఁ గూర్చి
యాత్మీంప నదిగాక యిరువదినాల్గు
యక్షోహిణులు దాను నట దండువచ్చి
మధురపై విడిసిన మదిఁజింత వొడమి
మధుపైరి హాలియు నమ్మగధీశుకడకు
నల్లనఁ గాల్నడ నరుదేర వీర
లెల్లను జూచి వీరెవ్వరో యనఁగఁ
జని జరాసంధుఁడచ్చటఁగోపుఁడగుచు
వెనువెంట నడువంగ వెలిచిన భంగిఁ
బరువంగ మగధాధిపతి సేనతోడ
నరిమురిఁ దరుమంగ నతిదూర మరిగి

—: హర్షాచలముపై నెక్కిన బలరామకృష్ణులను జూచి
జరాసంధుఁడు కొండకు నిప్పంటించుట :—

హరియు రాముఁడుఁ దాను హర్షాచలంబుఁ
దరమిడి నెక్కి నుద్ధత జరాసంధుఁ
డాకొండ దిరిగిరా ననలంబు వెట్టి

చేకోని కాల్పఁగా సీఁయు హరియు
వారుఁ గానక యుండ వడిదిగ నుటకి
ద్వార కాపురికి నిద్దఱు నేఁగిరంత. 670

—: బలరామకృష్ణులు నిప్పులోమాడిరని తలంచి
జరాసంధుఁడు మఱలిపోవుట :—

నాలో జరాసంధుఁడా గోపవరులఁ
గాలి చచ్చిన వారిగా నిశ్చయించి
యగణితంబగు సేనలన్నియుఁ గొలువ
మగధదేశమునకు మగుడ నేతెంచె.
అక్కడ గోవిందుఁ డఖలబాంధవులుఁ
దక్కక తనుఁగొల్వ ద్వారకాపురిని
నానకదుందుభి యనుమతి నుగ్ర
సేనుఁడు తనపంపు సేయ సామ్రాజ్య
కలనంబునకుఁ దానె కర్తయై పేర్చి
బలభద్రుఁగూడి నిర్భయవృత్తినుండె.
మధురలోపల శత్రుమథనంబు సేసి
మధువైరి విహరించు మహనీయకథలఁ
దాత్పర్యమున విన్న ధన్యచిత్తులకు
సత్పుత్రలాభంబు శత్రుజయంబుఁ
గమనీయధర్మార్థకామమోక్షములు
సమకూరి హరిభక్తి సౌఖ్యంబు నొందు
ననిచెప్పుటయు వీని ననఘునిచేత
విని కృతార్థుఁడనైతి వివిధసంపదల
హరి యెట్లు విహరించె నట మీఁది కథలఁ

బరిపాటితోడ నేర్పడఁ జెప్పుమనిన 680
నమ్మహీశ్వరునకు నభిమన్యుసుతుకు
నమ్మహాయోగి యిట్లని చెప్పఁదొడఁగె.
అనియిట్లు నయనిర్జరామాత్య పేర
ధనధాన్యమణిమయదానాఢ్య పేర
భూభరణక్షమభుజసార పేర
జృంభళమంత్రి కందామాత్యపేరఁ
గౌరి భారద్వాజగోత్రసంజాతుఁ
డారూఢమతి నయ్యలార్యనందనుఁడు
శృంగారరసకళాశ్రితవచోధనుఁడు
సింగయామాత్యుఁడు చెలువగ్గలింప
సలలితరసభావశబ్దగుంభనల
వలనొప్ప శ్రీభాగవతపురాణమున
మహనీయమగు దశమస్కంధసరణి
విహితలీలల నొప్పు విష్ణుచరిత్రఁ
బ్రాకటంబగు మధురాకాండ మనిన
నాకల్పమాకల్పమగు భంగిఁ జెప్పె. 688

మధురకాండము సమాప్తము.

64

శ్రీరస్తు.

శుభమస్తు.

దివ్యపదభాగవతము.

కల్యాణకాండము.

—: విదర్భరాజు తనకుమార్తె రుక్మిణిని శిశుపాలునకిచ్చుటకుఁ
దీర్మానించుట :—

ఆరూఢయౌవన నాయంతి జనకుఁ
డేరాజు తనయున కిత్తు నేననుచుఁ
జింతించి చైద్యుండు శిశుపాలుఁడర్హుఁ
డింతికి నని నిశ్చయించి పెండ్లికిని
సకలదిక్పాలుర సకలభూపతుల
సకలమహీశ్వరసమితి రప్పించి
ధీయుక్తమై నాఱు దినములలోన
నాయతంబగు లగ్నమరుదెంచుటయును
నంత నారుక్మిణీ యంతయు నెఱిఁగి

—: రుక్మిణీదేవి తనపురోహితుని శ్రీకృష్ణుని వద్దకు పంపుట :—

చింతించి "నేనింక శిశుపాలు నెట్లు
వరియింతు ? త్రైలోక్యవరుఁడు నావిభుఁడు

హరి నాకుఁ బ్రాణేశుఁడై యున్నవాఁడు
నేనేమి సేయుదు నిటమీఁద నింక!
నానోములన్నియు ననుఁ బ్రెకోఁనియె
నెవ్వారు గలరింక నాభారి గడప?
ఎవ్వఁడోపుడు నాకు నీవార్త జెప్ప."
అని పల్కి చింతించి యవ్వారాంగన
తన పురోహితపుత్రు ధర్మచరిత్రుఁ
బిలిపించి యెంతయుఁ బ్రీతి నెమ్మోము
కలఁగఁగఁబలికె గద్గదకంఠియగుచు; 10
" అనఘాత్మ! మనవారు లవనీతి సేసి
నను [1]చైద్యపతికి నున్నతిఁ బెండ్లిసేయఁ
దలఁచుచున్నారు నాతలఁపు జీవనము
జలజాక్షుఁడనుచు నిశ్చలవృత్తినుందు
నీమాటనన్నియు నెఱిఁగింపరాదు
నామీఁదఁ గృపఁగల్గి ననున్ను మన్నించి
యరసి తోపుట్టినయట్లుగాఁ జూతు
మెరవు సేయకఁ జిత్త మెఱిఁగి వర్తింతు
వటుగాన నాకైన యక్కరఁ దీర్ప
నిట నీవె కాక యింకెవ్వరు బంధు
లాయసంబునఁ జని యాద్వారవతికిఁ
బోయి కృష్ణునిఁగాంచి పొసగంగఁ జెప్పి
మరుఁడెత్తుకోల నామానంబు గొనును
పరువెత్తి రాకున్నఁ బరిణయలగ్న
మెడలేదు! తానింక నేతేరకున్న

---

[1]దైత్య.

విడుతుఁ బ్రాణంబులు వేరొండు లేదు.” !
అనిన నావిప్రుఁడు నతివచోధనుఁడు

—: పురోహితుఁడు శ్రీకృష్ణుని వద్దకు వెళ్లి రుక్మిణి
ప్రేమను రూపును వర్ణించుట :—

జనియె సత్వరమున శౌరిసన్నిధికి.
అరుదార ద్వారపాలావళిచేత
హరివిని యెదుటేఁగి యా విప్రవరునిఁ
బోడ్కొనిపోయి సంతుష్టుఁ గావించి
వేడ్క ప్రియంబును వెలయ నిట్లనియె.
“ ఎవ్వరు బుత్తెంచి రెందుండి వచ్చి
తెవ్వరు నీనామ మెటేఁగింపు ” మనిన
“ అనఘాత్మ! భీష్మకుండను విదర్భేశు
తనయ రుక్మిణియను ధవళాయతాక్షి
[1]తనుమధ్య యుత్పల్ల తామరసాక్షి
గరుడకిన్నరయక్షగంధర్వసతులు
దొరయ లేరాయింతితో నీదుఁబోల్ప ;
దేవర సౌభాగ్యదివ్యవర్తనలు
వావిరి జనులెల్ల వర్ణింపుచుండ
విని పుష్పధన్వాని విషమబాణములు
యనువొందఁ దనువున నటనాటుటయును
జిత్తంబులో నీదు చెలువైనమూర్తి
చిత్తరువొత్తిన చెలువంబుఁదోఁపఁ
జింతించు వెఱఁగంది చేష్టలు మఱచు

---

[1]ఒకపాదమున్నది.

నంతకంతకు నిన్ను నభినుతి సేయు
విరహాగ్నిశిఖగ్రాగు వెలువెలనగుచు
మరులెత్తినట్లు పల్మరు చిన్నబోవు
నీభంగినున్న యాయిభరాజగమనఁ
బ్రాభవంబునఁ జైద్యపతి పెండ్లియాడ
నెల్లుండి చనుదెంచుటకుఁగి యాయింతి
యెల్లవిధంబుల నిది నీకుఁ జెప్పఁ
బుత్తేర వచ్చితిఁ బుండరీకాక్ష!
చిత్తంబులోనొండు చింతింప నేల?
ఆభామ నిజభార్యయై యుండునట్టి
సౌభాగ్యమెవరికి సమకూరు? నీవు
నారుక్మిణిభ్భంగి నాసలుఁ సేయు
కారుణ్యమూర్తివి కమలాక్ష! నిన్నుఁ
గదసి నీదరహాసకౌముదిఁ గ్రోల
ముదితనేత్రచకోరములు చేరఁగోరు
నలవడి నీప్రయాణాంబువులోన
కలకంఠిచాతకి కడువేడ్కసేయు
నీవెటులైనను నేచినవేడ్క
నావెలందుక నేలుటది నీకు నొప్పు;
నినునమ్మియుండిన నెలఁతుకనొకఁడు
కొనిపోవఁగాఁ జూడఁగూడునే నీకు?
పురవరాంగణములఁ బొరి దుర్గఁగొలువ
నరుదేర నాకన్య నాసురలీల
వరియించి చైద్యభూవరుసైన్యములను

---

[1] జెప్పు.

సరగున సమయించి జలజాక్షిఁ గొనినఁ
గీర్తియు లాభంబు గెలుపు పౌరుషము
నార్తరక్షణమును నగు నీకు కృష్ణ!
ఈకార్యమెడయైన నిందిరారమణ!
ఆకామినీమణి యసువులు విడుచు
నిన్నిమాటలుఁ జెప్ప నెడలేదు వేగ
నున్నతి పరిణయంబొనరించుటొప్పు.”
అనియని చతురోక్తులల్లనఁ బలుక
ననియె విప్రునితోడ నంబుజోదరుఁడు

—: శ్రీకృష్ణుఁడు రుక్మిణిఁ గాపాడి వరించుట కొప్పుకొనుట :—

“ వనజాక్షి రూపులావణ్యసంపదలు
విని చిత్తమునఁ జూడ వేడుక పుట్టి
వచ్చెదమను వేళ వరపుణ్య నీపు
విచ్చేసితివి లెస్స విధమయ్యెఁ దలఁప
నాకన్యకకు నాకు నలరుబంధుఁడవు
గాక యెందును వేరు గలదయ్య మనకు!
ఇదె వచ్చిశిశుపాలు నేగెల్చి సేనఁ
బదిపి యండఱు మెచ్చఁ జపలాక్షిఁ దెత్తు”
అనుచు మజ్జనభోజనాదికృత్యములు
తనరార సలిపి యాతనిఁ బూజసేసి 50

—: శ్రీకృష్ణుఁడు కుండినపురికిఁ బయనమగుట :—

సైన్యసుశ్రీవాదిచటులాశ్వపాంచ
జన్యచక్రస్ఫార్తి చదలెల్లఁగప్ప

గరుడకేతనకాంతి కరమొప్పుచున్న
యరదంబు సన్నాహమై మ్రోల నిలుప
దారకుఁడును విప్రతనయుఁడుఁ దాను
నారూఢశుభవేళ నరదంబునెక్కి
గగనంబునను దివాకరబింబమోయ
నఁగ ఁజనియె విదర్భ నలినాక్షురథము ;
పోవుటయును సీరి బుద్ధిఁ జింతించి
" యావిష్ణుఁడొంటిమై నరిగెఁ బెండ్లికిని
బలియురు మూగధప్రముఖభూపతులు
కలహంబు పుట్టు నేగదిసెద ననుచు
బలువొప్పఁ జదురంగ బలసైన్యపతులుఁ
గొలువంగ హలివచ్చె కుండినపురికి.

—: ప్రౌండ్రకదంతవక్త్రాదులు కుండినపురి కేతెంచుట :—

అంతట శిశుపాలుఁడతి వైభవమున
దంతితురఁగసద్భటపదావళియు
వలనొప్ప పటహాదివాద్యముల్ మొరయ
బలియుఁడై చనుదెంచెఁ బరిణయంబునకు
హరితో విరోధాత్మలగు సాల్వమగధ
ధరణిఁ బౌండ్రకవరదంతవక్త్రులును 60
గొమరార శిశుపాలుఁగూడి యే తేర
నప్పుడు భీష్మకుండ ధికవైభవము
లొప్పారఁ బురమున నుత్సవంబొదవ
కలుషదంబులు మేలుకట్లు తోరణము
లలవడ నేతెంచి యధికవైభవము

కలయఁ గుంకుమనీటఁ గలయాపులలికి
మెలుపార కస్తూరి మేడలఁ బూసి
మొనసిన కప్పురమున ముగ్గు వెట్టి
తనరారఁ గదలికాస్థంభంబు లెత్తి
పురము సింగారించి పురుహూతులీలఁ
దరుణులు గొలిచిరా తరుణులుఁ దాను
వంది సన్నుత గీతవాద్యముల్ మొరయఁ
జెంది పేరంటాండ్రు సేసలుఁ జల్ల
గురుసంపదల నెదురొక్కని తోడి తెచ్చి
ధరణీశవరుల నంతటి మనోహరము
లగుచోట విడియించి యఖిలసౌఖ్యములుఁ
దగుభక్తి నొనరించి దక్షులఁ బిలిచి
ఘడియారమిడఁగ మంగళతూర్యనినద
మెడపక మ్రోయంగ నెఱిఁగి రుక్మిణియు 70

—: రుక్మిణి శిశుపాలాదులు వచ్చుట విని హరిరాకకై
పరితపించుట :—

కలఁగి మ్రాన్పడి నిల్చి, కళవళంబందుఁ
బెలుకులులోఁ దాఁకు పెదవులుఁ దడపుఁ
బలుకకూరకనుండుఁ బలుమాటలాడు
నిలువనేరక వ్రాలు నిట్టూర్పువుచ్చు
నంతయు హరిఁజేర్చు నంతరంగమున
నంతాపమొదవంగఁ జర్చించి చూచు ;
" నక్కట ! యెక్కడి కరిగెనో ! విభ్రుఁ
డెక్కడఁబోయునో ! ఏలనోతడసె !

హరికి యిక్కడివార్త లండెనో! నడుమ
దిరిగెనో! శౌరిదో తెచ్చుచున్నాఁడో!
ఈకార్య మెఱిఁగింప నిందిరావిభుఁడు
కైకొనకుండునో! కడువేడ్కతోడ
వచ్చునో! ఎవ్వరే వలదందురొక్కో!
మచ్చికతో నన్ను మన్నించు నొక్కో!
నెడమకన్నును జన్ను నెడమభుజంబు
వడి నదరెడి హరివచ్చు నిశ్చయము.''
అని యిచ్చ నూహింప నంబుజోదరుఁడు
చనుదెంచి సీరితో సైన్యంబుతోడ
నావురోద్యానంబు నందొప్ప విడిసి
భూపాలతనయకింవుగఁ దనరాకఁ 80
జెప్పి పుత్తెంచినఁ జెన్నార విప్రుఁ
డప్పాలంతుకఁ గాంచి హరివచ్చెననుడు
హరుషాశ్రువులు గ్రమ్మ నందంద మేను
గరుపార నవ్విప్రుఁ గని యిట్టులనియె.
'' పురుషార్థపరుఁడవు పుణ్యచిత్తుడఁవు
పరమాప్తుఁడవు నాకుఁ బ్రాణంబు నీవ!
ప్రాణవల్లభుఁడైనఁ బద్మాక్షుఁ దెచ్చి
ప్రాణంబుఁ గాచితి పలుకులింకేల!''
అనిపల్క యతనికి నందంద ప్రేమొక్కి
కనకాంబరములిచ్చి ఘనతతో ననిచె.

—: రుక్మిణి గౌరియాలయమునకు పోడలుట :—

గౌరికి ప్రేమొక్కింపఁ గరము సంప్రీతి

నారాజబింబాస్య నటతోడి తేరఁ
గలికి రాయంచల గతుల గీడ్వాఱుచుఁ
జెలువలు నలుగడఁ జెన్నారి కొలువ
పటహకాహళశంఖఘణవాదలోలయ
పటుతరంబగు వీరభటకోటి కొలువ
దేవతనగరికే తెమ్మన్న, శౌరి
కావార్త యెఱిఁగింప నవ్విభ్రుఁబంచె.
ఆమెలఁత కాల్నడ నరుదెంచె నప్పు
డేమని వర్ణింతు! ఇభవురాధీశ! 90
అడుగడుగిడుచోట నవనియంతయును
గడునొప్పు పద్మరాగశ్రీవహించు;
ఉచ్చితపండ్లతో నుల్లసంబాడు
నచ్చపలాక్షికి నంగుష్ఠచయము;
వదనఖద్యుతులనుపచరించు నెలవుఁ
గదియ మాక్తికములుఁగట్టి నట్లుండు;
తనరు గచ్ఛపనిధిధ్వయమింతిపాద
వనజాతముల మీఁద వ్రాలెనో యనఁగ;
గమనజాడ్యము శుభాకరమును నగుచుఁ
గమనీయలీల మీఁగాళ్లొప్పు సతికి;
పగడంపుఁదీగెలపంక్తులో యనఁగ
మగువకు నొప్పారు మడిమెల తీరు;
తరిసేయు మదనుపుత్తళికలుఁ దమకు
నెరతనంబంచును నెరసులు వలుకుఁ
గనకకాహళకాంతిఁ గడచి చూపరకుఁ
గనుపట్టు కాంతజంఘలు దన్యమగుచు;

కదళికాయుగళంబు కటిభార మొప్ప
నడనవుఁగరికరయమళంబు పసిఁడి
తొలచి నిలిపిన భంగిఁ దొలుకాడు రుచులఁ
గలకంఠి కొప్పారుఁ గరభోరుయుగము ;
వెడవిల్తుఁ గల్యాణ వేదికతోడఁ
దడఁబడు కొంత నితంబభారంబుఁ
గరిశిరస్పర్ధియై కనకపుపెట్టె ;
వరసైకతంబనా వలనొప్ప కటియు ;
కటిసూత్రఘంటికా ఘనరత్న కాంతి
పటిమతో నొప్పారు పసిఁడిదువ్వలువ ;
కామునికై పుత్రకామేష్టి వెల్వ
హోమగుండముభంగి నొప్పారునాభి ;
చలదలపల్లవసంకాశమగుచు
ఫలుచనై కనుపట్టు భామిని కడుపు ;
అలమిన ముష్టిలోనడఁగి చూపరకు
కలదు లేదను వాదుఁ గలిగించు నడుము ;
ఆపూర్ణకుచవిహారాద్రులకిడిన
సోపానములభంగిఁ జూపట్టు వళులు ;
హరినీలనాళంబులందుద్భవించు
గురుహేమసరసిజకోరకద్వయము
కరణి నూఁగారుపై ఘనకుచధ్వయము
కరమొప్పఁ జూడ నాకామినీమణికి ;
పసిఁడి మించుల మించు పణఁతి కడుపులు ;
బిసవల్లి కలయోజ బెరయు చేఁదోయి ;
కెందమ్మిరేకుల గెలిచి కెంపొదవు

నందమై లేమకు నరచేతులమరు ;
విద్రుమలతలతో నీడు దోఁగాడు
విద్రుమద్యుతి చేతివ్రేళ్లు పెంపొదవు ;
కలువరేకుల మించుఁ గరనఖద్యుతులు ;
పొలుచు శంఖముభంగిఁ బొలఁతికంఠంబు ;
జలజంబుఁ దెలివియుఁ జంద్రకాంతి యును
జలజాస్య నెమ్మోమ్ము సరిసేయరాదు ;
చెలువారు పగడంపుజిగురకో ! బింబ
ఫలమకో ! యననొప్పు బామకెమ్మోవి ;
వెలఁది వెన్నెలనీట వెలసిన కుంజ
కళికెలో యననొప్పు కాంతపల్వరుస ;
దరహాసచంద్రిక ధళధళ వెలుఁగు
కరిదంతరుచి మించు గండపాలికలు ;
పొలుపైన పసిఁదితిలపుష్పమో యనఁగ
నలినాక్షి కొప్పారు నాసాపుటంబు ;
చారు శ్రీవర్ణంబు సరినచ్చులొత్తి
చేరినయట్లొప్పుఁ జెవులు రుక్మిణికి ;
కందర్పుఁడింపుగాఁ గడల నిర్గమము
ముండట విల్లునమ్మ్లలు నిడెననఁగఁ 120
దరలాక్షి నెమ్మోమ్ము తామరమోఁదఁ
గరవంకబొమలతోఁ గనుదోయి వొలుచు ;
శశి యింతి నెమ్మోమ్ము సవతుగాలేక
యసలార సగమైన యట్లొప్పు నొసలు ;
వదనాంబుజాతంబు వాసనఁగ్రోలఁ
గదియు తేంటులభంగిఁ గాన్పించుగురులు ;

తొయ్యలి మోమునందురు వెంటఁదగులు
నయ్యహిభంగిఁ జెన్నగు నీలవేణి ;
భావజన్మని నెత్తపలకచందమున
నావామలోచనకసలారె వెన్ను ;
కటకనూపురహారకంకణరత్న
ఘటలరోచుల దిశాభాగంబుఁ గప్పుఁ
గరిరాజగమనంబుగతి రాజతనయ
యరుదెంచె గౌరినిజాలయంబునకు.
ఈభంగి సౌభాగ్యమెసఁగ నేతెంచి

—: రుక్మిణి కృష్ణుని బతినిగాఁ జేయుమని గౌరిని ప్రార్థించుట :—

యాభామినీమణి యంబిక కెఱఁగి
ఘనసారమృగమదగంధమాల్యములు
కనకపుష్పంబుల ఘనధూపదీప
నై వేద్యతాంబూలనవ్యోపచార
భావార్చనలసేసి ప్రణుతించి ప్రేమొక్కి, 130
" అంబిక ! గౌరి ! లోకాంబ ! కల్యాణి !
అంబుజాసనవంద్య ! ఆత్మసంచారి !
శంకరుమేనిలో సాభాలుఁగొన్న
శంకరి ! పావకశశిభానునయన !
ఈలగ్న మెడరుగానీక శ్రీవిభుని
వాలాయమున నాకు వరునిఁగావింపు "
మని ప్రదక్షిణపూర్వమై భక్తివిప్ర
వనితలకును బెక్కువాయనాలిచ్చి
కంకణఝణఝణత్కారంబు లెసఁగ

నంకించి వెసఁబాడియాడి కీర్తించి
కన్నుల మెఱుఁగు లక్కజముగా నిగుడఁ
గ్రన్ననఁ జండికాగారంబు వెడలి

—: చండికాగారము వదలి వచ్చుచు కృష్ణునిఁగానక
రుక్మిణీ కలఁగుట :—

జలజాతదళాయతాక్షుఁడు జంచలంబందుఁ,
దలపోయు, మార్గంబుఁ దప్పక చూచు
" నావల శుభలగ్న మాసన్నమాయె
నావిష్ణుఁడేలనో యరుదేరతడసె !
ఆవిప్రవరునితో నాడినమాట
సేవిధంబున తప్పఁడేలనో ! ఇంక
నింతట హరిరాక యెడసేసేనేని
కంతుని పూనిక కడతేరకున్నె !" 140
అనివిచారింపుచో నాసీరితోనఁ
జనుదెంచి విమలభీషణవృత్తిదోఁప
గరుడకేతనకాంతి గగనంబుగప్ప
నరదంబుపైఁగృష్ణుఁడడ్డంబు వచ్చి
కనియెఁగోమలి నీలకచఁ గంబుకంఠిఁ
దనుమధ్య నుత్పల్ల తామరసాక్షి
నారూఢయవ్వన నమృతాంశుముఖిని
హారకంకణనూపురాలంకృతాంగి
నాదిమలక్ష్మిఁ గన్యాశిరోమణిని
వైధర్భిఁగని యదువరుఁడుత్సహించె.

—: శ్రీకృష్ణుఁడు రుక్మిణిని దనరథముపై నెక్కించు కొని చనుట :—

ఆకన్యయును బ్రభేమ నంబుజోదరుని
రాకాశశాంకవిరాజితవదను
మకరకుండలకర్ణమాణిక్యరుచిర
వికచగండస్థలు విభవేంద్రవంద్యుఁ
నారూఢయవ్వను నతులసౌభాగ్యు
నారాయణుని హరిన్నిలినాక్షిఁగాంచి
సిగ్గును భయమును జిడిముడిపాటు
నగ్గలింపఁగ నిల్చె నంబుజనయన ;
ఆలోనఁగృష్ణుఁడు నవ్వాలుగంటి
నాలింగనముసేసి యర్మిలినెత్తి
కొనిపోయి రథముపైఁ గూర్చుండఁ బెట్టి
యనునయోక్తులఁ దేర్చి యంగంబు నివిరి
దారకుఁ జూచి " రథము వేగ పఱవు
ద్వారకాపురిక " నిదైత్యారి కదలె.

—: పౌండ్రకాదులు శ్రీకృష్ణునిఁ దాఁకుట :—

ఆసమయంబున హరి భీష్మతనయ
నాసురంబునఁ గొంచు నరుగుటనెల్ల
వినిచైద్యమాగధవిభులాగ్రహమునఁ
జనిరంతఁ బౌండ్రకసాల్వవైదర్భ
" లెక్కడికృష్ణుడు ? ఎక్కడిరాముఁ
డుక్కడంచెడమ "ని యురువడిఁగడలి

చటులఘోటకకరిస్యందనవీర
భటపాదహతుల భూభాగంబు వగులఁ
బేర్చినయలుకలఁ బృథులరావముల
నార్చుచు దాఁటిరా యాదవోత్తములఁ
గవిసియుఁగార్చిచ్చుగతిఁ బెచ్చుపెరిగి
యవిరళంబుగ వెంటనంటఁ దాఁకటయు
నాయడ బలభద్రుఁడను జన్మఁజూచి
" యీయింతియును నీవు యిందుండ నేల ?
కొనివేగమరుగుమీకూటవ మూఁక
నణఁచి యేనునుఁగూడ నరుదెంతు " ననుచుఁ 160

—: బలరాముఁడు యుద్ధము చేయుట :—

గమలాక్షు ననిచి యక్కామపాలుండు
సమరసన్నద్ధుఁడై చతురత నిలిచి
యాదవనికరంబు యత్యుగ్రసింహ
నాదంబుతోఁ దూర్యనాదంబులొలియఁ
దలకొని యొండొంటిఁదారొక్కని మంట
లొలుక కైదువల సముద్ధతిఁ జూపి
యరదంబునరదంబు నశ్వమశ్వంబు
కరిఁగరి కాల్వురుఁ గాల్వురుఁ దొడరి
యీరసంబునముట్టి యిరువాఁగుగిట్టి
పోరాడ సురులకద్భుతముగా నిగుడి
విలుకాండ్లు గవిసి దోర్వీర్యయంబు మెఱసి
పలునారసములు నిర్భరముగా నేయ
నలుపుర నేవుర నలినుచ్చిపారఁ

దలల్రొక్కపెట్టు భూతలముల రాల్చి
రథములఁ జెక్కి సారథుల నుక్కడఁచి
రథరథ్యనివహంబు రణభూమిఁగూల్చి
కరులఁజెండాడి పుష్కరములఁదునిమి
హరుల విదారించి యాశ్వికోత్తములఁ
బ్రాణంబు లెడలించి బాణాసనములఁ
దూణీరములఁద్రుంచి దొరలగీటణఁచి,
వారువీరనకెల్ల వారికాయములఁ
దోరంపురుధిరంబుఁ దోఁగించిరంత ;
దొంకెనపోటులు దూరఁగానాటి
బింకంబు లెడలక బెరయు వీరులును
గోరి పెక్కండ్రను గుదులుగాఁగ్రుచ్చి
పేరువారెడునట్టి బిరుదులువారు ;
తలద్రెవ్విపడియు ముండఅడమ్మోఁబొడుచు
బలియులనొప్పించి పడియెడువారు ;
శిరములు వగిలినఁజిందెలఁగట్టి
సరకుసేయకఁబోరుసల్పు లావరులు ;
దొఱసిన వేటాడితునుకలుగాఁగ
యటిముఱిదెగద్రవేసి యార్చురాహుతులు ;
సామజంబులనడుము సరిగ్రుచ్చిపారఁ
దోమరంబులద్రవేసి త్రుళ్లు మావుతులు ;
లవణిసారించి పల్లమును గుట్టమును
రవుతును జిదియ భోరన ద్రోచువారు ;
తోలుచు నెత్తురుతొంపిలో మునిఁగి
కాలార్పనేరని కరితురంగములు ; 180

దారగండులు వడి ధరణిపై ప్రాలు
తేరులు వెసనోళ్లఁదెఱచు పీనుగలుఁ
జదిసిన కండలు జదుపంబులైన
మెదడు మిడమిడమని మిడుకు బొమ్మలును
నవ్వోడి మోములు నలినంగకములు
విఱిగినవింట్లును విటతాటమైన
వుటీయులతోనొప్పు బొమిడికంబులును ;
కరవాలకంకణకలితమై పడిన
కరములుఁతుములైన కాండకుంతములు ;
పటీయలై కూలిన పలకలు నాజిఁ
దఱచుగాఁ దెగిపడ్డ ధవళచామరలు ;
నాడాడకుఁజింపులై దూరమెడలి
చూడనక్కజమైన జోడుపక్కెరలు ;
నెత్తురు నెఱచియు నెరి బొట్టకోలఁ
గుత్తుకబంటిగాఁగ్రోలు భూతములుఁ ;
గొడపంపుఁగంకాళి ఘోరనాదముల
వెడయాట లాడెడు వేతాళములును ;
వలనొప్పు భూతేశువడుంబు వోలె
లలితకపాలమాలాయుక్తమగుచు 190
సమధికదానధ్వ సరసంబె వోలె
కమనీయమార్గణఘనఘోషమగుచుఁ
గలగొన వైశాఖకాలంబె వోలె
నలినొప్పు భాణాసనధ్వస్తమగుచు
విహితమహారణ్యవిభవంబె వోలె
బహుళగనాగసంప్రస్థితంబగుచు

సరభసనై దాఘసమయంబె ఓలె
సురుచిరవాహినీశోణితంబగుచు
మహనీయవారాసిమధ్యంబె ఓలె
సహజఘాడబఘోషసారభ్యమగుచు
నలమి బీభత్సభయానకరౌద్ర
కలితమై యొప్పారి కలనొప్పెఁజూడ ;
దట్టించెనంత యాదవసేనఁదఱచు
నెట్టన నాచైద్యనృపుసేన విఱిగె.
మగధసేనలుఁగూలె మఱిసైవైదర్భ
జగతీశుసైన్యంబు సాల్వుఁడు విఱిగె

—: శిశుపాలుఁడు క్రోధముతో హరిపైఁ గవయుట :—

అంత నాశిశుపాలుఁడందఱఁ జూచి
యెంతయు దర్పించి యెలుఁగెత్తిపలికె.
" కడుఁగ్రొవ్వి గొల్లలుఁగానక నన్నుఁ
దొడరి నేనున్నచోఁ దొయ్యలినెత్తి
కొనిపోయిరిద్దఱు కూల్చెద నొండె
చనియాజి వారిచేఁ జచ్చెద నొండె
యిట్టిజీవమునొంది యింటికిఁబోవ
నెట్లోర్తు? నాశౌర్యమెన్నటికింక !"
అనిపల్కిపేర్చి తానటు సేనఁదాఁకి
వనసమూహమునేర్చు వహ్నిచందమున
దరమిడి పటురథదంతియశ్వములఁ
బొరిమార్పఁ దబ్బలంబులు పెల్లగిల్లె.
బలము వీఁగుటఁ జూచి బలభద్రుఁడంత

హలమునలోగ్రభాహర్గళుఁడగుచు
యరదంబు డిగివచ్చి యాసాల్వతేయు
నరదఁబు నుగ్గుగా నడిచిన నతఁడు
గదపుచ్చుకొనిఁ సీరిఁ గదియ నాలోన
నదలించి మాగధుఁ డడ్డంబు దాఁకి
శరపరంపర లేయ, జడిసి మాగధుని
హారులను సారథి నవలీలఁ గూల్చె,
తేరిపైనురికి యుద్వృత్తిఁ గరమున
సిరంబుఁ డగిలించి చెచ్చెరఁ దిగిచి
రోఁకట నడపఁగ రుధిరంబుఁ గ్రక్కి
వీఁకరి మాగధవిభుఁడు మూర్ఛిల్లె; 210
నక్కజంబుగ వాని నరదంబు మీఁద
నెక్కించుకొని సాల్వుఁడేఁగె నాలోన
నతనితోడనే యఖిలసైన్యములు
నాతురఁబడి గుండెలవియంగ బఱచె.

—: రుక్మి కృష్ణుని తూలనాడుచుఁ గవియుట :—

అంతకుమును విదర్భాధీశతనయుఁ
డంతకసముఁడు క్రోధాత్ముఁడై రుక్మి
తనసేనతోడ ముందఱ నేఁగి కృష్ణుఁ
గనుఁగొని భీషణోగ్రస్ఫూర్తిఁ బలికె.
"ఓరి! గోపాధమ! ఓడకనన్నుఁ
జేరికిఁగొనక నాచెలియలిఁ బట్టి
కొనిపోయెదికఁ నెందుఁ గొనిపోయెదీవు?
నిను నాశరంబుల నీరుఁ గావింతు;"

నని గుణధ్వనిసేసి యాఁబొణములుఁ
దనువునఁ గీలింప దానవాంతకుఁడు
నల్లన నచ్యుచు నతనికేతనము
విల్లునుద్రుంచిన వేరొక్క ధనువుఁ
గొని బాణవరంబుఁ గురియఁగ శౌరి
కినిసి తేజుల సూతుఁ గీటణఁగించి
దనువుఁ ద్రుంచుటయు, నాతఁడు వమ్మొనోక
ఘనమైన ఖేటకఖడ్గంబుఁ గొనుచు 220
హరితేరిపైకి రయంబునఁ గదిసి
కరవాలమున ద్రవేయఁ గమలాక్షుఁడతని
పలుకయువాలును బాణాష్టకమునఁ
ద్రుణమాత్రమునఁద్రుంచి ధృతిమూర్చ వుచ్చి

—: శ్రీకృష్ణుఁడు రుక్మిని ధ్వజస్తంభమునకుఁగట్టి
తల గొరుఁగుట :—

తనపాగఁగొని ధ్వజస్తంబుంబుతోడ
మెలివట్టి మెడగట్టి మిడమిడఁ జూడ
నలుకమైఁ బేర్చి పెద్దమ్మున శిరముఁ
బలుఘన జుట్టును బాఱఁగ గొఱిగి
యునిచిన ఖేదంబు నుమ్మలికంబుఁ
బెనుపాటు గదుర నిర్విణ్ణుఁడై యున్న
యన్నను గనుగొని యడలు దీపింపఁ
గన్నుల నీరొల్క గద్గద మగుచు
మొగము వెల్వాలఁ బార ముడమున సిగ్గు
వగయుఁ దోఁపఁగ నిల్చి వైదర్భి పలికెఁ.

—: రుక్మిణి తనయన్నను విడిచివుచ్చుమని
శ్రీకృష్ణునిఁ బ్రార్థించుట .—

" అక్కటా! ఈతఁడు నీయంతరంబెఱుఁగ
కిక్కడ నీచేత నిటుగట్టు వడియె
వెరగొప్ప నన్నుఁ దావిడిపింతు ననుచు
నరుదెంచినాఁడు నాయగ్రజుఁ డితఁడు
కలనిలోఁ బడువారిఁ గావక యిట్లు
పొలవసేతలు సేయఁ బోలునే యకట! 230
నన్ను మన్నించి క్రన్నన ప్రాణమెత్తు
మిన్ని తప్పులుఁ గాచి యతనిఁ బోవిడువు; "
మనిపల్కు నంతలో నడరి సీరియును
జనుదెంచె వైదర్భి సైన్యంబు బఱచి.
హరిఁగూడుకొని సీరి యరదంబు మీఁదఁ
దురపిల్లు రుక్మి నుదురుఁ జూచి పలికె.

—: బలరాముఁడు రుక్మిని విడిపించుట :—

" తగువాఁడు వియ్యము ధరణీశసుతుఁడు
తగదిటుసేయ నితని వేగ విడువు
మనిపల్కి బోధించి యతని విడిపించి
మనసుక్లేశము మాన్పి మరి రుక్మి ననిపి
యారామఁ దోడ్కొని యనుజుండు దాను
ద్వారవతికి నేఁగెఁ దాలకేతనుఁడు
పౌరులెదుర్కొని పట్టణంబెల్లఁ
గోరిసింగారింప గురుమూహూర్తమున
రాముఁడు హరియుఁ బురప్రవేశంబుఁ

గామించి సేసిరి కడుసంతసమున.
గురులచేత ననుజ్ఞఁ గొని శుభలగ్న
మరయించి పెండ్లికి నఖిల వస్తువులు
సమకూర్చి బాంధవసమితి రప్పించి

—: శ్రీరుక్మిణీదేవి వివాహము :—

విమలమణి స్తంభవివిధశిల్పముల
వెరవుగాఁ బెండ్లికి వేది దీర్పించి
పరవుగా ముత్యాలపందిలిఁ బెట్టి
ఘంటామృదంగమంగళతూర్యరవము
లింటింట క్రమ్మోయఁగ నెల్ల వీథులను
గనకతోరణములుఁ గలువడంబులును
గనకకుంభంబులుఁ గరమొప్ప నెత్తి
కస్తూరిచందనగంధసారాది
వస్తువిస్తారధూపవాసనలొలయ
నందలంబులును నందంద పంపించి
నందాదిగోపబాంధవుల రప్పించి
దేవతాతిథిగృహదేవతార్చనలు
గావించి రేవతీకాంతయుఁ దాను
తరమిడి యయ్యుదయును రోహిణియు
హరిపరిణయంబున కాత్మల నలర
శతకోటికందర్పసన్నిభమూర్తి
యతులితశృంగార మంగీకరించె.
కంతుబాణంబునఁ గడిగినభంగి
కాంతమైనార్చి సింగారించి తెచ్చి

తనరారు గృహదేవతలయొద్ద నిలిపి
యనుపమంబగులగ్న మాసన్నమైన
సాందీపనియమిత ద్విజోత్తములుఁ
జెంది పుణ్యాహంబు నేయించి రంత.
ఆనకదుందుభి హలపాణియుగ్ర
సేన నందాదులుఁ జెలులుఁ జుట్టములు
వలనొప్ప విప్రభూవరవైశ్యశూద్రు
లెలమి మహోత్సవంబేపారుచుండఁ
గొమరారు నప్పసిఁడికుడుక నక్షతలు
నమరఁగఁ దలబ్రాలు నఖిలవస్తువులుఁ
బసిఁడిపళ్లెరముల బహుభంగిఁ బూనిఁ
రసికత మీరి పేరంటాండ్రు పాడ
నాలోన రుక్మిణి నంబుజోదరునిఁ
బ్రాలపొంగుల మీఁదఁ బరగంగ నుంచి
తెరవట్టి సౌభాగ్య దివ్యవస్తువులుఁ
గరముల నునిచి మంగళరావమెలయ
నాయెడ ఘుడీయుర మరసిదివ్వజ్ఞ
లాయతమాయతమని ప్రీతిఁ బలుక
శుభలగ్నమరుదేర సుముహూర్తమనుచు
నభినుతులొనరించె నమరసంఘంబు;
తెరయెత్త ముఖచంద్రదీప్తులు వొలయ
యిరుపురు నొండొరులీక్షించి రంత;
హరిచూడ్కి సతిచెక్కుటద్దంబులందుఁ
గరమొప్పు పత్రరేఖలభంగి నమరె;
వనితచూపులు హరివక్షంబు మీఁదఁ

బెనుపార నీలాలపేరులట్లుండె ;
సురభూరుహము మీఁద సురవల్లి నిగుడి,
విరులు రాల్చినభంగి వెలఁదొప్ప నెక్కి
పరువడిచేఁ దలఁబ్రాలొప్ప బోసె ;
కరమర్థి హరి కరగ్రహణంబు సేయఁ
గలితమా వందిమాగధరావములును
జెలువారు సద్విజాశీర్వాదములును
మంగళపాఠకమహితవాక్యములుఁ
నింగి ముట్టగను ఘూర్ణిల్లె నంబుధులు.
అంతహోమాదికృత్యములెల్ల ఁదీర్చి
సంతోషచిత్తుఁడై శౌరి పెంపొందె.
అనుపమ భక్ష్యభోజ్యాన్నపానములఁ
దనిపి యందఱికిని దగకట్ట నిచ్చి
నందయశోదల నయవాక్యవస్తు
సందోహములఁ బ్రీతి సలిపి వీడ్కొలిపె ;
శోభనదినములు సొంపార దీర్చి
యాభామినియుఁ దాను నంబుబోదరుఁడు 270
కేళిహర్మ్యములందుఁ గృతకాద్రులందు
శైలసానువులందు సరసులయందు
వైదర్భితో రతివల్లభ క్రీడి
నాదట సుఖలీలలం దె మురారి.

—: ప్రద్యుమ్ను ని జననము :—

అటనొక్క యేడాది కబల రుక్మిణికిఁ
బటుతరంబైన గర్భశ్రీవహింప

మగువకు ఘృతకశీమంతోత్సవంబు
నెగడింపఁ దొమ్మిదినెలలు నిండుటయు ;
హరఫాలనయనాగ్ని నడఁగిన మరుఁడు
హరికిని రుక్మిణియందు ప్రద్యుమ్నుఁ
డనుపేర హరి యవతారభేదమున
జనియించెనో యన ! జన్మించె తనయుఁ
డాపుత్రుఁ గనుగొని యతిగారవమున
నేపార సంతోషమెసఁగి వర్ల్ల ;

—: పుట్టింటిలోనుండి ప్రద్యుమ్నుని శంబరుఁడపహరించుట :—

" మువ్వంటుదినమయ్యో ! ముద్దులపట్టి
నెవ్వఁడో కొనిపోయె నింటిలోనుండ !"
అని మహారోదన మటుసేయ శౌరి
విని సంభ్రమించి యవ్విధమెల్ల మున్నె
యెఱిఁగిన హాఁడయ్యె నెఱుఁగనియట్లు.
వెఱఁ గంది నలుగడ వెదకంగఁ బనిచె. 280
వదలక ఁడన పూర్వవైరంబుఁ దలఁచి
యదయుఁడై శంబరుండను దైత్యవరుఁడు
కొనిపోయి జలధి నొక్కామరుని వైచి
చనియె, నాశిశువు మత్స్యముగ్రింగె నంత.

— సముద్రములో వేయఁబడిన బాలకుని
మత్స్యమొకటి గ్రిఁగుట :—

ఆనావికులు వల నమ్మానును దిగిచి
కానుక యిచ్చినఁ గని శంబరుండు

యడబాల కొప్పింపుమని పంచె, వాఁడు
తడయక యమ్మానుఁ దళనంబు సేయఁ
గడుఫ్రలోనున్న చక్కని కుమారకునిఁ
గడువేడ్క నాద్రైత్యకాంతకొప్పించె ;

—:మాయావతి ప్రద్యుమ్నకుమారుని మక్కువతోఁ బెంచుట:—

నంతమాయావతి యాపుత్రుఁ గాంచి
సంతసంబునఁదేలి సౌమనస్యమున
నాపుత్రు శుభరేఖలంతరంగమున
నాపోకఁ గనుఁగొను నందంద పొక్కు
నక్కున నిడు ముద్దులాడుఁ ద్నిచ్చు
జిక్కకౌఁగిటఁ జేర్చు చేష్టలు మఱచు
నీరీతిఁ బెంచగా నెలమి కందర్పుఁ
డారూఢయవ్వనుఁడై చూడ నొప్పె ;
ఆలోలమదనుని యాకారసరసి
నాలోలనయన మాయావతి మునిఁగి 290

—: మాయావతి ఆరూఢయౌవనుఁడగు ప్రద్యుమ్నుని
గాంచి మోహించుట :—

రతికాససేసి గారవము వోనాడి
చతురత గతులను సరసభావమున
నాపడఁతి యొకనాఁడతిరహస్యమున
పైపడి పట్టిన భావజుండలిగి
" కటకటా ! ఈపని గర్హ్యంబనక
నిటు సేయఁదగునమ్మ ! ఇందీవరాక్షి !
తల్లివి నీవు నీతనయుఁడ నేను

చెల్లునే పాపంబు సేయంగ నీకు?
ఎక్కడ వినఁజూడమిట్టి దుర్నీతి
నెక్కడగలిగె! నీవెవ్వతవ " నుండు ;
హరికిరుక్మిణికిని యవతరించుటయు
నెటీఁగి శంబరుఁడు తానిందుఁ దెచ్చుటయు
జేరిన చండంబుఁ జెప్పి, వెండియును
నారామ భావజు నల్లన పలికె.
" రతినేను నాపుష్పరథుఁడవు నీవు
ప్రతిలే యాదిదంపతులము గాన
వీండొక గతిగాదు వీని నిర్జించి
దండిమై మనము పోదము ద్వారవతికి.
ఇతఁడు మాయా విధం బెఱుఁగు నీతనికిఁ
బ్రతిలేని విద్యలభ్యాసంబు సేయు ;" 300
మనుచు మాయావతి యమ్మహావిద్య
మనసిజునకు నిచ్చె మంత్రయుక్తముగ
ప్రద్యుమ్నుఁడంత నాపడఁతిచేఁ బెక్కు
విద్యలునేర్చి యా వెలఁదియుఁ దాను
భ్రుతిఁబూని వర్తింపఁ దెలిసి శంబరుఁడు

—: శంబరప్రద్యుమ్నుల యుద్ధము :—

నతివేగమునను మహాగ్రహంబొదవ
మదనుఁడే దెగటార్పు మది విచారించి
గడఁగొని లయకాలకాలుఁడో యనఁగఁ
బఱతెంచి వైచిన భావజుండలిగి
యుఱక యాతని వక్షమురుముష్టిఁ బొడిచె;

వాఁడు మహాశక్తి వైచిన మరుఁడు
పొడిగాగ నదిద్రుంచెఁ బుడకచందమున.
అప్పుడయ్యసుర మహాబలంబొడవ
నుప్పరంబెగసి పైనురగమై పడిన
గరుడుఁడై యాపాము ఖండించెమరుఁడు ;
తిరుగక దనుజుఁడు ధీరుఁడై పేర్చి
వనదమైఁ పాషాణవరుషంబుఁ గురియ
ననిలుఁడై విరియించె, నద్రియై పడిన
కులిశమై దునుమాడె, నొంకక వాఁడు
కలుషించి కేల ఖడ్గము నెత్తుకొనుచు 310
బలువిడిఁ గవిసిన భావసంభవుఁడు
తలఁ డ్రైవ్యనేసె నుద్ధతకోపుఁడగుచు,
దేవసంఘములార్చె దివిఁ బుష్పవర్ష
మావిష్ణుతనయుపై నందంద కురిసె.

—: ప్రద్యుమ్నుఁడు సతితోఁగూడ ద్వారవతికి వచ్చుట :—

అసుర నీగతిఁ దెగటార్చి, వానింటి
వసురత్నభూషణావళులెల్లఁ గొనుచు
నంతరిక్షంబున నాద్వారవతికిఁ
గాంతాసమేతుఁడై కంతుఁడే తెంచె.
అంతట బురజనులండఁటుఁ జూడ
నతంత శౌరి గృహంబున నిలువ
వైదర్భి దగ్గఱివచ్చి యాటించి
యాదవాన్వయజాతు నాజానుబాహు
నీలనీలాంగు నున్నిద్రాంబుజాతు

బాలభానుప్రభాప్రతిమానవస్తు
హారకుండలకిరీటాకల్పకలితు
నారాయణాత్మజు నారీసమేతుఁ
గనుఁగొని కృష్ణుగానోపు ననుచు
ననుమానమునుఁబొంది యాకాంత పలికె.
"సుందరాంగుండేరి సుతుఁడకో! ఈతఁ
డెందుండి వచ్చెనో! ఎవ్వఁడో! ఇతని 320
నేయమ కనియనో! ఈ కుమారకుని
యేయింతినోచెనో! ఇతని కొఁగిటికి!"
అనిపల్కి తనకన్న యర్భకుఁ దలఁచి
స్తనములుఁ జేప బాష్పములుబ్బి నేలఁ
జిందఁ "నేఁ గాంచిన శిశువు ప్రాణంబు
లిందాక నుండిన నింతె కాకున్నె!"
హరియెడ నాతని యంగంబు సొబగు,
మెరమెరఁదోఁప నర్మిలిపేర్మిమాన
ఁడన వసుదేవుఁడు హరియును బలుఁము
జనుదేర దేవకీసతులును దాను
మారుని యాకార మహిమ వీక్షింప;
నారదుండేతెంచి నలినాక్షుఁ గాంచి
యెసఁగ బాలుని పురిటింటిలోనుండి
యసుర యెత్తుకఁబోయినది యాదిగాఁగ
చెప్పి నీపుత్రుఁడు చిత్తజుండీతఁ
డిప్పాలంతుక కోడలిది రతిదేవి
యనిచెప్పి నారదుండరుగ నందఱును
మనముల సంతోషమగ్నులైరంత.

కడువేడ్క రుక్మిణి కదియుంగ వచ్చి
కొడుకుఁ గోడలి నిత్తుకొని కౌఁగిలించి
వసుదేవ దేవకీవనజాక్షులులు
కెసలార మ్రొక్కించి యింపులఁ బొదలె.
పురిటిలోఁ జెయిదప్పి పోయిన కొడుకు
మరలి యిన్నేండ్లకు మగువయుఁ దాను
నేతెంచె హరిభాగ్య మెట్టిదో! అనఁగఁ
జాతుర్య సుఖలీల సలిపె మురారి.

—: సత్రాజిత్తుని వృత్తాంతము :—

అంత సత్రాజిత్తుఁడను రాజవృషభుఁ
డెంతయు భయమంది యిందిరా విభుని
కాస్యమంతకముతో నమృతాంశుమండ
లాస్యక ,నిచ్చెదమని చెప్పుటయును
వెఱఁగొంది యారాజు వెన్ననికేల
వెఱచి యమ్మణితోన వెలఁది నెట్లిచ్చె
నాకథఁ జెప్పవేయని వేఁడ శుకుండు
ప్రాకటంబుగఁ గురుప్రవరుతో ననియె.
అనఘ! సత్రాజిత్తుఁడను ధరాధీశుఁ
డినుగూర్చి తపమాచరింప నాతనికి
మెచ్చి వరంబిచ్చె మిహిరుండు వేఁడ
నిచ్చె స్యమంతాఖ్య నెసఁగు రత్నంబు
నామణి వటుంబునంవొప్పఁ దాల్చి
తామరసాప్తుఁడితండకో! యునఁగ
ధరణి యేలుచునుండి ద్వారకాపురికి

నరుడెంచి యొకనాఁడు హరిఁజూచు వేడ్క
సరసిజసఖుఁడేల చనుదెంచె! ననుచుఁ
బురము వారిల్ల నభ్రతమంది చూడ
శౌరిగేహమునకుఁ జనుదేర, కృష్ణుఁ
డారాజు మన్నించి యర్థిఁ బూజించి
యొకకొన్ని నెలలుండి యొక్కనాఁడతని

—: శ్రీకృష్ణుఁడు సత్రాజిత్తుని స్యమంతకమణిని యాచించుట :—

నకుటిలచిత్తుఁడై యబ్జాక్షుఁడనియె;
"ఈ రత్న మిమ్ము నీకేవస్తువైనఁ
గోర నీకిచ్చెదఁ గొనుమన్న" న్నృపతి
"కనకంపుమాడలుఁ గడఁగి యిచ్చలును
నెనిమిది బారువులిచ్చు నీరత్న
మెవ్వరిచే నున్న [1]నీతిబాధలును,
జివ్వయు [2]దురితముల్ చెండవు నరుల
నినదత్తమీరత్న మీనోప" ననుచు
ధనలోభమున బల్కెఁ దగువాఁడు దన్ను
నడిగిన వస్తువు లడఁచి యీనేర
కడలిన దుఃఖార్తులగు చెందు నరుడె!

—: సత్రాజిత్తు ప్రసేనునకు మణినిచ్చుటయు, వాఁడు వేటకుఁ బోవుటయు: —

వనజాక్షునకు నీక వంచించి రత్న
మనుజునికిచ్చిన నాప్రసేనుండు

---

[1] నీతిబాధలుడుగు [2] దురితంబు

నామణి ధరియించి యశ్వంబునెక్కి
కామించి యడవి కొక్కఁడు వేఁట వెడలి
మృగముల నొంప నమ్మేదినీవరుని
మృగరాజు చంపి యామిషశంక నతని
మెడనున్న రత్నమర్మిలిఁ గొంచు కొండ
పడలోని కరుగంగ భల్లూకవిభుఁడు
యా కేసరినిఁ ద్రుంచి యామణిఁ గొంచుఁ
ద్రాకటంబుగ మహాభవనంబు సొచ్చె.
అంత సత్రాజిత్తుఁ డనుజుఁడు రామి
కెంతయుఁ జింతించి యిచ్చలో వగచె.

—: సత్రాజిత్తు శ్రీకృష్ణుడు మణి నపహరించెనని సందేహించుట :—

" కటకటా! అడవి కొక్కరుఁడునుఁ బోయెఁ
గుటిలత నెవ్వరు కూల్చిరోగాక!
తనకు నమ్మణి యీని తవ్వున శౌరి
మనప్రసేనుఁ బట్టి మడియింపఁబోలు!
అతఁడేల లోబడు నన్యులచేత?
ఇతరులీసాహసం బేల కావింత్రు?
అడిగిన యీ నేరకనుజన్మఁ గోలు
పడితినక్కట!" అని పలవింపుచుండ
వినిపౌరులెల్లను విష్ణుని దలఁచి
యనుమానపడుచుండ నామాట లెటిఁగి
యపరిమితజ్ఞాని యగు శౌరి యట్టి
యపకీర్తి నెబ్బంగి నడఁగింతు ననుచు

నడవికిఁ దను బారులందఱుఁ గొలువఁ

—: శ్రీకృష్ణుడపవాదమును సహింపక మణిని వెతుకుటకై
యడవికిఁ బోవుట :—

గడువేగ నరిగి సింగముచేతఁ బడిన
హయముఁ బ్రసేనుని యచ్చోటగాంచి
రయమున సి హనిర్గమనమార్గమునఁ
జని బుుక్షవిభుచేతఁ జచ్చినసింహ
మునుగాంచి పురజనంబుల కెల్లఁజూపి
యాగుహావాకిట నందంఱ నునిచి
వేగమే కృష్ణుఁడా వివరంబు సొచ్చి

—: శ్రీకృష్ణజాంబవంతుల సమావేశము .—

చనె; జాంబవంతుని సదనంబు నందుఁ
దనరారు సఖి నునుతల్పంబు మీఁదఁ
దనయ నందిడి దాది దానికి రత్న
మనునయంబునఁ జూపి యాడింప, కృష్ణుఁ
డరుదేరఁ బొడగాంచి యదరి యేద్చుటయుఁ
బరుషత భల్లూకపతి యేఁగుదెంచి

—: శ్రీకృష్ణజాంబవంతుల యుద్ధము :—

యట్టహాసము సేసి హరిఁగిట్టి ముష్టి
ఘట్టనంబులఁ బాడఘాతల నొంపఁ
గడఁగి మాధవుఁడు నిర్ఘాతంబు వోని
పిడికిటఁ బొడిచిన బెదరక జాంబ 370

వంతుఁడు మురపైఁ దివకుంబుఁ బొడువ
నంతకాకారుఁడై హరివానిఁ దాఁకె.
ఇరువురు నీరీతి నిరువదిదినము
లురువడి పోరాడి యొగి కైటభారి
భల్లూకపతిగుండెఁ బగులంగఁ బొడువ
నొల్లనొల్లన వోయి యురుమూర్ఛఁ దెలిసి
యేయుగంబులయందు నీరీతిఁ దొడరి
పాయకిర్వదినాళ్లు బవరంబు సేయ
నెవ్వీరునకుఁ జెల్లు నితఁడింత నేసె
నెవ్వరొకో! అని యిచ్చలోఁ దలఁచి
యంబుజోదరు నట నాత్మలోఁ దెలిసి
జాంబవంతుఁడు భక్తి సాష్టాంగ మెఱిఁగి
చేతులు మొగిడించి శిరసునఁ దాల్చి
యాతతప్రీతి నిట్లని సన్నుతించె.
" దేవ! జగన్నాథ! దేవేంద్రవంద్య!
గోవింద! కృష్ణ! ముకుంద! సర్వేశ!
నీవాదిమూర్తివి నిగమార్థవిదులు
భవించి కనియెడి పరమాత్మవీవ!
పొరిపొరి బ్రహ్మవై పుట్టింతు జగము!
హరిమూర్తివై నీవె యనిశంబు బ్రోతు! 380
హరుఁడవై యడగింతు పఖిలభూతములఁ
బరమాత్మ! నీలీలఁ బ్రణుతింప వశమె?
దశరథాత్మజుఁడవై ధరణిఁ బాలించి
దశకంఠు గెలిచి సీతాదేవిఁ దెచ్చు
శ్రీరాముఁడవు నిన్నుఁ జింతింప మఱి

వైరంబు గొని పోరి వంచితు నైతి
నాతప్పు సైరించి నన్ను మన్నించు
నీతత్వ మెఱుఁగంగ నేర్తునే'' యనిన
''నాతోడ నిరువది ర్లు పోరాడి
భూతేశునకు నైన బోలునే యందుఁ
బెద్దవు నీవు నాపిడికిళ్లు దాఁకి

—: శ్రీకృష్ణుఁడు జాంబవతీకన్యను బరిగ్రహించుట :—

తద్దయు నొచ్చె నీతనువంచుఁ''బలుక
[1]సరసిజోదరుఁడు బుుక్షునకిట్లనియె.
''ధరణిపై నీస్యమంతక నిమిత్తమునఁ
బరపైన యపకీర్తి పాటిల్లె నాకు;
నేపార నీరత్నమిచ్చి సంప్రీతి
వేపంపు'' మనుటయు విని భల్లుఁడేఁగి
నానుణి నర్పించి యాత్మసంజాత
వామలోచన జాంబవతినిచ్చి హరికిఁ 390
బ్రణమిల్లి ''ఈకన్యఁ బత్నిగా నేలు
ప్రణవాత్మ!'' అనిపల్క పద్మాక్షుఁడతని
మన్నించి కన్యకామణితోడ మణిఁ
గ్రన్ననఁ గైకొని కదలి యేతెంచె.

—: బిలద్వారమందుండిన పౌరులు పురమును జేరి
శ్రీకృష్ణుఁడు మడిసెనని చెప్పుట :—

చెన్నార వెన్నుని సేవించి వచ్చి

---

[1]ఒకేపాద మున్నది.

మున్ను బిలద్వారమున నున్న పౌరు
లాకంజలోచనుఁడాపెఁ నడఁగి
రాకున్న బెగడి పురంబున కరిగి
యీవార్త నెఱిఁగింప నఖలబాంధవులు
దేవకియును వసుదేవుఁడుఁ గలఁగి
దేవతాగణముల ద్విజలోకతృప్తిఁ
గావించిరంత; నాకమలలోచనుఁడు
ద్వారకాపురి సొచ్చి తగ నుగ్రసేను
నారూఢగతిఁ గాంచి యుంగుఱుఁ జూడఁ
బ్రీతి సత్రాజిత్తుఁ బిలిచి ప్రసేనుఁ
డాతల వని మృతుఁడైన చందంబు
మరి జాంబవంతుఁడు మణి హరించుటయు
నరయ నాతఁడు కయ్యమాడిన తెఱఁగు
నచ్చుగా నెఱిఁగించి యతనికారత్న
మిచ్చి మనోవ్యధ నెడలె మురారి. 400
ఉత్తములగు వారికొక నింద యొడమ
నుత్తలపడి తీర్పకోర్తురే నిలువ!
అంత సత్రాజిత్తుఁడమ్మణి దాన
వాంతకుచేఁ గొని యంతరంగమున
సిగ్గును దుఃఖంబుఁ జిడిముడిపాటు
నగ్గలంబొదవ నిట్లని విచారించె.
" అక్కటా! శ్రీనాథు నఖిలలోకేశు
నెక్కటి నిందించి నృపకోటిలోనఁ
బాపంబు సేసితిఁ బద్మాతుచిత్త
మేపాటి నొచ్చెనో యేమిగాగలదో?

హరిమానసము రోషమడఁగెడు నట్టి
వెర వేదియో యని విన్న పాటు నొంది

—. సత్రాజిత్తు సత్యభామను శ్రీకృష్ణునకు భార్యగా నర్పించుట :—

తనకూఁతు సత్య నుత్తమగుణాభరణఁ
డనరార నై సేసి తనవారుఁ దాను
మణితోడఁ గామినీమణి నొప్ప నిచ్చి
యణిమాదిగుణపూర్ణుఁడగు హరి కనియె.
" పరమేశ! నాకూర్మిపట్టి యీకన్యఁ
బరిణయంబై రవిప్రభ నొప్పుమణియు
ధరియింపు" మన్న మాధవుఁడా నరేంద్రుఁ
గరుణించి నెమ్మోముఁ గనుఁగొని పలికె. 410
" అరులు మిత్రులు నాకు నరయంగ లేరు
పరమాప్తుఁడవు మాకుఁ బావనచరిత!
ఈనాతి నిమ్ము నాకిమ్మహారత్న
మీ గొల్ల నేనీకు నిచ్చితి" ననుచు
నాతని కర్పించి యాసత్యభామఁ
బ్రీతిని బెండ్లాడె పీతాంబరుండు.
సత్యభామయుఁ దాను సంప్రీతితోడ
నత్యుదాత్తసుఖంబు లందె మురారి.

—: శ్రీకృష్ణ లభద్రులు కరిపురంబునకు వెడలుట .—

ఆలోనఁ బాండవులట లక్కయింటఁ
గాలి చచ్చుట విని కాలక నుంట

దెలిసిన వాఁడయ్యుఁ దెలియని యట్లు
బలభద్రుఁడును దాను బయనమై కదలి
కరిపురంబున కేఁగి గాంగేయ విదుర
కురుపుంగవులఁ గనుగొని పాండు సుతులఁ
దలఁచి దుఃఖించి బాంధవులును దాను
కలిసి వర్తింప; నక్కడ నొంటియైన

—: శతధన్వుఁడు సత్రాజిత్తుని వధించి మణిని హరించుట :—

యక్రూరకృతవర్మలా కృష్ణతోడ
నక్రుడౌ శతధన్వ వడిఁ జూచి పలికి
''రడరుచు సత్రాజితను వాఁడు నీకుఁ
గడఁగుచు యీనున్న కన్యయు హరికి
నిచ్చె నాతని రత్న మేవెంటనైన
పుచ్చుకొమ్మ'' నుటయుఁ బొరి నొక్కరాత్రి
తనయింట నున్న సత్రాజిత్తు నిద్ర
దనిసి యుండఁగ మెడఁ డటిగి వధించె.
తరుణులందఱు నేడ్వఁ దనరి యామణిని
హరియించె శతధన్వఁ డటు యింతలేక
సత్యభామయుఁ దండ్రి చావున కడలి
యత్యంతశోకాన నతని కాయంబుఁ
దైల పక్వముఁ జేసి తగుచోట నునిచి
యాలేమ కరిపురి కరుదెంచె నంత.

—: శ్రీకృష్ణుఁడు శతధన్వునిఁ జంపుట :—

ఆమాట విని కృష్ణుఁ డబల నూరార్చి

రాముఁడు దానును రథ మెక్కి కదలి
తరలాక్షుఁ దోడ్కొని ద్వారకాపురికి
నరుదేర శతధన్వుఁ డాస్యమంతకము
నక్రూరునకు నిచ్చి యతిజవాశ్వంబు
విక్రమంబున నెక్కి, హలియును దాను
పటురయంబున వానిపజ్జఁ దాఁకుటయుఁ
జటులత వాని యశ్వము జనంబెడలి
భరమోర్వకను బడి ప్రాణముల్ విడిచె
తురగంబు కూలిన ఁదోరంపు భీతి 430
నాతఁడు కాల్నడ నరుగుటఁ జూచి
యాతతరయమున నరదంబు ఁద్రోలి
ఘనచక్రధారచే ఁగంఠంబు నటికి
తనువెల్ల నసి రత్నముఁ గాన లేక
''శతధన్వ నూరకే చంపితి నకట!
ఇతడు మహామణి నెందుంచినాఁడో?
అరసికొందము గాక'' యనిరథంబెక్కి
యరుదేర హలపాణి హరికిట్టులనియె.

—: బలరాముఁడు మిథిలానగరమునకు వెళ్లుట ;
అచ్చట దుర్యోధనుఁడతని వద్ద గదాయుద్ధ మభ్యసించుట :—

''ఈ మిథిలాధీశుఁడితఁడు నాసఖుఁడు
కామించి యీరాజుఁ గాంచి వచ్చెదను
నీవు పొమ్మని''పల్కి నీలాంబరుండుఁ
వేవేగ మిథిలకు విచ్చేయ నతఁడు
యెదుఱేగి సీరికి నెంతయు వేడ్కఁ

జదురొప్ప దేవోపచారసక్రియలు
నతిభక్తిఁ బూజింప నతనిగేహమునఁ
జతురత నొకకొన్ని సంవత్సరములు
కలసి వర్తింప నక్కడ సుయోధనుఁడు
హలితోడఁ బటుగదాభ్యాసంబు సేసె.

—: అక్రూరుని వృత్తాంతము :—

వనజాతనేత్రుఁడును ద్వారవతికి నేతెంచి
తనరారు మణి శతధన్వుని వద్దఁ
గానక యుండుటఁ గాంతకుఁ జెప్పి
వాని సక్రాజిత్తు భూమివర్యునకుఁ
బరలోకికంబులు భక్తిఁజేయించె.
అరయ నారత్నంబు యక్రూరుఁడెత్తి
కొనిపోయి వనభూమి కుశలియై యుండె.
అనఘమానసుఁడైన యక్రూరుఁ డరుగ
నాపట్టణంబున నఖిలమంత్రులకు
దూపిల్లె భయకష్టదుష్టరోగములు.
అని చెప్పుటయు విని యక్రూరుఁడెట్లు
ఘనపుణ్యుఁడయ్యె నక్కథఁ జెప్పుమనుఁడు ;
మున్నశ్వపాలుఁడు మిగిలి నానావృష్టి
ఖిన్నులైకాశి కేగినఁ గాశిరాజు
హరువరంబునఁ గనె యమృతాంశువదనఁ
దరలాక్షికాందిని తన కూర్మిపుత్రి ;
ఈకన్నె చే నన్ని(యీతి)బాధలును
శోకరోగాదులు సోకక యడఁగు ;

ఆకన్యఁబ్రీతిమై యశ్వపాలునకుఁ
జేకొని వడిఁ బెండ్లి సేసి పంపుటయు
నానాతి వరియించి యఖిలదుఃఖములు
మాని సుఖించె నమ్మనుజవల్లభుఁడు.
ఆయింతి సుతుఁడైన యక్రూరుఁ డలిగి
పోయినకతమునఁ బుట్టె నీపాప

—: అక్రూరుని శ్రీకృష్ణుఁడు పిలిపించి బుద్ధులు చెప్పి మఱల వానికే మణిని ప్రసాదించుట :—

మనిచూచి శౌరియు నక్రూరుఁబ్రేమఁ
బనివడి దూతలఁ బంచి రప్పించి
యతనితో నొక్కనాఁడ తిరహస్యమున
శతదళనేత్రుఁడు చతురుఁడై పలికె.
" అడరి సత్రాజిత్తు నడఁచి మాణిక్య
మురవడిఁ గొంపోవ నొగి వెంటఁ దగిలి
శతధన్వ మూరకె చంపితి గాని
యతులితంబగు రత్నమతనిచేఁగాన
మక్కటా! శ్రీధనంబది పాడిగాదు
యిక్కువ జ్ఞాతులకిది యహితంబు
నీయింట నతని మానికముండె గాన
యీయధ్వరములు నీకిటు సేయఁగల్గె
నిది నాకుఁ బ్రియమన్న " నిందిరావిభుని
పదపంకజములకుఁ బ్రణమిల్లి యతఁడు
" గోవింద! కృష్ణ! ముకుంద! మురారి!
పావనగుణపూర్ణ! పద్మాయతాక్ష!

సర్వాత్మలందును జరియించు నిన్ను
సర్వేశ! ఎఱుఁగంగఁ జనునయ్యనాకు" 460
అని పల్కి హరిచేతి క్రూరుఁ డెలమి
తనరార నాస్యమంతక మిచ్చిమ్రొక్కి
శౌరి సంతసమంది జ్ఞాతులు చూడఁ
గోరి యారత్న మక్రూరున కిచ్చె!
"ఈకథవిన్న మీకీప్సితార్థములు
ప్రాకటంబుగ నిచ్చు భవబాధలుడుగు
నపకీర్తులడగించు నఘములుఁ జెఱచుఁ
గపటంబు లెడలు మంగళములు నిచ్చు"
ననిచెప్పి మరియును నంబుజోదరుఁడు

—: శ్రీకృష్ణుఁడు ఇంద్రప్రస్థపురమునకు వెడలుట :—

తనరంగ నింద్రప్రస్థంబున కరిగె.
అఖిలలోకారాధ్యుఁడగు విశ్వగురుఁడు
సుఖతరంబుగఁ బాండుసుతుల నీక్షించి
సుదతి గొంతికి ధర్మసుతునకు మ్రొక్కి
కదియంగ భీమునిఁ గౌఁగిటఁ జేర్చి
నవ్వుచుఁ దనమ్రోల నమ్రులై యున్న
కవ్వడికవల నొక్కట నెత్తి ప్రేమ
నందతి సేమంబులడుగంగ వార
లందఱుఁ బూజింప నానందమంది
గొంతియుఁ గృష్ణు నక్కునఁ జేర్చి దుఃఖ
మంతకంతకుఁ బేర్చి యార్తిమై నేడ్వఁ
గరపల్లవంబునఁ గన్నీరుఁ దుడిచి
నరుదండఁ దన మేనయత్త నూరార్చి

ధర్మసందను గేలు తనకేలఁ బట్టి
యర్మిలి నిగుడ నిట్లనియె నాశౌరి.

—: శ్రీకృష్ణుఁడు పాండవుల క్షేమవార్తల నరయుట :—

" అక్కటా! దుర్మదులగు శత్రు)నులు
పెక్కుపాటులు మిమ్మఁ బెట్టంగ వినుచు
నొప్పగించిన యట్లులుంటిమి గాని
యప్పటప్పటికి మిమ్మరయంగ లేక
దైవంబుకతన నింతటి బాధలుడిగె
నేవిధంబునఁ బుణ్యులీలోకములను ;"
అనవుఁడు ధర్మరాజా కృష్ణుఁ జూచి
వినయ బాంధవములు వెలయ నిట్లనియె.
" అనఘాత్మ! నీ మర్మమరయకయున్న
మనకేర్తు మే మేము మర్త్యులలోన ?
తల్లియుఁ దండ్రియుఁ దైవంబు గురుఁడు
నెల్ల బాంధవులును ఁల నీవె మాకు!
ఈలోద్దివాక్కేల నిహపరంబులకు
మాకెవ్వరున్నారు? మధుకైటభారి!"
అనుచు మజ్జనభోజనాది సత్కార
వినయోపచారాది విధులఁ బూజింప
హరియుఁ బాండవులును ననోన్యమైత్రి
నురుతరంబుగ నుండ నొకయేఁడు చనియె.

—: శ్రీకృష్ణుఁడును బార్థుఁడును వేఁటకై వెడలుట :—

అత్తరి నొకనాఁడు హరియుఁ బార్థుఁడును

జిత్తాబ్జముల వేడ్కచిగురులు వొడమ
వాయువేగమ్ములైన వాజులఁ బూని
యాయుధపరిపూర్ణమగు రథంబెక్కి
యగణితసారమేయావళితోడ
మృగయులాయుధరశ్మి మెఱసి తోనడువఁ
గాకోలభీకరకాకోదరంబుఁ
గాకఝిల్లికము భీకరరావకులము
నపరిమితాభీలహర్యక్షకులము
కుపితకోలాంగూలకోలాహలంబు
కరతుండఖండితఘనపిప్పలంబు
వరతపఃపరికీర్ణపల్లవస్థలము
ప్రకటితకుంజరవ్రాతకంటకము
వికృతభల్లవ్యాఘ్రవృకసమూహంబు
నగు మహారణ్యంబు నందంద చొచ్చి
మృగయానురక్తులై మెలఁగి యాలోన
వలలొగ్గి తెరలొత్తి వరభటోత్తములు
బలిసి కొమ్మ్మలనుండి పదిలమై నూఁద 490
పరఁగఁ గిటివ్యాఘ్రభల్లసారంగ
కరిసింహశరభఖడ్గకులాయములు
గండభేరుండాది ఘనమృగాదులును
దండిమై ఁబరవర్వఁ, దగిలి యే యుచును
గుక్కలవిడుచుచుఁ గోరి పెన్వాలులు
నెక్కొనఁ జుట్టియు నిబిడాస్త్రసమితిఁ
బొలియించియును మృగంబులఁ గీటణంచి
యలసికృష్ణార్జును లర్కకన్యకకుఁ

జనుదెంచి శీతలజలమూని తీర
మునఁ దరుచ్ఛాయ నిమ్నుల విశ్రమింప :

—: కాళిందీపరిణయము :—

రక్తాబ్జపదతలరాజీవవదన
మాక్తికమణిదంత ఘనయు ననయన
పులిననితంబ కంబుపమానకంఠ
యావర్తనాభ రథాంగవక్షోజ
శైవాలరోమసంచయ బిసపాణి
యనసొప్పు కాళిందియను వరాంగోహ
చనుదెంచి కృష్ణుని సన్నిధి నిలువ ;
వనితసౌభాగ్యలావణ్యచాతుర్య
మమిషనేత్రుండై హరిచూచెనంత, 500
నరుఁడింతఁ గనుఁగొని "నీనాఁటి ! ఏటి
కరుదెంచితీ వెవ్వేఁడని పల్కుటయును,
మురిపెంపు సిగ్గును మోమున బెరయఁ
దరలాక్షిరోచులు దనర నిట్లనియె.
" కాలాత్ముఁడగు సూర్యకన్యక నేను
కాళిందియనుదానఁ గమలాక్షుఁ గూర్చి
తపమాచరింతు నీతటమున, వేఁట
నెపమున(నే తెంచు) నీరజోదరుని
కామించి వచ్చిన కార్యమంచనిన ;
ఆమెను మన్నించి హరి తోడుకొనుచు
శరిపురి కేతెంచి కాళిందికన్యఁ
బరిణయంబై యొప్పుఁ బద్మలోచనుఁడు.

అర్జును రథసూతుఁడై తోడువచ్చి
నిర్జరాధిపునాజ్ఞ నెదరి ఖాండవము
హుతవాహునునికి నాహుతిగా నొనర్చి
యతనిచే గాండీవమనుపేరి ధనువుఁ
దఱుగని యమ్ములుఁ దరుచరధ్వజము
వఱలెడు రథమును వాజులుఁ దెచ్చి
నరునకు నిచ్చె; నానహచేత మయుఁడు
డరికొను కాండవదహనంబుఁ బాసి 50
బ్రదికి సభామంటపంబును గట్టి
గదయు శంఖమునిచ్చి కడుభక్తి నరిగె.
హరియును రథమెక్కియతివయుఁ దాను
దరమిడి చనుదెంచె ద్వారకావురికి;
సాత్యకి నరుతోడ శస్త్రాస్త్రవిద్య
నత్యుదాత్తత నేర్చి హరిఁ గొల్చివచ్చె;
హరియుఁ గాళిందియు నసమాస్త్రకేళి
సరససౌఖ్యక్రీడ సలిపిరింపొంద.

—: మిత్రవిందాపరిణయము :—

వారక నాలో నవంతిభూపతులు
వీరులు విందానువిందులు ప్రేమఁ
దమ ముద్దుచెలియలి ధవళాయతాక్షి
విమలేందువదన సంప్రీడనిదాన
నారూఢలీల స్వయంవరోత్సవము
గారవ బునఁ జేయగాఁ గృష్ణుఁ డెఱిఁగి
చని భూపతులనెల్ల జడిసిపోఁద్రోలి

వనితఁ దోడ్కొని వచ్చె ద్వారకాపురికి

—: సత్యాపరిణయము :—

అగ్నిజిత్తుండను నారాజుతనయ
నగ్నిజిత్తాఖ్య నాయజ్ఞోచనుఁడు
కడువేడ్కతోఁ బెండ్లిగానిచ్చుఁ గోరి
కడఁకఁ గోసలపతికడకేఁగె నతఁడు. 520
కొనకొని హరి నెదురొక్కని తోడుకొనుచుఁ
జని యిష్టపూజల సంప్రీతుఁ జేసి
" కారుణ్యగుణపూర్ణ ! కల్యాణశీల !
వారిజోదర ! లోకవంద్య ! శ్రీకృష్ణ !
నాయింటి కరుదెంచి నన్నుమన్నించి
తే, యుగంబులయందు నేఁ గృతార్థుండ
నేమివిచ్చేసితి రెరిగింపు " మనినఁ
దామరసాక్షుఁడాతనికిట్లు జెప్పె.
" నీకూఁతు సత్య నున్నిద్రాంబుజాక్షి
మాకు నిమ్మ"నిన నమ్మనుజేంద్రుఁ డనియె.
" హరి ! నీవు మాయింటి యల్లుండవౌట
పరమకౌతుకము మాబంధులకెల్ల
నీపట్టణంబున నేడు శాశ్వతము
నేపారు నురు వృషభేంద్రంబు లిట్లు
శాతశృంగోత్తుంగ చటులసత్త్వమున
భూతలాధీశులఁ బొలియించుచుండు
వాని నేడింటిని వసుధపైఁ గూల్చి
వానికిఁ గాని యీవనిత నీననుచు

నొక వెట్టితనమున నున్నాఁడ గాక
యకలంక ! నీకంటె నధికులు గలరె ?
ఈకొని యుంకువ యిద్ది యెయ్యొల్ల
నీకసాధ్యంబేది ? నీరజోదరుఁడ !
అనిలోన నాఁబోతు లన్నింటి నడఁచి
పెనుపార నీకన్యఁ బెండ్లిఁగమ్మ"నిన ;
హరి యేడురూపుల నాఁబోతుఁ గమిసి
పహువడి లేఁద్రాటఁ బట్టి బంధించి
ధరఁ గూల్చి పేర్చిన ధైర్యారిఁ జూచి
పురజనులద్భుతంబును బొంది చూడ
నాపౌర కామినులంబుజోదరుని
చూపుచెంగలువల సారిదిఁ బూజింప
నీకృష్ణుఁ డిట దానె యేతెంచి పొందు
నీకన్యసౌభాగ్య మెట్టిదో యనఁగ !
శుభలగ్నమరుదేర సుండరీతిలక
నభినవంబుగఁ బెండ్లియయ్యె మురారి.
అతిసంభ్రమంబున నాకోసలేంద్రుఁ
డతిశయంబుగఁ గన్యకరణంబుగాఁగఁ
బదివేలు గోవులఁ బదివేలు కరుల
విదితంబుగా మూఁడువేల యింతులను
జటులవాహముల వింశతిసహస్రముల
పటుశతాంగంబులు పదివేలనిచ్చి
యనిచి పుత్తేరంగ నంబుజోదరుఁడు
వనితఁ దోడ్కొని ద్వారవతికేఁగుదెంచి
సత్యయుఁ దానును సౌభాగ్యలీల

నత్యుదాత్తత సుఖంబందె మురారి

—: శ్రీకృష్ణుఁడు భద్రనులఁజూణను వివాహమాడుట :—

ఘాని కేకయరాజపుత్రిని భద్ర
మేనత్తకూఁతు నర్మిలిఁ బెండ్లియయ్యె.
మరి స్వయంవరమున మద్రేశతనయ
నరమి లక్షణఁ బెండ్లియయ్వె మురారి.
వఱలు రుక్మిణి జాంబవతి సత్యభామ
మెఱయు కాళిందియు మిత్రవిందయును
సత్యయు భద్రలక్షణయును ననఁగ
నత్యుదాత్తత భామలయ్యెనమంద్రు
పట్టపుదేవులై భాసిల్లుచుండ
నెట్టన నరకుని నిర్జించి శౌరి
వెలఁతుల పదియాఱు వేలను దెచ్చి
యెలమి పెండ్లయ్యె నంచిట్లు సెప్పుటయు ;
నరకుఁడెవ్వఁడ ? వానినలినాక్షుఁడేలఁ
బరిమార్చె ? నెక్కడి పడఁతులు వారు ?
ఈకథ నెఱుఁగింపుమని వేఁడుటయును
జేకొని శుకయోగి చెప్పంగఁ దొడఁగె. 550

—: నరకాసురుని వృత్తాంతము :—

ధరణీసుతుఁడు నుద్ధతబాహుబలుఁడు
నరకాహ్వయుండు దానవకులేశ్వరుఁడు
వరశక్తివహిమ దుర్వారసత్వమున
ధరణిపైఁ గలరాజతతి నెల్ల నోర్చి

తనశాసనంబులఁ దగనిల్పి యంతఁ
దనివోక యతిబలోదగ్రుఁడై నడచి
యమరాధిపతిఁగెల్చి యగ్ని నోడించి
శమనుని గెల్చి రాక్షసుఁ బారద్రోలి
వరుణుగర్వము మాన్పి వాయుపుఁ బఱపి
పొరి కుబేరుని ద్రోలి భూతేశుఁ గిట్టి
వనధీశుపాశంబు పద్మివజ్రంబు
ధనపుని పెన్నిధుల్ తనసొమ్ముగాఁగ
నదితికుండలములు హరియించి యెందు
నెదురెవ్వరునులేక యేపు దీపించి
ప్రాగ్జ్యోతిషంబుగాఁ బరఁగు (దుర్గాన)
దిగ్జేయశక్తి వర్తింపుచో నంత ;

—: దేవేంద్రాదులచేఁ ప్రార్థింపఁబడి శ్రీకృష్ణుఁడు
నరకునిపైఁ దండెత్తుట :—

దేవేంద్రుఁడును సర్వదిక్పాలకులును
గోవిందుతో నర్థిఁ గూడి చెప్పుటయు
విని సత్యభామతో విహగంబు నెక్కి
చనుదెంచి ప్రాగ్జ్యోతిషము మీఁద నేఁరి
గిరిదుర్గమంబు నగ్నిపరీతమగుచు
మురయంత్రబహుపాశములఁ జుట్టివచ్చి
పరులకభేద్యమై బరగు నప్పురికి
నరుదెంచి పాంచజన్యధ్వాన మొసఁగ
నార్చిన నతిభీషణార్చులు నిగుడ
పేర్చి మిన్నుందిన భేదింపరాక

హరి శార్ఙ్గమెక్కిడి యయ్యగ్నిఁ బల్గార్చి
కులిశబాణంబునఁ గోటలుఁ గూల్చి
బలువిడి మురయంత్రపాశఁబులడఁచి
దానవసేనలు దటిమి పైనడవ
నానాస్త్రములఁ ద్రుంచె నలినాక్షుఁడంత;

—: మురాసురసంహారము :—

అంతయుఁ గని మురుఁడతిరౌద్రమెసఁగ
నంతకాకారుఁడై యైదుమోములను
ఘనరోషవిస్ఫులింగములుప్పతిల్ల
సునిశిత కీలోగ్రశూలంబుఁ ద్రాలఁ
గలుషించి జగములొక్కట ద్రిమ్మరిఁజూచు
ప్రళయకాలమునాటి ఫాలాక్షుఁడనఁగ
దట్టించి హుంకారధ్వని దిక్కులగల
నట్టహాసము సేసి హరిమీఁదఁ గవిసె. 570
జ్వాలాకరాళజిహ్వమగుశూలాన
వ్యాళాహిడమను వైచె తాఁగదసి
కడుఁ బేర్చి నిసితమార్గణములు మూఁడు
తొడిగి శూలంబుఁ దుత్తునియలు చేసె.
నురుశరాష్టకమున నురమాడ నేయఁ
దిరుగక దైత్యుఁడు తీవ్రకోపమున
హరిపై మహాశక్తి నదరింప నౌరి
శరములు మూఁట జర్ఝరితంబు సేయ
గదఁగొని లయకాలకాలుఁడు వోలె
చదియఁ బక్షీంద్రు వడిముఁ బ్రేయుటయును

హరి నందకంబెత్తి యమ్మురాసురుని
శిరమును గదయును ఖండించివైచె.
యాదవోత్తముఁడు చక్రాభీలధార
నైదు శిరంబుల నవలీలఁ దునుమ
బలభేదిచేఁ గూలు పర్వతంబనఁగ
నలవరి మురదైత్యుఁడవనిపైఁగూలె.

—: మురాసురుని పుత్రులు తామ్రాదుల యుద్ధము :—

ఆమురాసురపుత్రులైన తామ్రాదు
లాముకుందుని మీఁద నందంద కవిసి
కరవాలములనలముద్గరభిండివాల
పరశుతోమరగదాపాశశక్తులను 580
బలములుఁ దారును బాణజాలముల
బలువిడి గురిఁయించి పక్షీంద్రుమేను
హరిమేను నొ (ప్పింపహరియుఁగోపించి)
కరములఁ ద్రెవ్వి యంగంబులఁ దునిమి
బరులు వ్రక్కలు వాపి పథములు మురిసి
శిరములు.....వగిలి
యెమ్మెలు చిద్రుపలై యెఱచులు చదిపి
యమ్మెలు పొడిపొడియై జోళ్లు విఱిచి
కరుల.....
.....రవరలై ధాత్రిదొరగె
యందంద మేనులు నన్నిచందములఁ
బిందువందై హతశేషులు వఱవ

—: నరకాసుని యుద్ధము :—

.....చ్చినరకుండుగ్రస్ఫూర్తిదనర
మకుటకుండలదీప్తి మలయుచు నిగుడ
నగణితకటకహారాది.....
...రుకేతకాంతి దళదళ వెలుంగ
చరమాద్రిపై బొల్చి సప్తాశ్వుండనంగ
యరదంబు.....
.....రాధీశు మూడ్కి
హరిదాకి పెల్లేసె నమరులు దలంక 590
శౌరియాతని యంపజడి మాన్పి రెండు
నా.....
....డిసోలి గొబ్బున లేచి
యార్చి మహాశూలమంకించి వైవ
నెదువంశవల్లభుండాతు బాణముల
న.....లుగమ్ములు జొనిపె
గరుడుని రెక్కలు కసరంద నేయ
నురగారి పటునఖోద్ధూతఘట్టనలఁ
(గదియుచు) నదియును ఖండించె; శౌరి
త్రిదశులు భీతిల్ల దిక్కులల్లాడ
ప్రళయభానుప్రభాపావకశిఖల
.....,
(దను) జాధిపుని మేను దారించి శిరము
ఘనతీవ్రధారను ఖండించుటయును
మండితమణిదీప్తి మకు.....,
.....,

(క్రూ)రాత్ముఁడగు నరకుఁడు గూలుటయును
భోరన మందారపుష్పవర్ష[1]ములు
దివిజులు.....,
.....వినువీధిఁ బొలిచె. 600

—: భూదేవి తనకుమారుఁడు నరకుని చావునకై దుఃఖించుట :—

తనయుఁడు గూలిన ధారుణి దుఃఖ
వనరాశిలో మున్ని వనమాలి మ్రోల
కటక తాటంకకంకణచారుహార
పటురత్నభూషణప్రభలు శోభిల్ల
వరుణాతపత్రంబు వాసవజనని
యురుతరకుండలయుగళంబుఁ దెచ్చి
హరికి సమర్పించి.....,
పరమానుర క్తిమైఁ బ్రార్థింపఁ దొడఁగె

—: భూదేవి శ్రీకృష్ణుని ప్రార్థించుట :—

శ్రీనాథ! గోవింద! శ్రీవత్సచిహ్న!
భానువత్సంకాశ! భక్తలోకేశ!
కంబుచక్రగదాశిఘనశార్ఙ్గహస్త!
అంబుజనాభ! పీతాంబరాభరణ!
విశ్వవిశ్వంభర! విశ్వైకజనక!
శాశ్వత! సర్వజ్ఞ! సర్వలోకేశ!
[1]నీలామనోనాథ! నిఖలాండనాథ!

---

[1]ఒకపాదమున్నది.

ఉరురభోరూపుమై బుట్టింతు జగము
బరమ! సత్వస్థితి బాలింతు వీవ
తామసరూపుమై దండింతు వీవ
నీమేన జనియించు నిఖిలభూతములు
నవని యప్పులనభమగ్ని వాయువులు
రవిసుధాకరులాత్మ రాజీవభవులు
సకలేంద్రియంబులు సకలశక్తులును
సకలంబు నీరూపు చర్చించి చూడ!
పూతాత్మ! శ్రీకృష్ణ! పురుహూతవంద్య!
నీతత్వ మెఱుఁగంగ నేనెంతదాన?
నరకుండు నీదయ నాకుద్భవించు
వరపుత్రుఁడీతఁడు వరశక్తి పేర్మి
దేవతాద్రోహియై తెగియె నీచేత
ధైవీక మెవరికిఁ దప్పింపరాదు!
కావున నితనికి గలిగె నీలోక
మేవిధంబున ధన్యుఁడిది లెస్సయయ్యె!
దురితారి! వానిపుత్రుఁడు భగదత్తుఁ
గరుణించి నీవ యిక్కడ ప్రతిష్టింపు".
మని మ్రొక్కి ధరణి జయాంకమై బఱఁగు
వనమాల మురవైరి వక్షంబునందు
పూజించి వీడ్కొని భూదేవి చనియె.

—: పదియాఱువేల గొపికలను శ్రీకృష్ణుఁడు పెండ్లియాడుట :—

రాజీవనేత్రుఁడు రమణీయమూర్తి

నరకునింటికి నేఁగి నరసిద్ధసాధ్య
సురయక్షగంధర్వసుదతులఁ దెచ్చి
యతఁడొకపరి పెండ్లియాడెడు వేడ్క
జతనంబు సేసిన జలజాతముఖుల
వెలఁదులఁ బదియాఱువేలనూఱ్వురను
జలజోదరుఁడు జూచి సంతసంబందె.
ఆకన్యకలచూపు లబ్జాక్షుమేన
దాఁకొని చెంగల్వదండలై యొప్పె;
జలజాక్షురూప మాజలజాతముఖులు
తలలెత్తి యందంద తమకించి చూడ
దినకరోదయబింబదీప్తమూ కంజ
వనము చందంబున వదనంబులొప్పె;
పొలఁతుల నందలంబులఁ బెట్టి నౌరి
పొలుపార ద్వారకాపురికిఁ బుత్తెంచె.
వరుణుని ఛత్రంబు వరుణునికిచ్చె;
సురదంతి హాయమును సురపతికిచ్చె;
ధనపతి నిధుల నాతనికిచ్చి పుచ్చె;
వనజోదరుఁడు భక్తవత్సలుఁ డంత
నగణితప్రీతియై నభయంబు లిచ్చి
భగదత్తు నప్పరి పట్టంబుగట్టి

—: శ్రీకృష్ణుని యమరావతీప్రవేశము :—

ప్రమడంబుతోఁ సత్యభామయుఁ దాను
యమరావతికి వచ్చె నమరారివైరి.
హరిఁజూచు వేడుక నా పట్టణంపు

తరుణు లొండురులకుఁ దమకంబు లొదవ
పలకారిచూపు నీవాళ్లుగాఁ జేసి
యాలోకగురుఁజూచి రందంద వచ్చి;
పొలఁతుల చూపు లప్సరవీథులందుఁ
గలువతోరణములు గట్టినట్లొప్పె;
భామల కన్నులపండువై సత్య
భామయుఁ దానును బఱీంద్రు నెక్కి
యే తేర నింద్రుఁడు యెదురేఁగి శౌరిఁ
దోఁ తెంచి పూజలఁ దృప్తిగావించె;
హరి కుండలంబులయ్యదితికి నిచ్చి
పరమానురక్తి సంభావించి క్రమొక్కి;
నాదేవమాతయు నంబుజోదరుని
నాదట దీవించి యక్కునఁ బేర్చి
శచియు నింద్రుఁడు పరిచర్యలు సేయ
నచలితసౌఖ్యాత్ముఁడై యుండె నంత.

—ఃపారిజాతాపహరణముఃం—

సత్యభామయుఁ బారిజాతంబుఁ జూచి
నత్యుదాత్తతఁ బ్రీతి హరి వేఁడుటయును;
వేగంబె శౌరి యావృక్షంబుఁ బెఱికి
నాగారిపై నిడి నాతియుఁ దాను
ద్వారకాపురికేఁగ వాసవుఁ డెఱిఁగి
యైరావతారూఢుఁడై దేవకోటి
గొలువంగ వలచేతఁ గులిశంబుఁ దాల్చి
బలువిడి నార్చుచుఁ బద్మాక్షుఁ డాఁకె.

—: ఇంద్రుఁడు శ్రీకృష్ణునితో యుద్ధముఁ జేయుట :—

అనలకృతాంతదైత్యాధీశవరుణ
యనిలకుబేరభూతాధీశవరులు
తమవాహనముల నుద్ధతి నెక్కి పేర్చి
కమలాక్షుఁ డాఁకిరి కరముగ్రవృత్తి;
నార్పుల బొబ్బల నట్టహాసముల
దర్పించి కవిసిరాదనుజారి మీఁద
ప్రేసియుఁ బొడిచియు వివిధబాణముల
నేసియు నొప్పింప నిందిరావిభుఁడు
పారిజాతముతోడఁ బద్మంబుతోడ
వారిజాననతోడ వరశక్తి దిరిగి
పటుశార్ఙ్గనిర్ముక్తబాణజాలముల
చటులతఁ జూపి నిర్జరసేనఁ బఱపి
యమరాధిపతి నొంచి యనలుఁజల్లార్చి
సమవర్తి గెలిచి రాక్షసుని నిర్జించి
వరుణుబీరము మాన్పి వాయుపైఁ బఱపి
నరవాహు గెలిచి పినాకి సృక్కించి
బృందారకశ్రేణిఁ బెటికి యందంద
యందఱి గెలిచి తా రేఁగె ద్వారకకు.
పారిజాతము సత్యభామగేహమున
నారూఢగతి నిల్పి యతిసౌఖ్యమైన
శుభముహూర్తమున భూసురులు దీవింప
నభినుతులొసరింప నంబుజోదరుఁడు
పదియాఱు వేవురు పంకజాననల
వదలని వేడ్క వివాహమై పేర్చి

యందఱకును నిండ్లు నారామములును
జెందిన దాసదాసీజనంబులను
గంధమాల్యాంబరఘనభూషణములు
బంధురమైన సంపదలును నొసఁగి

—: శ్రీకృష్ణునిలీలావిహారములు :—

హరి పెక్కురూపంబులై సౌఖ్యలీల
పరిణమింపగఁ జేసి పడఁతుల నెల్ల
నేయింటఁ జూచిన నిందిరాధీశుఁ
డాయింటి రమణిని ననఁగి వర్తింప
పడఁతులు కృష్ణుతోఁ బాయని వేడ్క
నడరి వర్తింపుదు రహమును రేయి.
హరియోగవిద్యామహత్వకౌశలము
సరసిజాసనుఁడైన నర్చింపఁగలఁడె! 660

—: రుక్మిణీదేవి సౌధవర్ణనము :—

ఈభంగి నొకనాఁడు యిందిరావిభుఁడు
సౌభాగ్యరుక్మిణీసదనంబులోనఁ
జూపట్టు వైడూర్యసోపానములును
నేపార నీలాలనెనయు సరుంగుఁ
బసిఁడికంభంబులపట్టపుసాల
లసమానబహుదీప్తి నడుకు పుత్తళులు
మరకతరుచిఁ బోల్చు మదురుల నొప్పు
సిరిచూఱు గచ్చు నేసిన కుడ్యములును
గర మిప్పు నవచంద్రకాంతజాలములు

కరిదంతముల నవకంబైన తలుపు
పగడంపు గడపలు పసిఁడిబోదెలును
నిగిడిన వజ్రాల నెగడిన గడియ
మేలైనకెంబట్టు మేల్కట్టు మెఱయు
నావటంబును నడపసంబెళయుఁ
గస్తూరిగంధమంగళధూపములును
శస్తమై తగు మల్లసాలలు నొప్పె.

—: శ్రీకృష్ణునికి రుక్మిణి రాజోపచారములు గావించుట :—

సంసారసౌఖ్యరసాయనంబైన
హంసతూలికపాన్పునందున్నయట్టి
శౌరికి రాజోపచారకృత్యములు
వారకఁ గావించి వైదర్భి వేడ్క- 670
కర్పూరమిశ్రితక్రముకభాగముల
నేర్పార వాసించి నిండారువేడ్క-
కంకణస్వనములు గలయంగఁ గులికి
యంకించి చేచాఁచి యటచేతికిచ్చి
ధవళతాంబూలపత్రముఁ గొనగోర
సవరించి చూర్ణమిశ్రము సేసి మడిచి
చిటపొట మేళంబుసేసి యొప్పుచును
జిటిక వెట్టినమాత్రఁ జేతికందించు;
స్తనకుంభములను మాధవు పాదతలముఁ
దనకారనొత్తు మెత్తని కేలలీలఁ
గరకంకణంబులు ఘుల్లుఘుల్లనఁగఁ

గరమూలరుచులు దగద్ధగ మెఱయ
గుఁకుచములురాయఁ గురులు ఫాలమున
నొరయ హారావలులుయ్యాలలూఁగ
పయ్యెద వడిజారఁ బాలిండ్లు తళుకు
లెయ్యఁడఁ దామెయ్యై యిరువంకఁబొడమ
కన్నులమెఱుఁగు లక్కజముగాఁ బొలయ
చిన్ని చెక్కులచెంతఁ జెమటలు వొడమ
దంతమరీచులందఱుమిల్లు నప్పు
వింతయ్యె మోమున వెన్నెలఁగాయ
లీలఁ దాటంక పాళికి వెల్లఁకదియ
తాలవృంతంబు మొత్తని కేల బూని
యల్లల్లఁజూచుచు హరిచూపుగముల

—: శ్రీకృష్ణుఁడు రుక్మిణిచిత్తమును శోధించుట :—

కెల్ల నింపొదవించు నింతి నెమ్మనముఁ
గనుఁగొను వేడుకఁ గలుషించినట్లు
వనజాతనేత్రుఁడవ్వనిత కిట్లనియె.
" రాజన్యుని విదర్భరాజు కూఁతురవు!
భూజనులెల్లర పొగడొందునట్టి
లావణ్యభాగ్యవిలాసచాతుర్య
వీ వసుంధర నీకు నీడు లేదెందు!
పరగు మాగధచైద్యపౌండ్రాదినృపులు
వరరూపభాగ్యలావణ్యసంపన్ను
లారూఢసామ్రాజ్యులతులవిక్రములు
వారలు నినుఁగోరి వచ్చిన చోట

నండఱు నొల్లక యతిహీనకులుని
మండలో(బెఱిగిన మలినాంగు భీరు
నాచారదూరుని ననృతవ ర్తనుని
యేచూపు(జూచి నన్నేల కామించి
తాదిగ ర్భేశ్వరి వక్కటా! పుట్టు
బీదను! ననునీవు పెండ్లిగా(దగునె? 690
మాయన్న రుక్మి మామీాది క్రౌర్యంబు(
బాయ(డు; మాతండ్రి పగవాడు నాకు;
నీవును నామీాద నెయ్యంబు లేవు
కావున నీయింటి కడకు నీ వరిగి
వలనొప్ప(గన్నిచ్చ వచ్చినవారి(
గలసి భోగించుము కమలాస్య!'' అనిన
నామాీట తనకు నమ్మి తాీకటయును
భామినీమణి డిల్లపడి మూర్ఛ మునిం(గె!
సుడివడి చేనున్న సురటల్ల జాఱి(
దొడిగిన సొమ్ములు తొడుసూడి పడ(గ(
దన్ను దా నెఱుం(గక ధర వ్రాలియున్న

—: మూర్ఛపోయిన రుక్మిణిని శ్రీకృష్ణుడో దార్చుట :—

యన్నాతిం(గను గొని యంబుజోదరుం(డు
సరభసంబున లేచి సతినల్ల నెత్తి
కరము(గౌం(గిటం(జేర్చి కన్నీరు(దుడిచి
చెక్కిలి నొక్కెత్తి చికురముల్ దుటిమి
యక్కటికముతో నక్కాంత కనియె.
''నవ్వుటాలకు నన్న నామాట కిం(త

నివ్వెఱపడి వ్రాల నీకేల యింతి?
ఎలనాగ! నీచిత్త మెఱిఁగెడి కొఱకు
పలికితిగాని నావ్రాణంబు నీవ!
పరమసాధ్వివి నీవు భయభక్తులందు
నెరసులేకున్కి నే (నెఱిభాగ్యశాలి)
ఇమ్మహి ననుఁబాయ కేప్రొద్దు నుండు
నమ్మహాలక్ష్మి నీవంభోజనయన!
అని పల్కి శయ్యపై నల్లనఁ జేర్చి.
యనునయంబున దేర్చి యబలకుఁ దార్చి
సరసరతిక్రీడ సంతుష్టుఁ జేసి
పరమపావనమూర్తి పంకజోదరుఁడు
కందర్పకోటి సంకాశలావణ్యుఁ
డిందిరా విభుఁడు లోకైకశరణ్యుఁ
డారసి యందటి కన్నిరూపముల
సారతిక్రీడల సతతంబుఁ దేల్చె.

—: ప్రద్యుమ్నాదికుమారజననవృత్తాంతము :—

హరికి రుక్మిణికిని నగ్రనందనుఁడు
పరమానురక్తుఁడై ప్రద్యుమ్నుఁ డట్టి
వీరుఁడు మొదలుగా వినుసమీష్టుఁడును
జారువేష్టుండును జారుదేహుండు
జారుతృప్తుండును జారుచంద్రుండు
జారుహస్తుండును జారువీర్యుండు
[1]జారుధీమణి విచారుఁడు బదురు;

---

[1] ఒకేపాదమున్నది

జాంబవతీకాంత చతురతఁ గాంచె
సాంబాది దశకంబు సత్పుత్రవరుల;
భానుమంతాదులఁ బదురు కుమార్ల
మానుగా సత్యభామకుఁ బుట్టిరెలమి;
భానుచంద్రాదులు పదురు కుమార్లు
శ్రీనిత్యయగు నాగ్నజితి కుద్భవిలిరి;
మిత్రవిందకు ప్రభామిత్రులు సుతులు
గాత్రవంతాదులు గలిగిరి పదురు;
కాళిందికామిని కనియెఁ బెంపొంద
బోలశ్రుతాదులఁ బుత్రులఁ బదుర;
భద్రకుఁ బుట్టిరి భద్రాదిసుతులు
భద్రమూర్తులు మహాభాగులు పదురు;
సత్యభామిణి గాంచె సంతతిఁ బదుర
సాత్యకి మొదలైన సత్పుత్ర వరుల;
వెలఁదులు పదియాఱు వేలునూఱ్యురును
తలతలఁ బదియేసి తనయులఁ గనిరి.
వినుతింపఁ బదియాఱు వేలును నూట
యెనమండ్రుభార్యల కేపారుపుత్రు
లాయెడ లక్షియు నఱువదియొక్క
వేయును నెనమండ్రు విష్ణునందనులు. 720
కన్యలు నండఱు గల్యాణమతులు
ధన్యమై కృష్ణు సంతానంబు నిగుడ
వారలసుతపౌత్రవర్గంపు సంఖ్య
వారిజాసనుఁడైన వర్ణింపనేర
డట రుక్మపుత్రిక యగు రుక్మవతికిఁ

బటుతరంబగు వేడ్క ప్రద్యుమ్నవలన
ననిరుద్ధుఁడుదయించె నని చెప్పుటయును
మునినాథ! ఈరుక్మి మురవైరితోడ
వైరంబు మానఁడు వరపుత్రి నెట్లు
శౌరిపుత్రునకిచ్చి సాజన్యుఁడయ్యె?
నీవెఱుఁగనిదేమి? నిఖిలలోకముల
లేవెటింగింపు లాలితపుణ్య యనుఁడు;
శుకుఁడు పరీక్షిత్తుఁజూచి యీయర్థ
మకలంకగతి వినుమని చెప్పదొడఁగె.
ఆకృష్ణుతో వైరమయ్యును రుక్మి
తాకొని చెలియలితోడి నెయ్యమున

—: అనిరుద్ధుని వివాహము - కలహము :—

మేనల్లుఁడనుచు నర్మిలి కూఁతు నిచ్చె
గాని నెమ్మనములు గలయవెన్నండు;
ఆరామనందను కనిరుద్ధునకును
నారూఢిఁ దన పౌత్రియగు లోలనేత్ర
లోచనయను కన్య రుక్మి యిచ్చుటయు;
ఆచెలి పెండ్లికినై విదర్భకును
యానకదుందుభిహలికృష్ణమదన
సైనేయకృతవర్మసాంబాదులైన
బంధులతో వచ్చి బహువైభవమున
బంధురప్రీతి శోభనమొప్పఁజేసె.
కుడిచి కూర్చుండి పెక్కులు వినోదములు
గడుపేడ్క జూచుచోఁ గాళిందివిభుఁడు

నారుక్మియును గూడ హలపాణితోడఁ
గోరిజూజము సమకొలిపి యాడించి
భాగంబు దానయై పణముగా నొడ్డి
వేగంబె మాడలు వేయేసి గెలిచి
కై లాటములు జేసి కలలు వెనచి
తాలాంకుఁ గెలిచిరండఱుఁ దచ్చ సేసి.
ఓడియు బలభద్రుఁడుడుగక లక్ష
మాడలు పణమొడ్డి మరిగెల్చుటయును;
ఆవిధర్భుఁడుగెల్చె ననుచు నొండొరులు
చేవేసి నవ్యుచు సీరి నీక్షింపఁ
దాలాంకుఁ డదరి యుత్తాలరోషమునఁ
గాళిందిపతి మోముఁ గనుఁగొని పలికె 740
" పాపాత్ములార! ఈపలక నాగెలుపొ?
ఏపార వైదుర్భఁడిటు గెల్చినాఁడొ?
ఉన్న రూపెఱుఁగింపుడొక పక్షమేల?"
అన్న ప్రలంభారి కనియె నారుక్మి.
" గోపాలకులు మీరు! గొల్ల జూదములు
నేపార నొండురు లెగ్గులాడుటయుఁ
గాక! ఈరాచ యోగ్యంబైన యాట
మికేలఁ వడిలేచి మిన్నక పొమ్ము!
మాడలోడితిమని మాటిమాటికిని
గాడఁ నాడిన నీకుఁ గలదయ్య గెలుపు?
కడపి యాడుటగాదు కాక యేమేని
నడుగరాదే మమ్ము నక్కఱయేని?"

—: బలరాముఁడు రుక్మిని జూదపుపలకనెత్తి కొట్టి చంపుట :—

అనిపల్కి ప్రహసించి యార్చుచైదర్భుఁ
గని సీరి మిడుగులు కన్నులఁదొఱుఁగఁ
బటుకోపమునఁనెత్తి పలక వేత్రిప్పి
నిటలంబుఁ వేయఁ బెన్నెత్తురు దొఱుఁగి
వెడవెడ మిడిగ్రుడ్లు వెడలి రోఁజుచును
పడితన్నుకొని రుక్మి ప్రాణంబు విడిచె!
కాళింగుఁ జంపి యక్కడి ధూర్తసమితిఁ
ద్రోలిన నందఱుఁ దుప్పలఁ దూలి
వులిగన్నపసులను బోలి వైదర్భ
బలము భీతిల్ల సంభ్రమమేచఁ బఱచె;
హరివచ్చి దేమిదేమని చూచుచుండ
నరదంబు వెసనెక్కి హలధరుఁడంత
లోచనతోననిరుద్ధు నెక్కించి
వేచని యావురి వెలవెల నున్న
నారుక్మి మడియుట నెంతయు నెఱిఁగి
శౌరి సీరినిగూడి చనియె ద్వారకకు;
అరసి దుఃఖాక్రాంతయైన రుక్మిణిని
గరమర్థిఁ గుందార్చెఁ గమలలోచనుఁడు.

—: బాణాసురవృత్తాంతము :—

ఆలోన బలిదానవాధీశసుతుఁడు
వ్యాళేంద్రసదృశుఁడు వేచేతివాఁడు
నారూఢజయశాలి యరిశైలవజ్రి

భూరిప్రతాపుఁడద్భుత బలోన్నతుఁడు
బాణాసురుఁడు తపోబలముల పేర్మి
స్థాణుని మెప్పించి తనపురంబునకుఁ
దననివాసమున కాతని రక్షసేసి
యనుపమజయకీరులంది పెంపొందె.

—: బాణాసురుఁడు శ్రీశంకరునికిఁ దనయుద్ధకాంక్షఁదెలిపి ప్రార్థించుట :—

ఆతఁడు గర్వాంధుఁడై యొక్కనాఁడు
భూతేశుపాదాబ్జముల మీఁద వ్రాలి 760
వినతుఁడై చేతులు వేయును మొగిచి
యనుకంపఁ దోఁప నిట్లని విన్నవించె.
" దేవ! మహాదేవ! దేవతారాధ్య!
భావజసంహార! భక్తమందార!
నీవు ప్రసాదింప నిఖలరాజ్యములు
నీవేయిచేతులు నివినాకుఁగలిగె!
అవనిలో నాకంటె నధికుఁడు లేమి
నివి వృథాకథలయ్యె నిభచర్మవసన!
తురగఖురోద్ధూతధూళి పెల్లగయు
దురములోఁ దురగంబుఁ ద్రోలంగలేదు;
మండితదోర్దండమండలాగ్రమునఁ
జెండాడి పగతులఁ జిక్కింప లేదు;
చటులకార్ముకముక్తశరపరంపరలఁ
బటుమాంస మర్పికి బలిసేయ లేదు;
దంతికోదండ! గదాతాటనముల

దంతికుంభముల విదారింపలేదు ;
వీరరక్తంబుల వేతాళసమితి
నారూఢగతి నోలలాడింపలేదు ;
యెఱుపైన నృపలోకమురుశరీరముల
మెఱసి ఢాకినులకు మేపఁగలేదు ; 770
నీయాన ! రణకేళి నెరపంగలేదు !
వేయిచేతులుమోవ విసమయ్యెనాకు
కలన మీరెడుశక్తి కలిగియు లేని
ఫలమయ్యె ముచ్చటఁబాపవే తండ్రి !"
అని గబ్బమైనాడ నసురమాటలకుఁ
గినిసి యల్లననవ్వి గిరిజేశుఁడనియె.
" నీవేమిసేయుదు నీపాలిదైవ
మీవిధిఁ బ్రేరింప నిట్లంటిగాక !
దురములోపల నిన్నుఁదొడరి నీవేయి
కరముల వ్రేఁగు నొక్కట మాన్పనోపు
అలఘువిక్రమశౌరి యే తేరగలఁడు ;
తలఁచిన నీకోర్కి తలకూడగలదు.
తప్పక నీకేతుదండంబు విఱిగి
యెప్పుడు ధరఁగూలు నెఱుఁగు మద్దినము
ననుమోచునటి రణంబుగాగలదు.
మనములో నెఱిఁగి యేమరక వర్తింపు "
మని వీడుకొలిపిన హరునకు ప్రొక్కి
చని సంగరోద్యోగచతురుఁడై యుండె.

—: బాణాసురపుత్రి ఉషాకన్య స్వప్నములో
ననిరుద్ధునిఁ గూడుట :—

ఆ బాణనందన యతిరూప హరిణ
శా బాక్షి కలకంఠి సమదేభగమన
కమలకోమలనేత్రి కరివైరి మధ్య
భ్రమరసన్నిభవేణి పంకేరుహాస్య
కంబుకంధర మౌక్తికాకుందదంత
బింబఫలాధరి బిసలతాపాణి
యననొప్పి కందర్పునసిపుత్రివోలె
తనరు యుషాకన్య దానొక్కనాఁడు
పొలుపారు మేడపై పువ్వుపానుపున
నలవడి నిద్రితయై యున్నచోట ;
కలలోన నొక్కచక్కని రాచకొడుకు
జలజాతనేత్రుఁడు సౌభాగ్యమూర్తి
తను డాయవచ్చి మెత్తని కేలుఁగేల
ననువొప్పుఁ గీలించి యంగంబు నివిరి
యల్లనఁ గౌఁగిట నందందచేర్చి
యుల్లాసరసవార్ధి నోలలాడింప
నంతట మేల్కాంచి యబలచిత్తమున
సంతోషమును సిగ్గు జళుకును బొడమ ;

—: ఉషాకన్య విరహము :—

కలలోని నేత నిక్కముగాఁగ దలఁచి
కళవలపడు మేను గరుపార నిలుచు ;

దిక్కులుపరికింపుఁ దెసిలియారూప
మొక్కడబొడగాన కెంతయు వగచి ;
కొలఁదినై ప్రహ్లాదకులపయోరాసి
కలఁవఁగాఁబుట్టిన కట్టడినై తి ;
ఏమని యెఱిఁగింతు నీమాటలొరుల
కేమిగాఁగలదకో ; ఇటమీఁద''ననుచుఁ
గలఁగుఁ జేట్పాటున కడు చిన్నబోవు ;
పలుక నేరక డిల్లపడు ; మారుమాటఁ
బొరిపొరి నాలించుఁ బువ్వుపాన్పునను
బొరలు ప్రమ్మఱ నిద్రవోచూచు లేచు ;
ఎలుఁగెత్తి యిందురావే యని పిలుచు ;
తలుపులోనున్న యాతని రమ్యమూ ర్తిఁ
దలపోయుఁ దలయూఁచుఁ దన్నుఁదా మఱచు ;
వలరాజు చెలిమికి వంతలోఁగుందుఁ
జెక్కునఁజెయిఁజేర్చి చింతించునంత
నెక్కొన్నఁదగ వేఁడి నిట్లూర్పు వుచ్చు;
నొగలు ; హాయనుచుఁ గన్నుల నీరునించు ;
మొగమె త్తకంగుటంబున నేలవ్రాయు ;
పులకించు ; చమరించుఁ బొరిమూర్ఛఁబోవు ;
అలుగు ; నాతని యొప్పు నంతంత పొగడు ;
పొరి కామునఁడాడించు బొమ్మచందమునఁ
బరవశమై పంచబాణాగ్నిశిఖల
కగ్గమై యుండంద యాఅడిపొందు ;
దిగ్గనలేచి భీతిల్లి శయ్యవ్రాలు ;
గోరికెలాతనిఁ గోరి రేకెత్తఁ

గూరుకుఁ గానక కొండలమందు.
ఈభంగి మదనాగ్ని నెరియుచు నున్న
నాభామచెలియ కుంభాండునివుత్రి
చిత్రరేఖనుపేరఁ జెన్నారు లేమ
మైత్రివాటించి యమ్మగువకిట్లనియె.

—: చిత్రరేఖ ఉషాకన్యను నూరార్చుట :—

" ఇదియేమి నీచంద మెలదీగబోఁడి?
మదిలోన నీకింత మరుఁగనేమిటికి?
ఏల చింతించెదవేల మూర్ఛిల్లి
యేలనారటఁ బొందెదిభరాజగమన?
పురుషుఁడు నీతోడ భోగించినట్టి
మురిపంబుదోఁచె నీమోమునా మెరను
బొరిఁ బోతుటీఁగకుఁ బొలియంగ రాని
వరహార్మ్యమునకు నెవ్వఁడు వచ్చెనబల?
పడుచుకూఁతుర! ఇట్టిపని యెట్లువుట్టె?
ఎడసేసి నాకేల యెటీఁగింపవైతి?
ఎవ్వనిఁగనుఁగొంటి వెవ్వనిఁబొంది
తెవ్వఁడు నేసె నేఁడీసాహసంబు? 810
వనిత! నీమదిలోని వగపెల్ల దీర్తు
ననువింతసేయక నాకెటీఁగింపు
మనిన నెచ్చెలిఁజూచి హరుషంబు సిగ్గు
ననుకంపయును దోప నయ్యం తిపలికె.

—: ఉషాకన్య చిత్రరేఖతోఁ దనస్వప్న
వృత్తాంతముఁ జెప్పుట :—

" ఈమేడపై నుండి యేనిద్రవోవ
యేమిఁ చెప్పుదు నీకు నిగురాకుబోఁడి !
నీలవర్ణమువాఁడు నిడు గేలువాఁడు
వాలారు చూపుల వలనొప్పువాఁడు
రతినాయకునకు నౌరసపుత్రుఁడొక్కొ !
ఇతఁడు నాసౌభాగ్య మేపారుఁవాఁడు
కలలోననే తెంచి కౌఁగిటఁజేర్చి
చెలఁగి చిత్తజుకేళిఁ జిక్కించె నన్ను !
ఇతనితోఁ గలసి పేరడిగి మాటాడు
తతి పాపి నాసిగ్గు దాఁపురంబయ్యె
నంత మేల్కాంటిని యతఁడంతఁ బోక
నంతరంగములోన నడఁగి యున్నాఁడు ;
కూడిపాయుట సమకొనెగాని వానిఁ
గూర్చియుండెడు వేడ్క కొనసాగదయ్యె ;
నతనిఁ దోతేకున్న నంగజాస్త్రముల
ధృతిదూలి ప్రాణంబు తెగిపోవఁ గలదు
యేమిసేయుదు " నని యిలవ్రాలి యున్న
యామెలంతనుగని యానాతి పలికె.

—: చిత్రరేఖ చిత్రపటము వ్రాసి ఉషాకన్యకకుఁ జూపుట :—

కటకటా! కలలోనగన్న రాకొమరు
నెటుపట్టి తేవచ్చునే ముద్దరాల !

ఏతరుణులయందు నిటువంటి తలఁపు
యే తెఱంగునఁజూచి యెఱుఁగము వినము,
నీకేల ముచ్చట? నీకేల బెగడ?
నీకేల వెనుఁబడ నీరజవదన?
మూఁడు లోకంబుల ముదితయేఁ దొలి
పాడిగా నెఱుఁగని పురుషులు లేరు;
నాకౌసలంబున నరవరోత్తముల
నీకుఁ జూపెడఁ జూడు నిఖలలోకాన!
వచ్చి పొందిన భూపవరుని నీమ్రోలఁ
దెచ్చి పెట్టెద నింత ధృతిఁ జిక్కఁబట్టు''
మనిపల్కి నవ్వుచు నాచిత్రరేఖ
పనుపడ నొక చిత్రపటము సంధించి
సకలలోకంబుల జననాథసుతుల
నకలంకమతి బ్రోసి యబలతో ననియె.
నీతలఁపుననున్న నృపకులోత్తంసుఁ
డే తెఱంగో బ్రోసితిటుజూడు మనుచు; 830
పాతాళవాసులఁ బన్నగాధిపులఁ
జాతుర్యగుణుల రాక్షసకుమారకుల
నలకూబరాది యున్నతయక్షవరుల
నల జయంతాదుల ననురాధివుల
గరుడఖేచరసిద్ధగంధర్వవరుల
వసుసతో వేర్వేర వనితకుఁ జూపి;
భూలోకమున రాజపుత్రులఁ జూపి;
ఆలోనఁ గురుపాండవాదులఁ జూపి;
యాదవవీరుల నండఱఁ జూపి;

ఆదినారాయణుఁడగు కృష్ణుఁ జూపి;
అనుమానపడి చూడ నంత ప్రద్యుమ్నుఁ
గని యీతఁ డాతఁడే కాఁబోలు ననుచు
మనములో శంకించి మరియనిరుద్ధుఁ
దనుకాంతి రూపంబుఁ దప్పక జూచి
తలఁపులోపలి కూర్మి తట్టుముట్టాడఁ
బులకించి తిలకించి పూఁబోడి పలికె.
"కలలోనఁ గన్న చక్కని వాఁడె వీఁడు!
కలయల్ల నాకు నిక్కువమయ్యె నేఁడు!
నీ కౌశలంబును నీ దయాగుణము
నీ కూర్మి పెంపును నీ వచోరతియు
నాకంజసూతికి నలవియే పొగడ?
నాకెవ్వరిక దిక్కు నలినాయతాక్షి!"
అని పల్కి యంతంత యతిశయంబైన
మనసిజానలము పైమలసి మట్టాడఁ
దన్ను దా నెఱుఁగక ధరవ్రాలియున్న
యన్నాతి బోధించి యల్లనన్నెత్తి
కన్నీరు దుడిచి యంగంబెల్ల నిమిరి
చెన్నార నెయ్యంబుఁ జిలుక నిట్లనియె.

—: చిత్రరేఖ తనమాయచే ననిరుద్ధుని యపహరించుట :—

"పైఁడలి! నీదైన భాగ్యంబు కతన
యాదవోత్తముఁడైన హరిపౌత్రుఁడబ్బె!
ఆ సుందరాకారు నర్మిలిఁ దెచ్చి
నీ సమ్ముఖము వేసి నెమ్మివాటింతు.

వెఱవాయు"మనిపల్కి వెలఁది బోధించి
తెఱవ మాయాగతి దివమున కెగసి
రాజీవనేత్రి సురక్షితంబగుచు
రాజితంబైన ద్వారక కేఁగి యందు
యువిదలతోఁగూడి యుద్యానభూమిఁ
దవిలి రతిక్రీడఁ దనిసి నిద్రించు
యనిరుద్ధుఁ గాంచి మాయలుఁ గొల్పి యెత్తు
కొని వియద్గతి వచ్చి కోర్కులు బొదల 850
బాణతనూజ మంచమునకేవఁ బంచ

—: అనిరుద్ధుఁడు ఉషాకన్యతోఁ గ్రీడించుట :—

బాణునండను నుంచి పడుతుక చనియె.
అనిరుద్ధుఁ డంత మాయానిద్రఁ దెలిసి
కనువిచ్చి పరికించి కనకతల్పమునఁ
దనకు బాహాలతఁ దలయాపు సేసి
కనుమోడ్చి ముఖచంద్రకాంతులు వొలయ
బిక్కవ కవఁగప్పు జలజమో యనఁగ
నొక్కకేలున నురోజంబు లదిమి
కలయఁ గంకణమణిగణమరీచికల
మలయుచు దినద్యుతి మాయంగఁ జేయఁ
దనబోఁటి మాటలఁ దాపంబుఁ దీరి
మనమూరడిలి యాదమఱచి నిద్రించు
నయ్యుషాసతిఁ గాంచి యంతరంగమున
నెయ్యంపురసముబ్బి నీటులు వొడమ
నంతఁడ కనుఁగొని యంగజాస్త్రములఁ

గంది నెమ్మదిఁ దమకంబగ్గలింపఁ
గదసి కేలునుగేలుఁ గదియించుటయును;
అదరి మేల్కాని లేచి యంగంబు వణఁకఁ
గుచభార మెడలంగఁ గౌనసియాడఁ
గుచకుంభములఁ జేల గొంగున నదిమి
లక్ష్మీసుతుని రాజ్యలక్ష్మియో యనఁగ
పద్మాలలోచనప్రభలుప్పతిలఁగ
శయ్యపై డిగి నిల్చి జలజాతనేత్రు
నయ్యాదవోత్తము నర్థినీక్షించె.
ఇరువుర చూపులే యేపారఁ దనకు
శరములుగాఁ బంచశరుఁడెయఁ జొచ్చె!
ఆలోన ననిరుద్ధుఁడా లోలనయనఁ
గేలుఁగేలునఁ బట్టి గిలిగింత వుచ్చి
చెక్కులు బుడుకుచు సిగ్గుఁ బోగొట్టి
గ్రక్కున నందంద కౌఁగిటఁ జేర్చి
మాటల మటిగించి మక్కువఁ బెంచి
కూటంబుఁ జవిఁ జూపి కోర్కులు నించి
యిదిరాత్రి యిదిపగలివి సంధ్యప్రొద్దు
లిది వింతతావని యెఱుఁగంగ రాక
యకుటిలక్రీడల నఖిలభోగముల
నొకనాల్గు నెలలుండ నొక్కనాఁ డెఱిఁగి

—: అంతపురవాసులు బాణాసురునకు ననిరుద్ధుని గుఱించి తెలియపర్చుట :—

యంతఃపురజనాళి యరిగి బాణునకు

నంతయు నెఱిఁగింప నతఁడు గోపించి
చనుదెంచుచో లీల సౌధంబు మీఁదఁ
దనకూఁతుతోడ నాదట జూద మాడు
వనజాతనేత్రుని వనమాలిపౌత్రు
ననిరుద్ధు విక్రమయనిరుద్రు గాంచి;
తన కెలంకుల నున్న దనుజులఁ జూచి
"చని యాదురాత్మునిఁ జంపి రండనిన"
వారలు చనుదెంచి వనజాతనేత్రు
నీరసంబునఁ బట్ట నెంతయు నలిగి
పరిషుంబుఁ ద్రిప్పి యప్పగతుల నెల్ల
ధరణిఁ గూల్చుటయు నుద్ధత బాణుఁడలిగి

—: అనిరుద్ధుని నాగపాశములచే బాణాసురుఁడు బంధించుట :—

యనిరుద్ధు నాగపాశావళిఁ గట్టి
పెనుపరి చెఱసాలఁ బెట్టంగఁ బనిచె.
అనిరుద్ధుఁడని రుద్ధుఁడై యున్న భంగిఁ
గని యుషాకన్యకకడుఁ జిన్నబోయి
యతిదుఃఖపరవశయై రేయుఁబగలు
నతనితోడిదె లోకమై యుండె నంత.

— నారదునిచే ననిరుద్ధుని యునికిఁ దెలిసి శ్రీకృష్ణుఁడు సైన్యముతో శోణితపురిని చుట్టుముట్టుట :—

అక్కడ ననిరుద్ధు నాతోఁటలోన
నెక్కడ పోకయు నెఱుఁగంగ లేక

బలభద్రమురహరిప్రద్యుమ్నముఖ్య

లలమి దిక్కులనెల్ల నందంద వెడకి
కానక యెంతయుఁ గళవళంబంది
మానసంబుల దుఃఖమగ్నులై యుండ;
కోరి కైలాటంబుఁ గూడుగా మెలఁగు
నారివంద్యుఁడు బ్రహ్మసుతుఁడు నారదుఁడు
హరి సన్నిధికి వచ్చి యరిదుద్ధు వార్తఁ
గరతలామలకంబుగాఁ జెప్ప శౌరిఁ
విని వృష్టిభోజాంధవీరులతోడ
ఘనయోధరథవాజికరులతోడుతను
బలభద్రసాత్యకిప్రద్యుమ్నసాంబ
[1]జలసత్యకృతవర్మసారణులాది
ద్వాదశాక్షోహిణీ దళసంఖ్యతోడ
యాదవవరత్నంబు హరి దండువెడలె.
దళములు నడువంగ ధారుణి వడఁకె!
జలధులు కలఁగెసాశాచక్రమగలె!
హరియును నిట్లు నిత్యప్రయాణముల
నరుదెంచి రజతాద్రి యత్తీరభూమి
స్థాణునిచే రక్షితంబై వెలుంగు
శోణితపురము ముచ్చటు విడియించి
యుపవనంబులు రాల్చి యూళ్ళను గాల్చి
చపలత బహుజలాశయములఁ జెఱచి
పెరయింగ నందంద పేర్చినపగిది
పురికోటలగ్గలదుబ్బతముగాఁ బట్టి

---

1 "జలసత్య" అర్థము విచార్యము. పేరై యుండు నేమో?

వీరును వారును వెసఁబోరఁజూచి
పౌరులందఱు భయభ్రాంతులై నిలువ

—: దొమ్మ్లియుద్ధము :—

పనిగొని రుద్రుఁడు " బాణుని వీడు
గొనగొని నేఁగాచికొనియుండ నిట్లు
పగతురచే భాదపడుచిట్లు జూతు
నిగిడి సైన్యంబుల నీరుగావింతు "
ననిపల్కి పటహమహారావ మొలయ
వినుతలీలల మహావృషభంబు నెక్కి
శూలపినాకాదిసునిసితాయుధము
లాలోన భయదనలార్చులుఁ బర్వ
జ్వాలకరాళవిశాలరావముల
ఫాలనేత్రుఁడు మహాప్రమథులుఁ గొలువ
బహుభూతభేతాళపైశాచకోట్లు
నహితభీకరలీల నలమీఁతోనడువ
గినిసి ముందఱఁ గార్తికేయుఁడే తేరఁ
జనుదెంచి యాదవసైన్యంబుఁ దాకె.
సాత్యకి బాణుతో సమరంబు సేసె ;
నత్యుద్రగత వీరులండఱు దొరసి
వారువీరన కెల్లవారునుఁ బేర్చి
పోరాడిరమరులద్భుతమంది చూడ 900
నప్పుడు బహ్మాదులంతరిక్షమునఁ
దప్పక నిల్చి యుద్ధముఁ జూచుచుండ
పరశుతోమరగదాపట్టిసములు

పరిఘముద్గరశర[1]ప్రాశఖడ్గముల
ఘనరోషములతోడ గదిలిశాత్రవులఁ
దునిమియు నలిచియు దూరనీయుచును
బటురౌద్రయోగ్ఫనిర్భరలీల మెఱయఁ
జటులత నిరుపగు సరియ కాఁబోర
సడలెను హయములు సామజంబులును
పడియె తేరులు వీరభటకోటి గడసె.
కాలువలైన రక్తప్రవాహములఁ
గీలాలములఁ గన్నగిలుపుచు నవ్వు
తలలు తామరలు; నుద్ధతమాంసమడుసు;
తలమెదళ్లు పులినతట ప్రదేశములు;
పెనుపారఁబేపులు బిసమూహములు;
తనరారు కేశసంతతిశైవలంబు;
రాలినమణికోటి రక్తోత్పలంబు;
నీలాబ్జసరములు నెలకొన్న తేంట్లు;
ఘనరథాంగంబులు కమఠసంఘములు;
ఒనరు వింజామరలొగి మరాళములు; 910
తలకొన్నభూతభేతాళవర్గంబు
జలపక్షి నివహమై జలకేళిదేలి
కొలను చందంబునఁ గొమరగ్గలించి
కలను జూడగ భయంకరమయ్యె నపుడు!
ప్రమదబలంబులు పటుశక్తి మెఱసి
కమలనాభుని సేనఁగారింపఁదొడఁగె

---

[1]తల మెదడు పెండెలు గట్టుపులిన దేశములు

విద్యుత్ప్రభాభాస వివిధబాణములు

—: ప్రద్యుమ్నగుహుల ద్వంద్వయుద్ధము :—

ప్రద్యుమ్నుఁడాగుహుపై నాటనేసె ;
ఆతఁడు కోపించి హరితనూభపుని
కేతుదండము విల్లు గృత్తము సేయ
వేఱొక్కవిలుగొని విష్ణునందనుఁడు
నూఱుబాణంబులు నొప్పింప గుహుఁడు
ఘనశక్తివైవ నిర్ఘాతశతంబు
చనుదెంచుగతి వచ్చుచటులతఁ జూచి
యరదంబు దిగినిల్వనాతని శక్తి
హరుల సూతుని తేరు నడగించి చనియె ;
రతిపతి యొండొక్క రథమెక్కి గుహుని
శితశరంబున నేయ శిరమును నురముఁ
బగిలి నెత్తురు ప్రవ్మఁబ్రబలగాత్రంబు
చిగురొత్తు కింశుకచెల్వు వహించె ; 920
సేనాని పఱచుండఁజేరి యాప్రమథ
సేన ప్రద్యుమ్నుడు చెండాడఁదొడఁగె ;

—: హలిపుష్పదత్తుల ద్వంద్వయుద్ధము :—

హలి పుష్పదత్తుని నాఱుబాణముల
చెలఁగియేయఁగ వాఁడు చేయార్చి యుర్చి
యిరువది బాణంబులేసి నొప్పింప
పరుషతకోర్చి యాబలభద్రుఁ డలిగి

[1]మేటితూపులు నూటు మేన గ్రుచ్చుటయు
నాతఁడు గడఁగొని యవనికి దాఁటి
సూతాశ్వరథమును జూర్ణంబు సేసి
తలత్రవేయ నడువను ధాత్రిపైత్రాలె
కులిశంబుఁ దాఁకిన కొండ చందమున ;

—: బాణపుత్రుఁడు సాంబునిపైఁగదియుట :—

బాణపుత్రుఁడు సాంబుపై నార్చియేడు
బాణంబులేసిన బద్మాక్షసూనుఁ
డాతనిమీఁదఁ బడాఁబు బాణంబు
లాతతంబుగ నేయ నతఁడు కోపించి ;
హరుల నాల్గిటిఁజంపి యాఁబు బాణముల
నరదంబు సూతుని యవలీలఁగూల్చె.
విలుద్రుంచుటయుఁ బెంపు విడువక త్రాలుఁ
బలుకయుఁ గొని మీఁదఁ బారుతెంచుటయుఁ
గని బాణసూనుఁడు కంపించి తేరి
వెనకకు జాటియు ద్వ్యోగుఁడై పఱచె ;
బాణుఁడు సాత్యకిపై నార్చి వేయి
బాణంబులడరింపఁ బటుశక్తినతఁడు
కినిసి తచ్చరములఁ గృంతముఁజేసి
ఘనశరంబుల మోము గాడంగనేయ
నూనిన ఖిన్నుఁడై యొకసాయకమున
సైనేయు సృక్కింఁచి శౌరిపై నడచె ;

---

[1] ఒకేపాదముకన్పడుచున్నది.

—: శ్రీకృష్ణబాణాసురల ద్వంద్వయుద్ధము :—

చండాంశుదశకర చటులంబులగుచు
మండితదోర్దండమహిమ దీపింప
శ్రీరమ్యతర మేరుశిఖర మో యనఁగ
చారుకిరీటనిశ్చలకాంతి నిగుడ
లలితాంబుధరతటిల్లతిక లో యనఁగ
బలిసి యుగ్రాయుధప్రభలుప్పతిలఁగఁ
దాఁకునఁబూర్ణ సుధాంశుచే నైన
ప్రాకటముక్తాతపత్రంబు వెలుఁగఁ
బ్రథమాద్రిఁ దో తెంచు భానుఁడో యనఁగ
రథమెక్కి గర్వదుర్వార వేగమున
హరివీఁడ జనుదేర నతనికేతనము
మురిసి కూలుటయును ముదమంది(మదిని) 940
" కలిగెఁ గదా! నాకుఁ గడనరంగమునఁ
గలుషంబుతోఁ జేతిగమి తీఁటమాన్ప"
నని మురారాతిపై నంబకాష్టకముఁ
జొనుపుటయును శౌరిచూచి కోపించి
పటుశార్ఙ్గనిర్ముక్తబాణజాలముల
విటతాటముగ దైత్యవిభునేయ నతఁడు;
యేనూఱు చేతుల నేనూఱు విండ్లు
బూని నానాస్త్రముల్ పొరినేర్చి నారిఁ
దొడిగి పల్లేసినఁ దొలఁగక వాని
నడుమనే తునుమాడె నలినలోచనుఁడు
తొడిబడ విండ్లన్ని దునిమి రథములఁ
బొడిసేసి సారథిఁ బొడపడగించి

యరదంబుఁ దునుమాడి యార్చియా శౌరి
శరముల మేను ఁజర్ఝరితము చేసె;
కడుఁదుర్లు గుట్టినకరణి మే నెరియ
నొడలు పెన్నెత్తురు లొలుక నయ్యసుర
మరలిచూడక పార మదనారి యంత

—: పినాకి కృష్ణునితోఁ బోరాడుట :—

హరిఁ దాఁకె బహుపిశాచావళితోడ
యాదవవీరులు నసురవీరులును
నాదటఁ బోరాడ నతిభీషణముగఁ
గమలాక్షుసేనలగ్గలిక మై తరుమఁ
బ్రమథసేనలు భూతబలమును దిరిగి
జడలు వీడఁగ మేను జళుకంద కాళ్లు
వడవడ వణఁకంగ వా తెర లెండఁ
బెదవులు దడవుచు భీతిఁ బెల్లుఱికి
యదవద పఱచె నాహరుఁడున్న కడకు;
పఱ తెంచు సేనల భర్గుఁడు జూచి
వెఱవకుండని నిల్పి వృషభంబు నెక్కి;
గరుడ వాహన యట్టగణముల కంత
సరభసంబున మహాసంగ్రామ మయ్యె!
దిక్కులొక్కట బ్రేాసె దిగిభంబులొరలె;
చుక్క లెల్లడరాలె సురకోటి వెఱచె;
బ్రహ్మాదిసంయమిప్రతతి భీతిల్లె;
బ్రహ్మాండభాండంబు పగిలినట్లయ్యె!
హరుఁడు పినాకమునం దేనుశరము

లురుముష్టి సంధించి యురమూడనేయ
హరిశార్జ నిర్ముక్తమగు శరాష్టకము
హరుమీఁద వెసనేసి యార్చిన గిసి
పాశుపతాస్త్రంబుఁ బశుపతి ప్రేయ
నాశౌరి యేసె నారాయణాస్త్రంబు. 960

ఇరువుర శరములు నెలమి నొండొండఁ
బరుషమై రవికోటి పడినచందమున
డాయచుఁ బేర్చి మంటలు మింట నంట
మ్రోయుచు రెండస్త్రములు శాంతమయ్యె.
బ్రహ్మాస్త్రమడరింపఁ బంకజోదరుఁడు.
బ్రహాస్త్రమున శాంతపఱచె నాహరుఁడు.
ఆరూఢగతి హరుఁడనలాస్త్రమేయ
వారుణాస్త్రంబున వారించె శౌరి.
జలద బాణమునఁ బాషాణవర్ణంబు
గలగొని యడరింపగాఁ గృష్ణుఁ, డలిగి
యురగ బాణంబేయ నురక మురారి
గరుడాస్త్రమున దానిఖండించివైచె.
వారణోజ్వలబాణవహనసత్వమున
నారుద్రుఁడడరింప నద్రులఁ బగిది
దారుణంబుగ మత్తదంతులు గవియ
నారసింహాస్త్ర మున్నతిఁ బ్రయోగించి
ఘోరకంఠీరవ కోటులచేతఁ
గోరి యాకరికోటిఁ గూల్చె నాశౌరి.
అంతట హరుఁడు కాలాంతకమూర్తి
యెంతయు హరిఁజూచి యెసఁగు రోషమున 970

దాపజ్వరంబు నుద్ధతిఁ గూర్చి యేయ
నేపార నదిసేన నెరియింపఁ జొచ్చె.
ఉష్ణజ్వరమువచ్చు నురువడిఁ జూచి
వైష్ణవాస్త్రముఁదొడ్డి వారిజోదరుఁడు

—: శీతజ్వరపీడితయై తాపజ్వరము శ్రీకృష్ణుని శరణు వేఁడుట :—

శీతజ్వరంబుఁ జెచ్చెర నేయుటయును
భూతకోటులు భయభ్రాంతిఁ గంపింప
తాపజ్వరంబు మేనుఁదప్పక కదియ
వాపోవుచును వచ్చి వారిజోదరుని
బదములపైఁ బ్రాలి ప్రణుతింపఁ దొడఁగె.
"యదువంశవల్లభ! అఖిలలోకేశ!
కారుణ్యమూర్తివి కంజాతనేత్ర!
వారిజోదర! భక్తవత్సల! కృష్ణ!
నెట్టున నీశక్తి నిఖిలజంతువులఁ
బుట్టింతు రక్షింతు పాలియింతు వీవ!
ప్రకృతియుఁ బురుషుఁడు పరమశాంతియును
వికృతులనానీవ విశ్వలోకేశ!"
అని సన్నుతించెడు నమ్మహాజ్వరముఁ
గనుఁగొని పలికె నాకమలనాభుండు.
"నీవేల వెఱచెదు? నీవున్న యెడల
సేవ నపథ్యంబు సేసిన వారిఁ 980
గారింపు మర్థి నీకథ విన్నయట్టి
వారిఁ బొందక నీవు వర్తింపుచుండు."
శీతజ్వరంబంత శిరుమేను సోఁకి

యాతతజాడ్యంబు నావలింతయును
ఘనమైన యాతన గంపంబుఁ గదిసి
కనుమోడ్చి నిద్రించుగతి నుండె నంత;

—: అంబిక శ్రీకృష్ణునిఁ బ్రార్థించుట :—

అంబర కేశాంగమర్థంబుఁ గొన్న
యంబరాంబర జగదంబ యే తెంచి
కరకరిఁ బోరు శంకరశార్ఙ్గధరుల
నిరువురకడఁజొచ్చి యేపార నిలిచి
హరిమోమునఁజూచి యిట్లని నుతియించె.
" వరద! జగన్నాథ! వసుదేవపుత్ర!
దేవదేవారాధ్య! దివ్యస్వరూప!
గోవింద! మధువైరి! గోపాలవంద్య!
నీవు మేల్కొని చూడ నిఖిలంబుఁ బుట్టు
నీవు నిద్రించిన నిఖిలంబు నడఁగు!
మాయచే నఖిలంబు మాయగావించు
మాయస్వరూప! చిన్మయ! హృషీకేశ!
మూఁడుమూర్తులు నీవ మొగివానిమూఁడ
పోఁడిగాఁ బెరిగెడి పొడవవు నీవ
బాణుఁడు నీకు సద్భక్తుఁడుగాన
స్థాణుఁడాతనికిని సమరంబు సేసె;
భక్తవత్సలుఁడగు పరమాత్మ నీకు
భక్తుఁడుగాని నీపగవాఁడు గాఁడు.
ఇతనికి నీకును నేమి భేదంబు?
హితమతిఁ దలపోయ నేకరూపంబు!

నీనామమేగ్రొద్దు నిష్ఠతో జపము
వూని యనుష్ఠింతుఁ బుండరీకాక్ష!
నను జూచియైనను నాగకంకణుని
ననుకంప వీక్షింపు" మని సన్నుతింప
నాతతజయశాలియైన కృష్ణుండు
శీతజ్వరము మాన్పెఁ జెచ్చెర నంత.

—: బాణుని రెండవ యుద్ధము :—

అంతయుఁ గని బాణుఁడట రథంబెక్కి
యంతకాకారుఁడై హరిమీఁదఁ గవిసి
యురుతరకనకవుంఖోజ్వలంబైన
శరపరంపరలు భీషణముగాఁ జొనుప
హరి వాని బాణంబులవలీలఁ దునిమి
యురుబాణ మొకిఁట నురమేయుటయును;
క్రమ్మర మూర్ఛిల్లి క్రన్నన దెలిసి
యమ్మురారాతిఁ బెక్కమ్ముల నొంచి 1000
భల్లమొకిఁట వామభాగంబు నొంప
విల్లూడి పడుటయు విష్ణుఁడు కనలి
ధారుణి వడఁక పాతాళంబు బెదర
వారాసి కలఁగ దిగ్వలయంబు పగులఁ
దారలు డుల్ల నుత్తానచక్రంబు
దారుణశక్తిచే దనుజుని వైచె!
అరమంట లదంద యెగసి మిన్నంద
నురుముచందంబున నురుఘోష మెసఁగ
గుటి మానికొమ్మలు కుప్పలై పడఁగ

సతికినక్రియ భీషణ స్ఫూర్తి మెఱయఁ
గటక కేయూరకంకణ హేతిరుచులఁ
బటుతరంబుగ బాణబహులు నఱుకఁ
గని నీలకంఠుఁడు కమలాక్షు కడకుఁ
జనుదెంచి భక్తవాత్సల్యతఁ బలికె
" విశ్వజగన్నాథ! విశ్వరూపాఖ్య!
విశ్వవిశ్వంభర! విశ్వసంహార!
వేదాంగవాహన! వేదాంతవేద్య!
వేదగోచర! సర్వ వేదాంతకృష్ణ!
అవని భారమువాన్ప ససురాళిఁ దునుమ
నవతరించినవాఁడ వంభోజనయన! 1010
నీవాదిమూర్తివి నిఖిలమూర్తులును
నీవేకాకొండక నెటేఁజూప గలఁడె?
బాహాసురుఁడు నాకు భక్తుఁడు వీని
బాహులన్నియుఁ ద్రుంపఁ బంతంబుగాదు.
ననుగృపఁ జూచి మన్నన నాల్గుచేతు
లునుపవే యనుటయు నుగ్రాక్షుఁ జూచి
గరుడుని డిగి వచ్చి కరకంఠుకేలుఁ
గరములఁ గీలించి కమలాక్షుఁ డనియె.
" నీ భక్తుఁడన నేల? నిగిడియే బ్రహ్లు
మాభక్తుఁ డీతఁడు మాప్రాఁతవాఁడు
మాన్యుఁడు ప్రహ్లాదు మనుమని కొడుకు
ధన్యాత్ముఁడగు బలితనయుఁడు గాన
నీతని కరుణించి యిచ్చితినాల్గు
చేతులు, నినుపూజ సేనెడికొఱకు

నీ భక్తులగు వారు నెవి మాకుప్రియులు
మాభక్తులగువారు మరి నీకు ప్రియులు
గాక నెందును వేరు గలదయ్య మనకు?
శ్రీకంఠ!" అని పల్క శివుని వీడ్కొలిపి
చెలువార నాలుగు చేతులుడక్క
బలితనూభవు వేయి బాహువుల్ త్రుంచి
యేచి నెత్తురుగ్రమ్మ నేపారమేను
వూచిన మోదుగుఁ బొలుపారు నతఁడు
హరిపాదాంబుజముల కందంద ప్రొక్కి
పరమసదానందభరితుఁడై పలికె
" ఆదినారాయణ! అఖిలసన్మునులు
వేదాంత విదులును వెదకంగ లేని
భవదీయశ్రీపాదపద్మయుగ్మంబుఁ
దవిలి కొలువగఁగంటి ధన్యుఁడనైతి!
అన్ని చేతులు నేల యీశానువూజ
కున్న చేతులెచాలు నురగేంద్రశయన!"
అని పల్క విని బాణు హరి డాయఁబిలిచి
తనువెల్ల నిమిర ఖేదంబెల్ల మాన్పి
యమరత్వమును బ్రమథాధిపత్యమును
గమలాక్షుఁ డిచ్చిన గడుసంతసిల్లె.

—: ఉషాకల్యాణము :—

బలిపుత్రుఁడును నాత్మభవనంబునకును
బలకృష్ణ సాత్యకి బ్రద్యుమ్నముఖులఁ
గొనిపోయి పూజించి కొమరారు వేడ్క

ననుపమ మణి భూషణాదు లర్పించి
యయ్యుషాంగనతోడ ననిరుద్ధుఁ దెచ్చి
యయ్యాదవాధ్యుల కర్థిమ్రొక్కించి
సకలవస్తువులును సమకూర్చి తెచ్చి
ప్రకట మంగళమైన బలుమూహూర్తమున
ననిరుద్ధయుషలకల్యాణవైభవముఁ
బెనుపారఁ జేయించి పెండ్లింటిలోన
నందఱు భక్ష్యభోజ్యాది వస్తువుల
నందంద తనిపి యూయసురాధిపుండు
వేయురథంబులు వేయుయేనుఁగులు
వేయువాజులఁ బదివేలు ధేనువుల
బహురత్నభూషణప్రముఖాంబరముల
బహుళదాసీజనప్రముఖసంపదల
నల్లుని కింపార నరణంబు లిచ్చి
యుల్లముల్ చిగురొత్తి యొప్పారువేళ
ననిపిపుత్తేర నాయాదవోత్తముఁడు;
అనుకంపబాణుఁ గృతార్థునిఁ జేసి
మన్నించివీడ్కొల్పి మహితసంపదల
నన్నయుఁ దానును నరిగె ద్వారకకు.
అనిరుద్ధుఁడునుషయు నిత్యానందలీల
మనసిజక్రీడ నెమ్మది నోలలాడి
రీపుణ్యకథవిన్న నిష్టసౌఖ్యములుఁ
ప్రాపించు భవరోగబాధలు మాను
ధనధాన్యబహుపుత్రదారాభివృద్ధిఁ
దనరారకృష్ణుఁడు దనలోకమిచ్చు

ననిచెప్పుటయు విని యభిమన్యసుతుఁడు
వినుతుఁడై శుక యోగివిభునకిట్లనియె.
" ఘనపుణ్యుఁడగు హరి కల్యాణకథలు
విని కృతార్థుఁడనైతి విష్ణుఁడు మరియు
ధారుణి పాలించి ధర్మవర్తనల
నేరీతి విహరించె? నెఱిఁగింపుఁడ"నిన
మధువైరికథలవాఙ్మనసగోచరము
లధిప! ఏర్పడ వినుమని చెప్పదొడఁగె.
అని యిట్లు నిత్యధర్మారంభు పేర
జనలోకనవపారిజాతంబు పేరఁ
జతురకళాపూర్ణచంద్రుని పేర
నతులవైభవనిర్జరాధీశు పేర
శోభితనవరూపసూనాస్త్ర పేర
నాభళమంత్రికందామాత్య పేరఁ
గౌరి భరధ్వాజ గోత్రసంజాతు
డారూఢమతి నయ్యలార్యనందనుఁడు
శృంగారరసకళాశ్రితవచోధనుఁడు
సింగనామాత్యుఁడు చెలువగ్గలింప 1050
సలలితరసభావశబ్దగుంభనల
వలనొప్పశ్రీభాగవతపురాణమున
మహనీయమగు దశమస్కంధసరణి
విహితలీలలనొప్పు విష్ణుచారిత్ర
మారూఢభక్తి కల్యాణకాండంబు
నారవితారార్కమై యుండఁజెప్పె. 1053

కల్యాణకాండము సమాప్తము.

శ్రీరస్తు.

శుభమస్తు.

దివ్యపదభాగవతము.

జగదభిరక్షకాండము.

—: నృగుని శాపవృత్తాంతము :—

సాంబుఁడులోనుగా సకలకుమార్గ్లు
నంబుధీతీరవిహారణ్యభూమి
మృగయానురక్తులై మెలఁగుచుఁ డప్పి
తగ నిట్టికందువఁ దడయక వెదకి
యొకనూతిలో నొక్కయూసరవల్లి
వికలమైపడియుండ వెఱఁగంది చూచి
" యెన్నడుపోడగానమిట్టిగాత్రంబు
నిన్ని వన్నెలుగల యీనరటంబు
కటకటా! ఈ కూపగతమైనదనుచుఁ
బటుశక్తి నండలుబట్టి యీడ్వఁగను
వెడలకయుండిన వెన్నునితోడ

కడువేగఁజెప్ప నక్కడికేఁగుదెంచి
కూపగతంబైన కృకలాసకంబు
శ్రీపతి వీక్షించి చేతను దివియ
నది దివ్యపురుషుఁడై నంబుజోదరుని
పదపఁకజములకు భక్తి మ్రొక్కుటయు
హరిజూచిపలికె "పుణ్యాత్మనీకిట్టి
నరటజన్మంబేల సమకూరె"? అనుఁడు
"అనఘాత్మ! నృగుఁడ నిక్ష్వాకువంశజుఁడ
బెనుపడ సంపదఁబేర్చినవాఁడఁ
దారకఁబులు వృష్టిధారలు నిసుక
వారాసితరగలు వడినెన్న వచ్చు
గాని నే విప్రసంఘములకు నిచ్చు
ధేనుసంఖ్యలు గణతింపఁగఁజాల
నొకపుణ్యదినమున నొకవిప్రవరున
కొకగోవునిచ్చిన యురక యాకుట్టి
క్రమ్మర నామంద గలసిన నెఱుఁగ
కమ్మిడ నొక బ్రాహ్మణాఢ్యుని కోసఁగ
మును ధారకొన్న యామునలి బ్రాహ్మణుఁడు
తనకుట్టి తప్పినఁ దడవుచు వచ్చి
యా విప్రునింటిలో నేపారుచున్న
గోవును గొనిపట్టుకొనిపోవ నాపి
"యేమి కాఱులు చెప్పేదీ కుట్టినాకు
భూమీశ్వరుఁడు ధారపోసినవాఁడు
రాజుచే మును పరిగ్రహముఁగన్నాఁడ
యీజగంబెఱుఁగు నాయిది కుట్టియగుట

ధరణీశుకడకుఁ బోదము రమ్మటంచు ;"
" నిరుపురు నాకడకేతెంచి నన్ను
దీవించి యిద్దఱుఁ దెఱగెల్లఁ జెప్ప
భావించి రెండవ బ్రహ్మణుఁజూచి
వేవిరపఱి మీకు వివరింపనేల
యీవిప్రునకు మొన్న యిచ్చిన కుట్టి
తొఱఁగంది వచ్చినా దొడ్డిలోనున్న
యెఱుఁగక నిచ్చితి యీచెప్పసైచి
వెలయ నీకుట్టి యీ విప్రునకిమ్ము
నులియకఁ గొనిపొమ్ము నూఱుధేనువుల"
ననవుఁడు నవ్విప్రుఁడనలంబువోలెఁ
గనలచుఁ బరుషవాక్యముల నిట్లనియె
" ద్విజునకిచ్చిన సొమ్ము వీడ్పడ నిచ్చు
కుజనుండు దుర్గతిఁ గూలు పెక్కేండ్లు
దరఁ బ్రతిగ్రహధనత్యాగి దుర్ఘటము ;
పరగంగ ధరమీని పతి జంబుకంబు
నగుదురిట్లైతిగియు నన్యాయమాడఁ
దగదయ్య నాకిచ్చి ధర్మచారిత్ర !"
ఎన్ని చెప్పిన కుట్టి నీనంచు నతఁడు
గ్రన్నన దనయింటికడుకుఁ గొంపోవ
యీవిప్రవరుఁజూచి యిట్లంటి "నీకు
యీవట్టి మొదలేల ? ఇదెనీకు లక్ష
గోవుల నిచ్చెదఁగొని నీవుకరుణ
కావవే నన్ను దుర్గతిఁద్రోయ " కనుఁడు
" ధారుణీశ్వర ! నాకుఁ దగ దొంగటాలు

[1]ధారవోసెద వేట దానంబు నీవు
కుఱుమట్టు పొడవును గొమ్మలుగలిగి
ఱ్ఱఅగగు చన్నులు తీర్చిన తోఁక
చక్కదనము నొక్కచక్క మేయుటయుఁ
నెక్కుడ విడిచిన నిల్లుచేరుటయుఁ
గ్రేపులు బిలుచునర్మిలిని మాశిశువు
లేగ్రొద్ది వేడిన నీడనిచ్చుటయు
కడుసాదునై లక్ష్మిగతి నింటిలోన
నుడుగక నీధేనువుండిన జాలు;
యిదిదప్పిపోయిన నింటివారెల్ల
మదిలోన మలమల మఱుఁగుచున్నారు;
యీకుట్టినాకు నీ వీవోవలేని
యే కాఱులుమ జెప్ప కిట్లొండు మాట
నాడితి కృకలాసనైయుండు '' మనుచు
నాడి బ్రాహ్మణుఁడు శాపంబిచ్చె నంత:
వడవడ వణకుచు వడిసేఁగి యతని
యడుగులపైఁబడి యతనితోనంటి 40
'' నీకష్టజన్మంబు నేనోర్వజాలఁ
జేకొని నన్ను రక్షింపవే'' యనిన
'' హరి లోకరక్షార్థమై కృష్ణుఁడనఁగఁ
బరగు నాతని కరస్పర్శమాత్రమున
నీకష్ట శాపంబు నీఁగి నీపుణ్య
లోకంబు నొందు సుశ్లోక! పొమ్మనిన ''

---

[1]ధావోసేదవు+ఏట. ఏట=పశుపాతము.

తడయక యాకష్టతను బొంది యిందుఁ
బడనిపాటులఁబడి పద్మాయతాక్షు !
వేదాంతవేద్యులు వెదుకంగలేని
నీదివ్యచరణ సన్నిధిగంటి మంటి
పనివినియెదనో కృపారసపూర్ణ !
అనిచెప్పి కృష్ణున కందంద ప్రొయొక్కి
కనకవిమాన సంకలితుఁడై నృగుఁడు
చనియె దివ్వులుకొల్వ జంభారిపురికి
అతఁడు వోయినఁజూచి యద్భుతంబంది
శతదళనేత్రుఁడచ్చటివారి కనియె.
" హాలాహలాభీలమగు వహ్నికంటెఁ
గ్రాలును విప్రవర్గపుకోపవహ్ని
వారల సొమ్ములెవ్వరు హరించినను,
దారుణలీల బాధలఁ బెద్దగాల 50
మలమటఁబొంది కీటాదులై పుట్టి
పొలిసిపోదురు కులంబునుఁ గూలు
నదిగాన విప్రుల యర్థమీభంగి
మదిఁ జూడవలయు నెమ్మదిఁ గోరువాడు"
అనుచు పుత్రులు దాను నరిగి మురారి
తనమందిరమున సంతసలీల నుండె.

—: వసంతఋతువర్ణనము :—

అంతట సకలలోకానందమగుచుఁ
గంతుని సామ్రాజ్యఘనలక్ష్మి యనఁగ
పరమానురాగసంపన్న కారణము

విరహిమానసమహావిద్వేషణంబు
శుకకోకిలాలాపసుస్వరప్రదము
ప్రకటితదంపతిప్రాణవల్లభము
మధుపకుటుంబికామందిరాంగణము
మధురసౌరభ్యైశ్యమాంద్యకారణము
[1]ప్రాలేయకులవార్ధి బడబానలంబు
నానొప్పి వనముల నవకంబులెక్క
మానుగానేతెంచె మధుమాసలక్ష్మి.
తరులతావలులకుఁ దమకంబులెక్క
పరిమళంబై మందపవనుఁడు వీచె; 60
గుమురెక్కి తరులెల్లఁగొనచిగురాకు
గములు ద్రొన్నన నవకపు మొగ్గ ద్రొగ్గ
వలి మొగ్గద్రొవ్విరి వలపులు గులుక
వెలివూవు నూనూఁగు పిందెలుగాయ
కసుగాయ పులికాయ కడునొప్పు దోర
పసనుపండులు వనిపండులు గలిగి
తరువు లెల్లను గల్పతరువుల భంగి
పరువమై చూపట్టు పరిమళశ్రీల!
వాసంతి వనములు వాసనగలిగి
వాసికి నెక్కిచామంతులు వూచె;
గొజ్జంగలలరుల గొమరారు మరుని
సజ్జపట్టులభంగి సౌరభంబొలసె;
కందర్పుటమ్ముల కరణిని వెడలి

---

1 ఒకేపాదము కన్పట్టుచున్నది.

సింధువారంబులు చెన్నారఁ బూచె ;
మగువలగండూపమధుకేళిఁ దేలి
పొగడలామనివేళఁ బొగడ్తొందఁబూచె ;
తన్నాసపడి చూడఁ దరుణీజనంబు
తన్నాఁపడివ్రూచె దగనశోకంబు ;
తన్నిన నలరుటే తగవంచు సతుల
కన్నుసన్నలఁ దిలకంబు చూపట్టె ; 70
నుదతుల కౌఁగిళ్ల జొక్కులఁ జొక్కి
ముదమంది కురవకంబులు వ్రూనుపడియె ;
పాటలు చెవివిని పాటలీతరులు
పాటిల్లె సతుల యూఁటల నలరి ;
సంపంగివ్రూదేనె చవిఁజొక్కి క్రింద
గుంవులై యలరెడు గొదమతుమ్మెదల
పానాభిరతిఁ జొక్కి పతులును సతులు
గానంబు లొనరించు గతిని జూపట్టె ;
కాయజుఁడదె దండు గడలి యేతెంచె
రాయడి యడలి బోరన గూడుఁ డనుచుఁ
గోయని యెలమావి కొమ్మల మ్రోఁడఁ
గోయిల లెలిగించె కొమరగ్గలింప;
భావజుత్రిలోన్యపట్టంబుగట్ట
దీవించఁ జనుదెంచు ద్విజులచందమునఁ
జెలరేఁగి యెల్లెడఁ జిలుకలు వ్రాసె ;
వెలుఁగొందు చద్రుఁడు వెన్నెలతేట
పరువంపు చిన్నివ్రూపాటన నమర
మురిపెంపు నవ్వు కెమ్మోవులఁ దనర

దిలకించు చందన తిలకంబు లలర
కలికెలు మీన నుత్కలికలై తనర
వనములు నిత్యయౌవనలక్ష్మిఁ జెంది
వనితలచందమై వలనొప్పుఁ జూడ
నీభంగి నామని యేపార సీరి
యాభీరకాంతల నాత్మలోఁదలఁచి ;

—: బలరాముఁడు వ్రేపల్లెకు నరుదెంచుట :—

హరికి నెఱిఁగించి యట రథంబెక్కి
యనుదెంచె వ్రేపల్లె కాప్రొద్ది కదలి.
ఏపారఁ జనుదేర నెదురేఁగి యంత
గోపయశోదలక్కునఁ జక్కఁజేర్చి
"నాతండ్రి ! నాయన ! నాముద్దుకూన !
ఏతెంచితే మమ్మ నిఁదఱుఁ జూడ
దేవకియును వసుదేవుఁడు హరియు
నీపు రోహిణి నెమ్మి నెలతలు సుఖులె ?"
అని ప్రేమ నడుగుచు నర్మిలి పుత్రుఁ
గనుఁగొని హర్షాశ్రుకణములు దొరగ
సంతసింపుచునుండ సకలగోపికలు
నంతలో నరుదెంచి హలపాణిఁ గాంచి
నేమంబుఁ జెప్పి తత్ప్రేమంబు లడిగి
యామోహరసవార్ధి నందంద తేలి
హలియు మజ్జనఁ భోజనాది కృత్యములు
సలిపి వారునుఁ దాను సంతోషలీలఁ
గలసి వినోదించి కాళిందితీర

ములను బృందావనంబునఁ గ్రీడసలిపె.

—: బలరాముఁడు గ్రేతలతో నెమునాతీరమందుఁ గ్రీడించుట :—

తాను గోపికలును దనపిన్ననాఁడు
వూని క్రీడించుచాడ్పునఁ గ్రీడసలిపి;
పసిఁడి కోరల నుంచి పడతులు సీధు
వసలారఁ దనియంగ నందఱుఁ గ్రోలి;
తనివోక కాళిందితటతరుశ్రేణి
తనరారు నీడలఁ దగ విశ్రమించి;
వరుణసంభవయైన వారుణీదేలి
తరమిడి బలభద్రుఁ డలపెల్ల నెఱిఁగి,
పరిమళమాధుర్యఁ భరితమై నిండిఁ
తరుకోటరమున నుద్భవమొంది నిగుడఁ
గని ప్రలంబారి యక్కాంతలుఁదాను
దనుపారియున్న కాదంబరిఁగ్రోలి
మానినిగండూషమదిరారసంబు
లాని మన్మధ కేళి నందంద తేలి
మదమెత్తి తన్ను దామఱచి గోపాల
నుదతులింపు నడిమి నూరెల నిలువ
ఘనకరిణులలోని గజము చండమున
ననువార నందవిహారంబు సలుపఁ 100
జెన్నారు మోవులజిగి జేగుటొంపఁ
జన్నుల కొంగులు జార పయింట
వెన్నులపై నీలవేణులు నెఱియఁ
గన్నులందును సోయగములు ప్రాన్పడఁగఁ

గానులు నులియంగఁ గరతాళగతుల
సానురాగంబుల శౌరిఁ బాడుచును
సన్నలచాయలఁ జతురులాడుచును
నన్నలన్నుల పెడ యాటలాడుచును
సీరితోఁబలుమారు చెనకి నవ్వుచును
మేరలు మీఱి సమేలంబు లాడి
కలసి వినోదింపగా సీరపాణి
యలసి యంగము సోల నందంద సొక్కఁ
బెలసిన నెరివేణి బ్రవేలాడ చమట
కలసి కస్తూరి యొక్క వలువ లెల్ల
గటకాంగుళీయకగ్రైవేయహార
పటుకిరీటప్రభాపటలి శోభిల్ల
మదియించు దివిజసామజము చందమున
నెదుఁదెవ్వరును లేక యేపు దీపింప
తరుణులుఁ దనుగొల్వఁ దరులతావలులఁ
బరికించి చిత్తవిభ్రాంతిమై పలుకు; 110
"ఏలకో! ననుఁజూచి యీరాజశుకము
శీలించి మొగమొట్టి సేయుచున్నదియ!
నాయంబరంబుల నలుపెల్లఁగొన్న
దీయలి!" అని కన్ను లెట్టిజేయుచును
దరువులెల్లను నేడుఁ తనుజూచి నవ్వ;
"నరుణించె కింశుకంబది యేమి!" అనుచు
వదనంబు వఱువట్లు పట్టి మైదప్పి
గదిమి దిగ్గనలేచి కాళిందిఁ జూచి

—: బలరాముఁడు యమునను నాగలిచే నెత్తుట :—

"ఓ సూర్యకన్యక! ఓ లోకమాత!
ఓసారసల్లాప! ఓసారసాక్షి
నీరువెట్టుము లేక నిలువంగజాల
బోరన నుడకంబుఁ బోయవే!" అనుఁచుఁ
బలుమారు పిలిచినఁ బలుకక యున్నఁ
గలుషించి పరుషవాక్యముల నిట్లనియె.
"పిలిచిన నామాట పెడచెవిఁ బెట్టి
పలుకవు మదిలోన భయమంది రావు!
మలినాంగి! నీమేని మదమెల్ల నడఁచి
దళనంబు సేసి యుద్ధతమాన్తు" ననుచు
నదలించి హలమున నమ్మహాతటము
విదళించి తివిసిన వెఱఁగొంది యమున 120

—: యమున బలరాముని ప్రార్థించుట :—

వడవడ వడఁకుచు వచ్చి తాలాంకు
నడగులపై వ్రాలి యరుదొందఁ బలికె.
"ఓ సర్వలోకేశ! ఓ సుప్రకాశ!
ఓ సౌమ్యహృద్దేయ! ఓ రాహిణేయ!
ధరణిభారముఁ బాప దనుజుల నడఁపఁ
గరమర్థి దేవకీగర్భంబునందుఁ
జెలువారఁ బుట్టిన చెలువుఁడ వీవ!
బలభద్ర! బలప్రలంభధ్వంసరామ!
జడసంగతి బలచంచలచిత్తమలినఁ

దడయక నీ మహత్వముఁగానఁ గలనె?
నెలతలు సేసిన నేర్పు నేరములుఁ
దలఁకక లోగొంద్రు ధన్యులే ప్రొద్దు"
అని వేడుకొనుచున్న యమున మన్నించి
ఘనదయామతి హలకర్ష ంబు విడిచె,
ప్రీతిఁ గాళింది విభేదనుండనుచు
నాతని దీవించి రమరసంఘములు!
బలుఁడు నాఁగట గొల్వ వాపినచోటు
బలతీర్థ మన ధాత్రిఁ బ్రఖ్యాతమయ్యె.
అచట కృతస్నాతులైన మానవుల
కచలిత విష్ణులోకానంద మొదవు! 130
ఈభంగి బలభద్రుఁ డెంతయు వేడ్క-
యాభీరసతులతో నెమునఁగ్రీడించి
యేపారు నిబ్బంగి నీయాఱు నెలలు
ప్రవేపల్లెలోపల వేడ్కలు సలిపి
హరిఁజూచు తలఁపున నట ద్వారవతికి
నరుదెంచెఁ బ్రజబాలలర్థిఁ దన్ననుప

—: పౌండ్రక వాసుదేవుని వృత్తాంతము :—

నాలోన గర్గదేశాధినాయకుఁడు
పాలసచిత్తుఁడు పౌండ్రభూవిభుఁడు
హరితో విరోధియై యతని చిహ్నములు
తరమిడి ధరియించి తానంతఁ బోక
వానుదేవుండను వలనొప్పఁబేరు
భానురంబుగఁ దాల్చి పటుశక్తి మెఱసి

యక్షౌహిణీద్వితయము తన్నుఁ గొలువ
నక్షతబలశాలియై దండు వెడలె.
ఆరాజునకు మిత్రుఁడై కాశిరాజు
ధీరుఁడక్షౌహిణీ త్రితయంబుతోడఁ
బటుశక్తి నతనికి బాసట యగుచు
భటదంతిహయరథప్రతతితో నడువ
నీరసంబునఁ బౌండ్రుఁడే తెంచిపేర్మి
ద్వారకానగర ముద్దతి డాయవిడిసి 140

—: పౌండ్రుఁడు దూతను శ్రీకృష్ణుని వద్దకుఁ బనుచుట :—

హరి సన్నిధికిఁ దఱ్ఱుఁడను దూతఁబనుప
నరుదెంచి తగ సుధర్మాభ్యంతరమున
వృష్ణిభోజాంధక వీరులు గొలువ
నిష్టవర్తన నున్న యిందిరారమణుఁ
గనిమ్రొక్కి తనవచ్చుకార్యమంతయును
వినుపించఁ జొచ్చెను వెఱపింత లేక.
"ఆ పౌండ్ర నృపతి యాహవదండపాణి
భూపాలతిలకంబు పుత్తెంచె నన్ను.
ఆతఁడు నీతోడ ననుమన్న మాట
లాతతంబుగ విను మంభోజనయన!
వసుధ భారము మాన్ప వైరుల నడఁప
దెనలఁ బెంపఁగ వాసుదేవుఁడ నేను
నాచిహ్నములుఁ దాల్చి నాపేరుఁ దాల్చి
యీచావుఁ దెచ్చుకో నేఁటికి నీకు?
ఘనగదాశంఖచక్రమును శార్ఙ్గమును

గనకాంబరంబును గరుడకేతనము
మకరకుండలములు మణికిరీటంబుఁ
బ్రకటంబగుజలసత్ప్రసవమాలికయు
నివినాకు వేవేగ నిచ్చి ప్రాణముల
సవరించుకొని నన్నుశరణంబుఁ జొరుము;
కాదేని నాతోడ కదనంబు సేయ
నాడటఁ బేర్చి రమ్మని చెప్పె'' ననుఁడు;
విని జనులండఱు వికవిక నగఁగ
ఘనుఁడు కృష్ణుఁడు వానిఁ గనుగొని పలికె.
''కండక్రొవ్వునఁ గన్నఁ గానకఁ బెక్కు-
దుండగంబులు ప్రేలి ప్రొల్లుగాకేమి!
భండన భూమిలోఁ బరిమార్చి వాని
కండలు భేతాళగణముల కిత్తు.''
అని పల్కి దూతకు నర్ఘ్యవస్తువులఁ
దనిపి వీడ్కొలుప నాతఁడు పౌండ్రుతోడ
హరి వాక్యములు జెప్ప నతఁడు కోపించి
దురమునకేతెంచె దోర్గర్వ మెసఁగ.

—: పౌండ్రుఁడు హరినిఁ దాఁకుట :—

బహుదళంబులతోడఁ బౌండ్రుఁ డేతేర
సహిమాంశు సమతేజుఁడగు చెన్నుఁడెటిఁగి
పరఁగు సారథ్యదర్పంబు మెఱయఁ
దేరెక్కి శస్త్రాస్త్రదీపులు నొలయఁ
బాంచజన్యధ్వని పరిపంథి సేనఁ
జంచలించఁగ వచ్చు శౌరిపై నడరి

పరిఘతోమరగదాప్రాసచక్రములఁ
గురిసిన, మురవైరి క్రూరబాణములు 160
నడవుల నేర్చు కాలాగ్ని చందమునఁ
దొడరి సేనలనెల్ల ద్రుంచివైచుటయుఁ
గనుఁగవ కెంపొందఁ గడఁగి పౌండ్రుండు
తనసేనఁబురికొల్పి దళములఁ దాకె.
కృత్రిమ చక్రంబుఁ గినిసి వైచుటయుఁ
శత్రుఁడు బెగడ నాచక్రంబు నణకె;
గదయును విల్లును ఖండించి తేరు
చిదురుపలుగఁ జేసి సిడముఁద్రుంచుటయు
బఱిగొని వాలును బలుకయుఁ గొనుచు
నటిముటి నార్చుచు నరుదేరఁజూచి
హరి శార్ఙ్గమున భల్లమరివొసి కంఠ
మరుదార లక్ష్యించి యార్చి వైచుటయు
మకరకుండలరత్నమకుటంబు తోడఁ
బ్రకటోల్కాముఖము భంగి పడియె తచ్ఛిరము.
కూలిన పౌండ్రుఁ గన్గొని సేనలెల్ల
నాలచందంబున నందంద పఱచె.

—: పౌండ్రుని మరణమునుగాంచి కాశిరాజు శ్రీకృష్ణునిపై గవిసి మడియుట :—

కని కాశిరాజు "నేఁగలుగంగ నేల"
గనుకని పార" నొక్కట నిల్వ్వఁడనుచు
దళములఁ బురికొల్పి ద్వైశ్యారితోడఁ
దలపడి బహుబాణతతుల నొప్పింపఁ 170

గోలవ్రేసిన వ్రేఁగు కోల్పులిభంగి
వాలమ్ములురమున వడిఁగీలు కొలుపఁ
[1]గాలాగ్నిసదృశభీకరచక్రనిహతి
ముడివడు బొమలతోఁ బొలుచు మస్తకముఁ
బడ్డవైచి యార్చె; నీ భంగి శాత్రవుల
నిరువురఁ బొలియించి యిందిరాధీశుఁ
డరుదెంచె ద్వారక కమరాళి పొగడ.

—: కాశిరాజు కుమారుఁడు రుద్రుని వరమును బొంది కృత్తిని బుట్టించుట :—

కాశీశ్వరుని తల ఘనచక్రనిహతిఁ
గాశిగాఁగూలినఁ గని పౌరులెల్ల
నడరి సోద్యంబండ యాయొక్క శిరము
పడియె కుండలమణిప్రభలతో నపుఁడు.
అతివలు దుఃఖింప నతని నందనుఁడు
సితకీర్తియగు సుదక్షిణుఁడను వాఁడు
తన తండ్రి తల యాటఁదా నిశ్చయించి
ఘనభక్తి నగ్నిసంస్కారంబు సేసి
యతుల సమాధి నిష్ఠాత్ముఁడై ప్రమథ
పతినాత్మ నిలిపి తపంబాచరింప;
హరుఁడు ప్రత్యక్షమై "యడుగుము నీకు
వరమిత్తు" ననుటయు వాఁడు "మజ్జనకుఁ
జంపిన పాపాత్మ సమయించు నట్టి

---

[1]ఒకేపాదమున్నది

పెంపు ప్రసాధింపు భీమాక్ష! అనుఁడు
ఆ దేవుఁడును "దక్షిణాగ్నిగుండమున
నాదరంబున విప్రులాభిచారాఖ్య
హూమంబు సేయఁగ నొకకృత్తి పుట్టి
సోమిచ్చి నీశత్రుఁ జఱుపుచ్చు" ననుచు
హరుఁడదృశ్యుండయ్యె నంత ఋత్విజుల
నరుదార వేల్పింప నాయగ్ని వలన

—: అగ్నిలో నుండి పుట్టిన కృత్తి శ్రీకృష్ణునిపై వెడలుట :—

నాలోన భయదజిహ్వాలవక్త్రంబు
ఫాలనేత్రంబును బాహుశతంబు
శూలతోమరగదాశూరికాదిభిండి
వాలచక్రములు దుర్వారాయుధములు
చటులకఠోరదంష్ట్రలు తాడనములు
కుటిలపు బొమ్మలు క్రూరదృష్టులును
దీర్ఘ తాభీలత తీవ్రాట్టహాస
గర్ఘరస్వరములు ఘనశరీరంబు
నడర లోకములెల్ల హరుఁడొక్కవేట
మడియింపఁ బుట్టిన మాడ్కియో యనఁగఁ
బదతాడనముల భూభాగంబు వగుల
నదరి [1]లోహితవర్ణ మదరి యందంద 190
"ఎవ్వని బరిమార్తు నిట పంపు మనుఁడు"
నవ్వాసుదేవుని నడచిరమ్మ" నిన

---

[1] అర్థము చింత్యము

బహుభూతధాకినీప్రతితోడ వచ్చి
డహనార్చ్చి లొలయ నాద్వారకఁ జొరఁగ
కారగ్ని దరికొన్న ఘనసత్వచయము
పారెడుగతి జనప్రతతి రేఁపఱచి
యతివలతో జూదమాడుచు నున్న
శతదళాయతక్షేత్రు సన్నిధి నిల్చి
" ఇదె యొక్కకృత్తి యహీనాగ్ని శిఖలఁ
గదిసి పట్టణమెల్లఁ గాల్చుచు వచ్చె
నిక్కడ దిక్కులేదీబారిఁ గడపి
గ్రక్కున మమ్ములఁ గావవే కృష్ణ! "
అని యార్తులై పలుక నాపౌరజనులఁ
గనికేల వారించి కడకంట నగుచు
నది మహేశ్వరకృతియా కృత్తి యగుట
మదిలోన నెఱిఁగి సౌమ్యజ్ఞాన విభుఁడు;

—: శ్రీకృష్ణుఁడు సుదర్శనమును గృత్తిపై పనుచుట :—

తనుకొల్చియున్న సుదర్శన పురుషుఁ
గని నల్ల నవ్వుచు కనుసన్నఁ బనుప
నమ్మహాచక్రంబు హరి యాజ్ఞఁ బూని
క్రమ్మన నేతెంచి కాలాగ్ని వోలె
శతయోజనోత్తాల చటుల విగ్రహము
శతభుజగమదోగ్రశస్త్రాస్త్రములును
ఘనసహస్రార్కనిర్గతతీవ్రరుచులఁ
బెనుమంటలెగయ నాభీలమై పేర్చి
హరి చక్రమేతెంచు టాలించి కృత్తి

మఱలె బిట్టొఱలుచు మది విశ్వలింప
పఱగంగ నయ్యెడుప్రవరసాధనము
యటిముటి వెనుకొన నదికాశిఁ జొచ్చె.
చొచ్చిన నిట్టట్టు సురగంగ నీక
నచ్చక్ర మడరి ఘోరానలశిఖల
నాబుత్విజులతోడ నాకృత్తితోడ
నారాజుతోడ జనావళితోడ
ఘనశతాంగక వాజి గజశాలతోడ
ధనధాన్య వస్తు సంతానంబుతోడఁ
[1]బొలుపారుసౌధగోపురములతోడఁ
గాశీపురము చక్కఁగాఁ జేసి కాల్చి
యాశేషి హరి పాలికేతెంచి మ్రొక్కె.
నీకథావర్ణన మెల్ల వారలకు
ప్రాకటకృత్యముల్ బాధలు నడఁగు
పుత్రసంపదలును భోగసంపదలు
శత్రుక్షయంబు మోక్షము నిచ్చుచుండు.
అని చెప్పుటయువిని యభిమన్య సుతుఁడు
వినతుఁడై శుకయోగివిభునకిట్లనియె.
" ఆ మందలో నుండి యరుదెంచి యచట
కామపాలుండే మిగతి విశ్రమించె?
ఆతని చరిత్రంబు ననిశంబు వినఁగఁ
గాతుకంబయ్యె నాకథఁజెప్పు " మనిన

---

[1]ఒకే పాదము కన్పట్టు చున్నది

—: ద్వివిదుండను వానరుఁడు తన చెలికాఁడగు నరకుని
జంపినందులకుఁ బగఁబూని చెలరేఁగుట :—

వినవయ్య కురునాథ! ద్వివిదుండనంగ
దనరారు మైందుని తమ్ముఁడు ఘనుఁడు
గిరిచరాధిపుఁడు సుగ్రీవుని మఱఁది
నరకుని చెలి మహోన్నత బలాధిపుఁడు
నారాయణునిచేత నరకుఁడు దెగినఁ
గ్రూరవార్తకు మదిఁ గుమిలి మర్కటుఁడు
హరి నడఁచెదనని నద్దేవుఁ డేలు
పురములు నూళ్లును బొరి చిచ్చులిడుచు
గొండలు బెఱికి యుక్కున నూళ్ల మీఁద
మెండుగావై చి భూమిని పాడుసేయ
వనితలఁ బతులను వడివెంట బెట్టి
కొనిపోయి పర్వత గుహలలో డాఁచు
గిరితి నుండగ నెటేఁగి యాశౌరి
యూరకనుండఁగ నొక్కనాడంత;
వారాసి దాఁటి ద్వైవతకందరమున
కారూఢగతివచ్చి యగచరాధిపుఁడు
మానినీమంజుళమధురగానముల
వీనులకింపార విని యల్లనచట
కరిగి చేరువ నొక్క యవనిజ మెక్కి
పరికింపుచున్నచోఁ బడఁతుల నడుమ
నారుణితాక్షుఁడై యాసవక్రీడ
నారామలును దాను నలరి పాడుచును

గోపులలోనున్న గోరాజుభంగి

220

దావేడ్క విహరించు తాలాంకుఁ జూచి
హరియకాఁ దలపోసి యాకీశనరుఁడు
తరులెక్కి కిలకిల ధ్వనులు సేయుటయు
తరుణులు నవ్వుచుఁ దను చూడ మేను
పరపి ఝుంకించుచుఁ బండ్లిగిల్చుచును
బొమలార్చి చూచుఁ బొరి మీఁదఁ బొలయు
భ్రమరాళిఁ గని యుల్కిపడి పట్టుకొనుచు
వెలికిలపడి యాడి వెక్కిరింపుచును
వెలఁదులఁ గని వంగి వెనుకఁ జూపుచును 230
గోడిగంబులు సేయుఁ గ్రోతి సేఁతలకుఁ
జేడియలందఱుఁ జెలరేఁగి నవ్వ ;

—: బలరామ ద్వివిదుల ద్వంద్వయుద్ధము :—

తాలాంకుఁ డొకరాత దర్పించి వైన
నాలోనఁ గోపించి యతనిపై కుటికి
చీరలు జించి యాసీధుభాండంబు
బోరనఁ బగులంగఁ బొడిచి దాఁకుటయు ;
కామపాలుఁడు వానిఁ గడకతోఁ బట్టి
వేముష్టిఁ బొడిచిన వికవిక నవ్వి
ప్రళయకాలోత్తాలభైరవుభంగి
బలియుఁడై మైవచ్చి బలున కిట్లనియె.
" నలినాక్ష! యేరీతి నాఁడు నామిత్రుఁ
దలమీఁది నరకు నుద్ధండతఁ జంపి
వచ్చితి నేనేఁడు వచ్చిన వాఁడఁ
జెచ్చెర ననురంబు సేయు నాతోడ!

తనరార నైందుని తమ్ముఁడ ద్వివిదుఁ
డనువాఁడ జారుఁడ నర్కజు మంత్రి
రామునకై పూని రావణుతోడ
భీమాహవము సేసి పేర్చినవాఁడ
నెలకొన్న రణవీధిని ద్రుంచివైవఁ
గెలసి నాచెలికాని కిలసంబుఁ దీర్తు." 240
అని పల్కియార్చి మహాశూలమెత్తి
కొని వైచుటయు సీరి క్రుంకి మైఁదప్పి
ముసలంబుఁగొని బెట్టు మోదిన వాఁడు
వెస మహాతరువెత్తి వేసి యార్చుటయుఁ
దప్పించుకొని సీరి తరుచరుమీఁద
గుప్పించి యుటికి ముక్కున ముష్టిఁ బొడువ
తెరలక వానరాధిపుఁ డొక్కపెట్టు
తరుణులు బెగ్గిలఁ దరువృష్టిఁ గురిసె
లాంగూలమున వ్రేసి లలి నఖాగ్రమున
నంగంబుఁ జీరి మేనందంద కఱచి
పిడికిటఁ బొడిచినఁ బెనుమూర్ఛ నొంది
పడిలేచి యాబలభద్రుఁ డాతనిని
గళమున జిక్క నాగలి దగిలించి
యలుకమై రోఁకట నందంద పొడువ
హనువులు పగిలి మైయదఁ బెల్లఁ బొలిసి
కనుమూసి నెత్తురు గ్రక్కి రోఁజుచును
బవిదాఁకి కూలిన పర్వతంబనఁగఁ
బ్లవగేంద్రుఁ డిలఁగూలి ప్రాణంబు విడిచె.
ఉవిదలండలు వెఱఁగంది కీర్తింప

దివిజసంఘము రాము దీవించిరంత
నలిన నేత్రుండున్న నగరికే తెంచి
హలి కృష్ణుతోడ నయ్యగచరువార్త
వినుపింప శౌరియు వివిధబాంధవులు
వినుతు లొనర్చిరి వెసరామునంత

—: సాంబుఁడు ధుర్యోధనుని కుమార్తె లక్షణ నపహరించుట :—

అంబుజోదరపుత్రుఁ డతిరథోత్తముఁడు
జాంబవతేయుండు సాంబుఁడు ఘనుఁడు
కోరి ధుర్యోధను గూఁతు లక్షణను
వారణపురి స్వయంవరమునందునను
వరియించి కొనిపోవ వారలండఱును
గురుపతి కెటిఁగింపఁ గోపించి యతఁడు

" ఏమేమిరా! సాంబుఁడే నాతనూజ
నేమని కొనిపోయె నెట్లు జూచితిరి?
కురువంశజులతోడఁ గూడి యాదవులు
పరిణయప్రాప్తులే పరికించి చూడ?
పడుచువాఁడీకన్య బలిమిఁ గొంపోవఁ
దడయకఁ జూచుట తగవుగాదతని
బట్టి తెత్తమటంచు బలములతోడ
దట్టుఁడై వడి సుయోధనుఁ డుగ్రవృత్తి
వెడలి యార్పుచుఁ దాఁకి విష్ణునందనుని
దడయక శస్త్రాస్త్రతతుల నొప్పింపఁ
గనిపోయి తిరిగి యగ్గలికమై వేఁచి
తన రథంబఖిలవర్తనలఁ గ్రీడింపఁ

బడియార్చి విలుగుణధ్వని చేసి శరము
లడరింపఁ గురుసేన నందొక్క పెట్ట
మురిసె రథంబు లమ్మ్నల గీటణంగెఁ
గరులు రోఁజుచుఁగూలెఁ గాల్బలం బణఁగెఁ
దరమిడి సాంబు కో ల్తల కోహటించి
తిరిగిసేనలు రాజుదిక్కున కొదుఁగ
గినిసి యాతని శల్యకేతుఁడు దాఁకఁ
గని రాజుతమ్ముఁడు గర్ణ సోబలులు
వెనుఁబ్రాపుగా బాణవృష్టి వేల్పుటయు
ధనువుసారించి యాదైత్యారి సుతుఁడు
కాఁడగ నేడు మార్గణముల నేసి
యేడు బాణముల మహీశు నొప్పించి
యతని తమ్ముని నాల్గుటమ్ములఁ గ్రుచ్చి
శతసాయకంబులు శకునిపైఁ గప్పి
తొలఁగక శల్యకేతుని విల్లుఁ దునిమి
బలముల శరపరంపరలఁ గూల్చుటయు
నతని విక్రమకేళి కచ్చెరు వంది
యతులితంబగు యోధులందఱుఁ గూడి

—: కురువీరులందఱుఁ గూడి సాంబుని విరథునిగాఁ జేసి
పట్టుకొనుట :—

కురపతి విలుద్రుంచెఁ గొనరేది కర్ణుఁ
డరదంబు నుగ్గాడె హరుల గీటణఁచె ;
విరథునిగాఁజేసి వెలఁదుకతోన
యరదంబుపైనిడి యతనిఁ దోతెంచె.

నాకన్య బెగడొంద నాకుమారకునిఁ
జేకొని బంధించి చెరఁబెట్టిరంత.

—: బలరాముఁడు యాదవుల కోపమును జల్లార్చి స్వయముగా
హస్తినాపురికి వెడలుట :—

కరిఘోటరథభటోత్కరములతోడఁ
గరిపురిపై దండుగదలుటఁ జూచి
బలభద్రుఁ డది "యెంతపని మీరలేమి
తలఁచి కౌరవులపై దండుపోయెదరు?
యాదవులందు నెన్నఁడు కౌరవులకు
భేదంబు లేనిచోఁ బ్రీతి నందెఱిఁగి
యేమి సేసిన వార లేమన్న వారొ!
ఆమార్గ మెల్లను నఱసి సామమునఁ
దెలిసి సాంబునిఁ దోడి తెచ్చెదఁగాని
కలహంబునకుఁ బోవకారణం బేమి?"
అని వారి వారించి యట రథంబెక్కి
చనియె నుద్ధవుఁడు తోఁజనుదేర సీరి.
అరిగి వారణపురోద్యానంబులందు
కరమొప్ప విడిసి యక్కామపాలుఁడు
దనరాకఁజెప్పి యుద్ధవుఁ బంపుటయును
జని యమ్మహాత్ముఁడాస్థానంబు నందుఁ
గురురాజు సచివు శకుని దుస్సహుని
గురుభీష్మకృపభాహ్లీకులు గొలువంగఁ
గొలువున్న యతనిఁ గన్గొని పొడచూపి
బలభద్రురాక నేర్పడ జెప్పుటయును;

నతిసంభ్రమంబున నందఱుఁగూడి
యతని సన్నిధికేఁగి యర్ఘ్యంబూజించి
సేమంబులడిగి యాసీరి నీక్షించి
" యేమివిచ్చేసితి రెఱిఁగింపుఁడనిన "
ధార్తరాష్ట్రులును బాంధవులును వినఁగ
నా ర్తరక్షణశీలి హలపాణి పలికె.
" కోరి మామేన త్త కొడుకులు మీరు.
ఆరూఢి మీకు మేనల్లుఁడుగానఁ
దన మేనమఱఁదలిఁ దరళాయతాక్షిఁ
జనవునఁ గొనిపోయె సాంబుఁడు దీనఁ
గలఁగి విరోధింపుట ర్హాంబుగాదు
వెలఁదితో నాతని విడిచి తెండ" నిన.
అల్లన నవ్వుచు నాసుయోధనుఁడు
ప్రల్లదంబున బలభద్రుతో నటియె. 290

—: హేళనచేయు సుయోధనునిపై నాగ్రహముచే సీరి
హస్తినాపురిని నాగలిమొనచే లేవనెత్తుట :—

" అకట! గురుస్థానమని నిన్నుఁజూడ
మెకమెకపడు మందమేళముల్ తగునె?
[1]ఒకనిఁ గొల్చిన వారలుర్వీలో మీరు!
ఆదిగర్భేశ్వరులగు కౌరవులకు
యాదవులకు వియ్యమందంగఁ దగునె?
మిమ్మేలురాజును మీరును నాకు

---

[1]ఒకపాదమున్నది.

నెమ్మి యీడొనరింప నెంతటి వారు!
హరి మంచితనమున నన్నియు నొప్పె
జరగుట సల్లాపసహజభోజనము
సలిపి మన్నించిన జనవున మీరు
కలసి వర్తింతురుగాక యేనాట
నెక్కడి బాంధవంబిక! మాకు మీకు
ఘక్కో వోనాడగ బనిలేదు వేగ
విచ్చేయుమను కురువిభు జూచి సీరి
చిచ్చులో నెయ్యిబోసిన భంగి మండి!
" కాలుడు ప్రేరేపగానక యిట్లు
ప్రేలెడవేల? నీపెంపెల్ల బొలియ
వరుస నెఱుగక వదరెదుగాక
హరికి నీకును నేది యంతర మోరి! 300
ఎవ్వరు నాకుమీ రెండఱున్నారు?
ఎవ్వరుగలరు నీకీబారి గడప!
నీబలంబులు నిన్ను నీపట్టణంబు
నాబాలవృద్ధమై యమునలోవైతు!"
అనిపేర్చి దర్పించి హలదండమెత్తి
ఘనకౌద్రలయకాలకాలుడో యనగ
కరిపురికోట నాగటి వాతగ్రుచ్చి
భరమున నుంకించి పటుళక్తి దివియ;
నదియొడ్డగిలి పడ నఖిలమానవులు
బెదరి నిల్వగలేక పృథివిపై వ్రాల
భీతిల్లి సంధులు పృథివి వేచటువ
నాతురారావంబు నండంద చెలగ

నాంబికేయుఁడు విని హలిచందమెఱిఁగి
సాంబుని విడిచి లక్ష్మణసమేతముగఁ
దోకొని సకలబంధులుఁ దన్నుగొలువ
నాకారవేశ్యకుఁ డాపగాతనయు
విదురుల మాట నిర్విణ్ణుఁడై వినుచు
బదరుచు నేతెంచి బలభద్రుఁగాంచి

—: కురుపతి బలరాముని ప్రార్థించుట :—

ముదము తత్త్వరపాటు మొలవంగ నతని
పదపంకజములకుఁ బ్రణమిల్లి నిల్చి
యాతనిదెస మొగంబై కేలుమొగిచి
యాతురఫణతి నిట్లని విన్నవించె.
" దేవదేవారాధ్య! దివ్యావతార!
భావగమ్యాకార! భక్తలోకేశ!
శ్రీధరణీధర! శేషావతార!
మాధవ! నిగమవాఙ్మయ నిర్వికార!
వెయ్యిపాదంబులు వెయ్యిచేతులను
వెయ్యితలల్ రెండువేలుజిహ్వాలును
గలిగి యందొక ఫణాగ్రమున నీజగతిఁ
గొలఁది నీలముభంగిఁగొని తాల్చునీవు
భూతాళి బుట్టింప బ్రోవ శిక్షింప
చాతుర్యుఁడవు నీవు సకలలోకేశ!
నీతత్వమెఱుఁగంగ నేరక క్రొవ్వి
యీతఁడాడిన మాటలెల్లను సైఁచు!
రక్షించు! మాయుపద్రవము వారించు!

అక్షయబలరామ !" అనినంస్తుతింప
ఘనప్రసన్నాత్ముఁడై కామపాలుండు
తనరార నంబికాతనయు మన్నించి
హలముఖ మెడలించె నప్పరికోట
బలరాముచే బాధపడి కొంత యెత్తి
నేఁడును జూపట్టె నెటి రాము మహిమ !
పోఁడిగా వినుతింపఁ బోలదెవ్వరికి
కురుపతి యల్లునిఁగూతును ననిచి
యరణంబు పదివేలు హరులును గరులు
మూఁడు వేల్రథములు మొగినాల్గు వేలు
పొఁడిగా నిచ్చి యప్పుడు దోడుకొనుచు
ద్వారక కేతెంచెఁ దాలాంకుఁడంత ;
శౌరి యంతయు విని సంతోషమందె.
అని చెప్పుటయు రామునతుల విక్రమము
విని కురుప్రవరుండు విస్మయంబంది
" పరమయోగీశ్వర ! బలభద్రు మహిమ
సరసిజాసనుకైనఁ జర్చింపరాదు
హరియెట్లు విహరించె నటమీఁది కథలు
పరిపాటి నాకు నేర్పుడఁ జెప్పుఁడనిన "
బాదరాయణియు నప్పద్మాక్షు మహిమ
నాదరంబున వినుమని చెప్పఁ దొడఁగె.
నరకునిద్రుంచి యానలినలోచనుల
వెరవార పదియాఱు వేలమూఱ్వురను
పరిణయంబయ్యె నాపంకజోదరుఁడు
పరపేది యిందఱఁ బొందునా ! ఒకతె

—: నారదుఁడు శ్రీకృష్ణుని లీలలను జూడనేతెంచుట :—

మరిగివర్తించునో! మరినేర్పుకొలఁది
యరసివచ్చెదఁగాక యనుచు నారదుఁడు
వరభక్తినేతెంచె వడి ద్వారవతికి.
చనుదెంచుచో సత్య సదనంబునందుఁ
దనుపారుఁ బారిజాతమునీడ నొప్పు
విరులచప్పరములో విశదమై పొలుచు
పరువంపు వువ్వులపానుపు మీఁద
పల్లవశ్రీమించి పరగుకెంగేల
నల్లన రుక్మిణి యడుగులొత్తుచును
కాళిందిసతియు లక్షణయును నిలిచి
తాలవ్యంతంబులు దనుపార వీవ;
తమ్మలమీయంగఁదగ మ్రితవింద;
అమ్మకుందునకు నానందమొదింప
శంబరాంతకు మూలశక్తియోయనఁగఁ
బంబినరాగసంభ్రమచిత్తయగుచు
జాంబవతీదేవి చందనంబలఁద;
కంబుకంఠలు మదిఁగరము సంతసము
నలి సత్యభామయు నాగ్నజిత్తియును
సలలితంబైన వింజామర లిడఁగఁ; 340
కెంగేలఁగేలును గీలించి భద్ర
యంగుళాగ్రములొత్తియందంద తివియ;
లాలితమంగళాలాపంబులొలయఁ

---

[1] ఒకేపాదమున్నది.

గోళ్ళిమై నింతులు కెలఁకులఁ గొలువ ;
మండితకోటీరమణికాంతి నిగుడ
కుండలరుచులు జెక్కుల నవ్వులొలయఁ ;
చెనకికౌస్తుభమణి శ్రీవత్సరుచుల
వనమాల యురమున వాసనఁజూప ;
ఆయత శంఖచక్రాది చిహ్నములఁ
గేయూరకంకణాంకిత బాహు లొలయ ;
హాటకరుచిరచేలాంచలద్యుతులఁ
బాటిల్లి బాలాతపస్ఫూర్తి నిగుడ ,
తెల్ల దామెరమీఁది తేఁటి చండమున
నల్ల నిమేను నున్నతశయ్యఁ జేర్చి
[1]సుదతులతోఁగూడి సుఖగోష్ఠినున్న
యారూఢయౌవను నంభోజనయను
నారాయణుని సచ్చిదానందుఁగాంచి
మఱుఁగున నిలుచుండి మహతి మీటుటయు ;
నెఱిఁగి దిగ్గనలేచి యెదురేఁగి ప్రొక్కి- 350
యమ్మునిఁ దోతెంచి యర్ఘ్యఁ బూజించి
ప్రమ్మన నెమ్మోముఁ గనుఁగొని పలికె.
" ఓమునీశ్వరచంద్ర ! యోగీంద్రవంద్య !
నేమమేనీకు ? నీశిష్యులు సుఖులె ?
మామీఁదగృపఁగల్గి మమ్మ మన్నించి
యేమివిచ్చేసితి రెఱిఁగింపు " మనిన
నల్ల ననవ్వుచు హరి కేలుపాణి
పల్లవంబులఁ బట్టి పలికె నవక్ష్మాని.

---

[1] ఒకపాదమున్నది.

" ఆదినారాయణ ! అఖిలాండనిలయ !
వేదాంగవాహన ! విశ్వప్రకాశ !
విశ్వంభరాంబర ! విశ్వంభరాఖ్య !
విశ్వాత్మ ! నిత్య ! సువిజ్ఞానరూప !
నీపేరు భవదుఃఖనీరధితేప !
నీపాదములఁ బుట్టె నిఖలతీర్థములు
తీర్థపూతుఁడవీవ తీర్థంబు నీవ
తీర్థఫలంబిచ్చు దేవుఁడ వీవ
నీరజభవుఁడును నీతత్వమెఱుఁగ
నేరఁడు ననుఁబోఁటి నేర్చునే కృష్ణ !
నిన్నుఁజూడగలేని నీరసాత్మకులఁ
గన్నులు కన్నులే కమలాభిరామ ! 360
జలజాక్ష ! నీపాదజలజాతయుగముఁ
దలఁపనేరని దుష్టతముల నేమందు !
తప్పక నీమూర్తి దర్శించి మ్రొక్కి
యిప్పుడే పనివింటి నిందిరారమణ !
కన్నులఁ బల్లగాఁ గనుకొంటి మంటి
నెన్నిచందంబుల నేకృతార్థుఁడను !"
అనిపల్కి కృష్ణున కందంద మ్రొక్కి
చనియె నారదుఁ డొండు సదనంబు లోని

—: శ్రీకృష్ణలీలలు :—

కకక్కడ హరి యుద్ధవాచార్యుల తోడ
నక్కజంబుగ జూడమాడగఁ జూచి
యతనిచేఁ బూజితుఁడై వెరె యొక్క

సతియింటి కరుగుచో శస్త్రాస్త్రలీల
లభ్యసింపుచునున్న హరిఁగాంచి మ్రొక్కి
యభ్యుదయంబని యటవోయి చూడఁ
చిన్ని పాపల బొమ్మపెండ్లిండ్లు సేయు
చున్న వెన్నునిఁగాంచి యుల్లంబులోన
సంతసిల్లుచునుండి మంత్రులుఁదానుఁ
దగుకార్య మూహింప ధైర్యారిచేత
నగణితంబుగఁ బూజలంది యామాని
యటపోయి చూచుచో నశ్వరత్నంబుఁ
జటులత నెక్కి బజ్జల్లుఁద్రొక్కించు ;
మరియొక్క యింటిలో మగువలు దాను
నరమి దాఁగలి మాఁత లాడంగఁజూచి
యాదట నొకయింట నమలధేనువులు
భూదేవులకు ధారఁబోయఁగఁ జూచి ;
మొండొక్కయింటిలో వెన్నుఁడు సతులు
కుండలీన్మత్యంబుఁ గోరి యూఁకింపఁ
గనుఁగొనె, నాయింట కజ్జాలు పంచి
పెనుపార సతులకుఁ బెట్టంగఁజూచె ;
ఇద్దసమాధిభూయిష్ణుఁడై యొక్క
శుద్ధాంతమున నుండఁజూచి యిబ్బంగి
వెరవార పదియాఱువేవుర యిండ్లఁ
బరిపగివిధములఁ బంకజోదరుఁడు
గోరి క్రీడింపఁ గన్గొని దేవమౌని
నౌరిసత్యజ్ఞానసంపదలాత్మ
నచ్చెరువందుచు హరిఁబ్రస్తుతించి

370

యిచ్చ నెంతయుమెచ్చి యిట్లని పలికె.
" సర్వభూతాత్మక! సతతంబు మెలఁగు
సర్వజ్ఞుఁడవు నీవు సకలలోకేశ!
మానుషతను బొంది మహనీయ యిట్టి
జ్ఞానాధికుఁడౌట చర్చింప నరుదు!
యోగమాయారూఢి నొనరిన నిన్ను
యోగీంద్రులును గాన నోపరు కృష్ణ!
ఏయుగంబులయందు నెవ్వరు మున్ను
నాయంత నెఱుఁగరు నలినాక్ష నిన్ను!
నీతత్వరూపంబు నెటిఁ బెక్కుగతులఁ
జేతోగతంబయ్యెఁ జెన్నార నాకు!
నొక్కఁడ వయ్యును నురుపుణ్యమూర్తి!
పెక్కురూపులుదాల్చి పెంపొందుచుండి;
గురుఁడును దండ్రియుఁ గోరి దైవంబుఁ
బరమాత్ముఁడవు పరబ్రహ్మంబు నీవ!"
అని ప్రదక్షిణపూర్వమై వచ్చి ప్రేమిక్క
జననాథ! నవ్వుచుఁ జనియె నారదుఁడు.
హరియుఁబదాఱువేలంగనాజనులు
మరిగి వర్తించిన మహనీయకథలు
చదివిన ప్రాసిన సద్భక్తి విన్న
మదిలోఁ దలచిన మనుజోత్తములకుఁ
గరమొప్ప ధర్మార్థ కామమోక్షములు
దొరకును భవదుఃఖదోషంబులణఁగు
నని చెప్పి శుకయోగి యప్పుణ్యచరిత
లనఘ! వెండియు వినుమని చెప్పదొడఁగె.

నారదు పీడొక్కల్పి నలినాక్షుఁడంత
నారులు దాను నున్నతకేళిసలుపఁ
గమలారి యామినీకన్యకఁ బ్రీతిఁ
గ్రమమొప్పఁ బెండ్లికి గానెఁగుదేర

—: సాయంకాల వర్ణనము :—

చరమాద్రి యను కలశము నీటిలోన
గురువెట్టిన ఘుడియకుడుకయో యనఁగ!
పరపైన ద్విజవాక్యఘణతులు చెలఁగఁ
గరమొవ్వఁగ్రుంకె భాస్కరమండలంబు;
ఎఱసంజ యడరి కెంపెక్కె నంబరము;
తటితటిఁ బొడఁజూపెఁ దార లందంద,
ఆలోన సకలదిశాక్రాంత మగుచు
మేలైన కృష్ణుని మేచాయఁ బోలె
నెఱినొప్పఁ గాళింది నీరంబువోలె
తఱచైన తేఁటుల దాఁటుల వోలె
పెనుపైన నీలాలపేరులు వోలె
ఘనమైన యేనుఁగ కదుపులు వోలె
నలినొప్ప నీలోత్పలంబులు వోలెఁ
బొలుపైన కస్తూరి ప్రోగులు వోలెఁ 400
దొలుకారుకాంతులు తుఱుములు వోలెఁ
దలమీరి చీఁకటి దట్టమై పేర్చి
ఘనతమోవారణగర్వంబుఱణపఁ
గొనకొన్న సింగంపు కొదమకో యనఁగ
రాకావధూమణి రాగిల్లి చూచు

ప్రాకట రత్నదర్పణమకో యనఁగ
శార్వరీసతిముఖజలజమో యనఁగఁ
బూర్వపర్వతముపైఁ బొడమెచందురుఁడు ;
తటిమి దిక్పతుల దంతవుకరాటమున
నెఱయఁ గర్పూరంబె నించిన మాడ్కి
పరపైన బ్రహ్మాండభాండంబు నిండి
కరమొప్ప విలసిల్లె కౌముదీలక్ష్మి ;
అంతట పీడితులై చకోరములు
వింతమైఁ బఱతెంచె వెన్నెలఁ గ్రోల;
వెరవార ఁగృష్ణుఁడు వెన్నెలబైటఁ
దరుణులు దానును దగ వినోదించి
నందతి యిండ్లను నమర పాన్పులను
నందఱఁగ్రీడించె నన్నిరూపములఁ
దెఱవలుఁ దారు మోదిలి యుండిరంతఁ
దఱచుగా నెలుగించెఁ దామ్రచూడములు. 410

—: శ్రీకృష్ణుఁడు మేల్కొ నిప్రాతఃకాల కృత్యములఁ
దీర్చుకొనుట :—

వందిమాగధ భాగవత నినాదములఁ
గ్రందున శౌరి మేల్కొని ధర్మచింతఁ
దలపోయుచును లేచి తల్పంబు డిగ్గి
కలధౌతమయ పాదుకలఁ బ్రేమఁ దొడిగి
యువిదలు పైదండలొసఁగి తోనడువ
రవణించు కనకవజ్రపు బిందియలను
జలకములాడి వస్త్రములు మైఁదాల్చి

సలలితంబుగఁ దీర్చె సంధ్యకృత్యములు.
ఎసగంగ నుదయాచలేంద్రంబు మీఁళి
పసిఁడి కోహళియున భానుఁడు వొడువఁ
గలకొన కర్పూరగంధ వాసనల
నలరెడి విరులచే నతిభక్తితోడ
దేవార్చనంబు భూదేవార్చనంబు
దైవపైతృకములు తెఱఁగొప్పఁ జేసి
తిలభూహిరణ్మాయధేను దానముల
సలలితంబుగ విప్రసంఘుంబుఁ దనిపి
కోరి విద్వజ్జన గోష్ఠి నాలించి
యారూఢగతిని తత్తార్థంబుఁ దెలిసి
యంబరాభరణమాల్యానులేపములు
తాంబూలములు నిచ్చి తగ వీడుకొల్పి 420
దివ్యమూల్యంబులు దివ్యగంధములు
దివ్యభూషణములు దివ్యాంబరములు
ధరియించి తగ నాజ్యదర్పణద్యుతులు
పరికించి మోసాల బయలికేతెంచి
పటహకాహళశంఖపాటకారావ
పటుతరాశీర్వాదభద్రనాదములు
తరమిడి మ్రోయ నండకశంఖచక్ర
వరగదాశార్ఙ్గదుర్వారశస్త్రములు
పురుషరూపముఁ దాల్చి పొరిదన్నుఁ గొలువ
కరుణాకటాక్షవీక్షణరోచు లొలయ

నల్లన నవ్వుచు నఖిలబాంధవులఁ
జల్లని చూపుల శౌరి వీక్షింపఁ
దేరాయతము సేసి తెచ్చి ప్రమొక్కుటయు
దారకుఁ గని నవ్వి తగ రథంబెక్కి
పసిఁడిబ్రద్దఁ బూని పడవాళ్లు ప్రోయ
నెసఁగ సందడి జడియించి తో నడువ
నగరి సుధర్మాఖ్యయగు సభాస్థలిని
కరమొప్పుముత్యాల గద్దియ మీఁద
వీరాసనస్థుఁడై విష్ణుఁ డొప్పారె.
చేరి రసజ్ఞులు సేవకో త్తములు
నగణిత నీతివిద్యావిశారదులుఁ
దగ మంత్రి సామంత దండ ాయకులు
నల్లుఁడు కొడుకులు నఖిలబాంధవులు
నెల్లసంపదలతో సేపారి కొలువ
అందంద కరకంకణా రావ మెలయ
చందనగంధులు చామరల్ వీవఁ
గొలువెల్లఁ దామరకొలను చందమున
నలరి సేవింపఁగ నధికమోదమున
నగ్రజుఁడును దాను యమ్మురారాతి
యుగ్రసేనునిఁ గొల్చియున్న యావేళ
దా వారికులచేతఁ దగఁజెప్పి పనిచి
యావాసుదేవుని యనుమతిఁ బడసి
చనుదెంచె నొక్కఁ డాజలజాత నేత్రుఁ
గనిమ్రొక్కి పలికె నక్కటికంబుఁదోఁప.

—: రాజులచేఁ బంపఁబడిన దూత శ్రీకృష్ణుని
యెదుట మొరవెట్టుట :—

"జగతి భారముమాన్ప శత్రుల నడప
నగణితంబగు సాదులగు వారిఁబ్రోవ
యాదవాన్వయమున నవతార మొంది
తాదినారాయణ! అమరేంద్ర వంద్య!
మగధ భూపాలుఁడు మది నోట లేక
జగతీశ్వరులనెల్లఁ జంపుచున్నాఁడు! 440
వెఱవేది యిరువుర వేవుర నృపులఁ
జెఱఁబెట్టి మదిఁ గృపచింత వోవిడిచి
తరమిడి దినమొక్క ధరణీశవరునిఁ
బొరివుచ్చి భైరవపూజఁగావించు.
అతనికి లోఁబడ్డ యవనీశులెందుఁ
గతిలేక యున్న మీకడకుఁ బుత్తేర
నరుదెంచినాఁడ నీరాజరాసంధుఁ
బరిమార్చి నృపకోటిప్రాణంబు లెత్తు
మేవిధంబున నైన నీబారిఁ గడవ
నీవెకాకొక్కండు నేర్చునే కృష్ణ?
ఇది నీకు విక్రమింబిది నీకుఁ బెంపు!
ఇది నీకు శౌర్యంబు యిందిరాధీశ!
కీర్తియు సుకృతంబు గెలుపు నీకబ్బు!
ఆర్తుల రక్షింపు మంభోజనయన!"

—: నారదుని యాగమనము :—

అని దూత వినుతింప నంత నారదుఁడు

చనుదెంచె దివినుండి శౌరిసన్నిధికి.
అమ్మునికెదురేగి యర్ఘ్యపీఠమున
నిమ్మల నిలిపి మోమ్మోత్కించి పలికె.
"మునినాథ! త్రిభువనంబుల వార్తలెల్ల
ఘనదివ్యదృష్టిని గననివి లేవు! 450
ఏమి విశేషంబు లెఱిఁగింపు" మనిన:
ఆముని నవ్వుచు హరిఁ జూచి పలికె.
"నీమ త్వంబున నిఖిలంబుఁగాంతు
నీమాయకడఁగాన నేరకున్నాఁడ!
కోరి నీ మేన త్తకొడుకు ధర్మజుఁడు
సూరివంద్యుఁడు రాజసూయాధ్వరంబుఁ
జేయనుద్యోగించి చెచ్చెర నిన్ను
శ్రీయు క్తి నాచార్యుఁ జేయనున్నాఁడు!
ఆమఘుంబీక్షింప నఖిలదేవతలు
భూమీశ్వరులు వేడ్కఁ బోవుచున్నారు
నీరజాయతనేత్ర నీవువిచ్చేసి
బోరున రిపుకోటిఁ బొరిమార్చువేగ
నచ్చట శిశుపాలుఁ డడరి నీచేతఁ
జచ్చు నీపయనంబు సమకూర్పవలయు;
పోరి జరాసంధుఁ బొరిమార్ప నెట్టి
వీరున కెందును వెరవుగాదెందు! 460
అతఁడు భీమునిచేత నట మల్లయుద్ధ
హతుఁడౌను యన్యుల కతఁడ జేయుండు.
భీమునిచేతను బెరపెట్టి చంపు
నీ మీకు నెఱిఁగింప నే తెంచినాఁడఁ

—: నారదుని మాటలను విని శ్రీకృష్ణుఁడుద్ధవాచార్యుని
యభిప్రాయమునడుగుట :—

బని విని యదనం''చుఁ బద్మాక్షు వీడు
కొని నారదుఁడు బోవ గోవిందు డంత
నయ్యుద్ధపునిఁ జూచి యంతరంగమున
నెయ్యంబు లియ్యంబు నెరయ నిట్లనియె.
" నీతియు ధర్మంబు నేర్పును హితవుఁ
జాతుర్యమును గల సత్యసంధుఁడవు;
కడఁకతోఁగార్యంబుఁ గనుచోట మాకుఁ
గడునొప్పు మీరలె కన్నులు బుద్ధి "
యనుటయు నుద్ధవుఁడంబుజోదరునిఁ
గనుఁగొని నమ్రుఁడై కడునొప్పఁ బలికె.
" ఇందిరాధీశ! నీవెఱుఁగని కృత్య
మెందును గలదె నన్నిలఁ బెద్దఁజేసి
మన్నించి యడిగెద మూర్ఖంబుఁ దెలియ
విన్నవించెద నర్థి వినుమని పలికె.
" పరమబంధుఁడు నీకు పాండవాగ్రజుఁడు
సురుచిరంబుగ రాజసూయంబు సేయఁ
దలఁచినయట్టి యధ్వరకృత్యమునకుఁ
గలఁకువ లేకుండఁ గాచి రక్షింపు!
ప్రాణంబుతోడ జరాసంధుఁడుండ
స్థాణునకును గావ శక్యంబు గాదు! 470
వాని నేగతినైన వధియింపకున్న
వూను జన్నంబు సంపూర్ణంబు గాదు.
ఘనబలాఢ్యుఁడు గాన కదనంబులోనఁ

జెనకి యెవ్వానికి నిర్జింపఁగా నరిది
యనిలజార్జునులతో నాపురికేఁగి
చని విప్రవరులయాచందమై వేడి
మల్లయుద్ధంబున మరి భీముచేత
నెల్లభంగుల వాని యేపడగింపు
మాతఁడు దీరిన నఖలరాజులకుఁ
బ్రీతియౌ పగదీరుఁ బెంపొందు నీకుఁ
దగ జరాసంధుచేతను బద్ధులైన
జగతీశ్వరులఁ బ్రోవఁ జనుటయే లెస్స ".

—: శ్రీకృష్ణుని ఇంద్రప్రస్థ ప్రయాణము :—

అని యుద్ధవుండిటు లాడువాక్యములు
విని సంతసము నొంది వెన్నుఁడా ప్రొద్దె
యానకదుందుభి హలపాణి యుగ్ర
సేనాదులనుమతి సేయంగఁ గదలి
భూతలాధీశులు పుత్తెంచినట్టి
దూతకభీష్ట వస్తువులిచ్చి యనిపి
పటుసైన్యమేఘ పుష్పక బలాకాది
చటులవాజులఁ బూని సన్నద్ధలీల
గరుడకేతనకాంతిఁ గడునొప్పు తేరు
గురుతరంబుగ దారకుఁడు దెచ్చి క్రమ్మిక్క
నారోహణము సేసి యఖలబాంధవులుఁ
దోరంపు వేడుకతోఁ గొల్చి రాఁగఁ ;
జెలువారు కాంచన శిబిరంబు లెక్కి
యెలమి పట్టపుదేవులెనమండ్రు నడువ ;

[1]వలనొప్ప పటహాదివాద్యంబు లొలయ
పందిబృందములు కైవారంబు సేయ
సందడి పడవాళ్లు జడిసి తోనడువ
నతివై భవముల నిత్యప్రయాణములఁ
జతురతఁ బెక్కు దేశములుత్తరించి
జలజాతనేత్రుఁడు సకలసంపదలఁ
బొలుచునింద్రప్రస్థపురము కేతెంచె.

—: ధర్మజాదులు శ్రీకృష్ణుని సమ్మానించుట :—

అమ్మహాత్మునిరాక యరసి ధర్మజుఁడు
తమ్ములుఁ దాను బాంధవులతో నెసురు.
వచ్చి నమ్రుండైన వసుదేవతనయు
గ్రుచ్చికౌఁగిటఁ జేర్చె; గోవిందుఁ డంత
ననిలనందను బ్రేమ నక్కునఁ జేర్చి
తనకు ప్రొయ్యిన మాద్రి తనయుల నరుని 490
[2]ననువార నాలింగనము సేసి వార
లండఱుఁ గొల్చిరా నమరేంద్రులీలఁ
జెంది యప్పురిఁ ప్రవేసించె మురారి.
పౌరుల కన్నులపండువ గాఁగ
భూరిపుణ్యుఁడు పాండవుల నగరికి
నరిగి కుంతికి ప్రొయ్య నమ్మహాదేవి
కరమొప్పఁ గృష్ణుని గౌఁగిటఁ జేర్చి
యానందరసముబ్బి యలుగులుఁ బారఁ

---

[1]ఒకే పాదమున్నది. [2]ఒకేపాదమున్నది.

బూని యందఱఁ బేమఁబూజించి యంతి
పాంచాలసుతయు సుభద్రయుఁ గృష్ణుఁ
గాంచి సాష్టాంగంబు కరమర్థి నెఱఁగి
హరి కాంతలును దాను ననోన్యప్రేమఁ
బరిరంభణముల సంభావన క్రియల
సలిపి యింపార మజ్జనభోజనములఁ
గలసి క్రీడించిరి; కమలాక్షుఁడంత
నాపాండవుల సేమమంతయు నడిగి
యాపార్థు గృహమున కరుగ నన్నరుఁడు
మజ్జనభోజన మహిత సౌఖ్యముల
నజ్జగన్నాథుని నతిభక్తిఁ దనిపి
హంస తూలిక పాన్పునంసు సంప్రీతిఁ
గంసారి నునిచి కాల్గడనుండి క్రీడ
నడుగు లొత్తుచు నుచితాలాప లీలఁ
గడఁగి వినోదింపగా ధర్మసుతుఁడు
చనుదెంచుటయు శౌరి చయ్యన లేచి
తనర నాసృపు కరస్థలిబట్టి తివియ
నేక శయ్యను వారలిరుపురు నుండఁ
జేరి తమ్ములు సేవించియుండ
" నారగించితే కృష్ణ!" అలసితీ వనుచు

—: ధర్మరాజు రాజసూయయాగ విషయమై శ్రీకృష్ణుని యెదుట ప్రస్తావించుట :—

శౌరితోడ సజాతశత్రుఁ డిట్లనియె.
లోకబాంధవ చంద్రలోచన! భక్త

లోకరక్షణ! సితశ్లోక! లోకేశ!
నీ వెఱుఁగని యవి నిఖలంబు లందు
లే వెల్ల యెడల నిర్లేపుండ వీవ
వినము నీ కెఱిఁగించు విన్నప మొకటి.
అనఘాత్మ! రాజసూయము పేరి క్రతుపు
సేయుదు నని నుదిఁ జింతించినాఁడ
నేయుపాయంబున నిదిసిద్ధి బొందు
నానతిమ్మనుఁడు నాయమతసూభవుని
యాసనంబీఁయించి హరి ప్రీతిఁ బలికె. 510

—: శ్రీకృష్ణుఁడు రాజసూయయాగము నాచరింప వలసినదిగా ధర్మపుత్రుని ప్రోత్సహించుట :—

కౌరవవృషభ! లోకము రాజులకును
యేరీతి సిద్ధింప దీమహాక్రతువు
ధరణీశ! నీవు నీ తమ్ములు బలిమి
దొరకని కార్య మెందును గలదయ్య?
పితృదేవ సద్విజప్రీతి గావింపు
టతిశయమగుపుణ్య మయ్యధ్వరంబు!
రాజులఁ గెలిచి వారల ధనావళుల
రాజసంబునఁ దెచ్చి రాజసూయంబు
వెలయింపవలయు దిగ్విజయంబు సేయఁ
దలఁచిన వేగ నీ తమ్ములఁ బంపు"
మని చెప్పుటయు విని యమనందనుండు
ననుజుల దిగ్విజయార్థంబు వనుపఁ

—: పాండవులు దిగ్విజయ యాత్రకై వెడలుట :—

జటుల బలాఢ్యుఁడై సహదేవుఁ డెలమి
యట దక్షిణంబున కరిగె పెంపొంది;
నకులుఁడుడగ్రసైన్యము తన్ను గొలువఁ
బ్రకటితంబుగ నేఁగెఁ బడమటి కడకు;
ఘనబలోపేతుఁడై కదలి యర్జునుఁడు
ధనదు దిక్కునకు నుద్ధతవృత్తి నడచె;
సేమంబుతోడుత నెటేఁ బూర్వదిశకు
భీమబలాఢ్యుఁడై భీముఁడుఁ గదలె;
నీభంగిఁ జని దిక్కులెల్ల సాధించి
యాభీలరణకేళి నహితుల నోర్చి
కరిహయమాణిక్యఘన నిష్కములును
వరరత్నభూషణావలు లొప్పఁ దెచ్చి
ధర్మనందనునకుఁ దగ వేఱు వేఱు
నర్మిలి నొప్పించి యనుజు లిట్లనిరి.
"జననాథ! విను జరాసంధుఁడు దక్క
మన కిరి వెట్టని మహిపుఁడు లేడు
వాని నిర్జింప కధ్వరకృత్యమునకుఁ
బూనఁగఁ దలఁచుట బుద్ధిగా దెందు."
అని పల్క నుర్వీశుఁడగు ధర్మసుతునిఁ
గనుఁగొని బోధించి కంసారి పలికె.

—: శ్రీకృష్ణుఁడు జరాసంధుని మాయించెదనని చెప్పుట :—

"జననాథ! నీ భుజాశ్రయబ్రస్తి దలఁప
నెనయ జరాసంధుఁ డెంతటి వాఁడు?

మల్ల యుద్ధంబున మారుతి చేత
నెల్లుండి చంపింతు నిటు జూడు మమ్మాఁ
బనుపుము నీకింత భయమంద నేల?''
అనిపల్కి భీముఁడు నర్జునుఁ డెలమి
తనుఁగొల్చి రాగ నుద్ధత గిరివ్రజము

—: శ్రీకృష్ణుఁడు భీమార్జునులతో బ్రాహ్మణ వేషములను ధరించి గిరివ్రజము ప్రవేశించుట :—

డనర బ్రాహ్మణ వేషధారులై చొచ్చి
యరులకభేద్యుఁడై యలరు మాగధుని
వర మందిరమున కవారణ నరిగి
దేవగురుద్విజ తృప్తిఁ గావించు
సావధానుని జరాసంధునిఁ గాంచి
వామనరూపమై వచ్చి యబ్బలిని
భూమి వేఁడినయట్టి బుద్ధులప్రోగు
యనిలజార్జునులతో నర్థి దీవించి
చనవున నాజరాసంధుతో ననియె.

—: శ్రీకృష్ణుఁడు జరాసంధుని యుద్ధభిక్ష వేఁడుట :—

" అనఘాత్మ! యీ యంటి కథితులు మేము
చనుదెంచినారము సకలవస్తువులు
నడిగిన లేదన కర్థుల కిచ్చు
కడుపుణ్యనిధివి మాగధరాజతనయ!
ఏమిగోరిన యర్థ మిచ్చి నిచ్చలును
భూమిలోఁ బొగడొంది బొంక వెన్నఁడును!

ఘనకపోతమునకై కండలు గోసి
తనువిచ్చి శిబి ధాత్రి ధన్యుఁడు గాఁడె!
మును హరిశ్చంద్రుండు మొగి కౌశికునకుఁ
దనరార పుత్రునిఁ దగ విక్రయించి
చండాలరూపమై శౌర్యంబుఁ గ్రాఁగి
యుండి తాఁబొండఁడే యూర్ధ్వలోకంబు! 540
ఒక కపోతము తొల్లియొక కిరాతునకుఁ
బ్రకటమై తనమేను భక్ష్యంబుఁ జేసి
యెట్టి పుణ్యులకైన నెన్నఁగ రాని
యట్టి లోకము గాంచె నని చెప్ప వినవె!
పడుచును కనకంబుఁ బ్రాయంబు నమ్మి
యడిగిన లేదని యర్థి వర్గంబు
నెడపిన పాపాత్ము లిందును నందుఁ
జెడిపోవుదురనుచుఁ జెప్పిన నతఁడు
వారి తేజంబులు వారి సత్త్వములు
వారి మేనుల రణవ్రణకిణంబులును
గని మహీనాథులుగా నిశ్చయించి
యనియె వారలతోడ నల్లన నగుచు.
"భూపాలకులు మీకుఁ బురుడేది! విప్ర
రూపంబు లొంది మాప్రోలికి వచ్చి
యడుగుచున్నారు మీరథితులుగారు!
అడుగుఁడు ప్రాణంబులైన మీకిత్తు!
విప్రవేషముఁదాల్చి వేఁడుట చేత
విప్రోత్తముఁడ స్వయం విష్ణుఁడ వీవ
యని పలుకఁగ శౌరి యతని తెంపునకు

మనములోపలమెచ్చి మగధున కనియె.
" అనఘ! యుద్ధార్థులమై వచ్చినార
మెనయఁగృష్ణుండనే నితఁడు వాయుజుఁడు
వాఁడు కవ్వఁడి మాకు ద్వంద్వయుద్ధంబు
పోఁడిగా నిమ్మన్న " పొంగి మాగధుఁడు!
" అగుఁగాక మీకోరి నట్ల యుద్ధంబుఁ
దగ నిచ్చినాఁడ యుద్ధతఁ జేర్చిరండు
గోపాల! నీవోడి కురుకుమారకుల
వైపునఁ దెచ్చితి! పడుచుల తరమె!
పసదప్పి నీవోడి పారిన నేల
కసువు మొల్వదు నేఁడు! కాన నీతోడ
సమరంబు సేయుట సమయంబు గాదు
కమలాక్ష! నాకీఁక గాఁ డర్జునుండు
మల్లయుద్ధంబున మారుతాత్మజుని
త్రుళ్లడంచెద! మీరు తొలఁగఁగఁ జూడుఁ

—: భీమజరాసంధుల మల్లయుద్ధము :—

డనిపల్కి సన్నద్ధుఁడై యూరు వెడలి
చని యొక్కయెడ సమస్థలముఁ గావించి
మారు తాత్మజుఁడును మగధభూపతియు
నీరసంబున డాసి యేపార నంత;
నంతకాకారులై యత్యుగ్ర భద్ర
దంతావళంబులు దగ్గఱు మూడ్క
పటుతర నిర్ఘాతపాతంబులట్ల
చటులతమై మల్ల చఱచి రొయ్యొరులఁ

బట్టుచు విడుచుచు బాహుపాశములఁ
జుట్టి విణ్ణాణముల్ చూపి యార్చుచును
సరియగు సవ్యాపసవ్య మార్గములఁ
దరమిడి గదిసిమై తాఁకి వైచుచును
గడల కొమ్మ్మంటులు గ్రమ్మ్మంగఁ జెట్టు
కడఁగి ప్రేయుచుఁ జేత గదిమి తప్పుచును
నాశీవిషంబుల ననుపున ప్రోసి
యాశుగమును బోలి యుండంద ప్రేయ
ముడమున డగ్గరి ముష్టిఘాతముల
పదతాడనంబులు పటుశక్తిఁ జూపి
భీమని మగధుండు పిశీకిటఁ బొడువ
నామారుతాత్మజుఁడ చలుఁడై నిలిచి
మోకాలఁ గొని గుండె మోవంగఁ బొడువ
వీఁకరి మగధభూవిభుఁడుర్వి ప్రాలె!
క్రమ్మ్మన లేచి భీకర ముష్టి హతుల
నమ్మ్మారుతాత్మజు నందంద నొంప
తఱులక నాతఁడాతని జత్రు దేశ
మటిముటి బొడిచిన యుంగంబు వడఁక
పడిపడి నిల్చి యాపవమానసుతుఁడు
నడుముఁ బీడించి విణ్ణాణంబు గొనఁగ
జాడించి యిరువురు సమసత్వ లీల
వీడాడి నొప్పింప వెన్నుఁడు గాంచి!

—: జరాసంధవధ :—

వాయుపుత్రుఁడు జూచువగ వృషశాఖఁ

జేయార్చి రెండుగాఁ జీరి నవ్వుటయు
నాసన్న దెలిచి మహాబలాత్మజుఁడు
ఆసన్నుఁడగు శత్రు నంటంగఁ బట్టి
పడవైచి కడకాలుఁ బరుసనఁ ద్రొక్కి
వెడవెడ నార్చుచుఁ బ్రిదిలి పోనీక
నటమున్న జరచేత నంటగ బడిన
చటులాత్ముఁడగు జరాసంధుని మేను
తరమిడి కదిళికాస్తంభంబుఁ జీరు
కరిఁబోలె నుగ్రభీకర లీలఁ జీరి
యిరుప్రక్కలుగఁ జేసి యిరువంకవైచి
పరువడి నార్చిన పవమానసుతుని
హరియును నర్జునుఁ డందంద పొగడ
సురసమూహము ప్రీతిఁ జూచి కీర్తించె.

—: శ్రీకృష్ణుఁడు జరాసంధుని కుమారుఁడు సహదేవుని రాజ్య మందునిచి, కారాగృహవాసులగు రాజులను విడిచి పుచ్చుట :—

హరియు జరాసంధియగు సహదేవుఁ
బరగ మగధరాజ్య పట్టంబుఁ గట్టి ; 580
యటిముటిఁ జరసాలయందున్న నృపుల
వెలువాపి యందఱ విడిచి పుత్తెంచె.
కారాగృహంబునఁ గడుమూసి సొచ్చి
క్రూర బాధలఁ గంది కుందుచు నున్న
యిరువదివేవురు నెనమనూఱ్వురు
రుచయ భ్రాంతులై యొండొండ వెడలి
చనుదెంచి కనిరి వాసవలోకవంద్యు

ననుపమదివ్యభూషాంబరాభరణు
భీమార్జునసమేతుఁ బృథుదీర్ఘ బాహు
కామితార్థప్రదుఁ గడు భక్తి మ్రొక్కి ;
" శ్రీనాథ ! గోవింద ! శ్రీవత్సచిన్హ !
దానవాంతక ! కృష్ణ ! తామరసాక్ష !
ధారుణి రక్షింప ధర్మంబు నిలుపఁ
గ్రూరదైత్యులఁ ద్రుంపఁ గోరి జన్మించి
యాజనార్దనుఁడ వీవామ్నాయరూప !
ఈజరాసంధుచే నీబాధ నొంది
మునికియు నిది మహదుపకారమయ్య !
ఘనయోగ వర్యులు గానఁగలేని
నినుఁజూడఁ గంటిమి నిఖలాండ నిలయ ! 590
తలఁపులుఁ దనువులు దయనిచ్చితీవు
జలజాక్ష ! ఇది పునర్జన్మంబు మాకు !
ఖలు జరాసంధు నొక్కట జేరివైచి
బలియుఁడై పేర్చినీ బకవైరి లావు !"
అని దీనవదనులై యర్థి కీర్తించు
జననాయకులఁ గృపాజలరాశిఁ దేల్చి
జలజాతుఁడంత మజ్జనభోజనముల
నలరించి భూషాంబరాదు లర్పించి
వారల నూరార్చి వలనొప్పఁ బలికె.
" క్రూరాత్మ్న చరసాలఁ గుంది లోఁగంది
ముచ్చట నున్నారు; మొగిరాజ్య లీల

1ఒకపాదమున్నది.

లచ్చిగ భోగించుఁ డరుగుడు వేడ్క
మదమత్సరంబులు మాని యే ప్రొద్దు
మదిలోన నన్ను నేమఱకిండుఁ" డనుచు
రాజుల ననిచి జరాసంధి చేతఁ
బూజలు గొని రథంబులు వేడ్కనెక్కి
యనిలజార్జునులతో నతివై భవమున
ధనుజారి వచ్చె నింద్రప్రస్థపురికిఁ.

—: శ్రీకృష్ణుఁడు భీమార్జునులతో నింద్రప్రస్థ పురికి మఱలి వచ్చుట :—

వచ్చి యాపట్టణద్వారంబు నందు
సచ్చరిత్రుఁడు పాంచజన్యమిత్తుటయు
నారవమూలించి యురుదెంచి పౌర
లారూఢమగు మహా హర్షంబుతోడఁ
గామాది రహితు నిష్కాము శ్రీకృష్ణు
రామానుజన్మఁ బురాణ పూరుషునిఁ
గనిమ్రొక్కి సంతోష కలితులై రంత;
అనుజులు కృష్ణుఁడు నరుదెంచి మ్రొక్కి
పరమసమ్మదమునఁ బాండవాగ్రజుఁడు
కరమర్థి మువ్వురఁ గౌఁగిటఁ జేర్చి
హరిమోముఁ గని ముదితాత్మఁడై పలికె
పురుషోత్తమాచ్యుత! పుండరీకాక్ష!
వరద! వామన! భక్తవత్సల! కృష్ణ!
సరసిజాసనవంద్య! సారసనేత్ర!
నీదాసులగు మాకు నిఖిలలోకముల

నేదసాధ్యములగు నిందిరాధీశ!
మఱఁదులు నీవు నమ్మగధేశు మీఁద
యటేము టి నేఁగిన నంతనుండియుఁను
విలసిల్లు నురిగోల నేదనఁ బొందు
పులుగు చందంబునఁ బొరలు చుండితిమి!
చెచ్చెర శత్రునిర్జించి మీరిందు
వచ్చిన ప్రాణంబు వచ్చె గోవింద!" 610
అని పల్కుటయు పాండవాగ్రజుఁ జూచి
వినయంబుఁ దోఁప నవ్విష్ణుఁ డిట్లనియె.
"నీయాజ్ఞ తలమోచి నెగడిన మాకు
నాయెడ జయలబ్ధులగు టెందు నరుదె?
మూఁడులోకములకు ముల్లైన యట్టి
వాఁడు మగధభూమి వల్లభు నట్టె
వాని నశ్రమమున వధియించె భీముఁ
డేనునానాసత్వము నేమనఁ గలను!
బెడిదంపు పగదీరెఁ బెంపొంద నీవుఁ
దొడరి యజాతశత్రుండవైతి గాన

—: శ్రీకృష్ణుని ప్రోత్సహముచే ధర్మరాజు రాజసూయ
మునకు గడంగుట :—

రాజుల రక్షింప రాజసూయంబు
నోజముఁ దప్పక నొనరింపు మనిన
హరి వాక్యములకుబ్బి యమతనూభవుండు
కురుపతి ముఖ్యులఁ గోరి రప్పించి
భాగీరథీతీర పావనస్థలిని

యాగశాలలు గట్టి యఖిల వస్తువులు
సమకూర్చి వ్యాసాది సంయమీశ్వరులఁ
గ్రమ్మఱ మొప్ప ఋత్విజగణము రావించి
యాగోపకరణంబు లన్నియుఁ దెచ్చి
యాగమో క్తక్రియ నన్ని సంధించి
దక్షుల నియమించి ధర్మనందనుఁడు
దీక్షితుఁడై మహాద్విజకోటితోడ
వేలుచుచుండఁగ విష్ణుఁడంతటికిఁ
జాలి భూసురవర్యసమితితో నిలువ
తమ్ములు సకలబాంధవులును దారుఁ
గ్రమ్మర పరిచర్యఁ గావింపుచుండ
హవ్యభాగమునకు నఖిల దేవతలు
దివ్యయానములతో దివినుండి చూడ

—: యుధిష్ఠిరుఁడు శ్రీకృష్ణున కగ్రపూజ నొసంగుట :

నయ్యుధిష్ఠిరుఁడు ధౌమ్యాదులఁ గూడి
చయ్యన నగ్రపూజలు చేయఁగోరి
యండజు రాజుల నర్థి నీక్షించి
" ఇందెవ్వరికి నర్ఘ్య మిత్తునో " యనఁగ
సహదేవుఁ డన్నకు జలజాక్షుఁ జూపి
" విహితమీయర్ఘ్యంబు విష్ణున కిమ్ము
ద్విజుఁడును గురుఁడు ఋత్విజుఁడును భూమి
భుజుఁడు దైవంబునై పొలుపారు నతఁడు!
అతనిఁ బూజించిన నఖిల దేవతలు
పితరులు మునులు సంప్రీతిగావింతు

ర''నవుండు ప్రియమంది యమతనూభవుఁడు
ఘనభక్తి హరికి నర్ఘ్యము సమర్పించె.
బహురత్న భూషణాంబర గంధపుష్ప
విహితభంగుల మంత్ర విధిఁ బూజ సేయ
మునులు రాజులు మనంబుల సంతసిల
ననిమిషావళి వచ్చి యభినుతి సేయ
నాలోన శిశుపాలుఁ డంతయుఁ జూచి
కాలాహిగతిఁ బ్రేసి కరతలంబెత్తి
యొండొండ రోషాగ్ను లొలుకుచుండఁగను
పాండవాగ్రజుఁ జూచి పలికె నుద్యత్తి

—: శిశుపాలుఁడు శ్రీకృష్ణుని నిందించుట :—

''కటకటా! ధర్మజ! కడుచిన్నపాఁ
డిటుజెప్ప నీబుద్ధి యేల నిట్లయ్యె?
గోపాలకుని జాలికుని సత్త్వహీను
బాపాత్మఁబశుకర్మఁ బరదారగమను
నేమని పూజించి తిండఱి నడుమ?
ఏమటివాఁడు వీఁడీ యర్ఘ్యమునకు
బలపరాక్రముల భూపతుల సన్మానుల
దలవంపు సేయఁగఁ దగునయ్యానీకు?
ఎఱుగకకూర్మి నీవిచ్చినన్నైన
తటాలేచి యర్ఘ్యంబు తానెట్లుగొనియె?
పూజనీయులగు నీ పురుషులలోన
నేజాతిగలవాఁడు! ఇటుపెద్ద నేయు!''

—: ధర్మరాజుశిశుపాలునకు సమాధాన మిచ్చుట :—

అనిపల్కుటయు విని యంతకాత్మజుఁడు
" వినవోయి ! శిశుపాల ! వెట్టివి గాక
హరికి సమానుఁడు నధికుఁడు గలడె?
ఇరవుఁదప్పినమాట నేటికాడెదవు?
యజ్ఞరక్షకుఁడును యజ్ఞభోక్తయును
యజ్ఞఫలంబిచ్చు నతఁడును దానె!
అతని తేజోశంబు లఖిలదేవతలు
నతని గాడన నీకు నవ్వామే యిట్లు?"
అనిపల్క సభ్యులు నతనిఁ గీర్తించి
కనుఁగొని శిశుపాలుఁ గలుషించి రంత.

—: శిశుపాలవధ :—

ఆమాటలకు దైత్యుఁడాత్మసైన్యంబు
తోమహాక్రౌద్రంబుతోఁ బన్ననిలుచె!
కురుబలంబుల నాఁగఁగొనక వేగదిసి
పరవశంబొనరింప పంపజోదరుఁడు
వారల వారించి జ్వలనార్చులొలయు
దారుణ చక్రముద్ధతఁ బ్రయోగింప
నాదిత్యకుండలాయతతీవ్రమగుచుఁ
జేదిభూపతి శిరచ్ఛేదంబు సేసె.
ఆహారవంబులు నమరసన్నుతులు
నోహోబలంబుల నులివు పెల్లడర
నాతని తేజోంశ మండలుఁ జూడ
నాతతంబుగ వచ్చి హరియోనఁగలసె!

మనులు ఋత్విజులును మురవైరి లావుఁ
గొనియాడి మెచ్చిరి గురుభక్తి నంత
రాజసూయంబుఁ బూర్ణము సేసి ధర్మ
రాజు, పెంపున భగీరథు సుతయందు
నవభృతస్నాతుఁడై యరుదెంచి రాజ
నివహంబుఁ బూజించి నెరవడిఁ గొలిపి
[1]వరదక్షిణల విప్రవరకోటిఁ దనిపి
యావిభవంబున నఖిలబంధులకు
వావిరి నుత్తమ వస్తువు లొసఁగి
యనుప ! సుయోధనుఁడా పట్టణమున
నినుపారఁగొన్ని నెలలువర్తించి
యాసంపదలపెంపు నయ్యధ్వరంబు
నాసభావిభవంబు నాగౌరవంబుఁ
బాంచాలిరూపసౌభాగ్యసంపదలుఁ
గాంచి నిర్విణ్ణుఁడై కడుచిన్నపోయి
యమ్మహీపతి పేర్మి యంతరంగమునఁ
గ్రమ్మర దనవీటి కరిగె రారాజు. 660
పౌరిఁబాండవులచేతఁ బూజలు వడసి
హరి ద్వారవతికేఁగె నతివలుఁ దాను,
అని చెప్పుటయు కౌరవాధినాయకుఁడు
వినుతుఁడై శుకయోగి విభున కిట్లనియె
వరమునీశ్వర ! నీదువాక్యామృతంబు
గురుభక్తి నేనెంతఁగ్రోలినన్నైన

---

[1] ఒకపాదమున్నది.

తనివొందు చిత్తమాహ్లాదాత్యారి మహిమ
వినుపింపు మటువిూఁది వృత్తాంత మనుఁడు
అమ్మహాయోగీంద్రుఁ డమ్మహాత్మునకుఁ
గ్రమ్మన నప్పుణ్య కథఁజెప్పదొడఁగె.
ఇవియాదిగాఁ బెక్కు లిందిరావిభుఁడు
వివిధవినోదియై విహరింపుచుండె.
మఱియును గృష్ణుఁడు మహనీయగతుల
తెఱువలఁ గూడి వర్తించెఁ బెంపార ;
బహురత్నచిత్రితభర్మ్యహర్మ్యముల
విహరించె సతతము విలఁదులు దాను ;
వరపుష్పతానేక వనముల యందు
మరియును బైకొన్న మదనతంత్రములఁ
దనిపి యాయింతుల ధన్యులఁ జేసె.
అనియిట్లు విష్ణుని యవతారకథలు 670
వినుపించు ఘనులకు విన్నపు ణ్యులకు
వినిమెచ్చియాగల వివరమంతులకు
ఘనదోషహరమును గైవల్యసుఖము
ఘనులు యోగీంద్రులు గమనింపలేని
హరిభక్తిగల్గును నరయంగ నిదియ
వెరఁగున మది గల్గు విమలాత్మ్యులకును
అనియిట్లు నిత్యధర్మారంభ పేర
జనలోకనవపారిజాతంబు పేరఁ
జతురకళాపూర్ణ చంద్రుని పేర
నతులవైభవ నిర్జరాధీశుపేర
శోభితనవరూపనూనాస్త్ర పేర

నౌభళమంత్రి కందామాత్యుపేరఁ
గౌరిభరద్వాజగోత్రసంజాతుఁ
ఢారూఢమతి నయ్యలార్యనందనుఁడు
శృంగారరసకళాశ్రితవచోధనుఁడు
సింగనామాత్యుఁడు చెలువగ్గలించి
సలలితరసభావశబ్దగుంభనల
వలనొప్పు శ్రీభాగవతపురాణమున
మహదాదియగు దశనుస్కంధసరణి
విహితలీలలనొప్పు విష్ణుచారిత్రఁ
బ్రాకట జగదభిరక్షకాండంబు
నాకల్ప మాకల్ప మగుభంగిఁ జెప్పె.

జగదభిరక్షకాండము సమాప్తము.

శ్రీకృష్ణార్పణమస్తు.

తప్పొప్పుల పట్టిక

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
4	8	రాజ్ఞ	రాజ్ఞె
7	11	నీవి	నీవు
8	15	విరచుట	విఱుచుట
8	19	జలనన	జలన
8	19	చాపమో	శైలమో
8	23	మేరూ	మేరు
11	9	వేఁగ	వేగ
11	19	మఱియును	మరియును.
14	3	వృంత	వృతం
14	19	రందందనొలుక	రందంద రొలుక
14	25	బెదిదంపు	బెడిదంపు
14	25	జెటికి	బెటికి
15	8	నందందఁజూడ	నందంద చూడ
15	22	సౌఖ్వా	సౌఖ్యా
16	9	నందందఁగాంచి	నందంద కాంచి
17	5	కృబ్ణుల	కృష్ణుల
19	1	గొచను	గొనుచు
19	3	విణ్ణనుదున	విణ్ణనువున
20	3	పోహలు	పొరులు

తప్పొప్పుల పట్టిక

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
27	7	బాందవుల	బాంధవుల
27	19	దసము	దనము
43	10	అర్వా	అరుహా
44	11	నందందఁ జేర్చి	నండంద చేర్చి
57	7	బెద్దకాలుము	బెద్దకాలము
67	2	శిఖ	శిఖి
112	17	నెఱుఁగింపు	నెఱేఁగింపు
114	16	దమను	దమనుని
115	22	యందంద	నందంద
125	23	యక్కటికముతో	యక్కటికము తోడ
135	22	నయ్యంతి	నయ్యింతి
138	4	యనిరుద్దుఁ	యనిరుద్ధుఁ
138	5	తప్పకఁజూచి	తప్పకచూచి
138	9	కలయల్ల	కలయెల్ల
139	9	మంచము	తల్పము
161	16	కులంబునుఁగూలు	కులంబులు గూలి పోవు.
163	20	తైిలోన్య	తైిలోక్య
163	23	చద్రుఁడు	చంద్రుఁడు.
164	8	నెఱేఁగించి	నెఱింగించి
164	9	యనుదెంచె	యరుదెంచె.
169	17	వుతైించె	వుత్తెంచె.
171	8	నఱికె	నటికె
171	15	కుండలరత్య	కుండలరత్న

పుట.	పంక్తి.	తప్పు.	ఒప్పు.
175	21	చరిత్రంబు	చరితంబు
177	6	చూచుఁబొరి	చూచుచుఁ బొరి
183	12	నెఱుగఁక	నెఱుంగక
189	12	మాఁత	మాఁత
189	15	మొండొక్క	వెండొక్క
190	5	జ్ఞానాధికుఁడౌట	జ్ఞానాధికుండౌట
190	21	దలఁచిన	దలంచిన
194	5	బ్రద్దఁబూని	బ్రద్దలఁబూని
198	22	గొల్చిరాఁగ	గొల్చివేరాఁగ
199	19	నగరికి	నగరికిని
207	8	స్థంభంబు	స్తంభంబు
211	3	గ్రమ్మ మొప్ప	గ్రమమొప్ప
213	6	రక్షకుఁడును	రక్షకుండును
213	10	సభ్యలు	సభ్యులు
213	16	పంపజోదరుఁడు	పంకజోదరుఁడు
214	11	నినుపారఁగొని	నినుపారగాఁగొన్ని
216	6	శ్రీధాగవత	శ్రీభాగవత

220

222